విజ్ఞప్తి

ఈ రాజవాహన విజయ గ్రంథమును చెన్నపురి ప్రాచ్యలిఖిత గ్రంథభాండాగార మాతృకనుండి ప్రతివ్రాసి తెచ్చి 1898 సంవత్సరము జూలై మాసమున ప్రకటింప బడిన మంజువాణీ మాసపత్రికలో ముద్రించితిమి.

ప్రౌఢ ప్రబంధమగుటచే టీకాసాహాయ్యము లేక యర్థముచేసికొనుట కష్టసాధ్యమనియెంచి లఘుటీకతో బ్రచురించితిమి.

ఈకవి ప్రయోగించిన శబ్దములను సూర్యారాయ నిఘంటు కారులును, శబ్దరత్నాకర నిఘంటుకారులు, ఉదాహరణముగా గైకొనియున్నారు. చిన్నయసూరి మత మునకు వ్యతిరిక్తమైన ప్రయోగములు క్వచిత్తుగా నీగ్రంథమందున్నవిగాని, ఆయా సందర్భములలో చిన్నయసూరి మతమే సంస్కరణాపేక్షితముగా గానుపించుచున్నవి.

బహులాశ్వచరిత్రయు రసవత్కావ్యముగానున్నది. భాషాపరులెవ్వరైన నాగ్రంథమును బంపినచో కృతజ్ఞతా పూర్వకముగ ముద్రించి, కాకమానిరాయుని ప్రతిభను వెల్లడింతుము.

ఇప్పుడిప్పుడే ప్రజలలో మరల ప్రబంధ పఠనాసక్తి గలుగు సూచన లగపించుచున్నవి.

ఇట్లు,

ఏలూరు, 15—3—37.

నందిరాజు చలపతిరావు,
ప్రకాశకుడు.

రాజవాహనవిజయము

పీఠిక.

ఇది 5 ఆశ్వాసముల ప్రబంధము. కాకమాని మూర్తికవి ప్రణీతము. ఈతఁడు బ్రాహ్మణుఁడు. ఇంటిపేరు పెన్నేకులవారు. తండ్రి రామలింగభట్టు. తల్లి తిమ్మమాంబిక. ముత్తాత రామపండితుఁడు. తాత ప్రబోధపండితుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. ఉభయభాషా విద్వత్కవీంద్రుఁడు. కవి పట్టభద్రుఁడు.

ఈతఁడు సంకుసాల నృసింహకవివలె

శా. వ్యాళీస్వాంతు లశాంతు లజ్ఞ సతతైకాంతుల్ మహాచేటికా
శ్రీలోపద్రవ నవ్యపత్రికలు భూరిప్రాజ్ఞ విజ్ఞాపనా
వేళాకల్పిత రక్తవస్త్రిలు కళావిజ్ఞాన నిర్భాగ్యు లీ
కాళక్ష్మాతల నేతలం బొగడుటల్ కష్టంబు లర్థార్థికిన్.

అని ఆనాటి రాజులను గూర్చిన తన యభిప్రాయమును వెల్లడించుచు 'సద్దైవం కేశవాత్పరమ్మ'ని తన కృతులలో పాంచాలీపరిణయమును శ్రీరంగపతికిని, రాజవాహనవిజయమును శ్రీ వేంకటాచలపతికిని గృతి యొసంగెను. ఈతఁడు రచించిన బహుళాశ్వ చరిత్రములోని లక్ష్యములుగా జూపబడిన పద్యములు తక్క, సమగ్ర గ్రంథ మెచ్చటను లభింపలేదు.

కవికాలము.

సాధారణముగా కవికాలమును నిర్ణయించుటకు కవిస్తుతియు, గద్యయు, నరాంకితమొనర్చియుండిన యెడల నా కృతిపతి వంశకథనమును జాల వఱకుపచరించెడివి. ఈతఁడు సంస్కృత కవులను, కవిత్రయమునే పేర్కొనియెను గాని, తననాటి కవులను పేర్కొనక తన తాత ముత్తాతలను పేర్కొనెను.

పంచమాశ్వాసము నందలి,

సీ. అఖిల సీమాయాలమైన దుర్గమ్ములు
మ్మలికలు గల కమ్మ వెలమవారలు
చేతి కై దేసివేల్ శివరాయల వరాల
సెల కట్టడల పటాణీ ల్గరీబు
లూళ్ళాయములమీద హౌరపుత్తరవు గన్న
రాయకై జీతంపు రాయవారు
పగటిగాసంబు దప్పకయుండ దినరోజు
మాదిరి నొంటిరి జోదుమూక

గీ మొదలుగా గల వారలు మొనకు నిల్చి
పొడిచి పేర్వాడి వీథు తేర్పడగ జేసి
గాసి గావించి యరుల జేవాసి యెదుట
జూపి నిలతేడు మూడు మెచ్చులన మెచ్చ.

అను పద్యమందలి" శివరాయల వరాల"నుటచేత శివదేవరాయల నాటివాడని గాని, తరువాతి వాడగాని నిశ్చయించుట కాధార మీ గ్రంథమందే లభించినది.

అచ్యుత దేవరాయల కుమారుడు మరణించిన తరువాత రంగా రాయల కొడుకు సదాశివరాయలు రాజ్యమునకు వచ్చెను. సదాశివ దేవరాయల బావమరిది యగు రామరాజాతనికమాత్యుఁడై యుండెను. తాళికోట యుద్ధములో 1565 లో రామరాజు మరణించెను. సేనాని వెంకటాద్రియు మడసెను. ఇక మిగిలినది సేనాని తిరుమల రావు ఒక్కడే. అతడు 150 కోట్ల రూపాయిలు, నవరత్నాభరణ ములు మొదలగు బహు ధనముతో సదాశివరాయలను తోడ్కొని, అనంతపురము వద్దనున్న పెనుగొండ దుర్గమునకు పారిపోయెను.

1568 వ సం॥మున సదాశివరాయలను చంపితిరుమలరాయుడే రాజ్యమేలెను. కాని అక్కడ నిలుకలేక చంద్రగిరికి వచ్చి చేరెను.

ఈ కవి 1568 సం॥ తరువాత సదాశివ దేవరాయల వరాలు ప్రచారములో నుండుకాలమున జీవించియుండెనని నిర్ధారణ చేయ వచ్చును.

గీ॥ అల్లసానివాని యల్లిక బిగిసొంపు
ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు
పాండురంగ విభుని పద్యంబు హరువును
కాకమానిరాయ నీకెకలదు.

అని తననుగూర్చి శ్రీరంగనాథుడు పల్కినట్టు లీకవి తనపాంచాలీ పరిణయములో జెప్పుకొనెను. అల్లసాని పెద్దన్న 1535 వఱకును, ముక్కు తిమ్మన్న 1526 వఱకును. పాండురంగ మహాత్మ్యమును రచించిన రామకృష్ణుడు గూడ కృష్ణదేవరాయల యవసాన కాలము నాటికి చిన్నవాడైయుండి యుండవచ్చును.

ఈతని కవిత్వమును గూర్చి పై ముగ్గురి కవిత్వములోని గుణము లున్నవనుటచేత నీ కవియు, వారి తరువాత 1570-80 ప్రాంతముల యందే యున్నవాడని యూహింపవచ్చును.

కాకమానీ మహాగ్రామ్యాబ్ధి మిత్రుడని చెప్పుటచేతను, సరస విద్వత్కవి సార్వభౌముడని చెప్పుకొనుటచేతను, నీకవి యా యూరిలో గౌరవ జీవనముగల ప్రసిద్ధుడై యుండును. శివదేవరాయల యనంతరము విద్వత్కవి పోషకులగు రాజుల స్తమించుటచేతను, అర్హులగు కృతి నాథులు లేని కారణమునను, నరకృతి యందిష్టము లేక పోవుటచేతను గూడ నీతడు తన కృతులను నరాంకితము గావించి యుండడు.

కథా సంగ్రహము.

(ప్రథమాశ్వాసము.)

కథా సంగ్రహమును విశదీకరించిన పిమ్మట కథేతి వృత్తమును విమర్శించుట సమంజసము గదా !

మగధదేశమున కుసుమపురము గలదు. అది శత్రుదుర్నిరీక్ష్యమై లక్ష్మీవంతమై రత్నప్రభలచే చీకటిలేనిదిగా తనరారు చుండెను.

అచటి బ్రాహ్మణులు నలుమొగముల బ్రహ్మవలె దిక్కులు జూడక నేకముఖముగా వేదపాఠమును జదువుదురు. రాజులు భార్గవుని తమ కొలువునకు రక్షింపగల సమర్థులు. వైశ్యులు నిత్యైశ్వర్య

కుబేరవిజయులు. శూద్రులు బలరామునిఁ ద్రోసి రాజని రొంపిలో సైతము దుక్కిచాల్నింపగల దక్షులు.

మధురాధరా రణ్యమునను, వేణికా మైచక్యమునను, భుజాలతా విలసనముచేతను, వక్షోజహారి భావములచేతను, పల్లవశ్రేణి సంపదల హరించు వేశ్యాకాంత లాపట్టణమున కలంకారముగా నుందురు.

ఆ పట్టణమున త్రాతుమసం బెటింగి జలరాశి చివుక్కనదాటు నశ్వములును, చటుల బృంహిత బధిరితాశా గజములగు కరటి ఘటలును చెలరేగు చుండును.

అట్టి కుసుమపురమును ప్రతాపాటోపహత కోపానత భూపాయిత ధైర్య శౌర్య పుటభేదనుండగు రాజహంసుడు పరిపాలించు చుండును. అతని దేవేరి వసుమతి సుగుణవతి. ఆ యార్యగృహిణి తనూజాత జాతకంబున కెదురుచూచుచు క్రీడాగారంబున శయనింప నాతలోదరికి కలలో శ్రీవత్సము, శంఖచక్రములు, గద, స్వర్ణచేల ధరించిన శ్రీకృష్ణుడు సాక్షాత్కరించి, సంతానఫలంబొసంగి తిరోహితు డాయెను.

*దేవేరి నిద్రలేచి మురారిహృదయ గతోద్యత్సంతోష బాష్ప కలికాక్రాంత నిరంతరిత పులకగండయుగళయై, ముద్దుకృష్ణుని దివ్యసందర్శనమునంజేసి కళావికాసము నొందిన మోముదమ్మితో భర్తను మేలుకొలిపి యిట్లనియెను.

(ద్వితీయాశ్వాసము.)

ఆర్యపుత్త్రా! యశోదా కిశోరము నాకు కలలో ప్రత్యక్షమై సంతాన ఫలమొసంగెనని తెల్పగావిని యావసుధేశుఁడు తన భార్య దౌహృదము దాల్చునని ప్రమోద భరితుడాయెను.

వసుమతీదేవి యంతర్వత్నియై సువర్ణవర్ణ పరిపూర్ణ గర్భంబు దాల్చి, యగణ్యసాద్గుణ్యంబగు నొకానొక పుణ్యవాసరంబున, బృహస్పతి, చంద్ర, శుక్రులుగల శుభలగ్నమున మన్మథ మొలకయన దగు కుమారునిగాంచెను.

ఆ రాజహంస భూజాని యాత్మజాత వార్తాకర్ణనా పూర్ణుడై యానంద బాష్పములురాల, నగరి జనులకు బహుమానంబు లొసంగి,

బాంధవాంతః కరణంబు ఫలింపగా పుట్టిన బిడ్డకు రాజవాహనుడని నామకరణం బొనర్చెను.

శుద్ధాంతవాటీ నటద్బాలాజాలము "చంద్రముః కంచళాంద్రోళీ భావ! దయార్ద్రభావ" యనుచు జోలపాటల బాడుచు నా శిశువు లాలించుచుండిరి.

ఆ ముద్దుల మూటగట్టు శిశువు జిలిబిలి పాలుగారు చెక్కుల టెక్కుతో, నిగనిగలాడు పుట్టువెండ్రుకలతో, బాలకృష్ణుని వలె పాదాంగుష్ఠములు నోట నిడికొని నెల్లరకు కనులపండువగా నుండెను.

దినదిన ప్రవర్ధమానుడగు నా రాజవాహన బాలకుడు యీడు జోడు చెలికాండ్రతో దాగుడుమూతలు, సిరిసింగనాలు, కప్పురపుం గుప్పలు, మున్నగు నాటలాడుకొనుచు ముద్దులు మూట కట్టుచుండెను.

రాజహంసుడా బాలునకు ఉత్తమ క్షత్రియోచిత విధమున నుపనయన మొనర్చి, బ్రహ్మచర్యవ్రత నిష్ఠానియమవంతుని గావించెను.

రానురాను యౌవనము వెలికురుకగా కరికలభములను కొమ్ములు బట్టి యీడ్చుచు, మత్తఖడ్గిని బడల్చు క్షాత్రమున, అనవద్యమగు సంగీతసాహిత్య విద్యానిపుణుడై, చక్కదనమునకుఁదగిన ప్రతాపముతో రణాంగణాటవీ పావకుడై యొప్పారుచుండెను.

పెండ్లియీడు వచ్చుటచేత తండ్రి యాతనికి చుట్టపునరపాలుర యింటిబిడ్డను వివాహమొనర్చి, యువరాజుగా నభిషేకించి, రాజనీతి యుపదేశించి, కప్పముగట్టని పాండ్యుపైకి యుద్ధమునకు బంపెను.

రాజవాహనుడు తండ్రి పనుపున బంగారు పల్యంకి కారూఢుండై గజ,తురగ, పదాతులు, వెంటరా, శంఖ కాహళార్భటీ ఢక్కా కాహళ డుక్కారవములు దిక్కులు పిక్కటిల్ల రణరంగమునకు వెడలెను.

రాజవాహనుని భార్యగూడ, సోదరుడు వెంటరా పల్లకియెక్కి భర్తృప్రతాపమును జూచి వినోదించుటకు బయలు వెడలెను.

ఇట్లు సమస్తసేనా పరివృతుడై, రాజవాహనుడు శత్రురాజు పట్టణ ప్రాంతమున దండుదిగి శత్రువుల గుండెలు గుబ్బురన శంఖారావము గావించి యుత్తర ధరణీభృత్తతుల కోట కొత్తళము తుత్తునురు జేసెను.

కుంతలాధిపుని, సింధురాజును, సౌరాష్ట్రవిభుని, గాంధారుని గౌడనాయకుని, కాశీభర్తను, మత్స్యవల్లభుని జయించి వారివలన కప్పములం గైకొని శాండిల్యముని యాశ్రమమునకు బోయి, ఆ ఋషీంద్రునకు సాష్టాంగవందనం బాచరించి యాతనిచే నాహూతుడై ఆముని యాతిథ్యమున దృప్తుడై యానాడచటనే నిద్రించెను.

తృతీయాశ్వాసము.

కొక్కొరోకో యను కుక్కుటారావమున లేచి, తన విలువిద్యా నిపుణతను జూపుటకై వచ్చి వేటాడ గోరు చెంచునాయకునితో మృగయావినోదము బెనగొన నరణ్యమునకు జనియెను.

కొంతసేపా యడవియందు వేటాడి, చెంచునాయకుని ప్రజ్ఞకు మెచ్చుకొని, విశ్రాంతికై యటవికి సమీపమున నున్న మాళవేంద్ర మానసార మహోద్యానోద్యానమున కేగెను. అపుడు వసంతఋతువు అరుణారుణ ప్రభలతో వసంతు నాహ్వానించు వనలక్ష్మిగా యన నచట విహరించుచున్న రాజసుత యవంతీసుందరిని జూచెను. చూచి తలోదరులచే విన్నందులకు తగినట్లు కనువిందొనర్చు నవంతిని గన్నందులకు సంతోషితస్వాంతుడై, యా యవంతీ మదవతి సఖులతో నాడు నర్మోక్తుల నులుకుచు, పుష్పాపచయశ్రమకు సానుభూతి జూపుచు, నామె సఖులతో సరసున గావించు జలక్రీడా వినోదముల కువ్విళ్లూరుచు, కందర్పశరావిద్ధుడై యా సుందరిని జూచి తహతహ పడ జొచ్చెను.

ఆ యవంతీ లతాంగియు నీతని జూచి, మరులుకొని, "యాతని చొకారపు మోవిపై గంటుసేయు కలకంఠి భాగ్య మెట్టిదో గదా! చక్కని రాకొమరులలో చక్కనివాడు. నరులలో, సురకిన్నరులలో, ముకుందనందన, పౌరందురులలో నీ ధరణీ ధరతమణి సౌందర్యమే హృదయంగమ"మని తలంచును.

ఇట్టి సమయమున నా యవంతీ మహిళాజనయిత్రి కూతురిని జూచుటకై వచ్చి; "కృపాయతలోచనా! తగవే తగవేగన వచ్చి;

యెంత నేపాయె నపాయమే యిది. రాచపట్టి కీపాటుపుట్టెంతి కింపగునుపాయముశే యిది, సువర్ణపుత్త్రి!" యని యంతఃపురమునకుఁ దోడ్కొనిపోయెను. తియ్యచెలువు చేయివిడిచి, బాదెలవొడ్డికి జనుదెంచెందమున నవంతీసతి మార్మోడ పెట్టి వెనుక వెనుకకు జూచుచు తల్లితో నిజగృహంబున కేగెను.

చతుర్థాశ్వాసము.

అవంతీ సుందరిని తల్లి తీసికొనిపోగా నిట రాజవాహనుఁడు తాలిమిదూలి యీ సుందరిని మనసు దీరునట్లనేక విధముల వర్ణించి తరుణీమణీ వియోగభోగ సమాగత మదన వేదనాక్రాంత నిజస్వాంతుండై తహతహ పడగా చంద్రోపల వేదికా తలంబున శైత్యోపచారంబుల దేలుచుండెను.

ఇట నవంతీకాంతయును హంసతూలికా తల్పంబున యపార చింతాపారావారడోలాయమాన మానస నౌకయై, కందర్పశరావిద్ధయై గృహారామావనికి రామామణిం దోడ్కొని చని, విరాళిమూలి మన్మథ చంద్రోపలంబనాదుల కొంత ప్రొద్దుపుచ్చి, ఇక్షుచాప పరితాప జాత రూప కలాపంబై యంతఃపురంబున నే కాంత చింతనుండ నా చెలి సఖు లాయవంతీ కాంతకు పటీర పన్నీర నీహార పూర కర్పూర కల్హార దళంబుల జెంగావి చెలువంజలువ గావింప నంతలో ప్రభాతంబాయెను.

అవంతీ చెలికత్తె "సఖి! రాజవాహనున కీపరితాప మెఱింగించి ఆతని దోడ్కొని రానా"యని పోయి మగధ నృపతిని గాంచి "మాచెలి నిన్నటివేళ నిచటనిన్ను గన్గొన్నది మొదలు విరహవ్యథ నొందుచున్నది. తగవే, నృపాలా! ఆ తరుణీమణి రెండవరతి, కుసుమకోదండుని మూడవ భుజంబు, దర్పకుని తుర్యోద్దండ తరశక్తి. శుకవేదండుని యైదవ బలాంగము. ఆరవ శరమే. గానము సొబగులలోల తేనెలవాన, సరస్వతీ కరవీణా తానపు టక్కు. అమృతవితానము తానై తగును. రతి మన్మథులవలె, భారతి బ్రహ్మలవలె మీ యిద్దఱికిని తగును.

అని యిట్లా బాలచంద్రిక, వినిపించిన విన్నపంబు విని నా రాజవాహనుండు ఆ బాలచంద్రికా తలోదరిని దుకూలాదుల సత్కరించి

నాల్గు మూన్నాళ్ళలో మాళవాధీశునకు నా పరాక్రమము జూపి, మీ యవంతి నాదరించెదనని చెప్పుమని పంపెను.

ఆ బాలచంద్రికవచ్చి నక్తందివాశ్రుధారాసిక్తను, నిరస్త ముక్తాహారను, గనుగొని "నీచలపట్టినట్టి పని నిశ్చలమాయెగదమ్మ, సత్య భాషా చతురుండగు నీ ప్రియుండు ద్విత్ర దివసంబులలోఁ గరుణింతు ననియెను. ఇక మరునోరుల కుల్కకుమ"ని యూరడించెను. ఆయవంతీ సుందరి సేదదేరి చిగురాకు మేపుదమ్మి దొమ్మిగా గ్రమ్మిన మిటారి దొరకటారివలె మెఱసిపోవు చుండెను.

అట్టియెడ నమ్మాగధేశు ప్రభువు ఉద్దండ చతురంగ బలంబుల గూడుకొని మానసార మానవపాలుని మీదికిం గదలి యవంతీపుర ప్రాంత తటాక తటాగ్రంబున దండువిడియించెను.

అవంతిపురమున సామంత మంత్రిపురోహిత పరిజనాది సకల సన్నాహములతో పట్టాభిషేక దామాభిరామమగు మంటపాభ్యంతరమున మానసార మహీపాలుడు గొలువుండెను.

ఈ సమయమున వసుమతీ పురాధీశ్వరనందను డా చేరువకు వచ్చెనని చారులు చెప్పిరి.

ఇదివిని, మంత్రులు "రాజవాహనునకు దగిన బసలుగుదుర్చుడు. ఇతడు శౌర్యప్రతాపనిధి; తండ్రివలెగాదు తాను తప్పెరుగడు. ప్రజలకు తలలోని నాలుక"యని చెప్పిరి.

అది విని రాజు "ఔరా మాగధరాజ కుంజరము నేడహంకారుడై మానసార హరిని మేలుకొల్పవచ్చెనా ? మొండిచెట్లు చిగురించినవి కాంబోలు. అంబులపొదు లిపుడునిండినవా ? భిల్లనాయకుని కుఱచెనా"అని పల్కెను.

(పంచమాశ్వాసము.)

మానసారుడు తన కుమారుని దర్పసారుని గతిపయ పరివారుని గావించి రాజవాహనుని మీదికి బంపెను.

ఆలబలము తెలగోలై తలతల మని దిండెల్ల హల్లకల్లోలమై పరదళముపైబడెను. మాళవ మాగధులు పరపు మార్గణములు వెక్కురూపులై రథ ధ్వజపాళిపైబడ నవి నుగ్గునూచములై పోయెను. భటచ్ఛ

టూంగములు వ్రీలెను. మదావళి దంతకుంతములు కూలెను. పోరు ఘోర
మారెను. రణరంగమండలి కళేబరముక్త రక్తము లేరులై పారెను.

మాగధుడు చండపరాక్రమంబున భటుల గీటడగించి, ఘోట
కములను గర్జించి, భద్రేభములను చెక్కులుచేసి, సైనిక శతాంగశ్రేణి
నుగ్గాడి, విక్రమోదగ్రుడై నురుమాడుచుండగా మానసారుడు యుద్ధ
రంగమునుండి మరలెను, ఫౌజు కకావికలై దిశలపరచెను. వెన్నిచ్చి
పారుచున్న మాళవ నృపతిని మగధరాజు కోటదాక తరిమి రేపు సర్వ
లగ్గయని ప్రకటించెను.

అప్పుడు మాళవ ప్రభుండు తన హాజీబులను రాయబారము
పంపెను. వారుపోయి "రాజాన్వయ గ్రామణీ! రాజహంసునికి క్షేమ
మా! మీకీ శ్రమమెందుకు, మీరొకచీటి పంపిన దిక్పతులెల్ల గప్ప
ములు గట్టరా? గ్రహగతిగాక మీకును మాకును గలహమేల. నీళ్ళను
విడగొట్టిన, గొట్టినవారే వేరగుదురుగాని, నిక్కైకమేయగును.

మీరు వినలేదుకాబోలు మా మానసార ప్రభుకుమార్తె అవంతీ
సుందరి నుబుసుపోకకు చిన్నప్పుడే, కలభాషిణీ! యెవ్వని పెండ్లాడె
దవన్న మగధ నృపాలునే యని చెప్పుచుండెడిది. పంచమి రాత్రి
లగ్నము సుమూహూర్తము. రాజ్యమున సగబాలా కుమారికి మాప్ర
భువు పసుపుకుంకుమన కొసంగియున్నాడనగా రాజవాహనుడానంద
కందళిత హృదయుండై యియ్యకొనెను.

అవంతీ సుందరీ సఖులు రాజునకు తలంటి అలంకరించి పెండ్లి
కుమారుని గావించిరి.

పాణవ రవంబు, పాటహ ధాంధణ్యము, మృదంగ తమ్మట
ఢక్కా శ్రేణీనినదము వీరణ రాణంబులతో భూనభోంతరాళము
భోరు కలిగెను.

పంజులు, పగలువత్తులు, ఆకాశ బాణములు చేబిరుసులు, వింజా
మర కోపులాకాశము నలంకరించెను

జననాథాగ్రణి మగధక్ష్మా భర్తకు పుత్రికను ధారపోసెను.

తళుకు కంకణ ఝణంఝణ నినాదములతో మత్తకాశిని
నృపోత్తంసోత్తమాంగంబున తలంబ్రాలు పోసెను.

రాజవాహను డవంతీ సుందరీ కలకంఠ పీఠిని మంగళసూత్రము నుగట్టెను.

సకలాగమ కావ్యకళానిధులు గ్రంథత్రయీనిధులు, సంభావింప బడిరి. నాగవల్లినాడు బంధువులు కాంచనాంబరములు, కట్నములు చదివించిరి. నృపతి కుమారునకు స్వర్ణఖండంబులగు గ్రామములను పసపునకొసగెను.

అంతట పల్లకి నెక్కి అవంతీకాంతతో మాగధుడు నిజగేహంబు ప్రవేశించెను. మానవ పతీంద్రు డవంతీసతితో ననవరతానందుడయ్యెను. అట్లుండి రాజవాహను డుత్తరవార్ధిని జయస్తంభంబు నిల్పి, నిజకాంతా సైన్యయుక్తుండై యాత్మపురి జేరి తలిదండ్రులు, నిజ ప్రజలు మెచ్చగా సమస్త రాజ్యపదవీసౌఖ్యంబు జెంది సుఖించుచుండెను.

కథా వి మ ర్శ న ము.

ఇందలి యితివృత్తము స్వకపోలకల్పితమువలె గానుపించుచున్నది. దీనికి సంస్కృత మాతృక కానుపించదు. సామాన్య నైసర్గిక విశేషములనే గైకొని యత్యంత రమణీయమైన కథాశరీరమును గల్పించి సాహిత్యరసపిపాసువులకు నితాంతానందమును సమకూర్చుటకై నీ కాకమాని కవి జూపిన భావనాశక్తి కళావైదగ్ధ్యము యతిలోక రమ్యముగా నున్నది.

కవిత్వధార, సరళమై, శ్రావ్యమై, స్వభావమధురమై, చిత్రమై, మకరందనిష్యందతుందిలమై, యతులిత రసప్రవాహభరితమై, మనోజ్ఞముగా నున్నది.

శిల్పకళకు పార్థివపదార్థ సంచయమువలె, కవికి శబ్దసంచయము రసోత్పాదకము. ఒక విషయమును వర్ణించుటకు సామాన్యశబ్దములు సరిపోయినను, నా భావమునే వెలార్చుటకు యమకాది శబ్దాలంకారము లను పయోగించుటచే కవిత శ్రుతిపర్వమై కవిప్రతిభ నుద్ఘాటించును.

మ. మెగమున్ మైసగమున్ సగౌర నగమున్ మేరూజ్జ్వల జ్జాటప
న్నగమున్ మిక్కిలి కన్నుగన్న మొగమున్ హర్మ్యాయుతానేక పా

డగమున్ గొమ్మల జిమ్మ మేల్తురగమున్ యాధోధిరాణ్ని(దితా
శుగమున్ రాజిలు రాజు మాదృశుల కిచ్చున్ శాశ్వతైశ్వర్యముల్.

క. ధీమద్భవాబ్ధి తరణికి
ధామతలత్తగణిక యవితరణికి భవన
(గామ (గాస (గావ
(గామ (గామణికి భరిత కౌస్తుభమణికిన్.

ఈ కవి శిల్పమున యమకాది శబ్దాలంకారములు (ప్రధానోపల
ములుగా వర్తించినవి. కవి అష్టాదశవర్ణన లవనాశమును గలిగించుకొను
నట్లే కథాశరీరమును సృష్టించెను,

1. పురవర్ణనము, సంతానవాంఛ, కలలో భగవత్సాక్షా
త్కారము.
2. పుత్రజననము, ఆతని పెంపుసొంపు, యువరాజ్యాభి
షేకము, మునిసేవ, భోజనము.
3. వేట, వనవిహారము, జలక్రీడ, అవంతీసుందరీసందర్శనము,
స్త్రీపురుష విరహము.
4. యుద్ధము.
5. సంధి, వివాహము.

వర్ణనములలో పెద్దనపోలికలు, రాజవాహన శిశుపోషణములో,
ముక్కుతిమ్మని ముద్దుపల్కులు, యుద్ధమున పాండురంగని పదగుంభన
ముల జాడలు (ప్రస్ఫుటముగా గానుపించుచున్నవి.

ఆస్తికుడై నిరంతరము విష్ణువును ధ్యానించు నీకవికి కలియుగ
మున (ప్రత్యక్షదైవమగు వేంకటేశ్వరుడు కన్నుమోడ్చు తరిని కలలో
నెదుట (ప్రత్యక్షమైన సందర్భవర్ణన మపాత రమణీయము.

క. (ప్రత్యక్షుండై నాపై
(ప్రత్యక్షర హ్యాగ్యగద్య పద్యసముద్య
త్కృత్యత్యక్షయ రచనాబ్ధా
(ప్రత్యక్షమఘణితిఁబై గృపారసమొల్కన్

నీవు కవిపట్టభద్రుఁడవు, నీ కెవ్వరీడు,

క. కృతిలో బ్రతిపద్యచమ
త్కృతిగలుగగ బలుకనేర్చు కృతినీవు మహా
కృతిమాకొనరుచు భాషా
కృతిభారవి, కాకమాని శ్రీమూర్తికవీ

అనగా

క. ప్రతిపద్య ప్రతివాక్యో
న్నతికావ్యము రాజవాహన విజయమట యీ
కృతికిం బతి శేషాచల
పతియట నేడింతకంటె భాగ్యముగలదే

అని చింతించి శ్రీవేంకటేశ్వరుని యాశీర్వచన ప్రభావమున

చ. పలికినపల్కులెల్ల బరిపాకము దప్పక ఖండశర్కరల్
ఫలములు జున్ను లుక్కెరలు పక్వములింక మనోహరంబులే
దలచిన పద్యమంతయు సుధారసమౌనట, వేంకటాద్రి రా
ణ్ణిలయుని కింకిటుం గృతిఘటింపక మానుట మాకునేటికిన్.

అని గ్రంథరచనమును గడంగెను.

ఈకవిది పండిత వంశము. ముత్తాత, తాతయు నుభయభాషా కవిత్వ తత్త్వనిధులు. ఈతడు కవిపట్టభద్రుడు. ఈతనికవిత్వమున,

చ. చోరున లంకిరియా విహ్వాతిసొంపు, మయూరుని సౌకుమార్యమున్
భారవికాంతి సంపదయు బాణు గుణాఢ్యతర ప్రయోగమా
దారిమురారి కోమలపదంబు ప్రసాదముగల్గునట్లుగా
భారతియిచ్చుగాత ! ప్రతిభారతి మత్కృతికిన్ జపత్కృతిన్.

అని భారతిని ప్రార్థించినందుకే కావ్యమున నాయా సొంపులు ప్రతిఫలించు ననేకఘట్టములు కానుపించుచు నేయున్నవి.

కవి మంగళప్రియుడు, అవంతీ సుందరికిని రాజవాహనునికిని ఐదురోజులు యథావిధిగా పెండ్లిజేయించి సంతృప్తిపడెను.

శా. కట్టె న్మంగళసూత్రిమజ్జకుల రాడ్గంధేభమాపూర్ణిమా
నిట్టీ కేంద్రిముఖీ వతంస కిలకంఠీ కంఠబీఠిం బికీ
ఘట్టాకధ్వని పుష్పదామ బిరుదం గుందాభహారన్ లగ
ద్ఘోట్టాణైకమృగీమదన్ స్మరకరాత్ముగ్రాంబుజ ద్రావికన్.

ఆంధ్రభాషా యోషమ్లేచ్ఛ భాషాల లనామణితో సాహచర్యము గలిగిన నా కాలమున నీకవి మాళవనాథుని రాయబారపు మంత్రులనిట్లు వర్ణించెను.

సీ. ఆగుల్ఫలలితంపు టంచుదోవతి కావి
యరచిట్టి పింజల కరుణ మెసగ
దళుకొంద నడుదట్టి దొర దన్నెడియింద్ర
గోపంబుసాపోసు లేపుమాప
వలిపంపు టంగిపై వలెవాటు వేసిన
పైఠాణితగటు దుప్పటి నటింప
దుగుపాటిగా వెన్క నిగనిల్పిచుట్టిన
నిడుదయందపుపాగ నీటుగుల్క

గీ. నుభయ కటముల శ్రీముద్ర లూర్ధ్వపుండ్ర
సంగతాంగార నవయవ క్షారలోహ
తాక్షణశ్రీల హేజీబు లపుడువచ్చి
రగణితస్థితిసాహేబు నగరికడకు.

మఱియొక ఘట్టమున;

అవంతిమహారాజనయిత్రివచ్చి పుత్త్రికతో

ఉ. వేయరుదెంచి కాంచి తగవే తగవేగన వచ్చి యెంతనే
పాయె నపాయమే యిది కృపాయతలోచన రాచపట్టికీ
పాయపు టింతి కింపగు నుపాయములే యివి సువర్ణపు
త్త్రి యని తోడుకొంచుఁ జనియెన్ సనయం దనయిష్టపుత్త్రికన్.

అని కుమార్తెనింటికి తీసికొనిపోవు నార్యసంప్రదాయ మిందుహృదయరంజకముగా వర్ణితమైనది. ఈకవి పాకకళా నిపుణుడు. భక్ష్యభోజ్య

-చోష్యాది భోజనప్రియుఁడు. ఈతడు రచించిన మూడు గ్రంథముల యందును భోజనముచేయు అరిటాకు మొదలుకొని అందువడ్డించు పదార్థములు భోజనానంతర తాంబూలాదుల వఱకును బహువిధముల రుచులూరునట్లు వర్ణించెను.

ఈతడు రచించిన బహుళాశ్వ చరిత్ర మెక్కడను లభింపలేదు. 1715 సంవత్సర ప్రాంతమున రచింపబడిన కూచిమంచి తిమ్మకవి ప్రణీత సర్వలక్షణ సారసంగ్రహంబునను 1790 ప్రాంతమున రచింపబడిన రంగరాట్ఛంద మనబడు లక్షణచూడామణి గ్రంథమున నుదాహరణములుగా గైకొను నాటికి ఆంధ్ర ద్రవిడ దేశములందునున్న బహుళాశ్వ చరిత్రము లభింపకుండుట శోచనీయము. శైలిదెలియుటకై సర్వలక్షణ సారసంగ్రహములో లక్ష్యములుగా గైకొనబడిన నీ దిగువ పద్యము లుదాహరింప బడుచున్నవి.

శా. అంచున్ రాయడివస్నె రాల్ ఫ్రలుగు జేడాసీనులూ తల్గొవం
బంచాస్యంబులుగల్గుపాపదొర గ్రామ్యబ్రహ్మచారుల్ దుఃఖా
ళించక్ బచ్చన వ్రాతలూడివడుమే ల్కిల్గట్టి మస్యంబు లా
చంచద్వ్యాహములుంచు మంటపము పంచంజేరి విశ్రాంతుడై.

క. లెక్కలు పెట్టఁగ వచ్చుం
జుక్కలుదద్భక్ష్యభోజ్య చోష్యాదుల క
మ్మక్కమతి లెక్కయెక్కడి
డక్కడి యొక్కొక్కకడి వెయారులు సేయుఁన్.

క. ఆరేమఁవగల చారుల్
నూరువిధంబుల రసావళుల్ వేయు వహు
ల్గాఱలు బచ్చళ్లుక్సిం
డూఱుంగాయలకు లెక్కయ్యున్ మరి కలదే

ఇట్లు,
నందిరాజు చలపతిరావు.

శ్రీ

పరమాత్మనే నమః.

రాజవాహనవిజయము.

ఇష్టదేవతాస్తవము.

(కాకమానిమూర్తి ప్రణీతము.)

శ్రీయధరోపరిం గుచగి
రిం గబరిం దరహాసవీటికా
చ్ఛాయల యింపుసొంపులయి
చందనకుంకుమ పత్త్రిరేఖలై
యాయతకుంద చంపకములై
తగఁ గన్గొను వేంకటేశ్వరుం
డా యిరుగంటిచూడ్కి భజ
నార్థితమంబు నదల్చుగావుతన్. 1

1. విష్ణుఁడు చంద్రసూర్యలోచనుఁడుగావున నాయన చూడ్కులు(చంద్ర సూర్యాతపములు) లక్ష్మీదేవ్యధర కుచ కబరులయందు వరుసగా దరహాస వీటికా చ్ఛాయలుగను చందన కుంకుమ పత్త్ర రచనలుగను కుంద చంపకములుగను శోభిల్లెనుట.

మ. మెఁగమున్ మైసగమున్ సగౌర నగమున్
మేరూజ్జ్వలజ్జూట ప
న్నగమున్ మిక్కిలి కన్నుఁగన్న మొగమున్
హాగ్మాశ్రయితా నేక పా
దగమున్ గొమ్మలఁ జిమ్ముమేల్తురఁగమున్
యాదోధిరాణ్ణిద్రితా
శుగమున్ రాజిలురాజు మాదృశుల కి
చ్చున్ శాశ్వతైశ్వర్యముల్. 2

2. అనేకపాద్ + అగము = వటవృక్షము, శివుడు దక్షిణామూర్తిలీలయందు వటవృక్షముక్రింద సనకాది మహాఋషులకుఁ దత్త్వోపదేశముచేసెను. ఆశుగము = బాణము. గాలి త్రిపురసంహార కాలమందు శివునకు విష్ణుబాణమయ్యెను, మెంగము = మెకము.

ఉ. సుద్దుల కన్నెకన్నగవ
చొక్కపుఁ జెక్కులు మోవి నొక్కవై
ముద్దిడువేళ మోవికిని
మోవికొఱంతఁ దలంచివేలుపుం
బెద్దకుఁ బంచవక్త్రుఁ గని
పెంచిన మేటికిఁ బంచవక్త్రివా
దద్దిర ! యంచునవ్వు చతు
రాస్యుఁడు మాకుఁ జిరాయు వీవుతన్. 3

3. శివుఁడు భైరవ లీలయందు బ్రహ్మయొక్క యైదవతలను ద్రుంచి నందున బ్రహ్మ సరస్వతి మొగము ముద్దుబెట్టుకొనునప్పుడా వెత్తిని బంచవక్త్రుఁడు (శివుడు) ఒకప్పుడు తన లలాటమునఁబుట్టిన

సంగతిని సరస్వతికిదెల్పి మాటుచున్నాఁడు. పంచవక్త్రి = అయిదు మోములుగలది (విశేషము వాక్కులుగలది. చతురాస్యుఁడు = నాలుగు మోములుగలవాఁడు. చతురమైన వాక్కులుగలవాఁడు.)

సీ. ఇందిరామదిరాక్షి ♦ కీడాపు నీలంపు
మేడచుట్టు ప్రహారి ♦ గోడయనఁగఁ
దనచేతి కెల్లప్పు ♦ డును లోనుగా రమా
తరుణివైచిన వల ♦ త్రాడనంగ
నలమేలుమంగ స ♦ య్యాటంబునకు వైవఁ
దాల్చిన పొగడపూ ♦ దండయనఁగ
మున్నీటి కన్నెయన్ ♦ పెన్నిధానంబు దూ
గుటకు వైచిన యట్టి ♦ గొలుస నంగ
గీ. భరితకౌస్తుభ దినమణి ♦ పరిధి యనఁగఁ
దనుఘనాశ్రిత మఘవ కో ♦ దండమనఁగ
వేంకటాధీశు నురముపై ♦ వినుతిఁగనిన
వైజయంతిక మాకిచ్చు ♦ వైభవములు. 4

4. లక్ష్మికి విష్ణువక్షస్థలము నీలపుమేడగఁ జెప్పఁబడెను. పరిధి= సూర్యచంద్రులచుట్టు కట్టుగుడి. విష్ణువు వక్షస్థలమందుండు కౌస్తుభ రత్నమనెడు సూర్యునకు వైజయంతి కామాలిక పరివేషముగనుండెను. కుస్తుభము = సముద్రము. అందుఁబుట్టినది కౌస్తుభము.

ఉ. అచ్చికఁ జన్నుద్రావుటకు
నొఁదల భూత్కృతిఁ జల్లుకొన్న పా
లచ్చటఁ గ్రొన్నెలందగు సు
ధావళిదెల్పఁగ గారితాళి బల్

పచ్చు నిజాననంబు గను
పట్టిన మార్కొను దంతియంచుఁ గో
విష్టచ్చు గజాస్యుఁడిచ్చు కృతి
శిష్టవచో రచనా చమత్కృతుల్. 5

5. అచ్చికన్ = కొరంతతో, వినాయకునకు శిరస్సునఁ జంద్ర శకలమున్నది. "బాలేందు శకలోత్తంసం వందేహం గణనాయ" కమ్మని యున్నందున నందలియమృతము నెత్తిపైఁజల్లుకొన్నపాలుగఁ జెప్పఁబడెను.

ఉ. చోరు నలంక్రియావిహృతి
సొంపు మయూరుని సౌకుమార్యమున్
భారవి కాంతిసంపదయు
బాణగుణాఢ్యతర ప్రయోగ మా
దారి మురారికోమల ప
దంబు ప్రసాదముగల్గునట్లు గా
భారతి యిచ్చుఁగాతఁ బ్రతి
భారతి సత్కృతికిం జమత్కృతిన్. 6

6. చోరుఁడలంకారములు సంగ్రహించుననియు, మయూరుని యందు సౌకుమార్య మున్నదనియు, భారవికిఁ (సూర్యునకు) గాంతి సంపదగలదనియు, బాణమునకు గుణ సంబంధంబును బ్రకాశగవై చిత్ర్యంబును గలదనియు, మురారి (విష్ణువు) ఈయునకు పద్ + అంబు= పాదమందలి నీటి స్వచ్ఛత గలదనియు, స్వభావోక్తి గ్రహించుటచేఁ జోరకవికవిత యుపమాద్యలంకారభూయిష్ఠమనియు, మయూర కవికవిత సుకుమారము అనఁగా మృదుశబ్ద భూయిష్ఠమనియు, భారవికవిత ప్రకాశంబుగలదనియు, బాణ కవిత్వంబు ప్రయోగలక్షణ సమృద్ధిగల దనియు, మురారి కవిత మృదుపదభూయిష్ఠమనియు గ్రహింపవలయును. ప్రతిభ = బుద్ధివిశేషము.

సీ. జలరాశిలంఘనో ♦ జ్వల జవంబున నెవ్వఁ
డలరె మరున్మనో ♦ హరత దోఁప
లంకాహరణవేళ ♦ లలితాత్మ శౌర్యంబు
మున్నెవ్వఁ డకలంక ♦ ముగ ఘటించె
ముద్రిక నిజశిరం ♦ బునఁ దాల్చినాఁడెవ్వఁ
డిల రామమహిజాని ♦ హితముగాఁగ
లక్ష్మణ ప్రాణాని ♦ లము నిల్పె నెవ్వాఁడు
తనదు గాత్రంబు పా ♦ వనముగాఁగ

గీ. నట్టిరఘురామ సూచనా ♦ హర్ష బాష్ప
మోచనాఖండ గండాభి ♦ షేచనాంత
లోచనాంతర రుచిచారు ♦ లోచనాంతుఁ
జంద్రగిరికోట హనుమంతు ♦ సన్నుతింతు. 7

7. మరున్మనోహరత = దేవతల కింపయ్యెననియు తండ్రియగు వాయుదేవుఁడు సంతసించెననియు, అకలంకముగ = నిష్కలంకముగ ననియు, సుకరహితమైన లంకగలదిగఁజేసెననియు. ఈ యనగాత్రము పవన సంబంధముగానఁ బ్రాణానిలంబు నిల్పెననిభావము. రఘురామ... నాంతు = రాములవారు చేయు సన్నుతలవలననైన యానందబాష్పముల యొక్క విడుచుటచేఁ దెంపులేని గండాభిషేచనంబు అవధిగాఁగల నేత్రంబులలోని కాంతిచే నందమైన కనుగొలుకులుగలవానిని.

సీ. జంభారి దంభోళి ♦ ఝళిపించి నిప్పుకల్
రాల్చిన నొకయాక ♦ రాల్చినాఁడు
జగములెల్ల నడంగఁ ♦ జరియించు నల్లని
మోపవలీలమె ♦ మోచినాఁడు

బరువు తానెఱిఁగిన ♦ శరముచుల్కఁగఁ జేసి
మృడునకుఁ బుర జయం ♦ బిచ్చినాఁడు
ద్విరసనాళికి వేల్పు ♦ వెరసూటి సుధనాచి
రెల్లులో నట పార ♦ జల్లినాఁడు
గీ. పక్షమెడలింప మెడఁద్రొక్కి ♦ పట్టనంప
కట్టెపాల్సేయఁ దనుగన్న ♦ యట్టివారి
కపకృతియొనర్పనుమ్మి ♦ కృతాపరాధుఁ
బ్రోవనన్నాఁడె నను నేఁడు ♦ పులుగుఱేఁడు. 8

8. గరుత్మంతుడు నిజాపరాధుల కపకృతిచేయక యుపకారమే చేసెను. అపరాధినైన నన్ను మాత్రము రక్షింపఁడా! ఇంద్రుఁడు ఱెక్క తెగవ్రేయవచ్చినను, గాద్రివేయులు మెడద్రొక్కుచుండినను, రుద్రుఁడు బాణముపాలుచేసినను, తనవారికి (ఉరగులకు) దేవతలు అపకృతి చేయుచున్నను, వారికి వరుసగా నొక యాకనేరాల్చెననియుఁ, గ్రిందఁబడవేయక కాద్రవేయులను మోచెననియు, రుద్రునకుఁ ద్రిపురవిజయమిచ్చెననియు దేవతలను సుధ తిరుగఁదీసికొని పోనిచ్చెననియు, నభిప్రాయము.

సీ. బలుదూది నింపని ♦ పరుపు పెంపెవ్వాఁడు
నవరించె వటపత్ర ♦ శయనునకును
గదలని విరివి మో ♦ పదిమోచి భారంబు
జవికెనెవ్వాఁడు వి ♦ శ్వంభరునకు
సుత్తెవాటుల వారు ♦ లెత్తనిసొమ్ము సొం
పలరించె నెవ్వాఁడు ♦ సాంబునకును
శిబి ముఖంబున వన్నె ♦ జిగిఁజల్లు విల్లెవ్వఁ
డందిచ్చె రఘురామ ♦ హతధనునకు

గీ. భాష్యమెవ్వఁ డొనర్చె శే ♦ బ్దంబుకొదువ
లడఁచెఁ బాణిని మునికిఁ గా ♦ త్యాయనునకు
జనుము సారస్వతము వాకు ♦ స్వప్నమున నొ
సంగినాఁ డెవ్వఁ డప్పేల్పు ♦ సన్నుతింతు. 9

9. కదలనివిరివి మోపు = భూమి, జవికె = తేలికపటి చె. సుత్తెవాటుల వారు లెత్తనిసొమ్ము = సుత్తిదెబ్బచేఁ బిటె త్తనిసొమ్ము శేషాభరణమనుట. శిఖి...విల్లు = మేరువు రామహితధనుఁడు, శివుఁడు పూర్వ మొకప్పుడు వాయువుచే మేరు వెగిరిపోకుండునట్లు శేషుఁడు, వలఁగొని కాపాడినట్లు పురాణగాథ గలదు. కాత్యాయనుఁడు = వరరుచి.

గీ. సూత్రవార్తిక భాష్యముల్ ♦ సొరిదిఁ జేసి
నట్టి పాణినిమౌనిఁ గా ♦ త్యాయనర్షి
శేషభోగిని సన్నుతుల్ ♦ చేయువాఁడఁ
జతురశబ్దప్రయోగ్యతా ♦ సంపదలకు. 10

10. శబ్దప్రయోగ చాతుర్యమునకై పాణిని, కాత్యాయనాదులను స్తుతించుచున్నాడు.

ఉ. శ్రీరఘురామ కావ్యకృతి
సిద్ధవిధిజ్ఞుఁ బరాశరాత్మజున్
భారవిఁ గాళిదాసు శివ
భద్రు మురారి మయూరు బిల్హణుం
జోరుని మల్హణాది సుర
సూక్తికవీంద్రులఁ గొల్చి యెంచెదన్
భారత కర్తృతాచరణు
నన్నయఁ దిక్కన నెఱ్ఱనార్యునిన్. 11

11. ప్రతిభా శ్రుతిభాషిత భారతీంద్రులు = బుద్ధి విశేషమందును, వేదవాక్యములయందును, బ్రహ్మదేవులు, దర్శనము = శాస్త్రము.

చ. ప్రబలమతి న్నుతింతుఁ బ్రతి
భా శ్రుతి భాషిత భారతీంద్రులం
గబళిత సర్వదర్శనులఁ
గావ్యచమత్కృతి కాళిదాసు ల
న్నిబిడ తపోవిలాసులఁ దృ
ణీకృతవాదులఁ గాకమాని రా
మ బుధవిభుం బ్రబోధ సుధి
మత్ప్రపితామహునిం బితామహున్. 12

12. మూర్తికవియొక్క ప్రపితామహుఁడు రామనామకుఁడు, పితామహుఁడు ప్రబోధనామకుఁడు.

దుష్టకవి నిందనము

సీ. తన వచోరచన లెం ♦ తయు నెఱింగింపఁడు
తమిని రంధ్రాన్వేష ♦ ణమున కుబ్బు
శబ్దంబు నెరపు నె ♦ చ్చటికిఁ జేరఁగరాఁడు
నలికళానిధి దర్శ ♦ నమున కులుకు
మొదలేరుపడఁ బాద ♦ ములు ప్రయోగింపఁడు
కులదీపకాసహ్య ♦ గుణము లెంచు
బోధ దూరులయిండ్ల ♦ భూషణంబులు దాల్చు
సరస విద్యవిచార ♦ గరిమఁ జనఁడు

గీ. పరవినీత ప్రబంధకుల్ ♦ భంగపఱుప
మొగిసి ప్రాసంబు చేతనే ♦ మోసపోవు
సాధుజనసంచిత పదార్థ ♦ చౌర్యరతుఁడు
మైత్రికి నమైత్రికిని ధాత్రిఁ ♦ బాత్రమగుచు. 13

13. కుకవికిని దొంగవానికిని అభేద్యము. ఎఱింగింపఁడు = శబ్ద రచన తెలియకుండునట్లు చేయును, చోరుఁడు నిశ్శబ్దముగనుండును. తమిని = కోరికతో, రంధ్రాన్వేషణము=లోపములు వెదకుట, రాత్రి యందు కంతలు వెదకుట, శబ్దంబు = మాట, ధ్వని, కళానిధి=పండితుడు చంద్రుఁడు, దర్శనము = శాస్త్రము, చూడ్కి, మొదలేలుపడ పాదంబులు ప్రయోగింపఁడు=పద్యపాదములు సరిగానుంచఁబడవు. ముంగాళ్ళమీఁద నడచును. కులదీపకుల నసహ్యించుకొనును=దీపములుచూడ నిష్టపడఁడు. తెలివిలేనివారికడ నలంకార సత్కారమును బొందును. మెలకువగనివారి యిండ్లసొమ్ములు దోఁచును. రసము = గుణము (శృంగారాదులు), ప్రేమ ప్రబంధములు=గ్రంథములు, కట్లు, ప్రాసము=పద్య పాద ద్వితీయాక్షరము, ఈటె. పదార్థంబులు = పదములు, అర్థములు ద్రవ్యములు.

వ. అని యిష్టదేవతా వందనంబును, శిష్టకవిజనాభినందనంబును, దుష్టకవి నిందనంబునుం గావించి యొక్క కావ్యకథనంబునకు గ్రథనంబు సమకట్టియున్న సమయంబున 14

14. గ్రథనంబు = కూర్చుట.

సీ. తన తనూరుచిపైనిఁ ♦ దగ నుల్లసిలు గుల్ల
కావినాఁ గన కాంతి ♦ కంబు దనరఁ
గరముల శంఖచ ♦ క్రంబులు భుజముల
వ్రాలిన హంస చ ♦ క్రములఁ దెలుప

మును మ్రింగిన దవాగ్ని ♦ నన వచ్చెనా నురో-
గణమునఁ గౌస్తుభ ♦ మణి వెలుంగ
నలిక పత్త్రాంత్యద్వ ♦ య లిఖితశ్రీల క్రిం-
దటి పూలన శ్రుతికుం ♦ డలము లమరఁ
గీ. జల్లచూపుల కాంతా మ♦తల్లి నాదు
తల్లి యలమేలుమంగ కై ♦ దండఁ గొనుచు
బన్నగ నగాధ్యుఁ డేనింత ♦ కన్నుమోడ్చు
తరినిఁ గలలోన నెదుటఁ బ్ర ♦ త్యక్షమయ్యె. 15

15. గల్లకావి = నీరుకావి, అంశుకంబు = వస్త్రము, విష్ణువు కృష్ణావతారమునఁ గాఁ బుచిచ్చుమ్రింగెను. నన = చిగురు, యిట పత్త్రి కాంత్యంబులరెంటను వ్రాసిన శ్రీకారంబులు చెవులక్రిందనున్న పూలవలె గుండలంబు లుండెను.

క. పత్త్యక్షంబై నాపైఁ
బ్రత్యక్షర హృద్యగద్య ♦ పద్య సముద్య
త్కృత్య క్షయ రచనాబ్దా
ప్రత్యక్షమ ఫణితిఁబైఁ గృ ♦ పారస మొల్కన్. 16

16. ఆబ్ద, అపత్రితి, అక్షమ, ఫణితిన్ = మేఘముయొక్క అసమానమను, సహింపరానిదియు నైన ధ్వనితో.

సీ. గుణధన్యు గౌండిన్య ♦ గోత్రు నాపస్తంబ
సూత్రుని వెలనాటి ♦ గోత్రచరితుఁ
గాకమానీమహా ♦ గ్రామాబ్జ మిత్రుఁ బె
న్నేకుల వార్ధి తా ♦ గా కళత్రు

సరస విద్వత్కవి ♦ సార్వభౌముని రామ
బుధ సంభవునకుఁ బ్ర ♦ బోధ సుధికిఁ
బౌత్రుని పినరామ ♦ భద్రాగ్ర జన్ముడై
నట్టి శ్రీరామ లిం ♦ గాఖ్యుఁ డిమ్మ
గీ. మాంబికకుఁ బుత్త్రి సూర్య నా ♦ రాయణ ద్వ
యైక సహజన్ము నుభయ భా ♦ షా కవిత్వ
తత్త్వనిధి నన్ను మూర్తి వి ♦ ద్వత్కవీంద్రు
హర్షమునఁజూచి యిట్లని ♦ యానతిచ్చె 17

17. కాకమాని గ్రామమున ప్రఖ్యాతుడగు మూర్తికవి వంశ వర్ణనము.

గీ. అనఘమణి కాకమాని రా ♦ మాహ్వయుండు
నీకు ముత్తాత, యుభయ భా ♦ షాకవిత్వ
తత్త్వనిధి ప్రబోధుండు పి ♦ తామహుఁడిఁక
నీవు కవిపట్టభద్రుండ ♦ వెవ్వరీడు. 18

18. అనఘమణి = నిర్దోషులలో

క. కృతిలోఁ బ్రతిపద్యచమ
త్కృతి గలుగఁగఁ బలుకనేర్చు ♦ కృతివీవు మహా
కృతి మాకొనరుచు భాషా
కృతి భారవి కాకమాని ♦ శ్రీమూర్తికవీ ! 19

19. కృతి = కవిత్వంబు నొనర్చుట, విద్వాంసుఁడు, అంకిత మిచ్చుట. భాషాకృతి = వాగ్దేవతా స్వరూపుఁడా, భారవి- కాంతికి- సూర్యుఁడా.

ఏదేవు చేకత్తి ♦ ఋభురాజపౌత్రు భా
మకుఁ జల్లచేతుల ♦ మంత్రసాని
యేదేవు నాభి పూ ♦ విగురు జేజేబువ్వ
కొ్రివ్వఁగలయయ్య ♦ కవ్వగారు
గీ. సేవ కేదేవుఁడొందె న ♦ ర్చావతార
మట్టి శ్రీ వేంకటాచలా ♦ ధ్యక్షునకును
బరమమూర్తికి మామక ♦ భవ్యకావ్య
కన్యకళ్యాణమొనరింతు ♦ గౌరవమున. 24

24. ఏదేవు... విష్ణునేత్రద్వయము చంద్రసూర్యులగుటచే లక్ష్మీకుటీరపుఁదలుపునకుఁ గుంచెకోలగఁ జెప్పఁబడె. ల

ఇయ్యది విష్ణుదృష్టి ప్రసరణముచే ముకుళించుచు వికసించుచు నుండుననుట. కొందఱు మురారికవి మురారి దృష్టి ప్రసరణచేఁ దన్నాభికమలము దృష్టిప్రసరణ సమకాల వ్యాప్తింజేసి ముకుళన వికసన వ్యాపారాశ్రయంబగుటచేఁ దానికి గుంచెకోలసన్నిభత్వము సంపాదించెను, గానఁ దత్కుటీర కవాట హోరవాకిలిగ నుండుననియుఁ గుంచెకోలతో నిమిత్తము లేదనియు మఱి కొందఱు కుడికన్ను మూసి యెడమ కంటను నెడమ కన్నుమూసి కుడికంటను జూచుచుండుం గానఁ గుంచెకోల యనగత్యము కాదనియుఁ జెప్పుచుండిరి. విష్ణువు విశ్వరూపుఁడుగాన విశ్వప్రత్యక్ష ప్రమాణముబట్టి చంద్రసూర్యగతి కాలభేదముచేఁ బద్మము ముకుళించుటయు వికసించుటయుఁ గలుగుచున్నది గావునఁ గుంచెకోల యనుట యవసరమనియే నా యభిప్రాయము. విష్ణుపదమున గంగపుట్టినదనియు దానికి శివుఁడు మగఁడనియు నుండు గాథనుబట్టి విష్ణుపదాబ్జము శివునకు సాలంకృతకన్యాదాతగా నభివర్ణించినాఁడు. కూఁకుదము = సాలంకృతకన్యాదాత. ఇందిరాపుత్రిక = గంగ. ఇంద్రున కర్జునుఁడు పుత్రుఁడనియుంటచే నభిమన్యుఁడు పౌత్రుఁడు వానిభార్య యుత్తర; ఈమె గర్భిణిగనుండుతఱి యశ్వత్థామ ప్రయోగించిన పాండవనిర్మూలనాస్త్రము తద్గర్భస్థుఁడయిన శిశువును వేధించు

యుండఁగా విష్ణువు కాపాడెను. అందుచే నాయనచేకత్తి చల్లచేతుల మంత్రిసాని. విష్ణు నాభికమలంబున బ్రహ్మయు బ్రహ్మలలాటంబున రుద్రుఁడును పుట్టినందున నదిశివున కవ్వగారు. జేజేబువ్వక్రొవ్వెద గలయయ్య = చంద్రుఁడు జుట్టునగలదేవుఁడు (శివుఁడు)

ఉ. ఈక్షితిమున్న సత్కవుల
నేకులు హా కవితా లతాంగులన్
లక్షలొసంగియున్కి యధు
నాతన కావ్య వధూటి వేంకటా
ధ్యక్షుఁడు పాటిసేయఁడు గ
దా! యన నేటికి నెట్టివాఁడికిం
బక్షము పిన్న భార్యపయిఁ
బాయక యుండుట యొంత యొంతయున్ 25

25. అధునాతన = ఇప్పటి.

ఉ. చెప్పిన పద్యమెల్లఁ జెవిఁ
జేర్చివిను న్వినడోఁకు గల్గినం
దప్పులు గిప్పలెన్నఁ డొక
నాఁడును నాఁడును నేఁడు వేఁడుచో
నప్పన నెట్టిపో డఁడగి
నన్ని వరాలిడుఁ గొండమీఁది తి
మ్మప్పని వంటి కావ్యపతి
యబ్బుట యబ్బుర మిబ్బుధాళికిన్. 26

26. డోఁకు = సంశయము. నెట్టిపోవు = తోసికొనిపోవు. తిమ్మప్ప = తిమ్మ, అప్ప = అందమయిన యయ్య.

చ. పలికిన పల్కులెల్లఁ బరి
పాకము దప్పఁగ ఖండ శర్కరల్
ఫలములు జున్ను లుక్కెరలు
పక్వము లింక మనోహరంబులే
దలఁచిన పద్యమంతయు సు
ధారసమానఁట వెంకటాద్రిరా
ణ్ణిలయుని కింకిటుం గృతి ఘ
టింపక మానుట మాకు నేటికిన్. 27

27. పరిపాకము = అంతటపక్వమగుట.

వ. అట్టి చుట్టుకైదువ జగజెట్టికి విడిదిపట్టయిన పెట్టె
బెట్టు దిట్ట గట్టు కట్టుమట్టు దిట్టతనం బెట్టిదనిన.

28. చుట్టుకైదువ జగజెట్టి = చక్రాయుధంబుగల మహాశూరుఁడు. పెట్టెబెట్టు దిట్టగట్టు = శేషాద్రి. కట్టుమట్టు = కడుదృఢమయిన

సీ. శ్రీఖండ నగ పటీ ♦ రాఖండసౌరభ
వ్రజదాయి యేగట్టు ♦ వంటచెఱకు
నాసత్య సుఖవర్తి ♦ నాసత్య భైషజ్య
జీవాతు వేగట్టు ♦ చేమచెట్టు
రమణీయతర శచీ ♦ రమణీ రమణమణి
కుట్టాక మేగట్టు ♦ చెట్టుటాయి
ధూర్జటి స్ఫుటజటాం ♦ తర్జటీవాటి సిం
ధు స్పర్ధి యేగట్టు ♦ దోనల నీరు

గీ. వ్యాస వాల్మీకి శాండిల్య ♦ వాలఖిల్య
[illegible]కెల్ల మంత్రోప ♦ దేశకర్త
ల[illegible]న నేశైలమున నుండు ♦ లనగ దనరు
[illegible] వేంకటగిరికొని ♦ యాడ దగదె. 29

29. శ్రీఖండ నగపటీ రాఖండ సౌరభ వ్రజము = మలయాద్రి యం[illegible] చందనంబునకుఁ బూర్ణమయిన పరిమెళ సమూహము. నాసత్య... జీవాతువు = దేవవైద్యులయొక్క సుఖప్రవర్తనచే యథార్థమయిన వైద్యమునకు జీవనౌషధము. రమ.. కట్టాణము = మిక్కిలి మనోహరమయినట్టియు శచీకాంతాప్రియుఁడగు నింద్రునికంటి ఆనగా నిండ్రనీవలె నల్లనయిన మణులకు భేదకములు. ధూర్జటి... స్పర్ధి = శివుని స్ఫుటమగు జడలలోని జడలపంక్తియందున్న యేటితో స్పర్ధచేయునది. ఉంకులు = ఊనుకులు (ఊసికిపట్లు)

ఉ. సంకలి తాంబు తామరస
షాను గభీర కుమార దారికా
భ్రంకష నిష్కళంక ఝుర
పాప వినాశన తీర్థసేవనా
ధ్యంకరణాత్మ భూభువన
యావత కల్ప రసాల కేళి డో
లాంకట సద్విశంకటత
రైలము వేంకటశైలమొప్పగున్. 30

30. సంకలిత... దండాన్వయము. ఒప్పినయుదకమును బద్మములును గలదియు. చరియలయందలి లోతయిన చిన్న దోనలనుండి వెలువడి యాకసమునొరసెడు తేటయయిన ప్రవాహములు గలదియు, పాపమును బోగొట్టునదియునైన, పుణ్యస్థలములను సేవించుటచే సంపన్న

రాంద్రంగా జేయఁబడిన సత్యలోకస్త్రీ సంఘముచేఁ గల్పింపఁబడిన చెట్లయందలి తూగుటుయ్యెలలయొక్క గురుతులై యొప్పుచుండెడు కడుదాపుననున్న యేలకు తీగెలు గలది. ఇదివేంకటశైలమునకు విశేషణము.

సీ. ఏచెట్టు ఘూచిన ♦ హిత గంధ చందనా
బేరాలుగనుఁగొన్న ♦ నింద్రమణులె
యేజంతు వీక్షింప ♦ మృగనాభి మృగరాజ
మేదొనఁగన్న గం ♦ గోదకంబె
యేతీర్థ మరసిన ♦ వృజిన ద్రుమ కుఠార
మేచఱియను గన ♦ హీరమయమె
యేమండపముఁజూడ ♦ వామాచలోపమం
బేబుషి దర్శింప ♦ భృగు నిభుండె
గీ. భోగములకండ యలవేల్పు ♦ బువ్వ దండ
పతితులకుబొండ పేదల ♦ పైఁడికుండ
తమము రేమొండ విబుధామృ ♦ తంపుటుండ
కొండమాత్రంబె తిమ్మప్పఁ ♦ డుండుకొండ. 31

31. ఏచెట్టు ... భోగములకండ = భోగముల కాస్పదము. అలవేల్పుబువ్వ దండ = చంద్రునకు సమీపము. పతితులకుబొండ = పాపాత్ములకు సంకెల. పేదలపైడికుండ = బీదలకు బంగారుతో నింపిన కడవ. తమము రేమొండ = అజ్ఞానమనెడి చీకటికి వెన్నెల. ఇటఁ దమము శ్లిష్టరూపకము. విబుధామృతంపుటుండ = పండితుల కమృత ఘుటిక. తిమ్మప్పఁడు=అందమయిన దేవుఁడు.

సీ. తన పైడిగోపురం ♦ బనుడిన సేవార్థి
గడికి సుమేరు శం ♦ కాప్రదంబు

తన బలిపీఠ మా ♦ ర్ద్రి దుకూల పతితాంధ
బధిర వంధ్యా పంగు ♦ పరివృతంబు
తన మహానసము నూ ♦ తన ఘృతాత్తాలంబ
సౌరభ్యవాసి తా ♦ ళావలయము
తన గర్భగృహము చం ♦ దన చంద్ర సాంకవ
కుంకుమ మృగనాభి ♦ పంకిలంబు
గీ. గాన నేదేవళంబువేం ♦ కట నగమున
వెలయఁ గనుపట్టునట్టి కో ♦ నెల వసించు
దేవుఁ డలమేలుమంగా మ ♦ నోవిభుండు
దొలఁచు జన్మాంతరానంత ♦ దుష్కృతములు 32

32. చంద్రి=కర్పూరము. సాంకవము = పునుఁగు.

క. అప్పప్ప చూడవలదా
యప్పని కోవెల పటీర ♦ హైమ జలంబుల్
కప్పురము పునుఁగు మృగమద
మెప్పట్టున తావిగల్గు ♦ భృగు దివసమునన్. 33

33.అప్పప్ప=ఆశ్చర్యవాచకము. భృగుదివసము = శుక్రవారము

సీ. జన్మజన్మార్జిత ♦ చటుల పంకంబు గో
రాడఁడేవృషభాచ ♦ లాగ్రవాసి
పక్షంబున దరిద్ర ♦ భావాహి ద్రుంపఁడే,
గరుడ వసుంధరా ♦ ధర విహారి
యాపదాసాధ్య వా ♦ తాది రోగంబులఁ
దూలింపఁడే శేష ♦ శైలభర

భూతాది శంకా ని ♦ రాతంక గహనంబు,
హరియింపఁడే వేంక ♦ టాద్రి నాథుఁ
గీ. డమృతనిధిఁ జూపఁడే యంజ ♦ నాగ విభుఁడు
భద్రమూర్తి యమృతహారి ♦ భవ్యకీర్తి
చక్రి శుచినామధేయుండు ♦ జడ మరీచి
కంకణముగట్టినాఁడు ర ♦ క్షణము సేయ. 34

34. తిరుమలకొండకుఁ బర్యాయములు, వృషభాచలము, గరుడాచలము, శేషాచలము, వేంకటాచలము, అంజనాచలము. ఈయైదిఁటికి నైదుశక్తులుగలవు. అవేవన, వృషభమునకుఁ బంకంబుగోరాడుట, గరుడునకుఁ ద్రుంచుట, శేషునకు వాతాదిరోగంబులఁహరించుట, వేంకటునకు భూతప్రేతాది భయ నివారకత్వము, అంజనమునకు నిధులఁగనుపఱచుట. పంకంబు=పాపంబులనెడు బురద. శ్లిష్టరూపకము, వాతము=గాలియును వాతరోగము, శ్లిష్టరూపకము. అమృతనిధి = మోక్షమనెడు నిక్షేపము, భద్రమూర్తి = మంగళస్వరూపుఁడు. వృషభరూపుఁడు = త్రిపురసంహారకాలంబున ఘోరరథంబు దిగఁమకొని పోవుచుండ వృషభమయి మోచెననియుఁగలదు. అమృతహారి = గరుడస్వరూప బోధకము. భవ్యకీర్తి = అసాధ్యవాతాది రోగహరణ జన్యమయిన యశస్సు కలవాఁడని. చక్రి=శుచినామధేయుఁడు. ఇదిభూతాది శంకాగహనచ్ఛేదన దహనసూచక విశేషణము. జడమరీచి= ఇది అంజనాభి వ్యంజకము.

సీ. అఱుగునోయనక క ♦ ట్టానియొంట్లడిమోఁగాఁ
జేరెఁడు బియ్యాల ♦ జియ్యచెలియ
సమయునోయనక కాం ♦ చనశాటిఁగ ట్టెఁగాఁ
దోమని పళ్ళెల ♦ దొర లతాంగి
ధనమెంత దఱుగునో ♦ యనఁ డింతివెచ్చమా
వడ్డికాసుల వెర ♦ వడికిఁ గలికి

కానుక సొమ్ములోఁ ♦ గలఁ డన్నిఁట శిఖిలో
యామటమోటు మ్రొక్కు ♦ లయ్యయబల
గీ. యనుచు నగి మ్రొక్కునరు వేంక ♦ టాధినాథు
నక్కడికి నలుహారిదము ♦ యన్నుమగని
చక్రికుధరోత్తమము నదు ♦ చక్కిఁ కెక్కి
చక్క ముక్కోటి కరుదెంచు ♦ సౌరసతులు. 35

35. కట్టాణిమొంట్లు = మౌక్తిక విశేషములతోఁ గట్టినచౌకట్లు. చేరె...జిహ్వ్య. ఆదిభిక్షువు (శివుఁడు) పార్వతి హిమవత్పుత్రి గాన నా తండు రత్నపుగనియని యెఱుంగునది. తోమనిపళ్లేలదొర = అగ్నిహోత్రుఁడు. అనగా స్రుక్స్రువాజ్య శరావములు (అగ్నికార్య పరికరములు) అవిదారు మృద్వికారంబులగుటచేఁ దోమఁబడవు. అగ్నిహుతుఁడుగాన సువర్ణ శాట్యుత్పాదకుఁడని భావము. వీని లతాంగి = స్వాహాదేవి. ఇందయనును = పుచ్చుకొమ్మనును. వడ్డికాసులుగొనువాఁడు = కుబేరుఁడు. ధనపతిగనుక ఋణప్రదాతయై వడ్డి తీసుకొనునని భావము కుబేరుభార్య చిత్రరేఖ. కానుకసొమ్ము లోఁగలఁడు = కానుకలుగా వచ్చు పదార్థములు లోపలఁగలిగి యున్నాఁడు. అవిబహిః ప్రకాశములుగాక యుండెను. అన్నిట మ్రొక్కులయ్య యబల = సూర్యభార్యయగు ఛాయాపిదేవిగయందామోదద్రవ్యముంచుచుండెనని భావము పుష్పములకు సూర్యుడధిదేవతయని తెలియవలెను. చక్రికుధగోత్తమము శేషాచలము.

సీ. ప్రజలఁగానవివాని ♦ పాయసంబను సుద్ది
తునుమవా దృష్టియం ♦ ధునకు నిచ్చి
గొడ్రాలెఱుంగునే ♦ బిడ్డకుట్టనుట మా
న్పింపవా వంధ్యకు ♦ నిసువొసంగి
తూలింపవా యెద్దుఁ ♦ ద్రోచిన పిచ్చుగుం
టను పల్కు పరువు ప ♦ గునకు నొసఁగి

పాపవా చెవిటికిఁ ♦ బట్టిన సంకను
నానుడి బధిరు వి ♦ నంగఁజేసి
గీ. యనుచుఁ జను వేంకటాచలా ♦ ధ్యక్షు జలరు
హాక్షు లక్ష్మీవిశుద్ధ శు ♦ ద్ధాంత వక్షు
బ్రహ్మోత్సవాదిరునాళ్ళ కరుదెంచి ♦ ఫలముఁ గాంచి
కటక కళ్యాణ ఢిల్లీ ని ♦ కట జనంబు. 36

36. ఈ పద్యమందు నాల్గుపాదములలో లోకోక్తులు చెప్పఁబడ్డవి. ఏవిషయమును బట్టియనగా వేంకటేశ్వరుఁడు గుడ్డివాండ్రకుఁ గనులు, బిడ్డలులేని స్త్రీలకు బిడ్డలను, కుంటివానికిఁ బరువెత్తుశక్తి, బధిరునకు వినుశక్తి కల్గఁజేయుననుట. ఇంతియేకాదు ఎవ్వరేకోరికలు గోరి ముడుపులుఁగట్టినను వారికార్యసిద్ధులు చేయుచున్నాఁడని తెలియవలయు.

సీ. ఎటువంటిదోచూడ ♦ మెట మంచిగందంబు
జిడ్డంచుఁ గౌఁగిటఁ ♦ జేర్చి చేర్చి
కనమెన్నఁ డిదిగదా ♦ యనుచుఁ గన్నులఁ గది
యఁగ బారిజాతంబు ♦ నత్తి యత్తి
తలఁపు కెంపిటువంటి ♦ దా యంచుఁ దుఱుమునఁ
గొనఁ జుట్టునను మేనఁ ♦ గూర్చి కూర్చి
వినువాఁక యిదిగదా ♦ యనుచు నాకాశ గం
గా వారి నంగముల్ ♦ గడిగి కడిగి
గీ. శేషగిరిఁ జేరి యారామ ♦ సీమఁ గోరి
శైత్యకృత్యంబు నిత్యంబు ♦ సల్పు వేంక
టేశ వైశాఖ తీర్థ ని ♦ రీక్ష కరుగు
దెంచు నాసేతు కాశీ తై ♦ ర్థిక జనంబు. 37

37. ఎటువంటిదో. తలఁపుకెంపు = చింతామణి. వినువాఁక = ఆకాశప్రవాహము. ఆసేతుకాశి = సేతువు మొదలుకొని కాశిపర్యంతము. తైర్థికులు = తీర్థయాత్రచేయువారు.

సీ. కొడుకు మన్మథుఁ డాఁడుఁ ♦ బడుచు భాగీరథి
యిల్లాలు భూకాంత ♦ యిల్లు కొండ
యన్న దా బలభద్రుఁ ♦ డగ్రసూనుఁడు బ్రహ్మ
కోడలు శారద ♦ కొలములోన
మఱఁది కల్వలఱేఁడు ♦ మామ సముద్రుఁడు
మఱియును రెండవ ♦ మామ భోజుఁ
డలరు పేరెద సొమ్ము ♦ వెలలేని మాణిక్య
మచ్చబంగారు పై ♦ పచ్చడంబు
గీ. నన్న వెచ్చంబు ముక్కంటి ♦ కెన్న నరివి
జగము లీరేడు గర్భవా ♦ సమున నిముడు
సిరి యొడయఁ డెంత సంసారి ♦ శేష శైల
వల్లభుని వంటి దాత దై ♦ వంబు గలఁడె. 38

38. కొడుకుమన్మథుఁడు = ఈపద్యమునందు వెంకటేశ్వరుని పుత్త్రకళత్ర మిత్రాది సమృద్ధి వివరింపఁబడుచున్నది. శారద = సరస్వతి = శరదృతువునందుఁబూజింపఁబడునది. పేరెద = విశాలవక్షము. అచ్ఛ = స్వచ్ఛమైన. అన్నవెచ్చము = భిక్షాప్రదానము. (మాఘకరము) ఈరేడు = చతుర్దశ. (ఇఱువేడు) పదునాలుగు

౨ంతములు.

క. ఏవం విధ గుణ నిధికిన్
ధావ న్నిధనాశ ధామ ♦ ధామ దవీయో
దేవానాంప్రియ దానవ
భావానా ద్యప్రమోద ♦ పాథో నిధికిన్. 39

39. ఏవంవిధ...ధావన్నిధికిన్. ధావన్నిధనాశ=పోవుచున్న మరణాశగలవారును. అనఁగా ప్రాణాశగలవారును. ధామధామ=తేజోనిధియగుసూర్యునకు, దవీయః=దూరస్థులును. అనఁగా యుద్ధవీరులు లకు సూర్యుఁడు దూరమైయుండునను టు శ్లో॥ ద్వావిమౌపురుషౌలోకే సూర్యమండలభేదినౌ । పరివ్రాడ్యోగయుక్తశ్చ రణేచాభిముఖోహతః॥ యనియున్నది. దేవానాంప్రియ=మూర్ఖులును (అయిన) దానవ=రాక్షసులకు. అనాది=క్రొత్తయగు. అప్రమోదపాథోనిధికిన్ దుఃఖవార్ధియైనవానికిన్.

క. "శరణాగతరక్షామణి"
బిరుదాంగద వామ పద ♦ బిసరుహ నఖ రో
చిష్కర చంద్రాతప లహరి
స్మరణా హత సాధు హృదయ ♦ సంతాపునకున్. 40

40. శరణా...సంతాపునకున్=దండాన్వయము. శరణాగతరక్షామణియనెడు బిరుదుగలిగిన కడియముగల తమ్మివంటి యెడమ కాలి గోళ్లవరుసయనెడు వెన్నెలవెల్లువను స్మరించుటచే బాగుగాఁగొట్టఁబడిన సాధుజనుల సంతాపముగలవానికి.

క. అం గామిత శృంగార త
రం గాంచిత విజిత కోటి ♦ రతిపతి కలమే
ల్మం గాళి కళింగావళి
భం గాకర వేణిలోల ♦ పాణి వి ... కే. 41

41 అంగ...పతికిన్ = అంగ=అవయవములయొక్క, అమిత మితములేని, శృంగారతరంగ = శైసేతల పరంపరలయొక్క అంచిత= ఒప్పిదముచే.విజిత=జయింపఁబడ్డ, కోటిరతిపతికిన్ = అనేక మన్మధులు గలవానికి. అలమే...విహృతికిన్. అలమేల్మంగా = అలమేలుమంగా

దేవి యొక్క, ఆళి = తుమ్మెదలయు, కళింగావళి = కూకటిమూఁగ యనెడు గల్లపిట్టల వరుసలయు, భంగ= అపాయమునకు. ఆకర = స్థాన మైన అనఁగా వానిని గెల్చునట్టి నైల్యముగలదియని. ఇది అలమేలు మంగ జడకు విశేషణము. వేణి = జడయందు. లోల = ఆసక్తమైన పాణివిహృతికిన్ హస్తప్రచారము గలవానికి.

క. ధీమ ద్భవాబ్ధి తరణికి
ధామతలత్తరణికి యవి ♦ తరణికిఁ భవన
గ్రామ గ్రాస గ్రావ
గ్రామ గ్రామణికి భరిత ♦ కౌస్తుభ మణికిన్. 42

42. ధీమ...తరణి = తెప్ప, ధామతలత్తరణికి = శుభము లిచ్చువానికి. పవన గ్రామ గ్రాస గ్రావ గ్రామ గ్రామణికి = 6 పదములకు వరుసగా, వాయు సమూహమే గ్రాసముగా గలవాఁడు (శేషుఁడు) తత్సంజ్ఞికమైన పర్వతమందలి గ్రామమునకు అధికారికి.

క. జటి జ ధూర్జటి భరణ విశం
కట మతికిం దృటిత చటుల ♦ కర టీశ్వర సం
కట గతికిన్ మా తిరువేం
కటపతికిన్ దళిత దైత్య ♦ కంకట కికిన్. 43

43 జటి...గతికిన్. జటిధూర్జటి = యోగీశ్వరులను. భరణ రక్షించుటయందు, విశంకట మతికి-సమీపమగు బుద్ధిగలవానికి,తృటి... గతికిన్, తృటిత = ఖండించినట్టియు, చటుల = తీవ్రములైనట్టి. కరటీశ్వర సంకట గతికిన్ = గజేంద్రుని బాధావస్థలుగల వానికిన్. అనఁగా మకరిని జంపి కరిని రక్షించెననుట. దళి...తికిన్ =దళిత = ఛేదింపఁబడ్డ దైత్యకంకట = రాక్షసుల కవచములయొక్క తతికిన్ = సమూహము గలవానికి.

వ. అంకితంబుగా నాయొనర్పంబూనిన రాజవాహన విజయంబను ప్రబంధంబునఁ గథా నిబంధనం బెట్టి దనిన. 44

44. అంకితంబుగా = స్పష్టార్థము.

కథా ప్రారంభము.

క. మగ ధావని మృగధారిని
నగ ధాత సృజించినట్టి ♦ నరనాథులకున్
నగ రనఁదగుఁ గుసుమాహ్వయ
నగర మగార గత మేరు ♦ నగ రత్నం బై. 45

45. మగ...మగధావని = మగధదేశమందు. మృగధారిని= చంద్రుని. నగన్=నవ్వునట్లు. నగరనన్=రాజమందిర మనునట్లుగా. అగారగత=గృహమును బొందిన.

క. ఆన్నగరము రిపు సింధూ
త్పన్నగరము, పన్న తాగ్ర ♦ పన్నగరము సం
పన్నగరము వెడవెన్నుని
యన్నగరము మనుపు నవని ♦ననిశం బగుటన్. 46

46. ఆన్నగరమురిపుసింధూత్పన్నగరము=శత్రువులకు హాలాహాము అనఁగా జయింపరాని దనుట. పన్నతాగ్రపన్నగరము=పత్=పాదమునకు తన విధేయుఁడగు అగ్రపన్నగ=శేషునియొక్క, రము = శోభ గలది. సంపన్నగరము = సంపదలకు నాశ్రయము. వెడలె...గరము. వెడవెన్నుని = మాయా విష్ణునియొక్క అన్న = భాగ్యయగులక్ష్మియొక్క, అగరము = ఆగారమును అనగాపద్మమును, అనిశంబు= ఎల్ల

ప్పుడునుండునది, శత్రులు లేనిది అనిభావము అనగా రత్నప్రభలచేనని తెలియవలయు.

క. పుటభేదన విప్రులు పా
క్పటిమను భుజగేంద్రుఁ గ్రింద ♦ పరుపుచు శ్రుత్యు
త్కట భావముఁ బ్రకటింపఁగ
జట చిక్కులగెల్చు నెంత ♦ సాత్యవత్రేయుల్. 47

47. పుట...క్రిందుపరుచుట=ఓడించుట, అడుగునఁబడునట్లు చేయుట అని అర్థాంతరము. జటచిక్కు = వేదపఠనావృత్తియందలి సంశయము. జడలయందలి-చిక్కు అని అర్థాంతరము.

సీ. చదువుచో నలుదెస ♦ లెవ్వదకని స్రష్టలు
పలుకుచో నడుగునఁ ♦ బడనిభోగి
వరు లిరుమూల ని ♦ ల్వ ని ద్విజరాజులు,
ధీసురాచార్యతఁ ♦ దేని గురులు
క్రమ మెక్కుడై యుగ్ర ♦ గతి లేనివసుమతు
లొగి మేర నజడులౌ ♦ నుదధి తతులు
సత్యోక్తి మారువే ♦ షము లేని ధర్మలు
పటు ధృతి గండమే ♦ ర్పడని యచలు
గీ. లనఁగ జతురాస్యత నహీన ♦ తను గళాని
ధిత్వమున విష్ణుపదస క్తి ♦ స్థిరత నూర్మి
కోన్నతస్థితి భీమాగ్ర ♦ జన్మభావ
ధీరతల నొప్పుదురు ధరా ♦ దివిజు లచట. 48

48. ఇఱుమూల = రెండుకోణములతో లేక రెండువైపుల(ప్రాక్పశ్చిమభాగముల) ధీన్ = బుద్ధిచే,ఉగ్రగతి-శివుడుఅధిష్ఠించుట(త్రిపురహరణ

కాలమందని) అజడులు = జడభావము లేనివారు (జడము = జలము ఇట లడల కభేదము) గండము= కొండపైనుండిభూకంపాదులచేదొర్లిన పెద్దరాతిగుండు అపాయమని అర్థాంతరము. గ్రస్తాదుల యందుండు స్వభావధర్మములైన నలఁదెసఁగఁచూచుట మొదలయినవానిచే వారి యందు లోపమారోపింపబడుచున్నది. న్యూనాభేదరూపకాలంకారము చతురాస్యత= చతుర వాగ్మిత్వము, చతుర్ముఖత్వము, అహీనత = అధికత్వము, శేషత్వము, కళానిధిత్వము, విద్యాయత్వము, కళలకుస్థాన మగుట విష్ణుపదసక్తి = విష్ణుచరణసంయోగము, ఆకాశసంబంధము (బృహస్పతిపక్షమందు) స్థిరత = స్థైర్యము, చలింపమి(భూపక్షము) ఊర్మికోన్మనఃస్థితి-ఉంగరంబులు ఆనగాపవిత్రంబులయందు కోరిక యుండుట. తరంగంబులచేగర్వించియుండుట, భీమాగ్రజన్మ భావము-శివ బ్రాహ్మణత్వము, భీమునికిఅన్నయగుట ధీరత-విద్యత్వము, ధైర్యము.

క. రాజులయి వచ్చు నృపుల ప
రాజుల విదళించు రతిర ♦ యంబున బలు వా
రాజుల నపరాజుల నయ
రాజుల దరమాని యచట ♦ రాజులఁ బోగడన్. 49

49. రా...రాజులు·పంక్తులు, పరాజులు - గొప్పయుద్ధము వారాజులు-వరుణులు, అపరాజులు-రెండవదశరథులు, నయరాజులు = నీతిచే ప్రకాశించువారు.

క. కెంగేల శైలమెత్తి ర
నంగ నగు దురంతరావ ♦ ణ రమాధిపుల
న్సంగడము కరణి ధరణి భు
జాంగంబున నిలుపుదురు ధ ♦ రాధిప తపనుల్. 50

50. సంగడంబు = సంక్షోలా. ఇది తరగతి రీతిగ నుండు గరడీ — కవ విశేషము. ధరాధిప తపనుల్ = రాజశ్రేష్ఠులు.

క. కలనికి నర్హుఁడె రఘుకుల
తిలకునకు న్నేటి బంటు ♦ తెలిసె నటంచుం
దలఁచిరి భార్గవుఁ గినిసినఁ
గొలువునకుం దార్ప లేరొ ♦ కో పురిరాజుల్. 51

51. స్పష్టార్థము.

క. విశ్వమణి సంగ్రహణ శౌ
రి శ్వశురులు భోగ శౌచ ♦ రీతి తురాషా
డ్వైశ్వానరులగుదురు ని
త్యైశ్వర్య కుబేర విజయు ♦ లప్పురి వైశ్యుల్. 52

52. శౌరి శ్వశురులు=విష్ణుని మామలు అనగా సాగరులు.

క. శ్రీవర నిలయులు వసు విస
రావిత బాడబులు మింతు ♦ రచ్చటి బేరుల్
కావేరీ వల్లభులనఁ
గా వేరేవారు సాటి ♦ గా రేరీతిన్. 53

53. శ్రీవరనిలయులు = లక్ష్మిచే గొప్పయిన గృహంబులు గలవారు. వసువిసరావిత బాడబులు = ధనసమృద్ధిచే పోషింపబడ్డ బ్రాహ్మణులు గలవారు. కావేరీవల్లభులు = సాగరులు. వేరు + ఏవారు సాటిగారు = స్పష్టము. రత్నగాంభీర్యంబులచే అని తెలియవలయును.

సీ. దినకరాత్మజ కల్గు ♦ దీర్చెఁగాకబలుండు
వేరువిత్తుగఁ బైరు ♦ వి త్తినాఁడె
తల నేరు మోచెఁగా ♦ కలికనేత్రుఁడు కాల్వ
నిగిడించి పొలము దు ♦ న్నించినాఁడె

రెండవ దుంతలే ♦ కుండెఁగా కినసూతి
రొంపిలో దుక్కిఁచా ♦ ల్నింపినాఁడె
పగ్గ మగ్గలికచే ♦ పట్టెఁగా కప్పతి
గట్టిగా నొక యేఱుఁ ♦ గట్టినాఁడె

గీ. నాఁడు నేఁడును దమకీడు ♦ లేఁడటంచు
గొడ్డలాడుదు రొండొరు ♦ లొడ్డులేక
జెడ్డదుగమోముదొర దెంకి ♦ బొడ్డుదమ్మి
దొడ్డవేలుపు టడుగు గీను ♦ బిడ్డలచట. (54)

54. అలుగు = జలోచ్ఛ్వాసంబు. వేరువిత్తుగ = మూలంబు నాటుఁటుల, దుంత = మహిషంబు, ఇనసూతి = కాలుఁడు. అప్పతి = వరుణుఁడు. గొడ్డలు = ప్రౌఢోక్తులు బిఱుసుమాటలు, ఒడ్డు = సామ్యంబు జెడ్డదుగమోముదొర = బ్రహ్మయొక్క, దెంకి = ఊనికిపట్టయిన, బొడ్డుతమ్మి = నాభికమలముగల, దొడ్డవేలుపు = విష్ణుదేవునియొక్క = అడుగీనుబిడ్డలు = పాదజులు = శూద్రులు.

క. మాన్యబహువ్రీహియనం
ధన్య స్రవనంబు గన్నఁ ♦ దత్పారవరసా
జన్య చతుర్థాన్వయచయ
మన్యపదార్థప్రధాన ♦ మైయుండదహో! (55)

55 మాన్యబహువ్రీహి = మన్నింపఁ దగ్గది బహువ్రీహి సమాసముగలది. ఇది శూద్రచయవిశేషణము. అన్యపదార్థప్రధానమయ్యుండదు = ఇతరుల ద్రవ్యంబు ముఖ్యంబుగాఁగలది అయ్యుండదు. బహువ్రీహిసమాసంబుగలదికాదనుట. ఇది శూద్రచయ విశేషణము. విరోధాభాసాలంకారము.

క. ఏఱికినెద్దులు లేకన్
నూఱికిమోచుకొనితిరుగు ♦ నొకముసలియునే
డేరు గలిగి యొకడెద్దున
బోరు దిగంబరుఁడు సరియె ♦ పురి కాపులకున్. (56)

56. ఏఱికి = నాఁగటికి, ముసలి=వృద్ధుడు, బలరాముడు ఏఱు = శిరస్సున గంగ.

సీ. ఎత్తుమాఁడని పూవు ♦ పెత్తింత యెత్తించి
కక్ష నఖ క్షతాం ♦ కంబుఁ జూచి
వెలయెంత యీమల్లి ♦ కల కని పలికించి
గుత్తంపుమోవి ప ♦ ల్లొత్తుఁ గాంచి
కొమ్ము పైకమ్ము లీ ♦ కమ్మజాజుల కని
మూచుమిటారంపుఁ ♦ జూపుదెలిసి
యడిగిన పైఁడియీ ♦ ముడిపువ్వులకొసంగ
నగునని వే నగు ♦ మొగమెఱింగి
గీ. యొక్కఁడిడుచోట నలుగురు ♦ రొక్క మిడిన
విటులఁ దెలుపుచుఁ దావుల ♦ విరుల సరుల
గూర్చి యమ్ముదు రవ్వీటఁ ♦ గులుకు గుబ్బ
జవ్వనపురాండ్రు పువ్వుల ♦ పువ్వుఁబోండ్లు 57

57. ఎత్తుమా = పైకిబట్టుమా, పూవుపెత్తు = పూవండ పల్లొత్తు = దంతక్షతము, అడిగిన పైడి = అడిగినరొక్కము, ముడి పువ్వులు = వికసింపని పువ్వులకు.

శా. కప్పం గొప్పులచొప్పు గొప్పమెఱుఁగుం
గందోయిడా లేనియల్

చిప్పిల్ క్రపఁపుఁ దావి మోవి యపరం
జింబెక్కులేఁజెక్కు బా
గొప్పల్ గుప్పఁ పిఱుంకుపెంపును విట
వ్యూహంబు జొక్కింపఁగా
నప్పా! యప్పురిఁ జెప్ప నొప్పుమరు రూ
పాజీవికా రత్నముల్. 58

58. అప్పా=ప్రశంసనార్థకము. రూపాజీవికారత్నములు = ఉత్తమవేశ్యలు.

సీ. ఔరార! మధురాధ ♦ రారుణ్యమేచాలుఁ
బల్లవ శ్రేణి సం ♦ పద హరింప
మజ్జారె! వేణికా ♦ మైచక్యమే చాలు
నల భుజంగశ్రీల ♦ నపహరింప
భళిర! భుజాలతా ♦ విలసనంబే చాలు
గట్టిగా విటపాళి ♦ గట్టివైవ
నమ్యారె! వక్షోజ ♦ హారిభావమెచాలుఁ
గామునశ్రీఫలా ♦ క్రమణ సేయ
ననఁగఁ బాటిల్లుఁ దనపాటి ♦ యైన సాటి
యేటి బోటిగములలోన ♦ సూటి నాటి
నాటి కప్పిటిలో వేశ ♦ వాటికా వ
ధూటికా కోటి గుణమణీ ♦ ఝూటపేటి. 59

59. అరుణ్యము=ఎరుపు. పల్లవశ్రేణి = చిగుళ్ళసమూహము. విటసమూహమని అర్థాంతరము. ఔరా=మజ్ఝారె మొదలైనవి ప్రశంసార్థకములు. మైచక్యము=నలుపు. భుజంగశ్రీలు = కృష్ణసర్పశోభలు.

విటుల భాగ్యములని అర్థాంతరము. విటపాళి = వృక్షముల పంక్తియని అర్థాంతరము. హారిభావము = ఒప్పిదము. కామన శ్రీఫలాక్రమణ=సొగసైన మారేడు పండ్లను, అలముట. (కాముకులయైశ్వర్యలాభము నలుముట), ఏటిబోటిగములలోన = ఎటువంటిస్త్రీలలోను, మాటి = నిదానము. వాటివాటికి = అప్పటికప్పటికి. వేశవాటికా = వేశ్యలవీథి. ఝాటము=సమూహము.

ఉ. రౌతు మనం బెఱింగి జల
రాశి చివుక్కునదాటి హుంక్రియా
జ్ఞాతత నాగు వాగె కుఱు
సన్నఘటింపదు సాటి చుట్టుఁ గ
ద్దాతలఁ బెట్టునో యనుభ
యంబున శిక్షణ వేళనుం గశా
ఘాతము లేకయుండు మెఱుఁ
గంబడుఁ దత్పరి వాజి రాజికిన్. 60

60. వాగెకుఱుసన్న=కళ్లెమువలసిచిన్నిసన్న. ఘటింపదు=పడయదు. సాటి=సమాశ్వములు. చుట్టుగద్ద=చుట్టుపట్టుకలవు. అతలఁబెట్టునో=కడగానిల్పునేమో. శిక్షణవేళను=గతివిద్యావేళ సైనను. ఎఱుగంబడు=తెలియంబడును.

సీ. చరణ విన్యాస బా ♦ ధుర శిరోభార దృ
క్కర్ణుఁడు కంటికిఁ ♦ గలిక మడుగఁ
గర్ణ చాలన పత ♦ త్కల్పద్రు కుపితేంద్రు
డపరాధి వని గాడ్పు ♦ నడ్డ పెట్ట
రద దశ న్మేరూర్ధ ♦ రాజసాహా స్త్రాభ్ర
తట నివారికి జట్టు ♦ ల్పటములందఁ
గర మెత్తి చల్లు శీ ♦ కరపు వెల్లిని జుక్క
లుడుప బింబం బెక్కు ♦ నుడుప శంకఁ

గీ. జటుల బృంహిత బధిరితా ♦ శాగజముల
కేల కడు పెద్ద విన్నప ♦ మిపుడు సేయ
నహిపతికిఁ దోఁడు కైయంచు ♦ నవని నొడలఁ
గరము వహియించు నష్వేటి ♦ కరటి ఘటలు. 61

61. టీ॥ దృక్కర్ణుఁడు=శేషుడు, ఏనుగులపదవిన్యాసముచే భూమి దించుకొని పోవుచున్నందున శేషునికి శిరోభారమువచ్చి కంటికిఁ గలికమడుగుచుండెననిభావము. ఈ చరణమందుఁబదవిన్యాసముప్రశంసింపఁబడె. ఏనుఁగుచెవులవలనివాయువుచే వృక్షములు విరిగిపడిపోవుచున్నందున నింద్రుడు గాలిని నేరగానిఁగా నాటంకపఱుచుచున్నాడు. దంతఘట్టనలచే మేరువునుండిపడుచున్న ధూళీసమూహమువల్లఁ కలుషములైనగంగోదకములను జటులువడియఁగట్టుచున్నాడు. ఉడుప=నక్షత్రపతి, తెప్ప, గజకర్ణములు, దంతఘట్టనలు, కరశీకరములువర్ణింపబడె. ఈయేనుఁగుఘీంకారమునకు దిగ్గజములకుఁజెవుడుపట్టెను. శిరోభారము గలశేషుఁడు చెవిటియేనుఁగుల సహాయమునకై వానికిఁ బెద్దమొఱ్ఱలేల పెట్టవలె మేములేమాయంచుఁ బట్టణగజములు తమదేహముపై భూమిని వహించుచున్నవి అనగాఁ బరాగముపైవేసికొనుచున్నవనుట.

సీ. ధర కుంకుమాంక కం ♦ ధరదాల్చికొన్న క
ట్టాణి పూసల కుత్తు ♦ కంటనంగ
గట్టు విల్తుడుఁ జడ ♦ చుట్టు చుట్టక నిల్పు
దైవ పద్యానట ♦ త్తటిని యనఁగఁ
బవనుతో వాదంబు ♦ పచరించి హాటకా
చలము చుట్టున నాటు ♦ చక్రి యనఁగ
సూర్యపుటంపు బ ♦ ల్జో దంటఁగట్టిన
పట్టణాభిధ యోధు ♦ దట్టి యనఁగ
గీ. దేవ పుర లక్ష్మి కురువింద ♦ కోవక్రిందఁ
దార్చు కొండియ మొదటి పూ ♦ దండ యనఁగ

సూటిగల దెంపు కోటాని ♦ శుద్ధ సలిల
పరిఘ యొప్పారు నెప్పుడ ♦ ప్పురవరమున. 62

62. టీ॥ కట్టాణి = ముత్యపువిశేషము, కుత్తుకంటు = స్త్రీలు మెడనుధరించు సుమంగళ్యాలంకార విశేషము. దైవపద్యా=ఆకాశము, చక్రి = శేషుఁడు, శేషునకును వాయువునకును గలిగిన బలతారతమ్య వివాదలో వాయువు మేరుపర్వతము నెగరఁగొట్టుటకుఁ చేయుప్రయత్నము నెరవేరకుండుటకు శేషుఁడు మేరువునుజుట్టవేసెనని గాథగలదు. ఇక్కడ బంగరుకోట మెరుపుగను నగడ్త శేషుఁడుగను జెప్పంబడెను. సూర్యసంపుటమను పెద్దగోడ ప్రాకారమును స్పృశింపఁగా పట్టమనెడు గోడ కట్టిన కాశికోకయనునట్లు. సూటిగల = గుర్తుగలిగిన, కోటాని = కోటనానుకొని, పరిఘ = అగడ్త.

క. ఆ వెలి కడలి న్నగు పరి
ఘా వారిధిఁ దత్పురంబుఁ ♦ గని చతురుండై
రావణపురి యామీఁదటఁ
గావించెనొ కాక విశ్వ ♦ కర్మకు నగునే. 63

63. వెలికడలి = పాలసముద్రము, అగునె = శక్యమా.

సీ. ఆపట్టణమున కీశ్వరుఁ
డై పాటిలు రాజహంసుఁ ♦ డతఁడు ప్రతాపా
టోపాహత కోపా నత
భూపాయత ధైర్య శౌర్య ♦ పుట భేదనుఁడై. 64

64. ప్రతా...నుఁడై = ప్రతాపాతిశయముచే గొట్టబడని కోపములుగల నతులైన రాజులయొక్క విస్తారమగు ధైర్యశౌర్యపుటమును భేదించినవాఁడై పాటిలునని యన్వయము.

శా. ధాటీ ఘోట ఖురాగ్ర నిర్దళిత గో
త్రా ధూళికా గంధ చూ

ర్ణాటో పాళి పరిస్ఫుర త్ప్రదిత స
ర్వాశా వధూటీ కుచా
ఘాటీ చ్ఛాచ్ఛద రాగ శాటిత సమా
ఖ్యా విక్రమ ప్రక్రమా
త్యాటీకా హిత రాజహంసుడగు నా
హా రాజహంసుం డిలన్. 65

65. దండాన్వయము. దండయాత్రియందు గుఱ్ఱముల డెక్కలకొనలచేఁ బిండిగఁగొట్టఁబడిన భూపరాగమనెడు బుక్కాపొడియొక్క యతిశయముయొక్క వరుసలచేఁ బ్రకాశించునట్టియు, ప్రసిద్ధములగు సకలదిశలనెడు స్త్రీలయొను (వారి) కుచంబులపంక్తుల కును (వరుసగ) తెల్లచీరగను, నెర్రనిపైబట్టగను, జేయఁబడిన కీర్తిప్రతాపముల ప్రచారములయొక్క ప్రకాశమునకు నిరోధులైన చంద్రసూర్యులు గలవాఁడు.

గీ. అబ్జదానత శుద్ధ ప • క్షా ప్తి విమల
మానస స్థితి నడవడి • మహితకీర్తి
పరిచయంబున నాత్మభూ • భరణ శక్తి
రాజహంస ప్రభావంబు • రమణ గాంచు. 66

66. అబ్జదానత = చంద్రుని దాతృత్వమువంటి దాతృత్వము గలవాఁడనుట. పద్మములను ద్రుంచుట = ఈయర్థమందు భావార్థక తల్ ప్రత్యయము వ్యర్థమగుఁగాన నీపక్షమందును బహువ్రీహి నే గ్రహింప దగు. శుద్ధపక్షాప్తి = నిర్దోష కక్ష్యాలంబనము, స్వచ్ఛమగు రెక్కలు గలుగుట. విమల మానస స్థితి. నిర్మలమనస్సు గలిగియుండుట - మానస సరస్సున నుండుట. కీర్తి - యశస్సు, బురద - ఆత్మభూభరణము-తనదేశము భరించుట. బ్రహ్మను మోయుట. రాజహంస ప్రభావము - రాజశ్రేష్ఠుని మహిమ, రాజహంసము= చంచు చరణములెఱ్ఱగను దక్కిన శరీరము తెల్లగను నుండు హంస.

క. రసి కాంబుజ హంసుఁడు సా
హసిక వతంసుండు రాజ ♦ హంసుం డెపుడుఁ
వసుమతి యను సుదతీమణి
వసుమతిఁ గులకాంతగాఁగ ♦ వర్తిలుఁ గీర్తిన్. 67

67. వతంసుండు = అవతంసము = ఇట్లు వలగ్నము, అవలగ్నంబు మొ॥

వ. ఇవ్విధంబున సౌగంధిక బాంధవ కులీన సింధురంబు, గంధసింధుర సైంధవ ప్రియంభావుక భావుక భూమ్యంగనాభోగ ధురంధరుం డష్టైశ్వర్య శితి కంధరుం డాభోగ పురందరుండు, జీమూత జాతంబునకుఁ జాతకంబునుంబోలెఁ దనూజాత జాతకంబునకు నెదురు చూచుచుండె నంత నొక్కనాఁడు. 68

68. సౌగంధికబాంధవ=చంద్రుఁడు. జీమూతము = మేఘము.

సీ. శూలిసంధ్యానాట్య ♦ కేళిమున్నాడఁ ద
న్నిన పదాంగద మన ♦ నినుఁడు గ్రుంకె
భ్రమర విభ్రమ రీతి ♦ నమరించు చెంగావి
కాసెనా సంధ్యా ప్ర ♦ కాశమెసఁగె
శబ్దంబు గొనగొల్పు ♦ సజటా తటి న్యుత్థ
జలకణంబులన జు ♦ క్కలు చెలంగె
మృడుఁడు తాళఁగలేక ♦ పుడమిపై నుమిసిన
గళ హాలాహలమన ♦ గడిసెఁ దమము

గీ. లీలమ్రోఁ బాడ నటనకా ♦ నీల లోహి
తుండు నిజ భూతి రాణింప ♦ మండలమున

నుండునో నాఁగఁ దూరుపు ♦ కొండ దండ
పాండు రాకృతిఁ బొడసూపెఁ ♦ బొండు కరుఁడు. 69

69. పదాంగదము = అందె. ఇనుఁడు = సూర్యుడు. శివుఁడు ప్రదోష తాండవ వేళ కాలుజాడించుచో నూడిపడ్డయందెయనునట్లు సూర్యుఁడు గ్రుంకెననుట. తేఁటి సుడివలె నమరించిన కాసె (నడుము దట్టి)యనునట్లు సంజయొప్పె. శబ్దజతిగొన గొల్పుటకై శివ జట పటలిని ఘూర్ణిల్లెడు గంగనుండి పైకిలేచిన జలబిందువులనురీతిఁ జుక్కలు వెలిగెను. శివుఁడు గొంతున నుంచుకొనలేక యుమిసిన హాలాహలమనునట్లు చీకటి వ్యాపించెను. ప్రదోషతాండవవేళ శివుఁడు నిజైశ్వర్యమున రాజించునప్పుడు చంద్రుఁడు తన మండల మందుండుటకో యనునట్లు తూర్పుకొండపై నొప్పెను.

క. ఆ రాత్రి సముజ్జ్వల మ
ణ్యారాత్రికమఁ దగుచు సప్రి ♦ యమఁడై క్రీడా
గారంబున శయినింపఁగ
గౌరవ ఖని యా తదీయ ♦ కలకంఠి కలన్. 70

70. మణ్యారాత్రికలు = రత్నహారతులు. తదీయకలకంఠి = రాజహంసునిభార్య.

సీ. లిబ్బుల జవరాలి ♦ యబ్బ నల్లునిఁజేసి
తనరెడు నడుగు రెం ♦ డమ్మివాఁడు
సిరి యిల్లు మేల్కనఁ ♦ జేసి జేజేలకు
వంటకంబిడు కన్ను ♦ దంటవాఁడు
నెలదాల్పు నేవళం ♦ బులకునై వేల్పు బో
నమ్ము దెచ్చిన వాఁడు ♦ వమ్మువాఁడు
గొంతి మూఁడవ పట్టి ♦ కోడలి నిండుకో కే
కటిఁ గాచినట్టి చే ♦ క త్తివాఁడు

గీ. కడలి బొడమిన నిగ్గు చో ♦ క్కంపు గెంపు
రొమ్ముvాఁడు నెమలికుంచె ♦ సొమ్మువాఁడు
క్రీడిచేడియ నడి విడ ♦ నాఁడు వాఁడు
కొండకూటువ పగవాని ♦ కూర్మితోఁడు. 71

71 లిబ్బులజవరాలియబ్బ = సాగరుడు, వానిజామాతగాఁ జేసినపాదపద్మముగలవాఁడు. నెలదాల్పు, నేవళంబులు = శివునియాభరణంబులు, సర్పంబులు, వేల్పుబోనము=అమృతము, వారువము =గుఱ్ఱము అనగా గరుత్మంతుడు పూర్వము స్వర్గమునుండి యమృతము తెచ్చి వాసుక్యాదులకిచ్చి తనతల్లిని దాస్యమునుండి తప్పించెను. గొంతిమూఁడవపట్టికోడలు=ఉత్తర. కొండకూటువ పగవాఁడు = ఇంద్రుడు.

సీ. వలకంటి యొండకై ♦ వనధిజాతకులై జ
యంతిపట్టిన హొరాయ ♦ లటిగె యనఁగ
మస్తపంబోదర ♦ గ్రస్త తాపహరకై
కాంత భాస్వర పుష్ప ♦ వంతులనఁగ
హంస కాశ్రిత రాజ ♦ హంసంబున కొసంగు
లీలార్ధ మృదుల మృ ♦ ణాల మనఁగ
చందన ద్రుమ మధ్య ♦ సక్తాహి విటపాళి
భాగభా గ్బహురత్న ♦ భోగమనఁగ
గీ. రొమ్ముపై మచ్చయరియుఁ జం ♦ దమ్ము గదయు
నడుముచుట్టు వెన్నంటి ♦ కుడిభుజమున
వాలి చనుమొన నటియించు ♦ చేల పసిఁడి
చెరగు మెరుగార వచ్చి ల ♦ క్ష్మీధవుండు. 72

72 ఈ పద్యమున శ్రీవత్సము, చక్రశంఖములు, గద, స్వర్ణచేలము ఇవి వరుసగ వర్ణింపబడెను. వలకంటి యొండ = సూర్యతాపము, హొరాయలటిగె=ఒయారపుగొడుగు. మస్తపంబోదరులనఁగా

రాహుకేతువులు (వీరిని) గ్రస్త=గ్రసించిన, కర్తృర్థక కర్తృప్రత్యయము తాపవారకులగునట్టియు, మనోహరులై ప్రకాశించునట్టియు, చంద్ర, సూర్యులు, చక్రశంఖములు తమోగ్రహములను మ్రింగునట్టి, తాపకరములు గానట్టి, సర్వదా ప్రకాశించునట్టి సూర్యచంద్రులనుట. పుష్పవంతులు=సూర్యచంద్రులు, గద తామరతూడుగ నభివర్ణింపబడెను. అందుపైఁజెక్కిన రాజహంసను నిచ్చు తూఁటినిబోలి గదయుండెననుట. పసిఁడిచేలచెరగు, చందన=... ... భోగము=శ్రీగంధవృక్షము నడుమును జుట్టిన సర్పముయొక్క శాఖాపంక్తిభాగభాక్కగు బహురత్న యుక్త పణమువలె నుండెను.

శా. ఛాయల్ దేరిన జాళువా మొసలివా
చౌకట్లు లే జెక్కులన్
సాయంకాల దినేంద్ర మండలము గుం
దన్ జేయ గాంగేయ కౌ
శేయం బాయతకాయ తోయదముపై
చిందుల్ గొనన్ రేవతీ
ద్రాయాదుం డల రాజరాజముఖి చెం
తన్నిల్చి యంతన్ దయన్. 73

73. ఛాయల్......ట్లు, ఛాయల్ దేరిన = వన్నెమించిన, జాళువా=బంగారుతోఁ జేయఁబడిన, మొసలివా = మకర ముఖాకృతి గల, చౌకట్లు = కుండలములు, సాయంకాల, దినేంద్ర, మండలము= అస్తమయ సూర్యమండలమును, గాంగేయకౌశేయము = సువర్ణాంబరము, కాయతోయదము=దేహమనెడు మేఘము, రేవతీదాయాదుండు= బలరాముననకు బాలిశాఁడు, రాజరాజముఖి = రాజకాంత.

క. సంతర్నారిని యువతికి
సంతాన ఫలంబొసంగి ♦ సంతత జనతా
చింతా సంతాపహరణ
చింతామణి విష్ణుఁ డసుర ♦ జిష్ణుం డరిగెన్. 74

74. సంతానార్థిని = సంతానమును కాంక్షించు, అసుర జిష్ణుండు రాక్షసురులను జయించినవాడు.

గీ. అంత మాగధ వైతాళి ♦ కాతిమంజు
లారవంబుల ♦ మేల్కాని ♦ హరి వరంపుఁ
బెంపునఁ దదాస్యకళ హెచ్చి ♦ సొంపు మీఱు
ననుచు మును జారెనా నెల ♦ యపుడు క్రుంకె. 75

75. మాగధ......రవంబుల, మాగధ = భట్టువాండ్రయు, వైతాళిక = మేల్కొలుపులవాండ్రయు అతిమనోహరములయిన స్వరములచే. తదాస్యకళ = రాజభార్యయొక్క ముఖకళ. మునుజారెనాన్ ముందుగనేజారెనోయనునటుల. నెల=చంద్రుడు.

తా. విష్ణువరమహిమచే రాజపత్నిముఖకళ హెచ్చునని తలంచి చంద్రుడు దిగజారెనో యనునటుల నస్తమించెను.

గీ. చుక్కరాయల్లు దొర కేళి ♦ మక్కువలనఁ
జొక్కు వారును చుక్కనాఁ ♦ జుక్క వోడిచెఁ
దెల్ల దీపంబుగాఁ బ్రాక్స ♦ తీ ముఖంబు
తెల్లవారఁగఁ దూరుపు ♦ తెల్లవారె. 76

76. చుక్కరాయల్లు ... మక్కువలన = మోహములచేతనే, ఉచుక్కనా నిరసింపఁగా

సీ. శ్రమ పరస్పర పరీ ♦ రంభ జృంభణ సంభ్ర
మమున నిద్రించె దం ♦ పతి గణంబు
సంకేత తల నిశా ♦ తంకీతరతలాప్తిఁ
జనుదెంచె నిండ్లకు ♦ జార సమితి
గణికా శిరోమణి ♦ మణి తాబ్ధి దేలి వ
చ్చె ముసుంగెసఁగఁ బ్రతి ♦ ష్ఠిత జనంబు
తపనోదయ మిషనా ♦ లపనోద్ధతుల నిండ్లు
వెడలఁద్రోచె విటాళి ♦ వేశ్యమాత

గీ. సంభవించెఁ గచాకచీ ♦ సంగరంబు
చక్కఁగా వేగ దిక్కులఁ ♦ జాటనేఁడు
దండహతు లొదవెను వెల ♦ తలిరుబోండ్ల
తల్లులకుఁ దూర్పు తెలతెలల్ ♦ దాయ నపుడు. 77

77. శ్రమపరిశ్రమ...సంభ్రమమున = అలయికతోఁ గూడిన యన్యోన్యాలింగనాతిశయమువలని సంతోషముచే. సంకేత...ప్తిన్ = సంకేతస్థానములనుండి నిశాప్రతిబంధకాభావ స్థలముయొక్క ప్రాప్తిచే ప్రతిష్ఠితజనంబు = మర్యాదవంతులు. తపనోదయమిషన్ = సూర్యోదయపు నెపముచే. అలపనోద్ధతులన్ = చురుకయిన మాటలతో. కచాకచీ సంగరంబు = జుట్లుజుట్లుపట్టుకొని చేయుపోరు. ఒక చోటునకే తటస్థించి వెలుపలికి వెడలింపఁబడ్డ విటులు పోట్లాడుచుండిరనుట. దండహతులు = కఱ్ఱదెబ్బలు.

ఉ. చల్లనితావి నెల్లెడలఁ
జల్లఁగఁ దెమ్మెర లెల్లఁ బెల్లుగా
హల్లకము ల్వనిద్రకము
లై పొరలం జలజాత జాలముల్
మొల్లమి నుల్లసిల్లఁదమ
ముం దమ ముందటి చోటు కేగగా
బల్లునఁ దెల్లవారె సుమ
భల్ల రణార్థుల గుండె ఝల్లనన్. 78

78. హల్లకములు = ఎఱ్ఱగలువలు. సుమభల్ల రణార్థులు=రత్యపేక్షకులు.

క. హరిదశ్వయాత్ర కమరే
శ్వర దిగ్గజ కుంభ పఙ్క్తి ♦ సమయ భటాగ్రే
సరుఁ డెత్తు కెంపు డాలన
నరుణపు డా లడరెఁ బ్రాచి ♦ నప్పటి వేళన్. 79

79. హరిదశ్వయాత్రకు = సూర్యునియాత్రకు. అమరే...క్తిన్ = ఐరావత కుంభస్థలిమీఁద అసమయభటాగ్రేసరుఁడు = కాలము నెడు భటశ్రేష్ఠుఁడు. కెంపుడాలు = ఎఱ్ఱని జెండా, అరుణఁపుడాలు = ఎఱ్ఱకాంతి

క. తమ్ములదొర కైరవ జా
తమ్ముల చెఱ చక్రసంయు ♦ తమ్ముల కొఱ భూ
తమ్ముల తొర యాగమ కుం
తమ్ముల యొఱ కిరణ ధనుఁడు ♦ తపనుఁడు పొడ మెన్ 80

80. చెఱ = నిర్బంధము. చక్రసంయుతమ్ములకొఱ = చక్రవాక దంపతులయక్కఱ, భూతములతొర = పిశాచములకు వేగిరింపు సూర్యోదయము పిశాచములకు నిర్బంధమనుట. ఆగమకుంతమ్ములయొఱ = వేదములనెడు బల్లెములకు గూడు. త్రయీమూర్తి యగుటచేతనని గ్రహించునది. కిరణ ధనుఁడు=సూర్యుఁడు (కిరణములే ధనముగాఁగల వాఁడు).

క. అంతకయెనున్న కాంతయు
నెంతయు మేల్కని మురారి ♦ హృదయ గతోద్య
త్సంతోష బాష్పకళికా
క్రాంత నిరంతరిత పులక ♦ గండ యుగళయై. 81

81. అంతకమె - స్పష్టార్థము.

సీ. అత్యాదరమున నా ♦ దిత్యావని రుహంబు
సత్య కిచ్చిన నిత్య ♦ సత్య ఘనుఁడు
కృపఁ దారసిలు చూడ్కి ♦ ద్రుపదాత్మ భవన ప
త్రప దొర నీని త ♦ ద్విపదరాతి
యుత్తర నృత్త లో ♦ కోత్తరత సుజాతు
నొ తరం జేయు న ♦ మత రతుఁడు

కల్యాత్త గాత్ర న ♦ హల్యాంబురుహనేత్రఁ
గల్యాణిఁ జేయునై ♦ గల్యశాలి
గీ. యల యశోదాకిశోరకం ♦ బౌసుభద్ర
కలికి సైదోడు నాపాల ♦ గలిగె నేఁడు
మమ్మరే యని పులకించి ♦ మందయాన
తుందిలానంద కందళి ♦ కందమయ్యె. 82

82. సత్యభామకు కల్పవృక్షము తెచ్చియిచ్చినవాఁడు. ద్రౌపదికి నవమానము తప్పించినవాఁడు. (వస్త్రాపహరణమందు) అఱిన్ = హరింపన్, పరిక్షిత్తును గాపాడినవాఁడు. కల్యాత్తగాత్ర = దోషగ్రస్త శరీరము. మమ్మరే = ఆశ్చర్యార్థకము. తుందిలానంద కందళి కందము = బలిసిన సంతోషపు మొక్కలు దుంప.

శా. అజ్ఞాత ప్రభవాది వంద్యహృదయా
ధ్యాహాలసాధ్యేతరా
కుబ్జాకార మహత్త్వ సత్త్వ కలనా
కుంఠీకృతా స్తోక కా
కుబ్జాగ్ర ద్గజ శంస, కంస కరటి
క్షోభోగ్ర బాహార్గళా
కుబ్జానామనికుబ్జవాణి నయనాం
కూర ద్భుజంగాగ్రణీ. 83.

83. హృదయాధ్యాహాలసాధ్యేతరా = మనస్సుచే నధ్యాహరించుట కసాధ్యుఁడా, మానసాగోచరుఁడనుట, కుబ్జాకార — వామనస్వరూపుఁడా. మహత్త్వ... శంస... మాహిమ యొక్క, బలక్రమముచే వ్యర్థపరచఁబడనివియు, నధికమైనట్టియు, గజేంద్రుని స్తుతిగలవాఁడా. అనఁగా గజేంద్రునిఁగాపాడెననుట. (కకుబ్జాగ్రిద్గజస్యాపత్యంపుమాన్ - కాకుబ్జాగ్రద్గజః - తస్యశంసాయస్యేతి విగ్రహః) కుబా......గ్రిణీ =

కుబ్జయను పేరుగల మఱుగుజ్జుదానియొక్క. నేత్రముల కంపరించు విటరాయుఁడా. అనఁగా త్రివక్రను ఆవక్రనుజేసి దాని యిష్టము తీర్చినవాఁటు.

క. నందకధర యభి నందిత
నంద కటాక్షా రమాంగ ♦ నా మణి హృదయా
నందన చందన యానక
దుందుభి నందన విధూత ♦ దుందుభి దేహా. 84

84. నందకధర = స్పష్టము.

ఉత్సాహము.

మందరాగ నిత్యధృత్య ♦ మందరాగ దాన పా
రందరాగ వాగ్గళస్మ ♦ రంద రాజి భారతీ
కంద రాజి శోభి నాభి ♦ కందరా ముకుంద గో
వింద రాజి నందితార ♦ వింద రాజితేక్షణా. 85

85. మంద...రాగ = మందరశైలమును నిల్కడగా ధరించుటయందధికాపేక్ష గలవాఁడా, దాన..రాగ = దానకల్పకమా, వాగ్గళ...భారత — వాక్కునుండి బహిర్గతమగు తేనెసోనగల వేదములు గలవాఁడా. కంద...కందరా — మూలాంకురసమూహముచేఁ బ్రకాశించునాభి బిలము గలవాఁడా. ముకుందా — మోక్షమిచ్చువాఁడా. గోవిం...క్షణా — దిక్పాల గణమును సంతోషింపఁజేయునట్టి పద్మము వంటి ప్రకాశించు కన్నులుగలవాఁడా.

గద్య.

ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవే
యాధిప వర సమాగత సరససారస్వత లహరీపరిపాక
కాకమానిమూర్తిప్రబోధ బుధకవిసార్వభౌమ
పౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర
భాగధేయ మూర్తినామధేయ ప్రణీ
తంబైన రాజవాహనవిజయం
బను మహాప్రబంధంబునందుc
బ్రథమాశ్వాసము.

శ్రీ

రాజవాహన విజయము.

(ద్వితీయాశ్వాసము.)

శ్రీ రక్షాకర కరుణా
పూర క్షాళిత సమస్త ♦ భువన విశస్తా
క్ష్మారక్షా హరిహయ నుత
దోరక్షా శేషశైల ♦ దుర్గాధ్యక్షా. 1

1. శ్రీరక్షాకర - శ్రీరక్షణచేయువాఁడా. కరుణా...విశస్తా= దయారసముచేఁ గడగఁబడ్డ సమస్త లోకములయొక్క దోషములు గలవాఁడా. క్ష్మారక్షా = భూమి నేలువాఁడా. హరిహయ...రక్షా = ఇంద్రునిచేఁ గొనియాడబడ్డ భూజావయవముగలవాఁడా. శేషశైల దుర్గాధ్యక్షా = శేషాచలశిఖరమునందు ప్రభువా.

వ. అవధరింపు మయ్యవసరంబున వసుమతి వసుమతీ పతిని
మేలుకొల్పి యిట్లనియె.

క. భూవర మనపాలిటఁ గల
దేవర మురవైరి శ్రీస ♦ తీ పతి కరుణన్

నావల కేలికిఁ గలలో
నా వలభి ద్వని ఫలంబు ♦ నందించెఁ దగన్. 3

3. వలభి ద్వని ఫలంబు = బలాంతకుఁడైన యింద్రుని తోఁట లోనిపండు. అనఁగా కల్పఫలము.

శా. ఆపద్బంధుఁ డనేక పావన కళా
త్యంత ప్రహర్షుండు గో
త్రా పారాయణుఁ డాపగా తనయ ని
ర్వాణ ప్రదాతృత్వ లీ
లా పారీణుఁడు పాండవా ర్తి హృతి హే
లా శాలి కౌచేల దా
నాపూర్ణోదరుఁ డా ర్త సాదరుఁడు దా
నాపాల గల్గెం గదా. 4

4. అనేక పావన కళాత్యంత ప్రహర్షుండు = గజమును గాపాడు విద్యయం దధిక సంతోషము గలవాఁడు. (గజేంద్రునిఁ గాపాడెననుట) గోత్రా పారాయణుఁడు = భూరక్షణాసక్తుఁడు. ఆపగా...పారీణుఁడు = భీష్మునకు మోక్షమిచ్చుపనిలో సమర్థుఁడు. పాండవా...శాలి=పాండవుల బాధనుహరించు క్రియచేత నొప్పువాఁడు కౌచేల దానాపూర్ణోదరుఁడు = కుచేలుని సంబంధము దానముచే నిండిన యుదరదా గలవాఁడు. ఆర్త...రుఁడు=పీడితులయిందు ఆదరముతోఁ గూడినవాఁడు.

క. అని తా వనితామణి వా
గ్జనితా మోదమునఁ బొదలె ♦ జన తాధీశుం
డనతాహి దమన తార్క్ష్యుఁడు
తన తామరసాక్షిఁ దాల్చి ♦ దాహ్లాద మచుచున్. 5

5. జనతాధీశుఁడు = జనసమూహ ప్రభువు. అనతాహి, దమనతార్క్ష్యుఁడు = అవిధేయులనెడు, సర్పముల నణచుటకు గరుడుఁడు. ఇది రాజునకు విశేషము.

గీ. దేవ నిజ దేవ పతి శివ ♦ సేవఁ దనరెఁ
బావన స్వాంత నిజ కీర్తి ♦ పటలి ధవళ
ధవళి తాంబర వసుమతీ ♦ ధవళ నయన
చెరగు మాయక యుండు ట ♦ చ్చెరువె యరుప్రతు. 6

6. దేవ... సేవన్ = దేవతలయుఁ గులదేవ పతియగు శివునియొక్కయు సేవచే నొప్పెను. ఇది రాజుతో ముందుకన్వయము. పావనస్వాంత=పరిశుద్ధ హృదయ. నిజకీర్తి ..బర= తనకీర్తిసమూహముయొక్క, తెలుపుచేఁ దెల్లఁగాజేయఁబడ్డ యాకాశము గలది. వసుమతీ ధవళ నయన=వసుమతీఁనామక రాజకాంత.

మ. కులుకుం దోరపు గబ్బి గుబ్బ చనుము
క్కుల్ నల్లఁబారె న్మృదున్
దళుకుం జెక్కులు తెల్లఁబారెఁ గ్రమ ని
ద్రాయాస జాడ్యంబు ల
గ్గలమయ్యెం దరుచయ్యె చిట్టుములు కాం
క్షల్మించె నింపారఁగాఁ
దలసూపెన్ గడు నోకిలింత పనులం
తర్వ(త్రిలె)తన్వికిన్. 7

7 చిట్టుములు = వేవిళ్ళు. (చిఱు + తుమ్ములు)

గీ. అప్పుడు ఘనాగ్ర కుచ హరి ♦ ణాంకు వదన
భంగ సంగత వళిక త ♦ నూంగి తరళ
నయన యుగళ హరిమధ్య ♦ నాగ మంద
గమన చెలువొందె నిర్భర గర్భ కలన. 8

8 హరిణాంకుఁడు=తెల్లని కిరణములు గలవాఁడు. చంద్రుడు.

వ. ఇవ్విధంబున గ్రిమక్రమంబున, సువర్ణ వర్ణపరి

పూర్ణ గర్భంబుదాల్చి, నంత నగణ్య సాద్గుణ్యంబగు నొకా నొక పుణ్యవాసరంబున.

9 సువర్ణవర్ణన్ = బంగరువన్నెగలది. అనగా స్త్రీ.

క. పంచగ్రహామిహిరుని వ
ర్జించని లగ్నమున దిశలు ♦ తేజము మించన్
బంచాస్య మధ్య ధీరుం
బంచాస్త్రాకారునిం గు ♦ మారునిఁ గాంచెన్. 10

10. సూర్యాది క్రూర గ్రహము లయిదును లేని లగ్నము నందు అనఁగా బృహస్పతి, చంద్ర శుక్రులుగల లగ్నమునందని భావము.

సీ. మన రాజు తోడ ధీ ♦ మంతు లూహ యొనర్చి
చెప్పిన సీసంబు ♦ తప్ప కగునె
చామని చాయ దా ♦ సరి ముత్తె మిచ్చిన
కల మొన్న మును మాపు ♦ దెలుప వలెనె
యమ్మ కుమారుఁగన్ ♦ సుమ్మన మరచితె
పున్నమ నాఁడు నే ♦ నన్నమాట
లటు మున్ను నీకు నీ ♦ యాన నే నేమంటిఁ
బడకింటి పజ్జఁ జ ♦ ప్పరములోన
గీ. నగునె నీకల నిక్కల ♦ యక్క నీదు
పలుకు తప్పదు తాగట్టి ♦ పలవ యిచ్చు
నమచుఁ ధర్మదేవి సుతునిఁ గ ♦ న్నపుడె తగిలి
నగవు చిగురింప నగిరి పూ ♦ ర్ణగిరి చెలులు. 11

11. సీసము పదియారింట నొకభాగము. చామనిచాయ దాసరి = వేంకటేశ్వరుఁడు. నిక్కల = నిండుకల. పూర్ణగిరి చెలులు = పట్టణమందలి నగరునఁ దిరుగు నూడిగపుటాండ్రు. వీండ్రు

పరస్పరము నమ్మగారుకుమారునిఁగన్న వేళ సంతోషముతో సరసము లాడుకొనుచుండుట యీపద్యమందు వర్ణింపఁబడెను.

క. తోరపుఁ జనుఁగ వదర నా – జనుగవ యదర నాఁయా
యర్యారంబున వచ్చి యంత ♦ యంతఃపుర కాం
తారత్నము విభునకు దే
వేరి సుతుం గన్నవార్త ♦ వినిపించుటయున్. 12

12. చనుఁగ వదర = చనుఁగవ + ఆదర. శేషము స్పష్టము.

మ. పులకల్ బిట్టర చట్టియందు నిలువన్
బొల్పొందె హర్షంబునన్
మొలకల్ డెందమునన్ బరంపరలుగా
ముంచెన్ సముద్బాష్ప ము
ల్గలిగెన్ న్నిద్దపుఁ జెక్కుటద్దముల సో
గల్వారెఁ జెల్వారఁగా
నల భూజానికి నాత్మజాతకుని వా
ర్తాకర్ణనాపూర్ణతన్. 13

13. పులకల్ = రోమాంచములు. బిట్టరచట్టి = మిక్కిలి నిక్కవొడిచి. అంద = అంకురించినచోటనే, నిలువన్ = అణఁగిపోక యుండఁగా. పొల్పొందెనని పూర్వమున కన్వయము. హమన్ ... ముంచెన్ = సంతోషముతో, తదంకురములు, మనస్సునందు, సమృద్ధిగా ముంచెను. అనఁగా వ్యాపించెననుట. సముద్బాష్పముల్ = ఆనంద యుక్తమయిన నేత్రజల బిందువులు. శేషము స్పష్టము.

గీ. దూరయాత్రా గతుఁడు తన ♦ యూరు గనిన
కరణి, తృష్ణార్తుఁ డమృతంబు ♦ గాంచు సరణి,
ఖర కిరణ ఖిన్నుఁ డొకచెట్టు ♦ గన్న పగిది,
నందనోదయవార నా ♦ నంద మొంది 14

14. తృష్ణార్తుఁడు = దప్పిగొన్నవాఁడు. ఖర కిరణ ఖిన్నుఁడు = సూర్యునివలన శ్రమనొంది దినవాఁడు.

క. ఆ నలినాక్షికి వేనలి
చే నలి రుచిఁ గెలువఁ జాలు ♦ చెలువకు వలువల్
చే నిచ్చి వెనుక వచ్చిన
మానిని కుడగరలు కొన్ని ♦ మన్నించి తగన్. 15

15. అలిరుచి=తుమ్మెదలయొక్క కాంతి, ఉడగరలు=సొమ్ములు.

క. తానంబాడి మనీషి వి
తానంబున కర్థ మిచ్చి ♦ తానంతట సం
తానం బనఁదగి మగ సం
తానంబున సతఁడు ముదము ♦ తానం బయ్యెన్. 16

16. తానము = స్నానశబ్దతద్భవము. మనీషివితానము=పండిత సమూహము. సంతానము = కల్పవృక్షము. ముదముతానము=సంతోష స్థానము.

గీ. పురుడు పరిపాలితాలకా ♦ పురుఁడు, శేష
భుజగ నూపురుఁడును గాక ♦ పుడమిఁ గలఁడె
యనఁగ సిరిగన్న రాజన్య ♦ తనయ మణికి
హార్ష మందిరి యంతఃపు ♦ రాబ్జముఖులు. 17

17. పురుడు=సమానము. పరితాలకాపురుడు=పరిపాలించఁబడిన అలకాపట్టణముగలవాడు అనగాఁ గుబేరుడు, శేషభుజగనూపురుఁడు = శివుడు.

క. ధరణీశుఁడు బుధ మణి గణ
వర శరణం బపుడు రాజ ♦ వాహన సంజ్ఞా
భరణుఁడని బాంధవాంతః
కరణంబు ఫలింప నామ ♦ కరణం బిడియెన్. 18

18. ధరణీశ = రాజు, బుధమణీవరశరణము = పండితశ్రేష్ఠ సమూహమునకు ముఖ్యప్రాపకము.

శా. పౌలోమీధవ నీల ఖండ ఖచిత
ప్రాసాద సీమన్ సము
ద్వేల శ్రీల నుయాలతోఁ బెనిఁడి య
ర్థిన్ జంద్రమః కందళాం
దోళీ భావ దయార్ద్రభావయనుచున్
శుద్ధాంత వాటీ నట
ద్బాలా జాలము జోలఁ బాడు నచలా
పాలాగ్రిణీ బాలకున్. 19

19. పౌలో...మన్, పౌలోమీధవనీల = ఇంద్ర నీలముల యొక్క, ఖండ = శకలములచేత, ఖచిత = కూర్పబడిన. ప్రాసాద సీమన్ = మేడమీఁద, సముద్వేల శ్రీలన్ = అతిశయించిన సంపదలచే, అర్థిన్ = కోరికతో, చంద్రమః కందళాందోళీభావ = చంద్ర ఖండమువలె ఆందోళభావముగలవాఁడా. దయార్ద్రభావా = దయచేచల్లనగు మనస్సుగలవాఁడా. శు...జాలము. శుద్ధాంతవాటి = అంతఃపురవీధిని, నటత్ = నాట్యము చేయుచుండెడి. బాలాజాలము = ఆడపిల్లల సమూహము. అచలా...లకున్ = రాజశ్రేష్ఠుని కుమారుని.

క. ముద్దుల నిడి పడకిండక
ముద్దియ లాత్మీయ లెనసి ♦ మురియుచు నిద్దా
సుద్దుల నెత్తుచు నందొగి
విద్దెము విద్దెమని కాళి ♦ విద్దెం బచుచున్. 20

20. ముద్దియలు = స్త్రీలు, ముగ్ధాశబ్దవైకృతి. ఆత్మీయులు = స్వకీయులు, ఎనసి = కూడి, నిద్దాసుద్దులన్ = మంచిమాటలచే, ఒగిన్ = వరుసగా.

చ. జిలిబిలిపాలు జాలుకొను
చెక్కుల టెక్కును మద్దికాయలున్
గలుకలు రావిరేక చిఱు
గజ్జియ లందియ లైదుకైదువల్
గల యపరంజిబిళ్ళ తుది
గం బులిగోరునుఁ బుట్టువెండ్రుకల్
చెలఁగెడి పట్టి పండువులు
చేసెఁదగన్ దలిదండ్రి కంటికిన్. 21

21. జిలిబిలి=అందముగా. జాలుకొను = ప్రసరించునట్టి. మద్దికాయలు=ఆభరణ విశేషములు. కలుకలు = వజ్రశకలములు కూర్చిన. రావిరేక= రావియాకువంటి, చిరు గజ్జియలు = చిన్నగజ్జెలుగల. అందియలు = అందెలు. అయిదంచులుగల యపరంజిబిళ్ళ గలిగిన బంగారపు పతకము. తుదిగన్ = చివరనుండునట్లుగా. పులిగోరును = పులిగోరుగూర్చిన యాభరణము. పుట్టువెండ్రుకల్ = పుట్టువెండ్రుకలును. చెలఁగెడిపట్టి = చలించుచుండునట్టి శిశువు.

శా. ఆలోలాస్య వినీత నూపుర పదా
బ్జాంగుష్ఠము న్నిస్రవ
ల్లాలా జాలము కేళి ధూళి పటలీ
లబ్ధాంగమున్ హస్తచే
ష్టా లగ్నేక్షణ కజ్జలాన్విత ముఖా
బ్జాంతంబునై నించు త
ద్బాలత్వం బొగి తల్లిదండ్రులకు దృ
క్పర్వంబు గావింపదే. 22

22. ఆలోల=చలించుచున్నట్టి. ఆస్య, వినీత = నోటియొద్దకుఁ దేఁబడిన. నూపుర = అందెగల, పదాబ్జాంగుష్ఠమున్ = పద్మమువంటి

పాదముయొక్క బొటనవ్రేలు కలది. నిస్రవల్లాలా జాలము = కారుచు నుండెడి చొంగయొక్క సమూహమును గలది. కేళీ ధూళి పటలీ లబ్ధాంగమున్ = ఆటయందు దుమ్ము సమూహమును బొందిన శరీరముఁగలది. హస్త...తంబు, హస్తచేష్టా = చేతులాడించుటను, లగ్న = అంటిన, ఈక్షణ కన్నులందలి, కజ్జల = కాటుకతో, అన్విత = కూడిన, ముఖాబ్జాతంబు = పద్మమువంటి ముఖముగలది. దృక్పర్వంబు = కన్నులపండుగు.

సీ. సాలముల్ రిపు ముట్టి♦సాధింతు నను లీల
నా లంకెగడి డింపఁ♦గాలిఁ దిగుచుఁ
బలుమరు నెరయ ని♦ప్పగిది శత్రు శిరంబు
చెండుదు నను మాడ్కిఁ♦జెండు గొనునుఁ
దన దాడి కరి డాఁగు♦ననురీతిఁ జెలికాండ్ర
కదన డాగనముచ్చు♦లాడ నేర్చు
విమతుఁ డొందేగిన♦నెమకెద నన్న యు
న్నతి నాడు సిరిసింగ♦నాల వృత్తి
గీ. నసపుఁ గప్పురపుంగుప్పు♦లవని నుంతు
గూర్మి నను పేర్మివెన్నెల♦కుప్పలాడు
భ్రమర జిత మధుకర పాళి♦రాట్కుమార
మాళి కేళీ వధూటీ ము♦దాళి యగుచు 23

23. సాలముల్ = కోటలు. ముట్టి = తాకి, లంకెపడిన కడియమును. డింపన్ = దింపుటకు. కాలిన్ = పాదముతో. దిగుచున్ = లాగును. నెరయన్ = ప్రసిద్ధముగా. చెండు = బంతిని. దాడికిన్ = దండయాత్రకు. అరి = శత్రువు. అదన = సమయమందే. విమతుఁడు = శత్రుఁడు నెమకెద = వెదకెదను. సిరిసింగనాలవృత్తి = బాల్యక్రీడావిశేషము. అసఁపు గప్పురపుంగుప్పలు=కీలిక కర్పూరపురాసులు. వెన్నెలకుప్పలు = బాలక్రీడావిశేషము. భ్రమర = ముంగురులచే. జిత =

జయించఁబడ్డ. మధుకర పాళి = తుమ్మెదల సమూహముగలవాఁడు.

క. ఉపనయన కర్మ మంతట
నుపనయనజనంబు పొగడ నొగిఁ దన విధు స
ల్లపన యనయంబు దనర్చ
నృప నయ నలినజుఁడు నడిపె నిజ తనయునకున్ 24

24 ఉపనయనసమూహము = జ్ఞానులు. విధుసల్లపన = చంద్రుని వంటి ముఖముగలది. అనగాఁ స్త్రీ, అనయంబు = ఎప్పుడును. నృప నయ నలినజుఁడు = రాజ నీతికి బ్రహ్మయగు రాజవాహనుఁడు.

ఉ. మీసపు మొక్క నిక్కనకు
మిక్కిలి దొల్కఱి వాన కుంతలా
ళీ సురపాల నీలమణి
లీలకుఁ గ్రొన్నను సాన విభ్రమ
శ్రీ సరసీరుహంబు మద
సీధు రసప్రసవంబు సూనబా
ణాస తపఃఫలం బపుడు
యౌవన మబ్బెఁ గుమార మౌళికిన్. 25

25. మీసపుమొలకయొక్క నిక్కనకు మిగుల తొలకరివాన. కుంత...లీలకు = వెండ్రుకల సమూహమనెడు ఇంద్రనీలమణి విలాసకు క్రొన్నను సాన = క్రొత్తదగు నున్నని సానరాయి. విభ్రమ శ్రీ సరసీరుహంబు = విలాస లక్ష్మికిపద్మము, మద సీధు రస ప్రసవంబు = మదమనెడు రసాయన ద్రవ్యముయొక్క పుష్పము, సూన బాణాసన తపఃఫలంబు = మన్మథునియొక్క తపోలాభము.

క. అంత స్థిత యౌవన మద
మెంతయు వెలికుఱికి రేఖ లిట్టులై నిలిచెన్

సంతత మల భూమీభు
గ్దంతికిఁ బెంజెంప మొట్రు ♦ గల చాల్మిగిడెఁ. 26

26. భూమి భుగ్దంతి = రాజనెడి గజము. పెంజెంప = పెద్ద చెంప.

చ. కరి కలభంబు కొమ్మపుడు
గైకొని బిట్టునఁ ద్రిప్పు తోఁడు వై
ఖరి గిరి యొత్తు సంగడము
కైవడి నవ్వలయాద్రిఁ బట్టు గో
ట రహిని మత్త ఖడ్గిని బ
డల్చు రజంబుగఁ గొట్టు లోహము
ద్గర సముదాయ మచ్చిఱుత
కైపున భూపతి యౌవ నోద్ధతిఁ. 27

27 కరి కలభంబు = గున్నయేనుఁగు యొక్క. కొమ్ము = దంతము. తోఁడువైకరి = నరుకు సుచివలె. సంగడము కైవడి = సంకానాలావలె. అవ్వలయాద్రిన్ = ఆ చక్రవాళాద్రిని. మత్తఖడ్గిని = మదించిన ఖడ్గమృగమును. బడల్చు = శ్రమకున్నట్టుచేయును. లోహముద్గర సముదాయము = ఉక్కుముద్గరల సమూహము. చిఱుతకైపునన్ = కొలదిమైకముచే.

క. వేదంబున సకల కళా
వాదంబున గీతి కాన ♦ వద్య విపంచీ
నాదంబునఁ గవితాది వి
నోదంబున రాజవాహ ♦ నుఁడు ఘనుఁ డయ్యెన్. 28

28 విపంచీనాదము = వీణాధ్వని.

క. క్షితి వే యభ్యాసను పం
డిత విద్యలు గడియ కుడుకు ♦ నీరెచ్చు క్రియన్

బ్రతిప చ్చంద్ర రుచిం బలె
నతని కళ ల్గనియెం బ్రతి ది ♦ నాభ్యుదయంబున్. 29

29 వే = శీఘ్రమున, అభ్యాసన=అభ్యాసముచేత. ఉడుకునీరు= ఉష్ణజలము. ప్రతిపచ్చంద్రరుచిన్=పాడ్యమినాటి చంద్రికాంతి, అతని కళలు=అతనివిద్యలు. అభ్యుదయము = అభివృద్ధి.

ఉ. ఈవికి నిమ్ము భోగమున
కింకువ, చక్కదనంపుఁదేటకున్
దావు, ప్రతాప సంపదకుఁ
దానక మంచిత సూక్తిసూనపుం
దావికిఁ డెంకి, కార్యకల
నంబున కిల్లు, రణాంగణాటవీ
పావకు రాజవాహన
నృపాలశిఖామణిఁ జెప్ప నొప్పదే. 30

30 ఇమ్ము, ఇంకువ, తావు, తానకము, టెంకి, ఇల్లు ఇవిపర్యాయార్థకములు. రణాంగనాటవీపావకుయుద్ధప్రదేశమనెడుఅరణ్యమునకు అగ్నిహోత్రుఁడు.

సీ. ఏకుండు వాగ్ద్వైతి ♦ యాకపణావద
ధ్యక్షుఁ డాకృతిఁ ద్యుతి ♦ యాశ్వినేయుఁ
డురోజమునఁ దుర్య ♦ పూర్వ దక్షిణవర్తి
గాంభీర్యమున పంచ ♦ మాంభసాంప
తీంద్రుఁ డీగిని షష్ట ♦ మోంద్రమహీజంబు,
జన రక్ష సప్తమ ♦ చక్రవర్తి
శమమునం దష్టమ ♦ సంయమి ప్రవరుండు
గరుశక్తి నవమ ది ♦ క్కుంజరంబు

గీ. కళ దశమ ధాత మహిమ నే ♦ కాదశావ
తరము కార్ముకవిద్య ద్వా ♦ దశ భవుండు
దీప్తకాంతి త్రయోదశ ♦ సప్తసప్తి
తగదె మగధేంద్రుఁ బొగడ ని ♦ ద్ధాత్రి నెగడ. 31

31 ఏకుండు-ముఖ్యుడు వా...క్షుఁడు-భాషయందు రెండవ శేషుఁడు. ఊర్జోజమునన్-అధిక తేజమునందు, తుర్యపూర్వదక్షిణవర్తి-నాలవయజ్ఞి. పంచమాంభసాంపతీంద్రుఁడు = అయిదవ సముద్రుఁడు - ఈగిని = ఈవి యందు. షష్ఠ మహీజము = ఆఱవ కల్పవృక్షము. సంయమి వరుఁడు - ఋషిశ్రేష్ఠుఁడు, కళన్ = విద్యయందు దశమ ధాత = పదియవబ్రహ్మ. ద్వాదశభవుండు = పండ్రెండవ రుద్రుఁడు, త్రయోదశ సప్తసప్తుఁడు = పదమూఁడవ సూర్యుఁడు.

తాత్పర్యము. భాషాసంపదయందు శేషుఁడు, చక్కఁదనమున అశ్వినిదేవత, ప్రతాపమునకు అగ్ని, గాంభీర్యమునందు సముద్రుండు, దాతృత్వమందు కల్పవృక్షము, పరిపాలనకు చక్రవర్తి, శాంతమున ఋషి, అధికబలమున దిగ్గజము, విద్యను, బ్రహ్మ, మహిమను అవతారపురుషుఁడు, ధనుర్విద్యను రుద్రుఁడు, కాంతిని సూర్యుఁడు అని పొగడు చుండఁగా నెగడుచున్నాఁడనుట. ఈ పద్యమున 1 మొదలుకొని 12 వఱకునుండు సంఖ్య వారితో నాయాగుణములను పోల్పఁబడుటచే సంఖ్యాలంకారము.

క. కట్టు వడఁగొట్టు కైదువ
కట్టలు గొను మరున కిరవు ♦ గట్టిన గతిఁ గ
న్పట్టిన పట్టికి యువరా
ట్పట్టము గట్టెన్ ధరాధి ♦ పతి యట్టి తఱిన్ 32

32. కట్టు వడకొట్టు కైదువడి కట్టలు = మిక్కిలివాడిపోవునట్టి యాయుధముల కట్టలను అవగా పుష్పబాణములను గొను = గ్రహించెడి, మరునకున్ = మన్మథునకు, ఇరవుగట్టిన గతిన్ = వీశేర్పరచిన యువరాట్పట్టము = యౌవనరాజ్యాధికారము.

ఉ. పట్టము గట్టి చుట్టపు నృ
పాలుర యుండ్లను పెండ్లిచేసి యే
పట్టున లోఁగ కుద్ధతిని
బాండ్యులు గప్పము బెట్టకున్కి నా
రట్ట తురంగ ధట్ట గజ
రాడ్భట కోటులఁగూర్చి పట్టికేల్
పట్టి యుగంధరాది నయ
వద్వర మంత్రులఁజూపి యిట్లనున్. 33

33. లోఁగక = లోఁబడక, ఉద్ధతిన్ = గర్వముచే, పాండ్య దేశపురాజులు, కప్పములు = పన్నులు, ఆరట్టతురంగధట్ట = ఆరట్ట దేశపుగుఱ్ఱముల సమూహము, గజరాడ్భట కోటులు = గజశ్రేష్ఠము లను, భటసమూహములును, పట్టికేలుపట్టి = కుమారుని హస్తము పట్టుకొని యుగ...త్రులన్ = యుగంధరుడు మొదలుగాఁగల నీతి మంతులలో శ్రేష్ఠులయిన మంత్రులను.

ఉ. చెప్పిన నీతులం జెవులఁ
జేర్చుట, శేష మనీష శేషులై
యొప్పిన సోమ దత్త సచి
వోత్తము వంశ సముద్భవుల్ బుధుల్
చెప్పిన కార్య పద్ధతులు
చేయుట, గొల్చిన పేద సాదులన్
జప్పున జీత నాతము లొ
సంగుట భూషణమయ్య పుత్త్రకా. 34

34. అశేష మనీషన్ = అధికబుద్ధిని, శేషులు = శేషునివంటివారు.

క. హిత మంత్రి పురోహిత బుధ
తతిఁ బ్రోచిన పిదప మనుపఁ దగు నొరు సీతా

పతియును "స్వజనస్యచ ర
క్షిత" యన వినవే విపక్ష ♦ శిక్షా దక్షా. 35

35. హిత...తతిన్ = అనుకూలు లయిన మంత్రులను, పురో
హితులను, పండిత సమూహమును. ప్రోచినపిదపన్ = కాపాడినపిమ్మట.
"స్వజనస్యచ రక్షితః" స్వజనులకు రక్షకుఁడు.

క. పూటు నగు కార్యగతు లొక
నాట న్నాటినాట గనెడు ♦ నయ కార్యములో
క్కేటం జేయుట మేలగుఁ
గోటలపై వేగిరింప ♦ కుము వేయైనన్. 36

36. స్పష్టము.

క. పదరినఁ గార్యము సెడు సం
పద చెదరు మహాపదలకుఁ ♦ బదపడు "సహసా
విదధీతనక్రియా" మను
చదు వార్యులు చదువ వినవె ♦ శశివంశ మణీ. 37

37. పదరినన్ = త్వరపడిన, పదపడు = సిద్ధపడు, సహసా
విదధీతనక్రియాం = కార్యము తొందరపడిచేయకు.

క. సుతవిజయముఁ జేయు మటం
చత డప్పుడు పల్కి ధర్మ ♦ మందిన జయముల్
సతములగు "యతోధర్మ
స్తతోజయ" యనెడు వచనము ♦ దలపుమ యనియెన్.

లయగ్రాహి

బంగరపు చెక్కులఁ జె ♦ లంగు చవుకట్టుల
మెఱుంగు బలు చుక్కల ప ♦ ఋం గిరిసి జంగల్
చంగునఁ గొనఁ సరిగ ♦ రంగుగల కుట్టు పస
కంగులఁ గడల్కొనిన ♦ యంగి పయి దోర

త్నాంగదము కుంకుమ త ♦ రంగములఁ గుప్ప జిగి
వొంగు బురుసాపని బె ♦ డంగు గల కుళ్ళా
నింగికి తళ త్తళ లొ ♦ సంగ నతఁడంత నృప
పుంగవు హాజారమున ♦ కుం గదలి వచ్చెన్. 39

39. జంగిల్ గొనన్ = దాట్లు వేయఁగా, సరంగ = జలతారు, కంగులఁ గడల్కొనిన = హెచ్చులుదీరిన, దోః = బాహువునందలి, బురుసా = బ్రూసెల్సునను పట్టణపుపట్టు, కుళ్ళా = టోపీ, హాజారము = సభాస్థలము.

క. వచ్చి తన భటుల నిటల న
టచ్చటుల కరాబ్జులై కఁడలఁ బొగడఁగ వై
యచ్చర విభు వైభవ పా
టచ్చరుఁడు ప్రతాప శిఖిపటచ్చర దరియై. 40

40. వైయ...చ్చరుఁడు-ఇంద్ర వైభవమునకు దొంగ, అనఁగా నింద్రుని మీరిన వైభవము గలవాఁడు. ప్రతా...రియై - ప్రతాపశిఖి ప్రతాపాగ్నికి. పటచ్చరత్ = పాతగుడ్డలై యాచరించుచున్న. అరియై శత్రులుగలవాఁడై.

సీ. మథనాగ విచల త్ప్ర ♦ మథ నాథ శిశిఖ శ్వ
శుర విశ్వ ఘుమఘుమీ ♦ గరిమఁ జెనకి
మిహికా శిఖగి గళ ♦ న్మహికాత లోచ్చంగ
దరు ఝరీ శుభగ ఘీ ♦ పరిమఁ దెగడి
ప్రళయావసర సము ♦ జ్జ్వల యాగ హార కరో
ద్ధత ధాక్క-ఢమఢమ ♦ ద్రఢిమఁ దరమి
బుధరా ణ్ణికృత్త భూ ♦ మిధరాగ్ర పత దశ్మ
పటువర్ష ఘుణఘుణా ♦ ర్భటులఁ బరఁగి

బి

గీ. కకుబిభశ్రుతి భంగ భాం ♦ కార భావ
భీమములు భోగి భూభార ♦ భిద్భుజారి
భూరి పుటభేదనంబులు ♦ భోరనంగ
భేరిఁజరిపించె భూరి గం ♦ భీర మహిమ. 41

41. మథనాగ = మందరపర్వతముచేత. విచలత్ = కదలుచున్న. ప్రమథనాథ = శివునియొక్క. విశిఖ = బాణమగు విష్ణువుయొక్క. శ్వశుర = మామయగు సముద్రునియొక్క. విశ్వ = సమస్తమైన) మిహికాశిఖరి = హిమవత్పర్వతము. ఉచ్చంగత్ = కదులుచున్న. ఢాక్కా = ఢక్కాసంబంధమగు. బుధరాట్ = ఇంద్రునిచేత. నికృత్త = నరకఁబడిన. అశ్మ = రాళ్ళయొక్క. భూభారభిత్ = భూభారమునఁగొట్టివేయుచున్న, అనఁగా శేషువుబరువును దేలికచేయుచున్న. భుజ = చేతులుగల. అరిభూప=శత్రురాజులయొక్క, పుటభేదనంబులు = పట్టణములు.

క. భువి పగిలెన్ రవినొగిలెన్
దివి పిగిలెన్ దిగ్గజముల ♦ ధృతి సన్నగిలెన్
గవిఁ దగిలెన్ హరుడున్ ధృత
పవి మొఁగిలెన్ భూరిభేరి ♦ భాంకారమునన్. 42

42. గవిన్ = గుహయందు.

సీ. అపరంజి మొసలి వా ♦ యనుసుల శిరసుతోఁ
గనుపులు తొమ్మిది ♦ గలుగుకొమ్మ
నల సూర్యపుటము పొ ♦ న్నాణెంపు సరిగ మే
ల్కట్టు పనుల హెచ్చు ♦ పట్టుకుచ్చు
లుదిరి కంకణము లిం ♦ పొసఁగు దంతపుగోడెల్
నయము మించిన ముస ♦ నాబు పటము
పై పచ్చడాల్ పత్తి ♦ పరపుపై మెఱపుమై
రాణించు చలువ పై ♦ రాణి మీరి

గీ. యొరపు టెఱమె కరంబు రం ♦ గారగు నెదుట
బసివలపు లిచ్చు పచ్చాకు ♦ పసిడిపట్టు
బటువు జోడును బటువు పై ♦ పుటము గులుకఁ
బూని రందల మొత్తయు ♦ బోయులంత. 43

43. అపరంజి = బంగారు వికారమైన, మొసలివా = మొసలి మొగలినోళ్ళుగల, అనసుల = తోళ్లగల, కొమ్ము = పల్లకీదండి. పొన్నాకెంపు = పొన్న = బంగారము చేత, అకెంపు = ప్రశస్తమైన, ఉదిరి = మేలిమి బంగారము, గొడేల్ = బిరికీలు. మసనాబు = అందలము ప్రక్కతెఱ. పైఠాణి = పఠాని దేశపు దుప్పటి. ఎఱ = ఎఱుపు. ఒరఁగు = బాలీసు. బటువుజోడు = టెక్కెములజత. పుటము గులుకన్ = అతిశయించఁగా.

సీ. గొనబుగా నురులఁ జె ♦ క్కిన చెంగు తోడ జే
నెడు బాఁకుతోఁ బొల్చు ♦ నీవిదట్లు
ముందర ముడిఁగొని ♦ ముంగొంగు వెలివెట్టి
మాటు చెంగావి రు ♦ మాలు వ్రులును
వ్రేలి వలంబున ♦ వ్రేలెడు మెడ నూళ్లు
జాళువా ముంజేతి ♦ జతుల త్రాళ్లు
మొన పాటి ముత్తెముం ♦ చిన నాగ వడిగెలు
బిగువొప్పఁ దొడిగిన ♦ బిళ్ళచెప్పు
గీ. లొనరు దుప్పట్లు కడ నిల్పి ♦ గునుకు నడల
నుచిత నిజభాషణంబుల ♦ నొంటి యొంటి
హ స్తమునఁ బూని యొక్కాస్తి ♦ బెస్త బిడ్డ
లందలము నిల్పి రవని పా ♦ లాగ్ర సీమ. 44

44. ఉరులన్ = వ్రేలాడునట్టుగా. చెక్కిన = దిద్దినట్టి. నీవి దట్లు = ముడివేసిన కాసెకొకలు. జతులత్రాళ్ళు = చప్పుడు

చేయునట్టి గొలుసులు. నాగవడిగలు = చెవులనుంచుకొన్న నాగు జోళ్లు. ఒక్కాస్తి = ఒక్కపాదవుగల.

ఉ. పట్టుమెఱుంగు జూ లుభయ
పార్శ్వ ఘణంఘణ నాద ఘంటికల్
మట్టు మెఱుంగులై మెరయ
మ స్తక మందును దృష్టి దండ గ
న్పట్టిన కర్ణ చామర మ
పారపు మేలును మేలు మేలనం
బట్టపు దంతి నెక్కి నర
పాలుని చెంగట మావటీఁడొగిన్. 45

45. జూలు = ఏనుగుపైపరచు రంగుదుప్పటి; మేలు=ముదము.

ఉ. సాన మెఱుంగు రంగులఁ బొ
సంగు పిరంగి పరంగి కేడెమా
హా నెఱయించు సింగిణులు
నంప దొనల్ హురుమంజి పల్ల మిం
పైన ఖలీనముం బిరుదు
టుంది గు గజ్జెల పేరు బూని దా
సాని పటానిఁ దెచ్చె మహి
జానికి రా తెరగంటి ఱేనికిన్. 46

46. పరంగికేడెము - హూణదేశపుడాలు. అహోనెఱయించు- ఆశ్చర్యముఁ గలిగించునట్టి. సింగిణులు - ధనస్సులు. అంపదొనల్ — అంబులపొదులు. పల్లము -జీను. ఖలీనము=కళ్ళెము దాసానిపటాని - దాసానిదేశపుగుఱ్ఱము, రా తెరగంటి ఱేనికిన్ = రాజేంద్రునికి.

క. పౌరులు జయవెట్టఁగఁ బరి
చారకు లకచట్ట దాఁసు ♦ సవరింపఁగఁ దు

ఖ్ఖార తురంగము నెక్కి యొ
య్యారంబులఁ జొక్కి చైత్ర ♦ యాత్రోన్ముఖుఁడై. 47

47. అరచట్టన్-కటిపర్యంతమువచ్చునట్టి అంగియందు. దౌరు=హారవిశేషమును. తుఖ్ఖార తురగము - తుఖ్ఖారదేశపు గుఱ్ఱము.

క. ప్రభుఁ డపుడు వెడలెఁ దపన
ప్రభుఁడై మకరధ్వజములు♦రా భూచక్రం
బు భయచ్ఛత్రంబుల చల
దుభయ చమర వాలముల ఘ♦ మున్నతి నిగుడన్. 48

48. తపన ప్రభుఁడు- సూర్యునివంటి కాంతిగలవాఁడు. రాన్ రాఁగా. భయచ్ఛత్రంబుల - భయముయొక్కయు, గొడుగుయొక్కయు, అనఁగా భూజనులు, రా, భయముచేతను, భూమి యావత్తు గొడుగుచేతను, వ్యాప్తమైనదనుట.

సీ. కదలె నున్నత గంధ ♦ గంధమాదన బాధు
బంధురంబులు గంధ ♦ సింధురములు
చనియె నింపు పొసంగ ♦ సంగర క్షితి రంగ
రంగదంఘ్రిగతి తు ♦ రంగ సమితి
గమనించె జోకం దఁ ♦ గం దళద్ద్యుతి కంద
కంద ప్రధన కేళి ♦ స్యంద నాళి
యరిగె భర్మ ధరాధ ♦ రాధరీకృతి సాధి
సాధిష్ట ధృతి మహా ♦ యోధ వితతి
గీ. సన్న పీరణముల మ్రోఁత ♦ శంఖ కాహ
ళార్భటీ ఢక్కికా హుడు ♦ క్కా రదములు
దిక్కులనుఁ బిక్కటిల్లఁగ ♦ జక్కి నెక్కి
పుడమి ఱేఁడూరి వాకిలి ♦ వెడలు నపుడు. 49

49. ఉన్నతగంధ - గొప్పగర్వముగల. (ఏనుగులకు విశేషణము) గంధసింధురములు మదపుటేనుగులు. కందళ...కేళి - (కందళత్ - అంకురించుచున్న. ద్యుతి - కాంతులకు. కంద - మేఘముల యొక్క. ప్రధనకేళి - యుద్ధక్రీడగలది, అనగా మేఘములవలె నేనుగులున్నవనుట.) భర్మ...ధృతి - (భర్మధరాధర - మేరుపర్వతము యొక్క. అధరీకృతి - క్రిందుగాఁ జేయుటను. సాధి - సాధించుచున్న సాధిష్ఠ - మిక్కిలిదృఢమగు. ధృతి - ధైర్యముగల. మేరువుతో సమానమగు ధైర్యముగలది.)

సీ. అంగంబునఁ బోసంగ ♦ నలవరించిన మట్టి
యుదయాద్రి సీరెండ ♦ యుదుట నిల్పఁ
దల నూనె బలుకప్పు ♦ ద్రావిడీ స్తనపాళి
కస్తూరి నెఱపూత ♦ మస్తరింప
కుందనంబు మదంబు ♦ కులశైల కూటంబు
సెలయేటి నీటితోఁ ♦ జెలిమి సేయఁ
గొమ్ము కత్తుల సొంపు ♦ కొమ్మల కొనదండ
మొగలి మొగ్గలతోడ ♦ ముచ్చటాడఁ
గీ. గడల బంట్లిరుగడల రా ♦ ఘుళఘుళీస
మగ్రి పద నిర్గళానర్గ ♦ ళోగ్ర వృత్తి
పెర గజము కీలుగీలొక్కన్నఁ ♦ బృధివి మూరు
కొని మసలి పోక యొకభంగిఁ ♦ జనియెఁ గరులు. 50

50. కుందనంబు మదంబు = బంగారమువంటి మదము కొమ్ము... = ముచ్చటాట. దంతములపైనున్న కత్తులు కొమ్మలపైనున్న మొగలిమొగ్గలవలె నున్నవని తాత్పర్యము. నిర్గళ = గొలుసులు. పెరకీ...లొక్కన్నన్ = ఇతర గజముయొక్క జాడఁదెలిసినయెడ.

శా. తైలాంచత్కచ పాళిఁగూర్చి మెలులొం
దం జుట్టి మేల్పాగలం

గీలు న్నింగిణిచే కటిం దరకసా
ల్కెంపైన మీాసంబు తాం
బూలస్వాబ్జ బలంబు లత్యరుణ దృ
ఙ్మార్తుల్ విరాజిల్లఁ దే
జీలం బొల్చు పఠాణి రౌతుగమి వ
చ్చె న్మెచ్చ రా చెంతకున్. 51

మ. తల నిద్దా తగటీలు పేరణులపై
దట్లున్ రుమీా చూరగ
త్తుల జోళ్లుం బదనించి నట్టి కరహే
తుల్ తళ్కు గుల్కంగ ర
క్త లురత న్నేత్రి కరాళ వక్త్రిముల న
గ్రక్షోణిఁ గంఖాణికా
వలి కం దోలి సలాముఁజేసె యవన
వ్రాతంబు భూభర్తకున్ 52

52. నిద్దా తగటీలు=తళుకైన జరీలు. (అనఁగా జరిపాగాలు) పేరణులు = అంగీలు, దట్లు = కాసెకోకలు. రుమీా చూరకత్తులు = రోము దేశపుకత్తులు, పదనించిన = పదును బెట్టినట్టి, రక్తలురత్ = ఎఱ్ఱనివై కదులుచున్న, కంఖాణికా = ఆడుగుఱ్ఱముల మొక్క.

చ. పటిమ నటించు సోగ వగ
పాగల నెన్నడు చెంగులుం గటీ
పటులఁ గటారులుం గురుచ
బల్లెము లుండిన పిల్లబంట్లకై
ఘటిలిన డేగలు న్మడియ
కట్టల గట్టుప లీడ్చు తట్టువల్

జిటిలెడు గంద మొప్పఁ గయి
జీతపు రాజులు వచ్చి రంతటన్ 53

53. నెన్నడుచెంగులు = వీపు మధ్యకువదలిన కొనలు, కటీపటులన్ = మొలకట్టుబట్టలయందు, కైఘటిలిన = చేతిపైనుంచిన.

చ. చరణ తలంబునం బసపు
సన్నపు పావడ పెట్లు గంటలుం
బిరుదులుగాఁగ నెన్నొసటఁ
బెట్టిన కాపులు చల్లడాల ద
ట్లర యొరడించి వైచిన శ
యంబుల కత్తులు బిత్తరింపఁగా
నరిగెల బంట్ల చాలరిగె
నప్పుడు చప్పుడు గుప్పళింపఁగన్ 54

54. పావడలు = లాగులలో భేదము. పెట్లుగంటలు = మిక్కిలి ధ్వనించు ఘంటలు, కాపులు = దిష్టిబొట్లు, చల్లడాలదట్లు = లాగులపై కాసెకోకలు, అరయొరడించివైచిన = సగముగా నొరలో దింపిన, శయంబుల = చేతులయందైన, అరిగెల = డాళ్ళుగల.

ఉ. దట్టపు వన్నె గుడ్డ కట
దట్టి పొరన్ నవరించిపట్టె పై
గట్టి కటారి జల్లి మడి
కాసుల కట్టుల యెక్కువిండ్లు పె
న్నెట్టెపు గిట్ట నెట్టుకొను
నిద్దపు వీఁపు దొనల్ నటింప నై
పుట్టున నల్ల బెబ్బులులె
పో యనఁ బోయిరి బోయ బల్లిదుల్. 55

55. వన్నెగుడ్డ=రంగుగుడ్డ, కఱదట్టి = నల్లనైన కాసెకోక, కటారిజల్లి = కత్తియొక్క జాలరు, పట్టె = పటకా, మడికాసుల = వెండితోఁజేసిన, నెట్టెపుగట్టున్ = పాగాకట్టునందు, నెట్టుకొను = తగులుకొనునట్టి, బోయబల్లిదుల్ = బలవంతులగు బోయవాండ్రు.

క. బాణాసనములు కోలలు
పాణింగొని హస్తలోహ ♦ పటుతర కటక
శ్రేణి ఘణిల్లన నృప సుమ
బాణుఁడు గన గోణి గదల ♦ బంట్లరిగి రొగిన్ 56

56. గోణి = చిన్నవస్తువులు వేసికొనుటకు వీపునవేసికొన్న సంచి.

సీ. నును దట్టిఁ జిక్కఁ జె ♦ క్కిన వంకి పసపు పా
వడఁ బొల్చు చేకత్తి ♦ విడుద గడలు
నెరిఁ జుట్టు సిగ నొంటి ♦ పొరగుడ్డ పని వడిఁ
దీర్చు కోవెలకుంట ♦ తిరుమణులును
మొన వాడిఁ ద్రిప్పి తో ♦ మిన మునిపండ్లపైఁ
దళుకు తళ్కనెడు కుం♦దనపు రవలు
ఱొమ్ము గాయమ్ముల ♦ నెమ్మిఁ గాయలు గాచి
జిగి నించి మించెడి ♦ పగడములును
గీ. దయ నయాదుల గురులిడ్డ ♦ తాయెతులును
బులులఁ బొడిచిన నాటి సా ♦ ములును దొంటి
యొంటి జగడంబు బెళకు శిం ♦ పొసఁగ నడచె
డాక నరపాలు వెంటనొం ♦ టరుల మూక. 57

57. దట్టిఁజిక్కన్ = కాసెలో నిముడునట్టుగా, చెక్కిన = కూర్చి పట్టి, వంకి = బాకు, కోవెలకుంట తిరుమణులు = దేవాలయపు

కుండులోని తిరుమణులు, మొన...రవలు(మొన లరుగు నట్టు దంతధావ నముఁ జేసిన ముంగరి పండ్లపైని సొగసుకై వేసిన జంగారపు పువ్వులు.)

దయ...తులును (దయచేతననఁగా సంరక్షణ నిమిత్తమును, నయాదులన్ = నీతిఆచారము మొదలయినవానిచేత ననఁగా దేశాచారాదులచేతఁ తలిదండ్రులుంచిన రక్షులు.

ఉ. ఇంటికి బొమ్మ క్రమ్మరఁ జె
లీ! నిలు నిన్నిలు సేర్చి వత్తునో
వెంటనె దండు వచ్చెదవొ
వేగమె రా మఱియేల యందువో
యొంటి నిటున్న నళ్కొదవు
నో యని యాత్రను నిక్కి రొక్కరం
బొంటరి జూచుచుండెఁ జను
చుండెడు మంది సఖీముఖేందునిన్. 58

58. అళ్కు = భయము, ఒంటరి = ఒక్కడుగా, మంది = జనులు.

ఉ. పైనపు దట్టిఁ గట్టుకొని
బద్దుల పుట్టిక వెంటరాఁగ రా
సాని పసాని నవ్వ నెల
జవ్వని రాఁగని యొక్క సాని యో
సాని మిటారి నీకు దొర
సానికి సీనడ చెల్లదంచు భూ
జాని పటానిగా యనక
జక్కి వెసం దిగి కొమ్మ కొమ్మనెఁ 59

59. పైనపుదట్టి = ప్రయాణాను కూలమయిన లాగు. బద్దుల పుట్టిక = అబద్ధాల మారి. అనఁగా ఇచ్చకాలు జెప్పు చెలికత్తె, రాసాని=

రాజుభార్యయొక్క. పస = శోభను. ఆని = పొంది. ఒక్కసాని = ఒక్క స్త్రీ. (ఇచ్చకాల మారియగు చెలికత్తెను వెంటఁ బెట్టుకొని రాజభార్య వలె నొక సానిది రాఁగా దానినిఁజూచి మరియొకతె యేమనుచున్నదంటే, నీవు దొరసాని వంటిదానవు, నడచిపోవుట యుక్తము గాదు, రాజుగారి గుఱ్ఱమని సందేహించక వేగముగా వెళ్ళి ఓకొమ్మా. కొమ్మ = అనగా దానిని బుచ్చుకో అన్నదని తాత్పర్యము.

శా. ప్రబ్బెం జాయల గీలుగంట్లు చెవి యో
రం జాలు కొన్ బ్రోగు లా
గుబ్బ నిబ్బరపుంగనీమొవి కెం
గ్రొమ్మించు పుట్టించు చన్
గుబ్బల్ పాదపుఁ జుట్లు కన్నుల ముసుం
గుల్ సుబ్బ బిబ్బోకమాన్
బిబ్బీ గబ్బి మిటారు లెక్కుతురగీ
బృందంబు చిందెన్ నడల్ 60

60. కీలుగంట్లు = జడలు. చాలుకొన్ = వరుసగానున్న. ఆగుబ్బన్ = అతిశయించఁగా. పాదపుజుట్లు = కాళ్ళమెట్టెలు. సుబ్బన్ = ప్రకాశింపగా. బిబ్బోకము = విలాసమును. ఆన్ = పొందిన. బిబ్బీ...టారులు = మ్లేచ్ఛస్త్రీలు. నడల్ = నడకలను. చిందెన్ = చిమ్మెను.

ఉ. నెన్నడఁ జూపె వొడి రహి
నిండిన సందిటి బొందు భూతిత్రో
వెన్నొస లానఁ బాల్పరుగు
నెయ్యని వాఁడెడు కోడెకాంత్రపై
వెన్నెల సోగ లీను జెలి వెన్కను
గన్గవఁ గన్న పాయపుం

గన్నడ కన్నె లెక్కిన చొ
కారపుమంకెన గిత్త లత్తరిన్ 61

61. వెండి...బొందు = వెండియొక్క శోభచేనిండిన, దండ చేతిదండ. వెన్నెల సోగలు = వెన్నెల వంటి దీర్ఘప్రసారములు. ఈనన్ - పుట్టించునట్లుగా. చెలివెనొ్కను...గన్న = చెలికత్తె వెనుకకు బోవుచున్న నేత్రద్వందముఁ బొందిన. మంకెన గిత్తలు = పైనివేసిన బరువులు జారిపోకుండునట్లు గట్టిన పేపబుట్టలుగల యెద్దులు. నెన్నడఁ జొచెన్ = నడువ నారంభించినది.

శా. నానార్థ్వ న్యవిలోకబృందములకుం
దావిండుఁ గావించె దా
స్యానీతామిత వీటికా బహిరిత
ప్రాంచత్కరాగ్రంబునం
గీనం దుష్పటి దిద్ది యందలములో
నిల్లెగి కొం చప్పు డ్షో
ణీనాథు న్వరియించు మానిని హిమా
నీచ్ఛన్న పద్మాకృతిన్. 62

62. దాస్యా... గ్రంబునంగు - దాసిచేతఁ దీసుకొనరాఁ బడిన తాంబూలముకొఱకు, వెలుపల ఇత - పొందినట్టి. చేతిచివర యొక్క అంగు - శోభ, ఈనన్ - పైకిఁ గనఁబడునట్లుగా. ఎగిక్కొంచుపోవును.క్షోణీ... మానిని-రాజుయొక్క భోగినీస్త్రీ. అనగా బురకావేసిన పల్లకీలోనుంచి దాసియిచ్చు తాంబూలమునకై చాపిన చెయ్యిఁజూచిన మాత్రిన చూపరుల కానందమయ్యెనని తాత్పర్యము.

సీ. లావణ్యలహరి క ♦ ళానిధి కనకాంగి
మద కురంగి మదాళి ♦ మణిశలాక
కాలంజి యడపంబు ♦ తాళవృంతము గిండి
కుంచె వింజామరఁ ♦ గొంచు నడువ

కటి నిండఁదోఁపు దు ♦ ప్పటి గట్టి యుత్తరీ
యము లూని కేలు గే ♦ లమరఁ బట్టి
పట్టెవర్ధన ఫాల ♦ పట్టిక నిక్క ద్వి
జ ద్వయి రాఘవా ♦ ష్టకము జదువ
గీ. బిరుద ముద్రలు పెద్దలు ♦ బిగిసి రాజు
వెంటఁగొలుచుచు నడిచెడి ♦ వేళఁ జేరి
వారి ముద్దుల మఱఁదిరా ♦ వసుమతీశు
గారవపుఁ గొమ్మ పల్లకీ ♦ గదలె నపుడు. 63

63. ప్రథమ చరణమంతయు దాసీజనముపేర్లు. కాలంజి - గుడుగుడీ. అడపము - తాంబూలపుసంచి. తాళవృంతము - విసనక్ర గిండి - కూజా. కుంచె - నెమలికుంచె తోఁపుదుప్పటి - ఎఱుపు దుప్పటి. ద్విజద్వయి - ఇద్దరుబ్రాహ్మణులు. (రాజుగారి బావమఱఁది అప్పగారిపల్లకీతో జాగ్రత్తకై యుండుట న్యాయము.

చ. పిడికెడు జందెము ల్మొనలఁ
బెట్టిన సన్నఁపు పట్టెనామముల్
గడితఁపు దుప్పటీల్ కుఱుచ
గాలి కటారులు గప్పు మీసము
ల్బడి గతిఁ జెప్పుచున్ ద్విపద
బాపఁడు నొప్పఁగ నేగెఁ బల్లకీ
కడల నతంబుగా నగరి
కావలిఁ గాఁచిన రాచ పైకముల్. 64

64. గడితపు - గొప్పవియగు. కప్పు - నల్లనైన. ద్విపద బాపఁడు - ద్విపదఁజదువు బ్రాహ్మణుఁడు. నతంబుగాన్ - నమ్రత కలుగునట్టుగా. పైకముల్ - సమూహములు.

మ. పెసరుం గాయకు మెత్తకన్పులకునై
పేటాడు మన్ గొట్టెలన్
నుసలం జూచుచు దోసచేల్ చెఱకుచాల్
నుగ్గాడుచున్ సజ్జఁగో
య సుమాళింపుచు సేనరాపెగసి కా
ళ్ళావంక కీడొంకకై
యస దంచం జదరంపు గుంపరిగె నా
హా! యా శర ద్వేళలన్.

65. మెత్తకన్పులు = చేసుకోసినతరువాత నిల్చియుండు చొప్పదంట్లు. పేటాడు = పెనుగులాడు. నుసలన్ - లాగుటకు. నుగ్గాడుచున్ - నిలిపివేయుచు, సజ్జన్ - నిలిపివేయుచు. సజ్జన్ - సజ్జవెన్ను. సుమాళింపుచున్ - దుముకుచు, సేనరాపు - పెద్దగందరగోళము. ఆసదు - కొంచెము. అంచన్ - పసపఁగా. (కాళ్ళు ఇటూ అటూ దుమికించుచున్నవి యనుట.)

గీ. శారదాభ్రాకృతులఁబోరు ♦ సలుపవచ్చు
శక్ర కరి మోముపై నీళ్ళు ♦ జల్లె ననఁగ
వమధు లుడు వీధిఁజల్లుచు ♦ వారణంబు
లరిగె గెల్చుట కడమ ది ♦ క్కరుల నెంత. 66

66. వమధులు - తుండములలోని జలబిందులు. కడమ దిక్కరుల గెల్చుట యెంతపనియని యన్వయము.

సీ. సస్యకై దార్య మా ♦ శ్వచ్ఛటా ఖురపుటీ
త్రుటితమై వేవిలి ♦ దుక్కిగాఁగ
గడియలోఁ గరి కొమ్ము♦కడిమిచే నడవి పాం
డవ బలధ్వస్త ఖాం ♦ డవము గాఁగ

రథచక్రకృత నిమ్న ♦ పథ రేఖ జలధికిఁ
బటుతర ప్రత్యగ్ర ♦ తటిని గాఁగ
భటకోటి సున్నంపు ♦ పదనుచేఁ జెరువులు
ముని ముఖ్య చులికితాం ♦ బుధులు గాఁగ
గీ. బిట్టు శతయోజనంబుల ♦ పెట్టు కాపు
లాత్మ గృహ భూమ్యనిర్ణయ ♦ వ్యథలఁ గదల
విమత నృపకోటి పుటభేద ♦ నముల మీఁద
దండు దిగె రాజు విక్రమో ♦ ద్దండుఁ డంత. 67

67. సస్యక్షైదార్యము = చేలుగలపొలము. వేవిలి = దున్నని నేల. కరికొమ్ముకడిమిచేన్ = ఏనుగు దంతముల బలముచేత. సున్నంపు పదను = తాంబూలపు సున్నము దడపుట. మునిముఖ్యచులుకిత=అగస్త్యునిచేఁ ద్రాఁగఁబడిన. శత పెట్టు = నూరామడ పర్యంతము. కాపులు = గృహస్థులు. ఆత్మ... వ్యథలన్ = తమయింటి నేలఁదెలియక దుఃఖించుచున్నారనుట. పుటభేదనములు = పట్టణములు.

సీ. మక్షికా బాధ క ♦ రా క్షేప ణాక్షీణ
భోజనాంతర చల ♦ దోష్ఠ్రిక గణము
చంచ త్తురగ రోమ ♦ కుంచి కాంచిత పాణి
చేఁన యుక్తాప్త వి - చ్ఛురికంబు
ధరణీ వరావరో ♦ ధక వధూటీ భూత
కట కుటీ పటు కటీ ♦ తట గణికము
స్థితి నిత్యతాశ్రియా ♦ ధీకృత గమన సం
త్యక్త ధాన్యాది సం ♦ తప్త జనము
గీ. దండు సులభంబె పురుష వే ♦ దండులకును
గూఁచిఁ గావింపఁ గుండియల్ ♦ గుబ్బురనఁగ

దిగిన దివసంబు సరిప్రొద్దు ♦ దీరువేళ
కోదనాదర దూరులై ♦ యుందు రరుదె. 68

68. కరాక్షేపణ = చేతులతోఁదోలుటయందు. రోమకుంచికా=రోమపుకుచ్చులతోటి. పాణిచలన = హస్తముయొక్క కదలుటతోడ. యుక్ = కూడిన, ప్రాప్త విచర్చికంబు = పొందఁబడిన గజ్జి కలవారుగలది. అనఁగా గజ్జిబట్టినవారు, గుజ్జుపువెండ్రుకల కుంచెతో విసరుకొనుచున్నారని తాత్పర్యము. ధరణీ...గణికము = ధరణీవర = రాజులకు. అవరోధక, వధూటీ భూత=అంతఃపురస్త్రీలైన. కటకుటీ = చాపలతోఁగట్టిన పాకలయందున్న. పటుకటీతట = గొప్పపిఱుదులు గల. గణికము = వేశ్యలుగలది. స్థితి.. జనము = (స్థితి=ఉనికియొక్క. నిత్యతా = నిత్యత్వముచేత. ప్రియార్థీకృత = ఇష్టవస్తువులై చేయఁబడినట్టియు. గమన=ప్రయాణమందు, సంత్యక్త = విడువఁబడిన, ధాన్యాది= ధాన్యము మొదలగువానికై, సంతప్తజనము = పరితపించుచున్న, మనుష్యులుగలది. అనఁగా స్థిరముగానుండుసని సంపాదించిన ధాన్యాదులను విడిచిపోఁజాలక జనులు విచారించుచున్నారని తాత్పర్యము.) కూచి=దండు బయలుదేరుటకు గుఱుతుగా జేసిన వాద్యము. దిగిన... వేళకు = దిగినరోజున వేళదప్పిన హేతువుచేతనని తాత్పర్యము. ఓదనాదూరులై = భోజనాసక్తిలేనివారై.

సీ. పాళెంబు డిగి యొక్క ♦ పజ్జ నిల్వక మున్న
 కూచివేసిన పాటి ♦ గుండె దిగులు
త్రావ నీ ళ్ళడని వి ♦ స్తర దుస్తరపుత్రోవ
 నెత్తు పైనమునాటి ♦ యొడగొట్టు
మదహస్తి గని గిత్త ♦ బెదరి చిల్లగఁగోనెఁ
 బడవైచి కదలు న ♦ ప్పంటి గోడు
దంట గుడారు క్రిం ♦ దటి వెల్లువల నీరు
 ప్రాయిఁడిఁగఁ గొట్టిన ♦ పూట నిట్టు.

గీ. ఒక్కొక్క దినంబు తమయింటి ♦ యొద్ది వారి
దలఁచికొన్నపుడొదవు సం♦తాప భరము
పూనకుండుట యెట్లు భ ♦ వాని పతియు
వాసిఁ బూని ధరం దండు ♦ జేసె సేని. 69

69. పాశెంబు = దండుదిగినచోటు. (బసలో ప్రవేశించక పూర్వమే కూచివేసినట్లు బెదుర) నీళ్ళడని = నీళ్లు దొరకనట్టి, ఎత్తుపైరము = మకాములేని ప్రయాణము, గోడు = కష్టము, దంటుగుడారు = సమముగానున్న డేరాలోనున్న, వీఁగఁగొట్టిన = అరిపివేసినట్టి, నిటురి = ఉపవాసము.

సీ. చవికె బండారాకు ♦ సందుల డిగి మంచు
తుంపు రుల్దుప్పటిఁ ♦ దొప్పఁదోఁగ
నపుడు వైచిన పచ్చి ♦ యరుగుపైఁ బవళింతఁ
గలువకాఁడై మేను ♦ గాసిఁ బొదల
గుడిసె నెన్నడు చక్కఁ ♦ గుడువ వల్పిరిఁగొన్నఁ
గడలు దుట్రిల వడ ♦ వడ వడంక
ప్రభువు వచ్చిన దాఁక ♦ బయలు గాచుచుఁ జెప్పల్.
సీదరల్ బోదగ్గి ♦ చీఁది చీఁది
గీ. తావు గాసంతె చాలుఁ గాం ♦ తారమైనఁ
జాలుఁ గొలువిందుఁ జొప్ప నా ♦ మాలుడుగును
జనుట మేలికఁ బనికిరా ♦ దనిరి బంటు
లరిది సీతున దండులో ♦ నటమటించి. 70

70. దొప్పఁదోగన్ = మిక్కిలి తడియఁగా, వల్పిరిగొన్న = చలియెక్కిన, తుట్రిలన్ = చినుకులు వడఁగా, కొలువిందుజొప్పన్ = ఇక్కడ సేనయున్నట్లయితే, నామాలుడుగును = చావువచ్చును. అటమటించి = బాధపడి.

చ. వలి కయి విల్లువంకఁ గని
వ్రాసెడి నొక్కటి లెక్క యక్కునం
దలయిడి రెంటిలెక్కయిడి
నాఁడు ముడించిన కాళ్ళ సొంపుచే
నిలిపెడి మూటిలెక్క భళి
నిద్దుర వోవుచు లెక్క మానఁడీ
బలకరపుం దవుల్ గలుగు
బక్క నియోగి యటంద్రు తద్భటుల్.

71. వలి = చలి, వంపుగానున్నప్పుడు ఒకటియంకెవలె నను, తలగుండెపై వంచినపుడు రెండంకె వలెనను, కాళ్ళుముడిచినప్పుడు మూఁడంకెవలెను ఉండెను.

చ. కిలకిలనవ్వి తా'నె పరి
కించుఁ బఁదిన్ విటునట్టి వీధికా
తల చరదల్పు వారవని
తామణి పిల్చిన సీటువెట్టుచుం
బలుకదు తొంటి పైఁడి తన
పాతిక మాటకు మాటలాడ రా
కలు పదియైదు నిద్దురకు
గట్టివరాయను నట్టి దండునన్. 72

72. తొంటి... మాటకు = మునుపిచ్చునట్టి సొమ్ము ఇప్పుడు నాల్గవంతు మాటకియ్యవలెనని తాత్పర్యము.

శా. రంభీకారిత కుంభ చేటిక మురు
ప్రాసాద భూమీ భవ

త్కుంభి న్యుద్ధృత జీర్ణ కంబళ మిళ
ద్గూఢారమూకాళ గం
గాంభోభూత గజాశ్వ విడ్జల నిశాం
తానంత వేశంతకం
బాభస్సంభవ సూతికిం గరినమే
కాదండు ప్రోద్దండతన్. 73

73. రంభీ...చేటికము = రంభర్తై చేయఁబడిన నీళ్ళు మోయు దానిగలది. ఉరు . గూఢారము = గొప్పమేడలైన చింకికంబళిఁ బరిచిన గుడారుగలది. గంగాం...వేశంతకంబు = గంగోదకమైన యేనుగులయొక్కయు, గుఱ్ఱములయొక్కయు లద్దెల నీళ్ళకు స్థానమైనగోతులుగలది. అనఁగా నాదండులో నీచవస్తువులు ఘనవస్తువులుగాఁ దోచుచున్నవి నాలవపాద మందుఁ గాగణువి

క. ఇత్తెరగున దండెత్తి నృ
పోత్తంసుఁ డుదాత్తవృత్తి ♦ నుత్తర ధరణీ
భృత్తతుల కోట కొత్తళ
మత్తఱిఁ దుత్తుమురుఁ జేసె ♦ నత్యుద్ధతుఁడై. 74

74. ధరణీభృత్, తతుల = రాజుల, తుత్తుమురు = నుగ్గు నూచము.

సీ. కుంతలాధిపు చిక్కు ♦ కుటిలత్వ మొడలించె
సింధురాడ్భంగంబు ♦ క్షితికిఁ దెల్పె
సౌరాష్ట్రవిభు రాగ ♦ సారంబు హరియించె
గాంధారవిభు స్వరా ♦ క్రాంతుఁ జేసె
గౌడనాయకుఁడు రం ♦ గంబున సమసించెఁ
గాళభర్తఁ దృణంబు ♦ గాఁ బెగల్చె

మత్స్యవల్లభుఁ బట్టి ♦ మాన్పించె మిట్టిపా
టంగేశుఁ దను బలా ♦ ధ్యక్షుఁ జేసె
గీ. ఘాటికా ఘోటికా టీక ♦ పాటవమున
నరి పురంబులపై నట్టి ♦ యలుక బుట్టి
కిసలయోష్ఠీదృగంభోజ ♦ కీరరాజ
వాహనుండగు నారాజ ♦ వాహనుండు. 75

75. ఈ పద్యమందు రెండర్థములు. కుంత... ఎడలించె = తల వెంట్రుకల చిక్కువిప్పె. సింధు... తెప్పె = సముద్రమువల్ల భూమికి భంగముగలదు. సౌరాష్ట్ర... సారంబు = సౌరాష్ట్ర రాగముయొక్క బలము. గాంధార... స్వరాక్రాంతున్ = (స్వః = స్వర్గమును. అక్రాంతున్ = ఆక్రమించినవానిగాఁనని ప్రకృతార్థము.) గాంధారగ్రామమును స్వరములచే నాక్రమించఁబడినదానిగా. గౌడ... సమరించెన్ = గౌడదేశపు గుజ్జములు శ్రేష్ఠములు. మత్స్య... పాటు = చేపను మిట్టిపడకుండఁజేసెను. అంగేశు... జేసె = అంగరాజును, తనువు = శరీరము. (తను బలము—కొద్దిబలమని ప్రకృతార్థము.)

సీ. సాగ్రహారు లుదగ్ర ♦ విగ్రహాఢ్యులు గాఁగ
నగ్రహారులఁ జేసె ♦ నగ్రజనుల
తరువాటులను జేరి ♦ తెరవాటుఁ గొట్టించు
పరువాటి బల్లెంబు ♦ పాలుఁజేసె
సేవాలయములైన ♦ దేవాలయములఁ బూ
జావాలయములుగా ♦ సంఘటించె
దనవాసుల సమస్త ♦ వనవాసులకుఁ దాన
ననవాసుల హరించి ♦ ననుపు లిచ్చెఁ
గీ. శరణ శరణాగతాహిత ♦ భరణ కరణ
తరుణ కరుణాకటాక్షుఁడా ♦ ధన్యుఁ డెంత

యు త్తరాంభోధి తట సము ♦ దాత్త విజయ
బంధుర స్తంభ జృంభిత ♦ పయన కలన. 76

76. సాగ్రహారులు = అగ్రహారములతోఁగూడిన శత్రులు. అగ్రజనులు = బ్రాహ్మణులు, తరువాటులు = వృక్షపంక్తులు. తెరవాటు గొట్టించి. త్రోవలుదోచుకొని. సేవ్యాలయములు = పూజాశూన్యములు. పూజా...యములు = (పూజావాల = పూజకుఁబాదులైన అనఁగా స్థానములైన. యములు = యతులుగలవి.) తనవానులన్ = తనగౌరవములచేత. సనవ = క్రొత్తవిగాని. అనులన్ = కత్తులను. నను పుంజీవనోపాధి. పయన = పొందుట.

క. వనములు బహుజీవన పా
వన వనజాకర మునివర ♦ వసుధాధర ఖే
దన భంజన జన రంజన
జనపదములు నదులు గడచి ♦ చనఁ జన నాతన్. 77

77. బహు.. ధర= విస్తారమైన యుదకముచేఁ బవిత్రమగు కొలకులును, మునిశ్రేష్ఠులును, పర్వతములునుగల.

ఉ. ముందరఁగాంచె నిందు కుల
మోద సుధారస మందరంబు పౌ
రందర నీల కందళ ధు
రంధర సింధుర బృంద మందిర
త్కందర నిర్గతావిశద
కాంత్యుపమేయ నమ త్పిరంగికా
తుందరణ త్కృశానుధృత
ధూమ విశాలము వింధ్యశైలమున్. 78

78. ఇందు...మందరంబు = (రాజునకు విశేషణము.) ఉపమేయ = ఉపమేయవస్తువుగాఁగల. (పిరంగికా. ఇది సంస్కృతశబ్దమని తోఁచదు.) తుంద = గర్భమందు. రణత్, ధ్వనించుచున్న (పర్వత

గుహలో నల్లనియేనుగులు పిరంగిలోనున్న పొగవలె నున్నదని తాత్ప ర్యము.) ఈపద్యము విచారణీయము.

క. ఉదిరి మలతోఁడ నొరయఁగ
నెదిరిన దొర పెక్కువేల ♦ యోఁడ్లిల నధమున్
మెదలంగ నీని బల్లిదుఁ
డదయగు గ్రహములకు గ్రహము♦హో యితఁ డనుచున్ 79

76. ఉదిరిమల - మేరువు పర్వతము. అదయగ్రహములకు గ్రహము - గ్రహముల వడ్డగించినది.

క. కాంచి గిరి కటక శిఖర
ప్రాంచన వైచిత్రికాత్మ ♦ నలరి సరస్వ
త్కాంచీ ధవ పంచానన
మించుక చనఁ దద్ధరాభృ ♦ దీశాను డిశన్. 80

80. సరస్వ ... పంచాననము - సరస్వత్ - సముద్రము. కాంచీ - మొలనూలుగల భూమికి. ధవ - అధిపతులగు రాజులలో పంచాననము - సింహము. అనఁగా రాజశ్రేష్ఠుఁడు.

సీ. భువ నాభినవ నాట్య ♦ భవ నాపజవ నాల
నల నాఢ్య ఘననాశ్ర ♦ య విటపికము
కలికా పటలికా యు ♦ గలి కార్ణగలి కాప్ర
కలికాగ్ర ఫలి కాంచ ♦ కుంజగృహము
స్ఫుట జాతి కుటజాతి ♦ కుటజాత తటజాత
కటజాగ్రదుట జాప ♦ గత దురితము
గమ లాసి తమ లాలి ♦ త మలాళ సమ లాస్య
విమలాబ్జ కమలాక ♦ ర మహితంబు

గీ. చూడ నేపారు శశిఖండ ♦ చూడనేత్ర
తాడ నేతర సుమ ధనూ ♦ రాడనీక
పీడ నేడిత హృత్పరి ♦ వ్రాడనేక
ప సవనంబులఁబొలుచు తా ♦ పస వసంబు. 81

81. భువనా...విటపికము. (భువన - లోకమందు. అభినవ క్రొత్తదియగు. నాట్య - నాట్యమునకు. భవన - గృహమైన. అపజవ= పోయినవేగముగల. నాల-లవన - తామరతూళ్ళు విరుచుటతోడ. ఆఢ్య=కూడిన. పవనాలయ విటపికము = గాలికాధారమగు వృక్షములు గలది. కలికా.. గృహము = (కలికాపటలికా = మొగ్గలగుంపులతోడ. యుక్ = కూడిన, అలి = తుమ్మెదలనెడు. కార్ష్ణగలికా = నల్లని కంఠముగల యీశ్వరునిశోభను. ఆప్త = పొందిన. కలిక = వృక్ష విశేషములయొక్క. అగ్ర=చివరయందైన, ఫలికా = ప్రేంకణపు తీగెలచేత. అంచ=ఒప్పుచున్న, కుంజగృహము= పొదలుగలది. స్ఫుట = వికసించిన, జాతి = జాజితీగెలయొక్కయు, కుటజ, కొడిసె చెట్లయొక్కయు అలి=పఙ్క్తియనెడు, కుటి = గృహ ముల యొక్క జాత=సమూహముయొక్క, తట = ఒడ్డునందు (అనగా దగ్గిరను) జాత = పుట్టిన. కటు = చాపలచేత, జాగ్రత్ = ఒప్పుచున్న, ఉటజ = పర్ణశాలలచేత, అపగత = పోయిన, దురితము = పాపము గలది. కమలా...మహితంబు, కమల = పద్మములయందు. ఆనితమ = మిక్కిలి నివసించినట్టియు, లాలిత = గారవించఁబడిన, మరాళ = హంసలతోడ (రలలకు నభేదము.) సమ = సమానమగు. లాస్య = నాట్యముగల, శశి... నేతర = శివనేత్రపు తాకుడులేని సుమ ధను రాట్ =మన్మథరాజుయొక్క, పరివ్రాడనేకప = మునిశ్రేష్ఠులయొక్క. సవనంబులన్ = యజ్ఞములచేత.

సీ. ఉటజాజిరరజంబుఁ ♦ బటు కర్ణపుటిఁబోవఁ
జరచి తొండమునీరు ♦ జల్లెఁ గరిణి

చంచువు కొనఁ దమ్మిఁ ♦ జించి చేకొనివచ్చి
కట్టాణి మ్రుగ్గులు ♦ బెట్టె హంసి
అకరముల్ గొన్ని మే ♦ యక మున్నె దేవపూ
జకుఁదెచ్చు జలజముల్ ♦ చక్రవాకి
ఘోణ హాతినిఁ గూర్చి ♦ వేణుతండుల కంద
మూల బృందము లిచ్చు ♦ ముందె కిటియు
గీ. సమయములు గాచి సంయమి ♦ సార్వభౌముఁ
డారగించిన మీఁద రా ♦ మాయణంబు
శారి యర్థంబు వినుపింపఁ ♦ గీరి చదువు
నేమిచెప్పెద ముని వనీ ♦ భూమి మహిమ. 82

82. చంచువు = పిట్టముట్టె, అకరముల్ = పద్మకింజల్కములు, ఘోణి = పందిముక్కు, కిటి = అడవిపంది, కీరి = ఆడుచిలుక.

గీ. నీలకంఠ తనూభవ ♦ వ్యాలకంబు
సతత శార్దూల వాస స్ఫు ♦ రిత వృషంబు
పంచముఖ లాలిత మృగంబుఁ ♦ గాంచె నపుడు
నృపుఁడు శివమూల ధనము నా ♦ తపసి వనము. 83
క. అటఁజూచి యటవి దక్షిణ
తటమునఁ దన దండు డించి ♦ తటుకున జటిరా
డుటజ కుట దర్శనాతి
స్ఫుట మతి నటియింప నరుగు♦చోఁటుల నెదుటన్. 84
సీ. "అణుది త్సవర్ణశ్య ♦ చాప్రత్యయ" యటంచు
వ్యాఖ్యానమాను నై ♦ యాకరణులు
హాస్తచేష్టలఁ "బర్వ ♦ తోగ్నిమా" నని రేఁగి
కర్కశోక్తులు బల్కు ♦ తర్క వేత్త

లంత కంతకు "నంశు ♦ రాదిసకర్తృక"
మనుచుఁ గొట్లాడు వే ♦ దాంతికులును
విదితంబుగ "నకదా ♦ చిద నీదృశంజగ
త్" నెడి మీమాంస వి ♦ దావళియునుఁ

గీ. జెలఁగి తొలునాఁడు తరవాయిఁ ♦ జెప్పినట్టి
యెల్ల పన్నంబు లేకరు ♦ విడి పదంబుఁ
గ్రమము గుణియించు నైష్ఠిక ♦ బ్రహ్మచారి
నికరములు గొల్వ వచ్చె శాం ♦ డిల్యమౌని. 85

85. అణుది.. ప్రత్యయము; ఇది వ్యాకరణసూత్రము. పర్వ్యగ్ని-మాన్ = తర్కవాక్యము. అంశురాదిసకర్తృకం = వేదాంతవాక్యము. నకదా...జగత్ = మీమాంసాసూత్రము. పన్నము = ప్రశ్నము.

సీ. జనులెన్నఁగను బిగిం ♦ చిన మోహపాశంబు
కట్టనాఁ బటుజటా ♦ గ్రంథి దనర
మూర్తిత్రయీమధ్య ♦ ముని వర్ణమిదియ నాఁ
దైర్పుండ్రమధ్య మే ♦ దావి యొనర
శీతాంశు మట్టి డిం ♦ చిన సన్న యూడల
గమియనాఁ బెంపుడు ♦ గడ్డమమర
పాణి పంకజమంచు ♦ భ్రమరాళి దిరిగెనా
భ్రమదక్షమాలిక ♦ పరిఢవిల్ల

గీ. నంగుళి పవిత్ర ముత్తరీ ♦ యమును బొదల
యోగ పట్టయు రుద్రాక్ష ♦ యుంగరంబు
జెవుల మట్కుండలము లొప్ప ♦ దవులు నట్టి
కాంక్షితార్థప్రదునిఁ బారి ♦ కాంక్షిఁ గాంచి. 86

86. మేదావి = ఔపాసనాగ్నివిభూతి, శీతాంశు = చంద్రునిలో మఱ్ఱిచెట్టున్నదని కొందఱిమతము, పారికాంక్షి = ముని.,

గీ. అపుడుసాష్టాంగ వందనం ♦ బాచరించు
పార్థివు "ననేక రాజ్యాధి ♦ పత్యమస్తు
మహీపతే" యని దీవించి ♦ మండలేంద్రు
దండఁగూర్చుండ నియమించి ♦ తపసి పలికె. 87

క. జననాధ సుఖమె నీకున్
జనకునకును రాజహంసు ♦ నకుసేమంబే
జనని వసుమతికి భద్రమె
సనయ భవ ద్భుజ భృతప్ర ♦ జకు భావుకమే. 88

చ. జనకుఁడు రాజ్యమిచ్చి నిను
సర్వబలంబులు గూర్చి కూర్చి పం
పిన పలు కర్జితారి పుట
భేదన దండన వార్త దూర్తక
ర్తన మొనరించు మాట యిటు
దాడిగ వచ్చితి రన్నసుద్ది శి
ష్యుని ముఖ సూక్తిచే వినఁగ
నుల్లము చల్లఁగ నుల్ల సిల్లెడున్. 89

ఉ. నీ జనకుండు మా యెడఁ బ్రబ
ణేయఘృణేయుఁడు నిన్ను మాకు నా
యోజనె యుండుమీ యనుచు
నొండన నేటికి మా పురాణముల్
మా జప హోమ భాగములు
మా సకలా శమ యాగ యోగముల్

నీ జయవార్త వంకఁ దగ
నెమ్మి వహించుట రాజవాహనా. 90

90. ప్రణేయ = క్రొత్తదియగు. ఘృణేయుఁడు = దయగలవాఁడు.

క. జనపతుల సత్యసంధుల
మను మాంధాతలఁ గుమార ♦ మణులం గనమా
నినువంటి సుధిని సౌజ
న్యనిధినిఁ గని వినియు నెఱుఁగ♦మయ్య మహాత్మా, 91

క. అని మునిమణి కేల్గైకొని
జనవర మధ్యాహ్నమయ్యె ♦ సమయం బిది మా
జనక సుతాధిప పదపూ
జనమునకున్ సదనమునకుఁ♦జను దెంచి దయన్. 92

క. విందారగింపఁ దగు గో
విందాంఘ్రి మిళింద! మనవి ♦ వినిచను దెమ్మా
విందాక రాచకలువల
విందా! ముఖనిందితార ♦ విందా! నందా! 93

93. ఇందాఁక, చనుదెమ్మ అని యన్వయము.

క. ఇట జంపు లేక పదముని
కుటజన్మ నిభుండనన్ స ♦ కోరక పటలీ
కుటజంబున కుటజంబున
కటజంబూద్వీప భూప ♦హరి తా నరిగెన్. 94

94. కుటజన్మనిభుండు=అగస్త్యునితో డల్యుఁడు. సకోరక . జటజంబునకున్ = మొగ్గల సమూహముతోఁగూడిన కొండిసెచెట్లుగల.

క. అరిగి నృపుఁడ మరధేను
స్మరణ స్ఫురణ ప్రచరణ ♦ సకలేందిర మం
దిరమై గరిమం దిరమై
కరమందిన మానిశాలఁ♦గని యవ్వేళన్. 95

95. గరిమన్ = గౌరవముచేత.

క. జలకంబాడి నిటలగత
తిలకంబై నాసికాస్థ ♦ తిలకము భూభృ
త్తిలకముఁ వచ్చెన్ హిత నృప
కులకముతో భోజనంపు ♦ కూటంబునకున్. 96

క. జగతీ నుత మానిచ్ఛా
త్ర గణంబులు పైఁడిపళ్ళె ♦ రంబులుఁ జుట్టుం
దెగబాఱె డనఁటి మేలిమి
చిగురాకులు వైచి జలముఁ♦జిలికించుటయున్. 97

క. స్వ కర ధృత పాత్రి ముంచుచు
సకల రుచి స్ఫుట దపూప ♦ శకలంబునఁ దా
నకలంక నటన మెరయఁగ
నొక సతి పాత్రాభిఘరణ ♦ మొనరించంగన్. 98

ఉ. కుంకుమ పంక మిచ్చు నలు
గు ల్మణుఁగుల్ నును గీలు గంటులుం
బొంకముఁ జూపఁ దాపసుని
పుత్త్రిక లుజ్జ్వల హేమపాత్రికల్
కంకణ నిక్వణాంక కర
కంజములన్ ధరియించి రత్నతా

టంక రుచుల్ దటిల్లతల
డాపఁగ బంతుల మెంబడిన్ వడిన్. 99

99. కీలుగంటులు = జటలు.

మ. వడియం బప్పడ మొప్పు నింపు వరుగల్
వాటంపు మారీచపుం
బొడి నేయాళికిఁ దేలి తాలి దపు సొం
పుల్ నింపు నుంకాయ నే
పుడు గమ్మందన మంచు కందయును పుం
బొళ్లున్ రుటంబైన చి
క్కుడు జట్టల్ మొదలైన శాకములు నొ
ల్కుం బప్పు వడ్డింపఁగన్. 100

100. మారీచపుంబొడి=మిరియపుపొడి, ఉపుంబొడ్లు=ఉప్పు గుండలు. రుటంబు=దృఢము, చిక్కుడు జట్టల్ = చిక్కుడు కాయము క్కలు, ఒల్కుంబప్పు=చాయపప్పు.

క. క్రొం బొగపు కూర వగ తిరు
గం బోతల మెంతి జీర ♦ కంబుల వలపుం
దుంబొళ్ళ తావి శిఖరుల
గఁబూర జగంబు వొగడఁ ♦ గా నటసుడిసెన్. 101

101. దుఁబొళ్ళు = జీలకఱ్ఱ మొదలగు పరిమళద్రవ్యముల గుఁడలు. శిఖరులు = ఒకానొక విధమైన భక్ష్యములు. గంబూర = పరిమళము. శిఖరులు - భక్ష్యవిశేషము.

క. లలి జీరకర సభారం
బుల యన్నంబిడిరి లేఁజి ♦ వురుఁబొడుఁలు రా
జుల పళ్ళెరముల వల్లీ
కుల మావాలముల విరులు ♦ గుఱిసె ననంగన్. 102

102. ఆవాలములన్ = పాదులయందు.

క. కమ్మని తావులు చల్లఁగ
గమ్మని యాజ్యంబు పోఁట ♦ కపు తపెలలఁ పొం
కమ్ముగ వంచిరి పత్రపు
టమ్ముల గిన్నెల నటబ్జ ♦ టాక వధూటుల్. 103

సీ. మీఁగాళ్ళమీఁద గ్ర ♦ మ్మిన పింజ మాదావ
ళము సేయ నఖిలాక్షు ♦ దమిఁ గదల్చి
కాయ నప్రమతఁ జూపఁ ♦ కై యింతకై వ్రాలు
కీల్గంటు ననురాగ ♦ కేళిఁ జనకి
భుజమెత్తి చారు మూ ♦ ర్ధజరాజిఁ ద్రోచు న
త్తఱిఁ గక్ష రుచి మదిఁ ♦ దాల్మిఁ దరమి
ఘల్లున భాజనాం ♦ కము మెట్టుమట్టెల
పదముల ధైర్యసం ♦ పదఁ బెకల్చి
గీ. మధుప వేణులు వడ్డింప ♦ మధురసూక్తి
యధర రక్తిమ విన్నక ♦ న్నయ్యలకును
దేనియలయందు శిఖరుల ♦ నానవాల
యందు నిక్షురసములందు ♦ నరుచివొడమె. 104

104. పింజ = కుచ్చెళ్ళచివర. మాదావలము = కపిలవర్ణము. భాజనాంకము = భోజనపాత్రసమీపము. నానవాలు=భక్ష్యవిశేషము.

సీ. అన్నన్న మృగుల స ♦ దన్న సౌరభ్యంబు
సాటిగల్గునె చారు ♦ చారురుచికి
లెస్సాయెగా కద ♦ ళీశాక పాకము
ల్మరి హరించెనె కదా ♦ మనసు గినసు

చట్టిలో నెయివంచి ♦ వట్టిగాఁ బ్రేల్చిన
పొట్టికాకరకాయఁ ♦ బొగడఁ దరమె
మేలింపు చపి గుల్కు ♦ తాలింపు వంకాయ
యూర్పులు గొనియాడ ♦ నేర్పుగలదె
గీ. భళిరె! కజ్జాయ మయ్యారె ♦ పాయసములు
మేటి శిఖరులు పచ్చళ్ళు ♦ మెచ్చ వచ్చు
నౌర! పెరు గూరుఁగాయ య ♦ మ్మక్క! యనుచు
రహిఁ భుజించిరి సడిసన్న ♦ రాచవారు. 105

105. వట్టిగాన్ = ఆరిపోవునట్టుగా, బ్రేల్చిన = వేచిన, తాలింపు = పోగుపు. సడిసన్న = ప్రసిద్ధులైన.

మ. జననాథేంద్ర మమాత్ర మేతుబహవ
శ్శాకానసంత్యాగ్రిజీ
వన మీశార్పితమన్న మేవ భవతాం
వస్తూనిసంత్యాలయే
మనసిత్వం స్మరతాని తేనపరసీ
మానేవసమేషత్వదీ
య నికాయ్యాస్సను యోధికో భవదసౌ
ఖ్యం సర్వమన్వేళలన్. 106
క. సరసప్రత్యుపచార
స్ఫురణమున భుజించి లేచి ♦ పూర్ణహృదయుఁడై
ధరణిపతి "భోజనస్యా
దరోరస" యను వచనము ♦ తథ్యముగాఁగన్. 107
క. శీతల హిమాంబువులు గని
సీతలమను నూతన కల ♦ శీ తల జలముల్

భూతలనేతలచేతుల
క్షీతల వర్ణించి రమ్మ ♦ నీశ్వర శిష్యుల్. 108

108. సీతలము = సామ్యము. కలశీతల = కలశమండలి. ఈతల = వెలుపల.

క. ఇందు కుల రాజనందన
కందర్పులమేన మాని ♦ ఘనసార వరా
మంద తుహినాంబు మృగ మద
కందళికా నందమైన ♦ గంద మలందెన్. 109

క. ఒప్పిన వలి మంచుల నీ
విప్పిన తెలిమంచులనఁగ ♦ వెన్నెల లనఁగాఁ
జొప్పడి పిడికిట నడఁగెడు
నుప్పటి లప్పటి యశోని ♦ ధులకుం గప్పెన్. 110

క. అతిరాగపు బాగాలున్
రతిరాజిత గండపాండు ♦ రద్యుతి తళికిం
బ్రతి రాజిలు తెలనాకులు
యతిరాయఁడొసంగె నిజ ని ♦ యతి రాజులకున్. 111

క. ఇత్తెరఁగున లాలించి నృ
పోత్తము పీడ్కొల్పె పాలె ♦ మున్నచ్చటికై
యుత్తతినిం బశ్చిమభూ
భృత్తటికిం బ్రొద్దువ్రాలె ♦ నెఱ్ఱలు దారెన్. 112

శా. సత్యాలోకనలోల భోజతనయా
సల్లాపసాహిత్య యా
దిత్యాపత్యపయోధర ద్వయతటీ
దీవ్యత్కరాలక్షణా

రత్యాహ్లాద నజాంబవత్యధరసా
రజ్ఞా సుదంతారతాం
తత్యక్తాన్యనితంబినీకధన భ
ద్రామిత్రవిందాధవా. 113

శ. చానూరమల్లగాత్ర
స్థాణూర స్థలకవాట ♦ సంఘట్టన పా
షాణీకృతపాణీ శ
ర్వాణీవాణీ శచీశ ♦ వందిత చరణా.

కవిరాజవిరాజితము.

రణరణ కారుణ వీక్షణ రక్షణ
రావణ కంఠ నివారణకా
రణకర మార్గణ భర్గశిరోగ్ర ని
రర్గళ వార్గణ యుక్చరణా
ఘణిత నిబాధన మార్గ ధురంధర
మానిత కంధర గోపవధూ
మణి మధురాధరబింబ సుధాఘుర
మత్త రసజ్ఞ రసజ్ఞనిధీ. 115

115. రణరణకము = కోరిక.

గద్య.

ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప
వరసమాగత సరస సారస్వత లహరీపరిపాక కాకమానిమూర్తి
ప్రబోధ బుధకవిసార్వభౌమపుత్ర రామలింగభట్టపుత్ర
కౌండిన్యగోత్రభాగధేయ మూర్తినామధేయ ప్రణీ
తంబైన రాజవాహనవిజయంబను మహాప్రబం
ధంబునందుఁ ద్వితీయాశ్వాసము

శ్రీ

రాజవాహన విజయము.

(తృతీయాశ్వాసము.)

శ్రీ లక్ష్మీశ కమలాక్షీ
శ్రీలక్ష్మీశ కృత కటీర ♦ శింజిత కాంచీ
లోల చ్చిత్తమరాళ క
రా లఘువిక్రమణ వేంక♦టాచలరమణా 1

వ. అవధరింపుము. 2

శా. వేలాదంతి పెకల్చివైవ నపరో
ర్వీ భృచ్ఛిరోగ్రంబుపై
వ్రాలంజాలిన పూర్వసింధు సరసీ
రక్తాబ్జ మట్లొప్పె దా
నాళీకాప్తుఁడు చిందు తద్రజ మన
న్సంధ్యా తపం బొప్పెఁ ద
న్నాళోత్థాంబుకణాళి పంకములనం
దారా తపంబు ల్దగెన్.

సీ. దినతమీమధ్యస్థ ♦ తను ఫలించిన మేటి
కడుఁ బ్రతీచికి రాఁగ ♦ మిడిన జాణ
శంభు నాట్యమునకు ♦ సమయ మిచ్చిన ప్రోడ
శిఖికి సద్ద్యుతిపాళిఁ ♦ జేర్చు దంట
జగములఁ గల యను ♦ ష్ఠాతల తనుకాఁడు
పితృకోటిఁగాంచి పెం ♦ పిన యొయారి
ద్విజరాజులఁ గులాయ ♦ వితతిఁ గూర్చు మిటారి
డితికి రతిప్రేమఁ ♦ దెచ్చు అవ్వ
గీ. కువలయమునకు నిద్రమే ♦ ల్కొలుపు గబ్బి
యంగభవుఁ బయనంబు గ ♦ మ్మనిన జోదు
కనక కశిపుని జముప్రోలి ♦ కనుపు గొంటు
చాలితానేక ఘూకాంధ్య ♦ సంధ్య దొలఁగె. 4

3. శిఖి... దంట - (సూర్యకిరణములు రాత్రియందగ్నిం బ్రవేశించును.) తనుకాఁడు - తృప్తిఁజేయువాఁడు. గొంటు - కఠినుఁడు.

మ. కమలా మిత్ర కళత్ర మంధ పటలీ
గంధేభ ధామంబు జా
ర మయూరాబ్దము మూర షల్ల ఖురళీ
రంగం బితోష్ణాంగ గం .
ధము జో రోద్భవ భూమి యామిక జనా
దాయంబు దాపాకుల
ప్రమదా పూరుష భర్మ టంకణముచే
రన్ వచ్చె రే యయ్యెడన్. 5

4. ఉద్భవభూమి - ఉత్సవభూమి.

ఉ. జార సమస్త చోర తతి
జాతర ఘూక దృగంజనంబు తా
రా రమణీయ హీరమణి
రాజిత శాణము దీధికా చర
ద్వార జరావతీ తరుణ
తా ప్రద మూలిక లోక దృష్టికా
సారస కంద మంధతమ
సం బెసఁగెం దశ దిక్తటంబులన్. 5

5. కందము - మేఘము.

సీ. ధర భేది సంకెలల్ ♦ దప్పించుకొని వచ్చి,
కానకుండఁ జరించు ♦ ఘన మనంగఁ
గడతత్త్వ మింటమోవఁ ♦ గడమయే యేనని
మొదటి తత్త్వము మిన్ను ♦ ముట్టె ననఁగ
తముఁ గనకుండ బం ♦ ధకులు చల్లు కనీని
కా నికాయ విభా వి ♦ కాస మనఁగ
నెలతగుల్గొరి రే ♦ నెలత మజ్జనమాడి,
యార విప్పిన కుంత ♦ లాళి యనఁగ
గీ. జలధిలో మిత్త్రుఁ బడఁ ద్రోచు ♦ కలుష కలన
నంటు కాలంబు మొగము న ♦ ల్పనఁగ దండ్రి
సూడుఁ ద్రిప్పఁగ సమయంబుఁ ♦ జుట్టికొన్న
యమున యనఁ జీకువాల్ జగం ♦ బాక్రమించె. 6

6. కడతత్త్వము = భూమి (ఈలాగునంతయు మోయుచుండ నేను చివరదాననై యుండఁనా యని మొదటిదైన యాకాశమును గెలసిన దన్నట్లు) చీకువాలు=చీకటి.

సీ. ప్రసవ కోదండుండు ♦ పాశంబు దగిలింప
నెగయు మీఁజుంగురు ♦ తెగలనంగ
చైత్ర యాత్రోన్ముఖు ♦ స్మరునిపై సౌధాశ
రాజముఖు ల్చల్లు ♦ లాజ లనఁగ
శంబరారికి వినో ♦ దంబుఁ జూపఁగ నంబ
రంబాను పువ్వు బొ ♦ ణంబు లనఁగఁ
దెంపుమై మరుఁడు ని ♦ లింపాంగనల నొంప
నంపిన వెలిదమ్మి ♦ యమ్ము లనఁగ
గీ. సుమశరుని తూఁపు లమరీకు ♦ చములఁ దాఁక
దివికిఁ దెగి వ్రాలు హారమౌ ♦ క్తికము లనఁగఁ
బాంధ జయ లబ్ధ దర్పక ♦ ప్రబల కీర్తి
హీరము లనంగఁ జుక్క లె ♦ ల్లెడల నిక్కె 7

7. సౌధాశ రాజముఖులు = దేవతా స్త్రీలు,

చ. చలువల రచ్చపట్టు జల
జంబులతుట్టు విరాలికల్కిప్రో
గుల కనుకుట్టు జక్కవల
గొట్టు చకోరులమేలియట్టు రే
పొలఁతుక తాళిబొట్టు తమ
పుం దడకట్టు సరోజసౌధముల్
గల చెలితోడఁబుట్టు తొలు
గట్టు పయిం గనుపట్టు నంతటన్. 8

8. తుట్టు = వినాశకుఁడు. కనుకుట్టు = నేత్రబాధకుఁడు. గొట్టు = విరోధి. తాళిబొట్టు=మంగళమాత్రములోని సువర్ణాలంకారము. తడకట్టు = అడ్డగింపు.

సీ. ఎఱసున్ను గోరాడి ♦ యెర మ్రుత్తి కరిగొమ్మ
గఱచి నిల్చిన మరు. ♦ త్కరి యనంగఁ
గనుదోయి నిప్పుకల్ ♦ గ్రక్కు రక్కసుఁ జెక్కు
ధరఁ గౌఁగలించు నా ♦ ద్య కిటి యనఁగ
సామజ భేదియై ♦ క్షతజంబుమైఁ జెందఁ
దోలొల్చికటి గట్టు ♦ శూలియనఁగఁ
గెంజడల్ పైఁ బ్రాలి ♦ కెంపులీన విపంచి
మొఱయించు నారద ♦ ముని యనంగ

గీ. నొనరు ధవళాంశుకంబులో ♦ నుదయరాగ
మెనయఁ దనచిహ్నము సెలంగఁ ♦ దన ప్రతాప
కలనఁ బర చక్రముఁ గలంగ ♦ నలరె నతఁడు
కువలయం బేలురాజు ప్రా ♦ క్క్ష్మాధర వీధి. 9

9. ఎర = ఆహారమైన, కఱిగొమ్మ = నల్లనికొమ్మ.

గీ. మిక్కుటపు రిక్కచాల్ పంట ♦ మిన్ను తోఁటఁ
జక్ర దృష్టి హరింప ని ♦ ర్వక్ర ఘృష్టి
యష్టి హత్తించి యెత్తిన ♦ యట్టి మెఱుఁగు
సున్నపుంగుండయన నిక్కెఁ ♦ జుక్కఱేఁడు. 10

10. ఘృష్టియష్టి = కిరణ మను కఱ్ఱ.

సీ. పతిఁగూడ యామినీ ♦ సతి మజ్జనంబాడు
నికరంపు పన్నీరు ♦ నెఱసె ననఁగ
శశి మహాళి తరుపుచే ♦ జడఁజుట్టు విడుపడు
ద్రావిన పాలెర ♦ గ్రాచె ననఁగ
నల్లుఁడు చిల్కకి ♦ డ్డటు లిందుఁడుచకోరు
లకు జీని చక్కెర ♦ ల్డార్చె ననఁగ

సిరుల దొంగిలఁగ రా ♦ జీవాళిపై భూతి
 శశి జొక్కు మందుగాఁ ♦ జల్లె ననఁగ
గీ. ఖ నదియై గట్టు పక్కఁ జ ♦ క్కిన కొలంత
 పుడమి మీఁదికి డిగి కొశి ♦ నడఁగు కొదువ
 మాన్పుకొన గంగ దివి భువిం ♦ బ్రబల వృత్తి
 నిండెనో నాఁగ బంపు వె ♦ న్నెల సెలంగె. 11

11. తరుపు=మణినిశేషము. నిడుపడు =పాము. పాలెర = క్షీరాహారమును. గ్రాచేను = గ్రక్కెను. జీని = నాణెమైన. జొక్కుమందు=మోహనౌషధము.

గీ. విరహి తనుతాప శిఖ సోఁక ♦ వెచ్చనైన
 యైందవా తప సుధను పె ♦ ల్లార్చివెచి
 యల్ల మలినాంబరం బెల్లఁ ♦ దెల్లఁజేసి
 యామినీ భామినికి సమ ♦ యం బొసంగె. 12

12. సుధ=సున్నము. అంబరము = ఆకాశమనుబట్ట. (సమయమనుచో కాలమను చాకలివాడని గమ్యము.

సీ. పందిఁటి పరపు చా ♦ పల పొడల్ విగళిత
 హార ముక్తాళింక ♦ నంటియంటి
వదలు పోరన గండ్ల ♦ వచ్చిన జిగివెండి
 హారివాణమనిచేత ♦ నరసి యరసి
తలుపు పొరం జెందు ♦ బలుచాలు జడజారి
 పడు పువ్వుదండని ♦ పట్టిపట్టి
చాటుచే నింటిపం ♦ చఁజెలంగు వెలుఁగారఁ
 గట్టిన చీరని ♦ ముట్టిముట్టి

గీ. క్రాఁగు పైఁబ్రొగ్గు తెలి నిగ్గుఁ ♦ గ్రాఁగి పొంగ
సాఁగు పాలని పైనీరుఁ ♦ జల్లిచల్లి
యల్లు కొను నట్టి వెన్నెల ♦ నల్లుకొన్న
యన్ను మిన్నలు విహరించి ♦ రన్ని వగల. 13

13. చాలు=వెన్నెలపఙ్క్తి. క్రాఁగు = పాలకుండ.

శా. చెల్లెం గంతుని పంత మబ్ధిపొగ రె
చ్చెం గల్వ రాజాలు రం
జిల్లె న్మంచుల పుంజితోఁడ వినుమిం
చెన్ భోగినీ రాజి రా
జిల్లెన్ హల్లకముల్ చకోరములు త్రేఁ
చెం బిల్లలుం బిల్లగో
ర్వెల్లోయంచు బయల్లనుం జిడుగుడుల్
ప్రేరేఁచి రవ్వేళలన్. 14

14. పొగరు = గర్వము. పుంజి = సమృద్ధి. త్రేఁచెన్ = త్రేణుపు బొందెను. పిల్లగోరు, చిడిగుడులు = బాలురయాటలలోని భేదములు. వెల్లో = ఆడు నప్పుడు వేయుకేక.

సీ. కొలఁదిగాఁ జరిపించు ♦ కొనిరమ్ము కడియ మం
చొక పెర పతిచేతి ♦ కొసఁగె నొకతె
వడి మిద్దె విరిగి పైఁ ♦ బడ వచ్చెనని బైటి
కరిగి మిన్నని యుల్ల ♦ యళికె నొకతె
మగఁ డటుండఁగ వేరె ♦ మగని నాలుగఁజీరి
గడుసుచేఁ జెంప పె ♦ ట్టొడసె నొకతె
కాపురం బెఱుఁగ వె ♦ క్కడికేగితని యన్య
తన భర్తయని యన్యుఁ ♦ బెనఁగె నొకతె

గీ. వాఁడఁ జను చాకికి ధరించు ♦ వలువవైచి
తెట్టు తాఁగట్టు పుట్టంబుఁ ♦ గట్టి తనుచుఁ
బొరుగు సతి దాల్చు చీరపైఁ ♦ బోరె నొకతె
యధిక మధు మత్తతావృత్తి ♦ నట్టి రాత్రి. 15.

15. చరిపించుకొని = సాఁగఁగొట్టించుకొని, గడుసుచేన్ = కఠినహస్తముచేత. అన్య (ఇది ఒకతెయను దానికి విశేషణము.)

క. కట్టిన దట్టి కటీతటిఁ
బెట్టిన విరి పిడియమెకు్క ♦ పెట్టిన విల్లున్
మెట్టిన మొగనాళ్ళుం గను
పట్టిన పస మూరుఁ డపుడు ♦ పాంథుల వెదకెన్. 16

16. విరిపిడియము = పెద్దబాకు. ఎగనాళ్ళు = దూరదేశములు.

సీ. అన్యదారికారి ♦ తాప్త చేటీ రతి
వ్యాజ స్వ విమత స ♦ ర్వస్వ హరులు
గంహారి లోహ ము ♦ ద్గర ఘట్టనాభీత
మానవస్తైనతా ♦ మార్గ కరులు
పర్యట జ్జన బాహు ♦ బంధనదాయకా
త్మక నామ తమ్మట ♦ ధ్వాన భరులు
ప్రతివాసర స్వయం ♦ కృతచౌర్యబలవ దం
ఘ్రి నతార్థ విత్త దా ♦ తృత్వ పరులు

గీ. పర నగరికార్పితాత్మరా ♦ ట్పల్లికార్థ
తస్కర పదాంక పద్ధవ ♦ స్థాన జనిజ
ఘోష పద జనితాజ్యాధి ♦ కుతల వరులు
తలవరులు సంచరించిరా ♦ తమిని దమిని. 17

17. అన్య...హారులు (తమకిష్టులైన, దాసీజనముతో, సంభోగించినందున, దమకు శత్రువులైనవారి ధనము నపహరించుచున్నారనుట) గంహారి...కరులు. దుడ్లు మొదలగువానిచే గొట్టుటచే దొంగలు పారిపోవుటచేత మార్గములు నిర్భయముగా నున్నవని తాత్పర్యము. పర్యట..భరులు (తమ్మటలు వాయించుచు తమ పేర్లజెప్పి రాత్రిగస్తి దిరుగు నప్పుడువీథులయందు దిరుగువారికి సంకెళ్ళు వేయుదుమని చెప్పుచున్నారనుట. ప్రతివాసర...పరులు (నిత్యము తాము దొంగతనముచే సంపాదించిన సొమ్ములో బలవంతులై తమ దొంగతనము బట్టుకొన్నవారి కాళ్ళమీదబడి సగము సొమ్మిచ్చుచున్నారనుట.) పర...కుతలవరులు, పరనగరికా = శత్రుపట్టణములయందు. అర్పిత = దాచఁబడిన. ఆత్మరాట్ = తమరాజులయొక్క. పల్లికా = చిన్న గ్రామములయందైన, అర్థ = ధనముగల. తస్కరపదాంక = దొంగల కాళ్ళజాడలుగల, తద్ధనస్థానజ = ఆ ధనమున్నచోటఁబుట్టిన. నిజఘోష పదజనిత = తమచాటింపు మాటలవల్లబుట్టిన. ఆజి = యుద్ధముచేతనైన. ఆధి = మనోవ్యాధిగల. కుతలవరులు = రాజులుగల. తలవరులు = గస్తీవాండ్రు. అనగా తమరాజుల పల్లెటూళ్ళలో దొంగలు దోచుకొని ఆ ధనము శత్రురాజుల నగరులలో దాచుకోగా వాండ్ర కాలిజాడలుజూచి యీతలవరులు ధనమున్నచోటు గనిపెట్టి ఆ గ్రామములో మా తాలూకు చోరీఆస్తి యివ్వకపోయిన యుద్ధానికి వస్తుచ్చుచున్నామని చాటింపు చేయఁగా నారాజులు యుద్ధము జరుగునేమోయని మనోవ్యథలు బొందుచున్నారని తాత్పర్యము.

గీ. తారకారాజివాలంబు ♦ తారకిరణ
దామమంకాచ్యుతప్రతి ♦ మా మహితము
కలువఱేఁడను వస్త్రువ ♦ గాలిపటము
సమయ శిశు వభ్రమధ్య త ♦ ల్పమున నాడె. 18

18. తారకిరణ = పరిశుద్ధకిరణములనెడి. తల్పమునన్ = కోట కొత్తళముమీద.

గీ. బిట్టు కసరెత్తి మున్నీటి ♦ నట్టనడిమి
కరుగఁగా జీనువైచిన ♦ తరణి యనఁగఁ
జక్కసాఁగిన రశ్మిచేఁ ♦ జుక్కఱేఁడు
సమయవశమున గగన మ ♦ ధ్యమున నిలచె. 19

19. కసరు = గాలివాన, జీను = లంగరు.

సీ. విరహిణీ జయరమా ♦ పరిణేత్రు మదన ప్ర
సవ దామయుత సిత ♦ చ్ఛత్రమనఁగ
మద చకోర వివాహ ♦ మహితకు వెలిని నూ
ల్వలయు జాజాల పా ♦ లికయనంగ
వేళా వణిఙ్మణి ♦ వెన్నెల జీని చ
క్కెర దూఁచ వచ్చు త ♦ క్కెడ యనంగ
నభము రేయెండ సు ♦ న్నముఁ జేయ నింగి ని
ల్పిన వెండి మొక్కలి ♦ పీట యనఁగ.

గీ. పార నీహార మణుపు వి ♦ శాఖ జొన్న
పిత్తు ధాత్రీతలంబున ♦ వెదలుజల్లఁ
దగులు ప్రగ్గంపు పూన్కి జ ♦ డ్డిగ మనంగఁ
గిరణ బాహుళ్యమున సుధా ♦ కరుఁడు పొదలె. 20

20. అణపువిశాఖజొన్న=పీత్తనము లోపలికణిగిపోవునట్లుగా చేయు విశాఖకార్తిలోని జొన్నచేను.

గీ. బాంధకీ బాష్ప వర్ష సం ♦ బంధమునకు
గర్భ గృహ ముబ్బిపార గం ♦ గా ధునీ స
లిలము లెత్తిన పటికంపు ♦ లింగ మనఁగఁ
జంద్రికా పూరితాజాండ ♦ చంద్రుఁ డలరె. 21

క. ఉడుపతి దరమిన వడిచెడి
గుడిగుండంబుల మరుంగుఁ ♦ గొని యల శశియుం
బడమటి కరిగిన వెనుకను
బడి చను తమము నఁగ నీడ ♦ ప్రాగ్దిశఁ దిరిగెన్. 22

21. బంధకీ = విటకత్తెలు.

క. నైలింపాయన జలధిం
దేలెడు ధవళాంశు దరము ♦ నిబిడత నక్షు
త్రాళీ శుక్తిచ్ఛటతోఁ
గాలపు దెర బిట్టు వడిని ♦ గట్టునఁ బెట్టెన్. 23

23. దరము = శంకము. తెర=తరంగము.

గీ. తన పగతుఁ డెంత దూరంబు ♦ జనియెనొక్కొ
యనుచు నిక్కుచుఁ గను ధవ ♦ ళారవింద
మనఁగ మిఁనువాఁక నంత ర ♦ త్యంత తాంత
విటులు నిద్రాపటిమఁ జొక్క ♦ వేఁగు చుక్క. 24

24. ఈపద్యమందు "పొడమె"నని క్రియ అధ్యాహారము.

క. ఇందుముఖుల్ సరసాంజన
సందోహంబులకు నిడ్డ ♦ సత్పాత్రాళీ
చందన లేపముఁ ద్రావిన
చందంబున దీప తతి పొ ♦ సఁగె ధవళంబై. 25

25. కాటుకవేయు పళ్ళెముమీద చలవకొరకు గంధము వేతురు.

క. ఇనురాక కుదయ రాగము
గనఁ బూనం బొరుగు చెలిమిఁ ♦ గైకొని ప్రాక్కా
మిని తన ధవళాంబర మిడఁ
గనుపట్టెను దీపరేఖ ♦ ఘన గౌరవమై. 26

శా. అధ్వన్య క్షణదా ప్రయాణ సమయో
క్తా సంభృత జ్యౌతిషుల్
విధ్వీశ ద్రుహిణాదృత త్రిముని ధీ
వేదాంగ కృద్దేశికుల్
విధ్వస్తేతర పార్శ్వ తాడన గరు
ద్వ్యాప్తి క్రియం గొక్కొరే
కో ధ్వానంబులు నిక్కఁ గుక్కుటము లె
క్కుం దిక్కుటీ రాగ్రముల్. 27

27. అధ్వన్య = మార్గస్థులయొక్కయు. క్షణదా = రాత్రియొక్కయు. ఉక్త = చెప్పుటకు. (మార్గస్థులు బయలుదేరుటకును, రాత్రి వెళ్ళిపోవుటకును వేళఁ జెప్పు జ్యౌతిషికులైనవి. త్రిముని = పాణిని, కాత్యాయన, పతంజలులయొక్క. (కోడికూతనుబట్టి హ్రస్వదీర్ఘప్లుత కాలములు వ్యాకరణకర్తలేర్పరచిరని ప్రసిద్ధి) గరుత్ = ఱెక్కలు.

ఉ. కల్లరి మావు మావి కడఁ
గట్టి శరంబులు మూలవైచి చే
విల్లొక వంకఁ బెట్టి కర
వీరపు జాయల దట్టిఁ జుట్టి వే
తల్లెపుదిక్కు నందు నిడి
తావుల చల్లడ మొప్ప రాజు మే
నల్లుఁడు నిద్రఁ జెందెఁ బధి
కాహావ భోగ కపాయనేతృఁడై. 28

28. రాజుమేనల్లుఁడు = మన్మథుఁడు.

వ. ఆసమయంబున. 29

సీ. హారిగూరుచుండు పా ♦ దానంత సంపఁ ద
బెంపైన మొక్కలి ♦ పీట యనఁగ
వృత్రభేదికి వీన ♦ నెత్తిన సూర్యపు
టంపుటము పాలవ ♦ ట్టంబనంగ
కాలంబు పేరి సుం ♦ కరి యాంబరంబునఁ
బొడిచినట్టి యరుణ ♦ ముద్ర యనఁగ
గురు కుచాంకుచ పాత ♦ కుంతాంగజాంబుజా
స్త్రముల మొక్కలు దిద్దు ♦ సాన యనఁగ
గీ. నుదయగిరి దుర్గమునఁ దమో ♦ భృద్దయ బలము
గూల్పఁగా నొడ్డిన ఫిరంగి ♦ గుండనంగ
గుండుబుల్గుల మడిఁగుంచు ♦ చెండు మందు
దోఁచె నెత్తమ్మి విరివింపు ♦ తూర్పునందు. 30

30. గుండుబులుగులు = చక్రవాకములు.

క, వికసించు తమ్మి నుండు సు
ధుకరావళి వెడలె వెలుఁగు ♦ దొర గనఁ గానా
ర కలావంతుఁడు మును గొం
చక మ్రింగ వెడల్చు నినుప ♦ సరిపెణ మనఁగన్. 31

31. కళావంతుఁడు = గారడీఁడు. సరిపెణము = గొలుసు,

క. జలజాతము నగుమొగమునఁ
జెలరేగినఁ గలువ ముణిఁగె ♦ సిరిగల వాడల్
విలసిల్లిన దినగండం
బులఁ బొరలెడు వారు మొగము ♦ ముడుచుట యరుదే.

32. వాడల్ = తనయింటికి దగ్గిరయుండ్లు.

క. ఆ తరువాతఁ బ్రభాతా
యాతామిత వాత పోత ♦ హత జలజాతా
న్వీతామృత ధౌత స్వతఁ
బ్రాతారమణీయ కర్మ ♦ పరతంత్రుండై. 33

మ. ఒకచెంతం గకుబంత కావ్య కవితా
సూక్తి ప్రసంగోత్సవం
బొకచాయన్ వికచాయ గాయన వితా
నోజాత గీతామృతం
బొకచోటన్ శక ఘోట యావత భుజా
యుక్చామరోచ్చాలనం
బొకసొంపుం బ్రకటింప మాగధ విభుం
డొడ్డోలగం బుండఁగన్. 34

34. వికచ = వికసించిన. అయ=శుభావహదైవముగల.

సీ. కఱిసు జుంజురు వెండ్రు ♦ కలు గూడఁగట్టిన
నికరంపు టగరు వ ♦ ల్లికచెలంగ
నిభ కుంభ మణులెడ ♦ నెడఁ గూర్చు కురువింద
జనులి యుత్తర జన్ని ♦ దములు దనర
మృగనాభి మృగనాభి ♦ లగన క్షతజసిక్త
పాణియుక్చాపంబు ♦ పాణి నిక్క
నొక్కచే జల్లులు ♦ చుక్కలించి బిగించు
వెదురుబియ్యపు పాత్రి ♦ మొదను సూప
గీ. నించు మొలత్రాటి యుదుల చా ♦ లియకు గుల్లిడ్డ
గబ్బి వగఁజూపు పెల్లుబ్బు ♦ గబ్బుసల్లు

నల్ల చాయల మేను శో ♦ భిల్ల భిల్ల
వల్లభుఁడు రాజు చెంతకు ♦ వచ్చి యంత. 35

35. లగన = తగులుకొనుటగల. పాణియుక్ = చేతఁబట్టుకొను చోటితోఁగూడిన. జల్లు = వింజామర.

క. జల్లులు జవాది పునుఁగుల
పిల్లలు పెరతేనె వెదురు ♦ బియ్యము క్రీడా
భల్లుక కురంగములు నెల
విల్లుం గైకొన్న భిల్ల ♦ విభుఁడిడి మ్రొక్కెన్. 36

36. క్రీడాభల్లుక, కురంగములు = పెంపుడు ఎలుగగొడ్లు, లేళ్లు విభుఁడు = చెంచునాయకుఁడు.

గీ. ఇట్లులను మ్రొక్కి మీరాక ♦ కెదురు చూచు
చుంటి నా నేర్పు విలువిద్య ♦ యును ఫలించె
గబ్బి మెకములు దిక్కా మొ ♦ గంబు లయ్యె.
నేఁడుగా చెంచు కులములో ♦ నీటుగనుట. 37

37. దిక్కామొగంబులు = దిక్కులకుఁ బారిపోయినవి.

క. నీ పాదముఁ దల మోచిన
నా పేరిలనుంచు చెంచు ♦ నాయఁడటంచున్
నా పల్లె మృగనిదానం
బా పక్కణ మలరుకొండ ♦ యడవుల కొండన్. 38

38. పక్కణము = బోయపల్లె.

క. మంచులఁ బెంచిన మలనూ
అంచుల మించిన కటారి ♦ యాతని చుట్టుం
జెంచుల యోబన గుట్టం
జెంచుల దొర మొలవఁబెట్టు ♦ జెట్టుల నృపతీ. 39

39. ఓబన = చెంచువాళ్ళ దేవత. సూఱించు...యాతని = దేవేంద్రుని యొక్క, చెంచుల యోబన (అనఁగా శివుఁడని చెప్పవలెను.) (చెంచులదొర యనఁగా నేననియర్థము) హిమవన్మేరు కైలాసముల యందు జెట్లు వెలవేసినాను (అనఁగా నా పర్వతములయందు దిరుగు చుండుననని తాత్పర్యము.

గీ. చట్టుపలు చట్టుపలు గొట్టు ♦ నట్టి గట్టి
గట్టు రాగట్టు బిటువేరు ♦ పట్టుపట్టు
దట్టి జగజెట్టి గొట్టంప ♦ కట్టవిట్ట
మెట్టుమెట్టది మాట ♦ పట్టుగట్ట. 40

40. చుట్టు = పర్వతముల యొక్క. పలు = విస్తారమైన. చట్టుపలు = ఱెక్కలు.

సీ. కీటంబు దిద్దెడుచోటఁ ♦ గేసల మృగనాభి
మను మద్ద సరిసుమ్ము ♦ మనుజనాథ
వాన పోసెడుచోట ♦ వాసనగల వాస
మేపె వాసము నొక ♦ డింతె మహిప
పెండె గట్టెడు చోటఁ ♦ బెను పగడపు తీఁగ
లీతమెల్లెలు దుల్య ♦ మెపుడు నృపతి
యిల్లు గట్టెడు చోట ♦ జల్లులు గసవు పం
జులు సమానంబులు ♦ క్షోణి రమణ
గీ. గీములుకుచోట జవ్వాది ♦ గోమయంబు
సమము ప్రుగ్గిడు చోట వం ♦ శకరి దంత
కోలదంష్ట్రిల ముత్తెముల్ ♦ రాలు పిండి
రెండు నొండయ్యె మాకొండ ♦ మండలేశ. 40

41. మెత్తెలు సన్నప్రపాడవైన కొమ్మలు కసవుపంజులు = గడ్డికట్టలు, గీసు ఇల్లు, కోల = అడవిపంది కీటు = మట్టిగోడ భాగము.

గీ. సామి యేమేమి లేవు ♦ మా భూమియందు
తల్లిదండ్రుల మీవంటి ♦ దాత దైవ
ములనె తీరాదు పులిజున్ను♦ మున్నె కలదు
కడమ యొక్కటి గాన సీ ♦ యమగులాన. 42

42. కడమ = లోపము.

గీ. రెండుగడియలపైన మా ♦ కొండ కొండ్ర
యొండు చెట్టున కోకటియు ♦ రెండు మూఁడు
నుండు గండకముల జంతు ♦ కొండకములఁ
జెండ వచ్చుఁ గటారి వి ♦ ల్లుండ నిమ్ము. 43

43. కొండ్ర=దున్నుచున్న నేల. (లక్షణచే తెంపి నేలయనుట,)

క. మానిసి యలుకుడు విన్నం
గానంబడి యందుఁ గదలు ♦ గద కైదువచేఁ
బూపి యదలించునాడె కు
లీనా! యయ్యడవిలోప ♦ లి మెకంపు గముల్. 44

44. అదలించునాడె = బెదరించునప్పుడే. కులీనా = సద్వంశమునందు బుట్టిన రాజా.

క. నానాటఁ గూర నారకు
నోనాటఁగ నేసి యింట ♦ నుండగ చాలల్
గోనల్ దిరిగి మెకంబుల
. సేనల్ గాఁదెత్తురింత ♦ సేపున నృపతీ. 45

సీ. ఒకయాత గవిమావి ♦ యూడ్చు బెబ్బులి నూర
బిల్లి యటంచుని పట్టి ♦ పెనచికట్టు

నెఱురు మారిన పందిఁ ♦ గదిసి గాదియక్రింది
పందికొక్కని మోరఁ ♦ బట్టి కెడపు
కర్జూరమును గండ ♦ ఖర్జూహ్మతికి రాయు
కరి దుంతయని యీడ్చుఁ ♦ గర్ణమంటి
కుంజరేంద్రంబుపైఁ ♦ గుప్పించు సింగంబుఁ
జెల్లరేచని పండ్లు ♦ డుల్లఁ దన్నుఁ
గీ. నధిప! దేవరబంటు గ ♦ న్నట్టిపట్టి
నిన్న పున్నమకై దేండ్ల ♦ నిసువు సామి
వాని కల్లరితనము లీ ♦ శ్వరుఁడెఱుంగు
నీరు తటకాపడుదురొక్క ♦ యింత గనిన. 46

46. గవి = గుహ. దుంత = దున్నపోతు. కల్లరితనము = మోసము. తటకాపడుదురు = నిశ్చేష్టులౌదురు.

సీ. వనుల నోదాలఁ దోఁ ♦ వక దేవ కరిఁబట్టి
యొరిజ పై వక యెక్కు ♦ నుదుటుదనము
తడవింట నేయక ♦ తరమి గాలిమెకంబు
నుసురుతోఁ గొనివచ్చు ♦ నసమ జవము
వలలొడ్డ కాయుధం ♦ బులు లేక మొదటి పం
దిం బట్టి ఱతఁగట్టి ♦ తెచ్చు బలిమి
యురిలేక జిగురులే ♦ కొగి బుల్గురాయని
లావులతోఁ దెచ్చు ♦ లావు కొలఁది
గీ. మాకు మేమాడుకొనరాదు ♦ గాక జోక
వేఁటలాడించి నారెందు ♦ వేఁటలాడి
నారు మునువింటి కనుఁగొంటి ♦ నన్నువంటి
మొరకు దొరకునె నినువంటి ♦ మెఱుక దొరకు. 47

47. ఓదాలు = ఏనుఁగులఁబట్టు గోతులు. ఒరిజ = పెండె గొలుసు. లావులు = ఱెక్కయీఁకలు. ఎఱుకదొర = తెలివిగలరాజు.

క. మాయల మెకంబు నేసిన
యాయన నన్నెఱుఁగనలయు ♦ నటకాదె నరుం
డేయక మును గిటిఁబొరిగొను
నాయకుఁడా వెన్క మీరె ♦ నన్నెఱుఁగుటకున్. 48

క. ఇవి పందికొమ్ము గాయము
లివి సింగపుకోరజీర ♦ లివి యేనుఁగు పో
ట్లివి పులిగోరుల చెనకులు
నువుగింజకుఁ జోటిడదు త ♦ నువు గనుము నృపా 49

49. చెనకులు - ఆక్రమణములు. (అనఁగా చీరెకలు.)

సీ. తన గాలి యింతసో ♦ కిన జారు దిగ్గజం
బుల మోపుఁగని శేష ♦ భోగి ములుగఁ
దన కాలి మట్లచే ♦ జనులకుఁ జొరరాని
కాంతారములు చావ ♦ కట్టు వడఁగఁ
దన ప్రక్క యొరసినఁ ♦ గనకాద్రి మొదలగు
నుర్వీధరంబు లు ♦ ద్భ్రాతలూఁగఁ
దన దాన ఝురులచే ♦ వనధి బాడబ హుత
భుజులకు డాకాల ♦ బొమ్మఁగట్టఁ
గీ. గొమ్ముతాకుల కుసులకుఁ ♦ గూలమబ్బు
లదరి ఫూత్కృతి రవిమధ్య ♦ మంకె గొనఁగఁ
జిక్కువడక చరించు నం ♦ దొక్క కరటి
చందు వంగడపుం దమ్మి ♦ చదలు కెడప. 50

50. మోపు = బరువు. అంకెగొనఁగన్ —కప్పుకోఁగా. కరటి-ఏనుఁగు.

క. దండము దేవర వనవే
దండముపై వైరి బాహు ♦ దండములకు గో
దండముఁ బోలెడు నీకో
దండము పసఁ జూపుటకును ♦ దగు నివ్వేళన్. 51

51. కోదండముబోలెడు - వజ్రాయుధముకలెనన్న.

క. దేవర యరుదెంచిన మే
శే వెరవుననైనఁ బట్టి ♦ యిత్తున్ హత్తిన్
నావంటి బంటె నాపిన
బావగజాఖేటక ప్ర ♦ పంచంబునకున్. 52

51. హత్తిన్ - ఏనుఁగును.

క. వేటాడ దొరల సన్నిధి
మాటాడ మదించు చెంచు ♦ మన్నిలఁ గరం
బూటాడఁజేయు నన్నిఁట
జూటాడనెయుండు నతఁడు ♦ చూచెదరె కడా. 53

53. జూటు = మోసము.

క. అనిన మృగయావినోదము
మనమునఁ బెనఁగొన నృపాల ♦ మణి యాప్తజనం
బులు వాగురికు ల్వెంటం
జనుదేర నరణ్యమునకుఁ ♦ జనిమొదు నెడలన్. 54

ఉ. బెబ్బులికూన దానవుఁడు
భీముఁడుగామిడిగట్టుగట్టి వా
గబ్బి కరాళి కాళి సుర
గాలి గయాళి వయాళిపుట్ట చెం
డుబ్బరి సింగిణీ మిసికి

యొంటరి గొంటరిపందిచుక్కవా
ల్లబ్బు మొగాల నిం త్తియన
మత్తిలి రాగిలు జాగిలంబులన్. 55

క. నిగ నిగని పైఁడి గొలుసులు
నిగుడింపుచుఁ బట్టినట్టి ♦ నిద్దఁపు చిటికాం
ద్రగణంబు వెంటరా విభు
శ్వగణికుఁ డీక్షించి మ్రొక్కి ♦ చక్కం జనియెన్. 56

56. చిటికాంద్రు కుక్కలు. శ్వగణికుఁడు కుక్కల సమూహముగలవాఁడు.

క. తేటకరు ల్గల యల వన
వాట గిరులూనటి భిల్ల ♦ వరులేనాను
ల్లేట సిరుల్తీటకరు
ల్వేల మరు ల్దొరకుఁ గొలుప ♦ విడివడి యంతన్ 57

57. లేటసిరుల్ = కొమ్మలశోభలు. తీట = దురద. (అనఁగా మదకండూతి).

సీ. ఇవి పుట్టఁ గోరాడి ♦ చవిఁజూచి మధుకోశ
ములు భల్లకము సల్లు ♦ పొలము లయ్యె
యివి చెట్టువెండ్రుక ♦ ల్దవుల నూడక నిల్చు
చమరులఁ బులులీడ్చు ♦ జాడ లయ్యె
యివి పొత్తి సొలసిన ♦ మృగనాభి మృగి నెత్తు
రులు గప్పళించిన ♦ నెలవు లయ్యె
యివి పిల్లలకు మేత ♦ లిడి పిల్లలెల్ల సాం
కవ మొంద నేరసిన ♦ కట్ట లయ్యె

గీ. యివి కరటి కుంభ దళన వి ♦ జృంభమాణ
శబరి సంహారి సింహ రో ♦ ష చలిత దను
జాత భిల్ల పరాభూత ♦ ధూత గహన
సంచరణ పంచముఖ నివా ♦ సంబు లరసు. 58

58. భల్లకము = ఎలుఁగుబంటి, పొత్తి = పొత్తికడుపు. ప్రాలసిన = వ్యాపించిన. పిల్లులు=సంకుమృగములు.

గీ. అనుచుఁ బలుకుచు నటవీరు ♦ లటవి కిటుల
వలలు ఘటియించి సగర నో ♦ వములు ద్రవ్వి
బోను లమరించి తెరలెత్తి ♦ ప్రోగువారి
చుట్టియును కుల మెకముల ♦ జోపువెట్ట. 59

59. జోపువెట్టన్ = బెదరఁగొట్టఁగా.

క. మార్గములఁ బన్నువగలకు
మార్గంబులు చిక్కువడక ♦ మరలిన నెలవు
ల్మార్గికులు గాచి నిష్ఠుర
మార్గణముల గెడపి రంత ♦ మహిపతి చెంతన్ 60

60. వగలు = ఉపాయములు. మార్గంబులు = మృగ సమూహములు. మార్గికులు = మృగముల వేటవాండ్రు.

క. ఎలుగుల మలుగుల నలుగుల
గులగులలుగఁ జేసి పట్టు ♦ కొని బిట్టలుకం
బలుగుల సలుగుల ములుగులఁ
గలగంగాఁ గట్టి రట్టి ♦ గట్టి కిరాతుల్. 61

61. మలుగులు = తుంట్లు. గులగుల = చూర్ణము. పలుగులు-కాడికిఁగట్టుత్రాళ్ళు. నలుగులు - పందులు. ములుగులు = మూల్గుటలు.

క. కరవాలమ్ముల మదకరి
కరవాలమ్ములను జించి ♦ క్రమ్మరి వని ద్రి

మ్మర వాలమ్ములఁ గల చా
మర వాలమ్ముల నొగిల్చె ♦ మఱి యొకఁడలుకన్ 62

62. మద...వాలమ్ములను = మదకరి - మదపుటేనుఁగుల యొక్క, కర - తుండములను. వాలమ్ములను - తోఁకలను. చామర వాలమ్ములన్ - బాలచమరమృగములను.

క. పులిచెలికె లోని రేఁగుం
బులికాయల కరిగి యొక్క ♦ పులి, చింత పొదం
బులియుండ జాగిలముచేఁ
బులిపులి గావించె నొకఁడు ♦ పులి మేనెల్లన్. 63

63. పులిచెలికె = గడ్డిబీడు. పులిపులిఁగావించెన్ - మర్దించెను.

క. చెమరుం గాకిం గనివై
చె మరుద్వేగంబు జేగఁ ♦ జేఁగొని వెంటం
జెమరు బలిమి గల యొక్కఁడు
చమరులపై దృష్టిఁ ద్రిప్పె ♦ జనపతి గనఁగన్. 64

64. చెమరుఁగాకి, చెమరు = చెమర్చు

సీ. పొద మబ్బు బలుగబ్బు ♦ మయి బెబ్బులిని నుబ్బు
పడిగొబ్బు నను మబ్బు ♦ వొడిచె నొకఁడు
వలఁ దట్టి చనుగట్టి ♦ వగచుట్ట నరిగట్టి
జగజెట్టిఁ బడఁగొట్టి ♦ చనియె నొకఁడు
నెర బింకము దొలంక ♦ నిలుమింక నని కొంక
కకలంక గతి జింక ♦ నంటె నొకఁడు
నడిగొండ చరిదండ ♦ నడ దండమున మొండ
డరుగండకము గండ ♦ డంచె నొకఁడు

గీ. చండ కోదండ కాండ ప్ర ♦ కాండములు స
ఖండ వేదండ కరగండ ♦ మండలముల
గండ భేరుండమును గండ ♦ తుండెములుగ
నండఁ జనుచుండఁ జెండు చెం ♦ డాడె నొకఁడు. 65

65. గబ్బు=దుర్వాసన, మబ్బువాడిచెన్ = చీఁకటి పడు నట్లుగాఁజేసెను.

వ. అని వనిం జుట్టుకొని తెట్టతెరవు మొకంబులఁ గొట్టి తుట్టలుగాఁ బెట్టి గట్టి చెట్టులకుం బిట్టురికిన ఖడ్గమ్ముల ఖడ్గమ్ముల భల్లమ్ములఁ భల్లమ్ములఁ జిల్లరమ్ముల జల్లరమ్ములఁ జామరమ్ములఁ దోమరమ్ములఁ వేదండంబులఁ గోదండంబులఁ గొండగొరియల నుండసురియలఁ గొండచరియల తండ ముద్దండతం బెండుపడం జెండాడుచుండఁ జండకిటి యొకటి చిక్కువడక యొక్కనడకతో వెలువడి వడిగల గడలబంట్ల మొత్తమ్ముల కుంతమ్ముల దంతమ్ములఁ దుత్తుమురుగా నప్పళించి యప్పౌఁజుల మెప్పించి యప్పటప్పటికిం గనుజిప్పలఁ దెప్పలుగా గుప్పళించు విప్పుగల నిప్పుకల కుప్పలనుం దోడు నప్పళించినం జిప్పిలు దంష్ట్రాలగ దనర్గళ లాలాజాలంబు రాహువు ముక్కాలు గ్రాసంబుగా మెక్కినం జిక్కిన రిక్కదొర ప్రక్కం దొరఁగు సుధాధారలం గేరడంబాడ ననదృశ నిస్వన దళని పాత విశకలితతర నిస్తుల స్థూలప్రస్తర ద్వయాంతర దుస్తర సంకుచితమార్గ నిర్గమ క్రమణోభయపక్ష సంఘటన పార్శ్వవనీప నీప తత్తదుపలయుగళ తట తమాల

సాల నిద్రిత భద్ర దంతావళాభ్రంకష ఘీంకారం
బెచ్చఁ బెచ్చుఱం గడలం గడఁగికొన్న కరులు
చెవుడుపడ ననిశ నిశాత విలోలతా విశృంఖల రింఖా
టంక సముట్టంకిత గ్రావ గ్రామ జాగ్ర దుగ్రానల
సద్యస్సముద్యదుద్దామ దావ పావ కావ సరధావన
బహుధావనాధ్వావరోధ కుటిల విటపి వాటికా
పాటన పాటవంబునకు వేసటలు లేక బాసట కాస
టలు సముత్కట నిటల తటంబుల నిటక్కనిలచి
యంపకట్టెల నటన ఘటియింప ఉవస గ్రాసి ఘటనా
ఫలిత కీచక కోటికోటి త్రుటన పటిష్ఠ నిష్ఠుర త్రోటీ
పుటీ చటుల ఘట ఘటార్భటుల భటులం గలగుండు
పరచి యల దండు తలఁగుండు గుండు గండంబై గండు
మెరసినం గని దుర్ఘట ఘర్ఘర ఘుర్ఘుర ధ్వనులం గరా
ళించి గహ్వరిం గాలుద్రవ్వుచు లాంగూల చలనంబు
తోఁ జెవులు నిక్కించి మోరయెత్తి యావులించి వెడ
లు విడుద నాలుకలు నకనకలు బడఁ బురోభాగంబు
దన్ని చక్కసాగి లాగిన వాగురిక సంఘంబు సరిపనులు
సడల్పకునికి సవ్యాప సవ్యంబులుగాఁ బెనంగి చుట్టునుం
దిరిగి తచ్చరణంబులు మూర్కొని వాపోవుచు మా
తంగ సంఘంబులం గను సింగంపు కొదమల తెరంగున
మహోక్షంబుల వీక్షించు తరక్షు శాబకంబుల దక్షి
తం దుర్భిక్ష బుభుక్షా వీడిసాఁగిన జాగిలంబుల పదనెఱింగి
వేటకాండ్రు మెడపట్టెలూడ్చి కోదండంబుపై విడిచిన.

66. చెండాడుచుండ (ఇంతవఱకు వేఁటకాండ్రు కర్తలు.) గండుమెఱసినన్ (ఇంతవఱకుఁ బందికర్త.) వీడిసాగిన (ఇంతవఱకు జాగిలములు కర్తలు. చండకిటి = కోపముగల పంది. గెలువడికడి = గెలుపుగల వేగము. గడలబంట్లు = ఈటెబంట్లు. దంష్ట్రిలగత్ = కోరయందుఁ దగులుకొన్న. లాలా = చొంగ. ముక్కాలుఁగ్రాసంబుగా = ముప్పాతికమట్టు లోపలికిఁబోవునట్లుగా. చిక్కిన = మిగిలిన. పనీపతత్ = మిక్కిలిపడుచున్న, పెచ్చవు = అతిశయించిన. రింఖా = నడకయనెడు. టంక = ఉలిచేత. సముట్టంకిత = కొట్టఁబడిన. గ్రావగ్రావ = ఱాళ్ళసమూహమందు, కీచకకోటి = అనేకములైన వెదుళ్ళ యొక్క. కోటి = అంచులయొక్క. త్రోటి = ముట్టె, తలఁగుండున్ ఒత్తిగిలఁగా. గహ్వరిన్ = భూమియందు.; నకనకలుబడన్ = జవజవలాడఁగా. సరిపసులు = గొలుసులు. తరక్షుశాబకంబులు = సివంగి పిల్లలు. పదను = అనుకూలసమయము. (అసదృశ... ఘీంకారంబెచ్చ, పెద్దచప్పుడుగల పిడుగులుబడిఱాళ్ళు బ్రద్దలుకాఁగా ఆసందులమార్గమం దురుకుగా వచ్చుచు చక్కలు దగిలి యాఱాళ్ళు పడిపోయి యక్కడి తాపింఛవృక్షముల క్రింద నిద్రించుచున్న యేనుగులు గీపెట్టుచున్నవని తాత్పర్యము.) (అనిశ...ఘటియింపఁ=ఱాళ్ళపై) బరుగుబెట్టుచుండగా డెక్కలదెబ్బలచేత అగ్గిబుట్టి యడవి కాలుచుండఁగాఁ బారిపోవు త్రోవకడ్డయిన చెట్లు పడఁగొట్టునప్పు డొడలొత్తఁకుండఁ జేయు వెంట్రుకలునిక్కి బాణములవలెనున్నవని తాత్పర్యము.)

సీ. కొన్నిజాగిలములు ♦ కోలాగ్రమున నిల్వ
నొక కొన్ని వెనుకకా ♦ లికిని నొడియు
నొడియుచోఁ గ్రోడంబు ♦ పెడమరఁ దిరిగిన
నవిజారి యెదిరికి ♦ నట్లు కదియుఁ
గవియుచో మరలి యే ♦ కలమంది సెలసిన
బెట్టుచే నవి కిటి ♦ వెంటఁబెట్టు
బెట్టుచోఁ బిరిదిని ♦ బెడతలఁగొని లాఁగి

గెడపినఁ గడమవి ♦ కడలఁ గదియుఁ

గీ. గదిసి కురువీరు లభిమన్యుఁ ♦ గక్కసింప
నిక్కు జిగినొక్క మొగిపెక్కు ♦ కుక్కలెక్క
పిక్క ప్రక్కయు డొక్కపే ♦ రుక్కుచెక్కు
మక్కుచిక్కించుకొన సుఱిక్క ♦ నక్కిటియును. 67

67. కోలాగ్రమునన్ = పందియెదుట. యేకలము = పంది. సెలసినన్ = విజృంభింపఁగా. గెడపినన్ = కొట్టఁగా. కక్కసింపన్ = బాధింపఁగా. మక్కుచిక్కించుకొనన్ = అవిసిపోవునట్లు చేయఁగా.

సీ. గుహఁజొచ్చి నిదురించు ♦ కోల్పులి మేల్కొల్పి
బడిఁబిల్పుఁ దిట్టుఁబైఁ ♦ బడక యున్నఁ
దగ వేఁచి వేఁచి చన్ ♦ దాప్రవు కూనం గొని
వాఁడురాఁగవిడిచి ♦ వచ్చి కాంచి
శిరమెత్తి వెనుక వం ♦ చిన మేనితోఁ దోఁక
చరచి చంగున మీఁది ♦ కురక దానిఁ
దల గుడ్డ నోడు పెంత ♦ దప్పించి చేయిచ్చి
కుడికేల జముదాళి ♦ కొలఁదిఁ బొడిచి

గీ. ఉంచి తిత్తొల్చి కటిఁదాల్చి ♦ చిక్కు జింక
కొదమఁ జేఁబట్టి బెబ్బులి ♦ కోర మరుగు
గొడ్డలి ధరించి పులిపిల్ల ♦ నిడ్డవాని
క్షశ్వరుఁడు వేఁటకని భూతి ♦ యిచ్చె నృపతి. 68

68. వేఁచివేఁచి కనిపెట్టికనిపెట్టి. వాఁడు = ఆవేఁటకాఁడు. జముదాళి = అయుధవిశేషము. భూతియిచ్చెన్ బహుమతిఁజేసెను

సీ. అలజగత్ప్రాణ సా ♦ రంగ భంగ ప్రౌఢి
పావనమూరికిఁ ♦ బలుచ ననుచుఁ

బశుపతి హాస్తైణ ♦ శిశుక ప్రమథనంబు
సర్వజ్ఞనకుఁ గాని ♦ చందమనుచు
ద్విజరాజ శంబర ♦ విదళ నోల్లాసంబు
రాజచిహ్నమునక ♦ క్రమ మటంచు
నట యజ్ఞ మృగశీర్ష ♦ ♦ హారణ విహారణంబు
ఘనమార్గమునకు లా ♦ ఘవ మటంచు

గీ. దయ దలఁచెఁగాళ కాకున్నఁ ♦ దరుల దరులఁ
గరుల వ్యాఘ్రాదుల వధించు ♦ ఘనున కెంత
యని వనీభూమి భూభుజు ♦ లభినుతింప
నఖిల మృగములఁ జెండాడె ♦ నధిప మాళి. 69

69. పావనమూర్తికిన్ = వాయువుకనియు, పవిత్రునకనియు నర్థము. ఏణశిశుకంబు = లేడిపిల్ల. సర్వజ్ఞనకున్ = శివునికనియు, సమస్తమెఱిఁగినవానికనియు నర్థము. రాజచిహ్నమునకున్ = చంద్రకళంకమునకనియు, రాజలక్షణమునకనియు నర్థము. ఘనమార్గమునకున్ = ఆకాశమునకనియు, గొప్పరీతికనియు నర్థము. తరులదరులన్ = చెట్ల సమీపములయందు

గీ. వేఁటఁ జాలించి లాలించి ♦ యాటవికుల
నాగఘాటీ సమూటీక ♦ నాగ ధన్వి
మాగ ధాధీశుఁ డపు డేగె ♦ మాళవేంద్ర
మానసార మహోద్యమో ♦ ద్యానమునకు. 70

70. నాగఘాటీ = ఏనుఁగులమీఁది వాడిమొక్క. సమూటీకన = వెడలుటకు. అగధన్వి = రుద్రుఁడైన.

ఉ. జాతికిఁజుక్కవాల్ పిదప
జాతికిఁ బువ్వులవాఁడు శంబరా

రాతికి నేస్తకాఁ డినను
రాతికిఁ డంకముఖంబు దూసినీ
భూతికి సాంధ్యనిద్ర నల
భూతికిఁ బంచమ శుద్ధి తుమ్మెదల్
వాతికి మేత గోరు తరు
వాతికిఁ వచ్చె వసంతుఁ డంతటన్. 71

71. జాతికిన్ = సౌగంధ్యవంశమునకు. చుక్కవాలు = ఎదురుచుక్క అయినది. జాతికిన్ = జాజితీగకు. పువ్వులవాడు = పుష్పముల వాడిపోవునట్లుచేయునది. శవముతాతికిన్ = పంచనెడు శిలకు. టంకముఖము = ఉలిచివర. సాంధ్యనిద్ర (సంధ్యాకాలనిద్ర వల్ల ఐశ్వర్యహాని) నల = పద్మములయొక్క.

క. కాంత లతాంతామోదా
క్రాంతానంతంబు పాంథ ♦ కాంతా స్వాంతా
త్యంతాగ్ని తాళ వృంతము
శాంత హిమాశాంత మవ్వ ♦ సంతం బలరున్. 72

72. అనంతంబు = ఆకాశముగలది.

మ. అధిగౌరంబును బల్లవాళికిడి ♦ బా
ణాది క్షమాజోద్ధతిన్
మధురత్వంబు ఘటించి గోపికల స
మ్మానంబు నిండించి తా
మధువు న్నవ్య మనోనివాసమునకు
న్సన్నించి శైలీముఖా
స్య ధృతోద్దీపికఁ జొక్కు మాధవుఁడు రా
ధాఖ్యా బలాసక్తుఁడై. 73

73. ఈపద్యమందు వసంతర్తుపరముగాను కృష్ణపరముగాను, రెండర్థములు. పల్లవాళికిన్ = చిగుళ్ళపఙ్క్తికి; పల్లవ=పావశ్రేణము, ఆళికిన్ = స్నేహితుఁడుగలవానికిఁ (అనగా పావకస్తునికి.) అధిగారంబు=అధికమగు నెఱుపును. అధికమగు వైస్త్ర్యమును. బాణా... ద్ధతిన్= (బాణాది = నీలిగోరంటుచెట్లు మొదలగు, తరూజ = చెట్ల యొక్క, ఉద్ధతిన్ = అతిశయమును. బాణాది = బాణాసురుఁడు మొదలగువారియొక్కయు, తనూజ = వనకామునియొక్కయు, ఉత్ = గొప్పదియగు, హతిన్ = కొట్టుటచేత) గో = భూమియం దైన. పిక = కోవెలలయొక్క. గోపికల = గోపికాస్త్రీలయొక్క. మధువున్ = మకరందమును; పాలను. నవ్యమనోనివాసమునకున్ = (అనగా మనసున కింపగుటకు.) శైలీముఖ = తుమ్మెదలసంబంధమైన; బాణముల సంబంధమైన. ఉద్దీపిక = ప్రకాశము. మాధవుఁడు = వసంతుఁడు; కృష్ణుఁడు, రాధా = వైశాఖపూర్ణిమ; రాధాదేవి.

క. మగధపతిఁ గాంచి వెలిమరుఁ
డగుదెంచె నటంచుఁ జైత్రుఁ ♦ డలరుల మేల్కా
ట్లిగురుల తోరణములుఁ దగ
నగనగరమలంకరించె ♦ నా వనమొనరెన్. 74

శా. పూచెం బొన్నలు, గ్రొన్ననల్ మొనసె, సొం
పు ల్మీఱ సంపంగి పె
ల్లేచెం, బుష్ప సమృద్ధి మల్లియలఁచా
లిందిందిరీ బృందముల్
బోరెచెం, గందము లందుగుల్ చిగురు గుంపు
ల్నింపె, నింపారఁగాఁ
గాచెం బాల రసాల సాలములు సిం
గారంబుగా నామనిన్. 75

సీ. అంగనా గాత్రాది ♦ సంగోపమానంబు
నవవిల్తు సాన దీ ♦ రిన లకోరి
స్తుత సంకుమద గంధ ♦ చూర్ణ సౌరభ దాత
రాచిల్క దొర యెల్లి ♦ ప్రాపు దెలియ
అధ్వన్యచేతో హ ♦ తాశన వ్యజనంబు
బుడుత తెమ్మెరకును ♦ విడిన దంట
రత్యంత తాంత హృ ♦ ద్రసపు నస్థితి కర్త
చిదుమంగఁ దలకెక్కుఁ ♦ జేయు దంట
గీ. గర్వితారాను భూమ్యలం ♦ కారకారి
చూడఁగలవాని చెలికాని ♦ జోడుకోడె
శోభన స్వాంత నామధే ♦ యాభినవము
క్రొవ్వి యమ్యెడఁ గ్రొవ్విరి ♦ నివ్వటిల్లె. 76

76. ఎల్లి = గొడుగు, చూడ...కోడె=మన్మథునికి మిత్రుడైన వసంతునికి సహాయుడైనది. శోభ...నవము = సుమనాః అను పేరు చేత నొప్పునది.

క. అంతట నుప వన కేళీ
సాంతత్యంబునకు మాన ♦ సార ధరిత్రీ
కాంత కుమారి యవంతియ
వంతియపురి నుండి యమిత ♦ వనితా వృతయై. 77
సీ. కర్ణాటి యొకతె చెం ♦ గావి పావడ వేయఁ
గరహాట యొకతె బా ♦ గాలొసంగ
గాంధారి యొక్కతె ♦ కాళంజిచే నంద
ద్రమిడి యొక్కతె వీజ ♦ నము వహింప
సౌరాష్ట్రి యొక్కతె ♦ చమరవాలముఁ బూన

బాహ్లీకి యొకతె ద ♦ ర్పణముఁ జూప
పాంచాలి యొక్కతె ♦ పాదుకల్ ధరియింప
నాతి యొక్కతె గిండి ♦ చేతఁబట్ట
గీ. బర్బరీ ఘూర్జరులు బరా ♦ బరులు సేయఁ
బల్లకీ యెక్కి సల్లకీ ♦ పల్లవోష్ఠి
వల్లకీ వాణి వాణీ ప్ర ♦ ఫుల్లకీర్తి
గారవమ్మునఁ జేరెఁ శృం ♦ గార వనము. 78

78. సల్లకీ పల్లవ = అందుగుచిగురువంటి.

శా. పూవుం దోఁట యొయారి జేరి జలితం
పుం జందు రాతిన్నెలం
బూవుం దేనియ సోన వాన చౌతుకుల్
పోవైచు గొజ్జంగి పూ
పై వాటు ల్గలదాసనంబు గరిమం
బన్నీటి మున్నీటి బల్
తోవం గట్టిన పచ్చమెట్టికలపైఁ
దోడ్తోడఁ గ్రీడింపఁగాన్. 79

79. చౌతుకుల్ = చెమ్మలు. మెట్టికలు = మెట్లు.

క. గళిత మకరంద లహరీ
కుల కుహరీ లహరి మహిజ ♦ కుసుమ సుగంధా
కుల గమ మహిమ హిమంబులు
మలయఁ దోడఁగెఁ గోమల యఱుత ♦ మలయా
నిలముల్. 80

80. లహ...రీలన్ =(లహరీ=తరంగములయొక్క. కుల = సమూహము గల. కుహరీ=గుహలయొక్క ఇలన్=భూమియందు.)హరి = పచ్చనైన.

చ. కలువల తావిఁ దావి బలు
కపు వనంబుల వంటి జూటి తే
నెల జడిఁ దోఁగి గొజ్జఁగుల
నీటి కొలంకుల నీఁది పోకమా
కుల విరిగుత్తు లత్తి చలి
గుప్పెడి పుప్పొడి నప్పళించి య
య్యళి కచ సేదఁ దేర్చె నపు
డందపు దండపుఁ గొండ పయ్యెరల్. 81

సీ. శిరము కప్పు దుమ్ము ♦ మరువంపు పాదుల
కెరువాటు వైచిన ♦ యింపు సొంపు
గమ్మ తేనియ నీళ్ళు ♦ గట్టి పుప్పొడి మట్టి
గోడకాల్దీర్చిన పొందతనము
గందంపు గూచముల్ ♦ పొందించి కురువేళ్ళ
నలవగాఁ గట్టిన ♦ యట్టి మహిమ
పన్ని చెట్టుల చుట్టు ♦ బలు వట్టి వేళ్ళచేఁ
గంచెఁ గావించిన ♦ గారవంబు

గీ. తావి తమ్మి కెళాకూళి ♦ దండ నొప్పు
గొప్ప పన్నీటి కాల్వకు ♦ నుప్పరిగకు
నతుల జలసూత్రి మిడినట్టి - యద్భుతంబుఁ
గాంచి రాజన్య మూర్ధన్య ♦ కన్యఁ బొగడె. 82

82. ఎరువాటు = చెట్లకుఁజేయుదోహదము. గోడకాల్ =అడ్డుగట్టు.
కూచముల్ = స్తంభములు. అలవ = దడి. కంచె = కంపకోట.

సీ. తాల్చునా మట్టి మా ♦ ధవుని ముద్దుమటుంది
యీ పొన్నమీఁదఁ గ ♦ న్నిడితె నేని

శయనించునా సుధా ♦ జలధిఁ బన్నగశాయి
యీ మంచు దోనఁ గటా ♦ క్షించెనేని
ముడుచునా లేరాచ ♦ మొలక మిక్కిలి కంటి
యీ చల్ల విరజాజిఁ ♦ జూచెనేని
గొనిపోవునా వేల్పు ♦ కూఁటి కుండ సుపర్ణుఁ
డీ తేనె మావి యొం ♦ టెఱిఁగెనేని
గీ. నుండుదురె చైత్రరథ నంద ♦ నోపవనుల
బాహుళ రంభాశ్రయం బీయు ♦ పవన మింత
యిందిరనలకూబరులుఁ గాంచి ♦ రేని యంచు
నచ్చకోరాక్షి నెచ్చెలుల్ ♦ మెచ్చి రపుడు. 83

83. చంద్రునియందు మత్తి యున్నదని ప్రసిద్ధి. లేరాచమొలక = బాలచంద్రఖండము. వేల్పుకూఁటికుండ = అమృతకలశము. ఒంటె=కులఁవు. రంభా = రంభయను నప్సరస యనియు, అరఁటిచెట్టు అనియును.

ఉ. అమ్మ పరాకు పోక వన
మల్లదె చల్లని మల్లికాగ్ర కుం
జమ్మదె కప్పురం పనఁటి
సారువ లివ్వె రసాల సాలపుం
గమ్మని పువ్వుఁ దేనియల
కాలువ పొన్నదె యద్దె కంటివే
నిమ్మల చాయ గొజ్జఁగుల
నీటఁ దొలంగు దోనం దలోదరీ. 84

84. పొన్నదె = తిన్నఁగా గాన్పించుచున్నది యదిగో. దోన - చిన్నకాలువ.

సీ. ఈ పారిజాతంబు ♦ లేపారినవి కొంత
యీపారి చూతమే ♦ యిందు వదన
యా మల్లియల దాటి ♦ శ్రీమల్లి కుచవాటి
యామల్లుకొనియుండు ♦ నరుఁగ దగదె
యా నిమ్మచాల్ త్రోవఁ ♦ బోనిమ్ము వలదంచు
నానిమ్మగువ వెట్టు ♦ టదియు వినవె
యీ నీరు చన నీరు ♦ రానీరు బడలినా
రీనీరు కైదండ ♦ యింతగలదె
గీ. ముమ్మ యిది కమ్మ విరితేనె ♦ యసలు సుమ్మ
కొమ్మ యిది ముమ్మరంబైన ♦ కుసుమ రజము
తావులని దెల్పెఁ దేట మా ♦ టల వయాళి
నంగజ హయాళి గయ్యాళి ♦ యగు ప్రియాళి. 85

85. ఈపారి = ఈపర్యాయము. అమల్లుకొని = ఆవరించి. వలదంచు = అడ్డుకోవద్దని. ఆన=ఒట్టు. ఈరు బడలినారు = మీరా యాసపడినారు. కైదండయీనీరు=హస్తావలంబమిచ్చు నీయరు. అసలు= బురద. వయాళిన్ = వనవిహారమందు. అంగజహయాళి = చిలుకల పఙ్క్తికి. గయ్యాళి = ధిక్కరించిపలికేది. ప్రియాళి - ఇష్టసఖి.

ఉ. మిన్నరచేఁత బట్టు కడి
మిం జెలి యొక్కతె కొప్పు చక్కఁ జె
క్క న్నటియించు కైతవముఁ
గైకొని వేనలి మోపుజేకొనం
గన్నియ మోర్తు కై యొసఁగు
కైపునఁ జన్గవ మోవ నొక్క క్రీ
డ న్నలినాక్షియుం బిడికి
ట న్నిలువన్ రహిమధ్యమానఁగన్. 8

86. కైపునన్ = శోభచేత, (అనగా మిసమిసచేతనని తాత్పర్యము.) ఇందాచిన్నదాని యవయవములను జెలికత్తె లవలంభించిరని

సీ. చిఱునవ్వు చిలుకుచోఁ ♦ జెలి యొకర్తు లేఁగొమ్మ
రాలు గ్రొవ్విరులంచుఁ ♦ గేలుసాచుఁ
గొసరు పల్కించుచో ♦ బినమహోక్షి యొకర్తు
వనకీరమంచు న ♦ ల్వంక వెదకెఁ
గిల్గంటు వీడుచోఁ ♦ గిసలయోష్ఠి యొకర్తు
తనుగంధ గమ్యాళు ♦ లనుచు జోపెఁ
బయ్యెద యొక్కింత ♦ బైలైనచో నింతి
యొకతె దాడిమ శంక ♦ నొడియఁజూడ
గీ. నొకతె బాగాలొసంగవే ♦ యొకతె సురటి
వీవ మఱి యొకర్తు సముభూమిఁ ♦ బావ లిడఁగ
నెండపొడలకు వ్యజనంబు ♦ నెత్త నొకతె
తేలె నారామ యారాము ♦ కేళి పాళి. 87

87. కొసరు = కోరిక. బాగాలు = పోకచెక్కగుండ మొదలగునది యుంచి చుట్టిన తమలపాకులు. (బిడాలు.) పావలు = పాదుకలు. ఆరామ కేళిపాళిన్ = వనవిహారపఙ్క్తిని (బహువిహారము లనుట.)

సీ. చెంగావి పావడ ♦ చేత నితం బాంబ
రం బెల్ల సుమ ధావ ♦ నంబు గాఁగఁ
గులుకు గుబ్బల నంటి ♦ కొన్న రవికె పచ్చి
గంధంపు నెఱిపూత ♦ యందమొంద
సీమంత సిందూర ♦ సిక్త వ్రజ లలంతి
చొక్కంపుఁ గెంపు చే ♦ ర్చుక్క గాఁగఁ

గరఁగి చెక్కుల పట్టు ♦ గనుపట్టు కస్తూరి
నింతి కంతుని మద ♦ దంతిఁ జెనక
గీ. గమ్మ నీరుదకంబుమై ♦ గందవొడియుఁ
దరుల విరులకు నొక వింత ♦ తావిఁ గట్ట
దొట్టుకొన్నట్టి చెమటలు ♦ దుడిచె నొకతె
చికిలి కాటుక నునురేక ♦ చెదరకుండ. 88

88. పావడ = గాగరా. సుమధామము = కుసుంబారంగు. సీమంత = పాపిడీయందైన. లలంతి = పాపిడిచేరు. చెక్కులపట్టు = గండప్రదేశము. కమ్మనీరు = పన్నీరనెడి, ఉదకము = జలకము. గంధవొడి = బుక్కా. దొట్టుకొన్నట్టి=క్రమ్మిన. చికిల = నున్నని.

చ. చెమటలు దొప్పఁదోఁగు జిగి
చెక్కులు పువ్వులు రాల మూపులం
దుమికెడి కొప్పులు న్నొసఁటఁ
దుంపెసలారెడు చేరుచుక్కలుం
గమికెడు గుబ్బ చన్ను గవ
గాసికిఁబొసిన జారు పయ్యెదల్
గమకపు వాలుగన్ను లెసఁ
గం బొసఁగించిరి కేళి బాలికల్. 89

89. దొప్పఁదోఁగు = నిండుగా గ్రమ్మిన. మూపులన్ = బుజములపైని. దుమికెడు = నటించునట్టి, తుంపెసలారెడు = ఊగుచున్న. కమికెడు = కందునట్టి, గమకపు = సొగసైన.

చ. చనుఁగవ మొగ్గ లన్నిజ భు
జా కుజ శాఖల నవ్వఁ బువ్వులం
దను లతలం గచ భ్రమర
దంపతులం బదపల్లవంబులం

గన దధరోష్ఠ బింబములఁ
గమ్ర వచో మధుపాళిఁ బోల్చి ర
వ్వనమునఁ దాము కాము వన
వాటికలో యన నవ్వధూటికల్. 90

90. కుజ=చెట్లయొక్క. కచ=కేశములనెడి. కసత్=ప్రకాశించుచున్న. కమ్ర=మనోహరములైన. మధుపాళి = మధు = మకరందము యొక్క. పాళి = ప్రవాహము.

శా. పువ్వుం దీవెల తూఁగు టుయ్యెలల సొం
పుల్ నింపఁగాఁ దూఁగు న
ప్పువ్వుంబోఁడుల గబ్బి గుబ్బ వలిపెం
బుల్ జారి వర్తింపఁగా
నవ్వేళన్ సరిదూఁగ రమ్మనుచు భూ
షా రావ భాషార్భటిం
గ్రొవ్వుల్ మీఱఁగ వేల్పు జవ్వనులకుం
✓ గొంగిచ్చి నట్లొప్పెడిన్. 91

91. వలిపెంబుల్=సన్నబట్టలు. భూషా...ర్భటిన్=(భూషా=అలంకారములయొక్క. ఆరావ=ధ్వనులనెడి. భాషా = వాక్యముల యొక్క. ఆర్భటిన్ = ఆటోపముచేత.) కొంగిచ్చినట్లు (శౌర్యముగల వారు శత్రువునపై యుద్ధమునకు రమ్మని కొంగువిసరుట ప్రసిద్ధి.)

ఉ. వాలిక చూపు మించుగమి
వంచి ముఖేందు పరిధ్యుదారహా
రాళికయై విహార లసి
తా లసతాగ్రసితాగ్ర ఘర్మవా
శ్చాలి కపోల పాలికప
సం బొసఁగించె లతాంతడోలికా

కేళిక రాజు బాలికవి
కీర్ణ కచం బాకచేతఁ జెక్కుచున్. 92

92. ముఖేందు...ళికయై=(ముఖేందు=ముఖచంద్రునికి. పరిధి=పరివేషమై. ఉదార = అతిశయమైన. హారాళిక=హారపఙ్క్తిగలది.) (అనఁగా ఊఁగునప్పు డెగిరిన హారములమధ్యమున ముఖము పరివేషమధ్యచంద్రునివలెఁ గాన్పించెనని. విహార...పాళిక విహార లసిత = వనవిహారమువల్లంబ్రకాశించుచున్న. అలసతా=మాంద్యముచేత. గ్రసిత=మ్రింగఁబడిన. అగ్ర = శ్రేష్ఠమైన. ఘర్మవాః = చెమటనీటిచేత. శాలి = ఒప్పుచున్న. కపోలపాళిక=గండస్థలముగలది. వనవిహారమువల్ల చురుకుతగ్గి అందువలన చెమటూర్చుకొనిపోవుచున్నదని.

క. హేలా గతి లీలావతు
లీలాగునఁ జాల లోల ♦ దేలా లతికా
డోలా ఖేలా వేలా
ధీ లాలిత లగుచుఁ గేళిఁ ♦ దేలెడు నెడలన్ 93

93. చాలన్ - విస్తారముగాను. లోలత్ = ఆసక్తములగుచున్న, (ధీశబ్దమునకు విశేషణము.) ఏలాలతికా - ఏలకి తీఁగెలనెడు. డోలా - ఉయ్యేలలయొక్క. ఖేలా వేలా - క్రీడాసమయమం దైన.

క. వేఁటాడిన పిమ్మటఁ బూ
దోఁటకు నిజ మంత్రిసఖుల ♦ తోఁ జను నృపుఁడా
పాటల వాటుల నుయ్యా
లాటలఁ బొట్లిల్లు తటిద ♦ పాంగం జూచెన్. 94

94. పాటలవాటులన్ - పాదిరిచెట్ల వరుసలయందు, తటిదపాంగన్ - మెఱుపువలెఁ జలించు క్రీఁగంటిచూపుగల చిన్నదానిని.

ఉ. చూచి మరీచి వీచి పద
చుంబిత బింబ విడంబితాధరం
బీ చనుగబ్బిగుబ్బ వగ

లిట్టి విలోచన రోచి యింత చె
ల్వేచెలి యందుఁ జూడమని
యిక్షు శరాసన వాసనాగ్ర నా
రాచ పరంపరాభవ ని
రంతర జర్ఝరితాంతరంగుఁడై. 95

చ. అనధరపాన సౌఖ్య దశ
నాగ్ర వినిర్దళితోష్ఠ కంబచుం
బనయుత లోచనం బనఖ
మర్దిత గండతలం బపాణిఘ
ట్టన మిళితాచలత్కుచత
టం బదృఢీభవదంకపాళి ఖే
లన పరితాంత గాత్రి మబ
లామణి దీని గణింప శక్యమే. 96

96. అచలత్ - పర్వతములై యాచరించుచున్న. అంకపాళి - ఆలింగనము. ఈ విశేషణములవల్ల ఆచిన్నది పురుషసంయోగములేని కన్యకయని తోఁచుచున్నది.

చ. అలరుల తీవ యుయ్యేల యొ
య్యారపు టాటల గన్న యిన్నెలం
తల తలమిన్న హార గత
నాయక రత్నము శక్రకార్ముకాం
చల చలచంచలాలతిక
స్మారకరాహృత చాప మౌర్వికా
మిళిత శరం బిట న్నికట
మిశ్రనిధానముగాక కొంచెమే. 97

97. శక్రకార్ముక - ఇంద్రధనుస్సుయొక్క. చంచలాలతిక- మెఱపుదీఁగ. స్మార - మన్మథ సంబంధమైన. ఉయ్యాలలోనున్న చిన్నది హారములోని నాయకమణివలెను, ఇంద్రధనుస్సులోని మెఱుపువలెను, మన్మథ ధనుస్సులోని బాణమువలె నున్నదనియు, దగ్గిరనున్న నిధితో సమానముగా నుండెనని తాత్పర్యము.

క. నెలమట్టు నెమ్మొగము వె
న్నెలమట్టు సడల్చు నగవు ♦ నెత్తమ్ములకుం
దలకట్టులైన యడుగులుఁ
దలచుట్టుఁ గనుంగవయు ని ♦ తంబిని కొప్పౌన్. 98

క. కనుముక్కుతీరు ♦ కులుకుం
జనుముక్కులసౌరు కొఱఁతఁ ♦ జనుచెక్కులు గో
త్రను దొక్క పిఱుఁదు వరుదా
విన మొక్కడు బిరుదు చెల్లు ♦ వెలఁదికి నీడున్. 99

99. చనుముక్కులు - చూచుకములు. కొఱఁతఁజను = లోటులేని. గోత్రిను - భూమిని. (వెలఁదికి.) ఈడున్ - సమానముగ నుండుదానిని. వినము.

క. మొన్నం దలోదరులచే
విన్నందుల కిందుఁ జూడ్కి ♦ విందుగఁ దీనిం
గన్నందులకున్ డెందము
విన్నందన ముడిపెఁ గాను ♦ విన్నందంబై. 100

క. శృంగార సరసి నీల భు
జంగఁపుటూర్పున జనించు ♦ శైవల మధ్యా
భృంగ స్మృతి రీతి జడతో
నం గన సీమంత వీథి ♦ యలరె నయారే. 101

101 ప్రతి - ప్రవాహము. సీమంతవీధి - పాపిడి. (శృంగార రసమున్నలో జడయను పాము బుసకొట్టఁగా నాచుతోసికొనిపోయి లోఁ ద్రోవయేర్పడినట్టుగా పాపిడి ప్రకాశించెనని.

క. తానెంత యొగసిపడినం
గానీ దీని కుచములకుఁ ♦ గందుక మొనయే
నానాఁటఁ జక్రములెగ
బ్రైన న్మెఱి వన్నెవాసి ♦ యగు జోడునకున్. 102

102. చక్రవాకములే పర్వతములైనట్లయితే చక్రధర్మమున్న పర్వతధర్మమును గూడ కలిగియుండుటచేత సమానములగునని.

క. దీని చను గబ్బిగుబ్బలు
లే నఖ వ్రజముల నప్ప ♦ ళింపుచు నధరా
మూన సుధారస భారలై
యూనిన దేవేంద్రపదవి ♦ యది మొంతంచున్. 103

క. ఆకాంతారములో నవు
డాకాంతారత్న మోహ ♦ నాకార కళల్
భూకాంత మాళిఁ గనుటకు
నేకాంత లతావితాన ♦ గృహమున నిలచెన్. 104

క. విరి తీవల యుయ్యాలల
హారువు విడిచి సుమ చయాప ♦ హారణ విహరణా
దరణ చణ ప్రచరణలై
యరుణాంబుజ చరణ లప్పు ♦ డలరుఁ బాదలన్. 105

105. హారువు - విలాసము. అపహారణ - కోయుటయనెడి.. ఆదరణ చణ- ఆదరముతోఁ గూడిన.

శా. ఈవే నుంజరి మంజరిం జిదుమవే
లేమల్లికల్ మల్లికా

కోవే మాధవి మాధవిం గదియఁగో
కో పాటలిం బాటలీ
తేవే మాలిక మాలికా నుసలకే
తేకేతకుల్ కేతకీ
రావే వల్లిక వల్లికా యచట నీ
రల్లూరగా నేటికిన్. 106

106. కోవె - పుచ్చుకోవే. నుసలక - ఆలస్యముచేయక, ఈరల్ - పొదలు. (ఇందు మంజరి మంజరి ఇత్యాది రెండుశబ్దములలో నొకటి చెలికత్తెలపేరు.

సీ. పాటలీ తరులకై ♦ పాట లీనఁగ నేల
పాటలీకము సుమ్ము ♦ పంకజాక్షి
వట్టి వేరున కీవు ♦ వట్టివేరులుచేయు
వట్టివేరుటము లిం ♦ పైనచెలికి
లే మావి తేనియ ♦ లే మావి యనిచాట
లేమా విచారంబు ♦ లేదె లేమ
పొన్నమా ని పు డింత ♦ పొన్నమానిని కిమ్ము
పొన్నమా వినుబోటి ♦ కన్నెలంత
గీ. పొగడ కై లాఁతిఁ దగునఁటే ♦ పొగడ మగుడ
ననటి మాత్రంబునకు నట ♦ ననటి యనకు
దాడిమలకేల బాలపై ♦ దాడి మగువ
దిరిసెనము కంటె యిదివిరుల్ ♦ విరిసెననుచు. 107

107. పాటలీనఁగ నేల=పాటలబాడనేందుకు, పాటు=ఆయాసము. అలీకము = ఇష్టముకానిది, (ఇంపైనచెలికి, రుటములు = రూఢములు. అట్టివి.) (తేనియతే, మావి, అనిచాటలేదా.) పొన్నమానినికిన్ -

ఆకసంబడు స్త్రీకి. అమా-తల్లీ. అన్నెలంత-నిను బోఁటికి. పొన్ను-బంగారము. (అసఁగా బంగారమువలె గౌరవించఁదగినది.) లాతిన్-అన్యుని. పొగడఁదగునట్టే. నటన నటి. నటన-నాట్యము జేయునట్టి. నటి-ఆటకత్తె దాడిమలకు-దానిమ్మలకు, దాడి-జగడమునకుఁ బోవుట.

లయవిభాతి. మిసమిసని చన్నుఁగవ ♦ పసకు వెస మార్మసలు
నసమ కళిక ల్చిదుమ ♦ నెసఁగు తరిశాఖా
విసరములు గ్రమ్మఁగర ♦ బిస నటనఁ ద్రోఁచి దర
హాసనములతో మలయ ♦ జ ప లహరికాస
త్కుసుమ సమితి న్మసరు ♦ భసలములసోఁగ జెడీ
విసరి పొసఁగించి రోఁగిఁ ♦ బ్రసవహరణంబుల్
గిసలయ విభాతి పద ♦ లసనముల శోణరద
వసనములనింపెసఁగు ♦ నసదృశ కృశాంగుల్.

ము. జలజాక్షీ సురపొన్నయు న్వకుళము
న్సంపంగియుం గ్రోవివా
విలి గోఁగుం దిలకంబుఁ జంపకము మా
విం బ్రేంకణంబుం న్విరుల్
దలచూపెన్ హాసియింపఁ దన్న మొగమె
త్తం గౌఁగిటం జేర్ప నూ
ర్పులిడం బల్కనదల్పఁ గల్లుమియఁ గే
ల్బ్రొందించనం బాడినన్. 109

109 సురపొన్న, వకుళ, సంపఁగి మొదలగునవి, హాసియించుట, తన్నుట మొదలగు దోహదవిశేషము లిందు వర్ణితములు.

సీ. వచనోన్నతికిఁ బ్రస ♦ వము గోఁగు గనిపించె
గంకేళి నన పద ♦ గతి కొసంగె

శ్రీమదిరం జొక్కి ♦ చిల్కఁ బొగడపువ్వు
కమ్మపూల్ వాడఁ బేర్మిం ♦ గణము సల్లె
వాదన స్ఫూర్తిని ♦ వచ్చె సంపఁగి విరుల్
హస్తమానఁగ నిచ్చె ♦ నలరు మావి
పుష్పము ల్దర్శనం ♦ బున కీనెఁ దిలకంబు
సవ్వించఁ జూపె సూ ♦ నములఁ బొన్న
గీ. కొఱవి కుసుమంబు లాశ్లేష ♦ గరిమ కిడిసె
వావిలి సుమంబు లిడియె నా ♦ శ్వాసమునకు
నల వసంతంబు మించిన ♦ ఫలము లిడఁగ
గడఁగు ట్రబ్బె వితరణ ♦ ఘన తరులకు. 110

110 అలవసంతంబుమించినన్-వసంత ఋతువుఅతిశయించఁగా వచన...గనిపించె. మాటాడుటచేత గోగుచెట్టుపూసెను. ఇది గోగునకు దోహదము. ఈప్రకారమంతటనూహించవలెను. కంకేళి-అశోకము. పదగతికిన్ - పాదపుతాకునకు. శ్రీమదిరన్-శోభగల మద్యముచేత. పాడన్ - గానముచేయఁగా. వాదన - హస్తవాద్యముయొక్క. దర్శనంబునన్ - చూపుచేత. కొరవి - గోరంటచెట్టు, ఆశ్లేష - ఆలింగనముయొక్క. అశ్వాసము - నిట్టూర్పు, వితరణఘన తరులన్ - (వితరణ ఘన - దాతృత్వముచేత గొప్పవియగు. తరులకున్ - చెట్లకు.) ఈ పద్యమందు విద్యావంతుల విద్యలవల్లఁ బ్రభువులు బహుమతులిచ్చిరని యర్థాంతరము. ఎట్లనిన, వచనోన్నతికిన్ - వాక్యగౌరవమునకు. పదగతికిన్ - శబ్దరీతికి. శ్రీమదిరన్ - శ్రీమత్ - శోభగల. ఇరన్ - వాక్యముచేత పాడన్ - గానముచేయఁగా. వాదన - మృదంగాది వాద్యములయొక్క. హస్తమానఁగన్ - తాళమువేయఁగా. దర్శనంబు - శాస్త్రము. సవ్వించన్ - విద్యచే నానందింపఁజేయఁగా. ఆశ్లేష - అట్టిశ్లేషయొక్క. ఆశ్వాసము - గ్రంథముయొక్క అంశము. వితరణ ఘనతరులకున్ - దాతృత్వముచేత మిక్కిలిగొప్పవారైనవారికి. ఫలములిడఁగఁ గడఁగుట - కోర్కెలియ్య నుద్యోగించుట.

ఉ. కేవల పుష్పభారమున
కే తలవంచుట తత్ఫలాశి సం
సేవకు దూరమైతి నను
చింతలనో యిఁక నీళ్ళువోసెదం
దావక పల్లవాప్తి రతి
నాలుగు కాయలు గాచినన్ రస
జ్ఞావలి మెచ్చు నూరువగ
లంది చలించుట రంభ మానవే. 111

111, రంభ = ఓఅరటిచెట్టా. పుష్పభారమునకే = పువ్వు బరువునకే. తత్ఫ... సేవకు = దానిపండ్లు దినువారిని బొందుటకు. తావక...రతిన్ = (తావక=నీసంబంధమైన. పల్లవ = చిగురుయొక్క ఆప్తి= పొందుటయందు. రతిన్ = ఆసక్తిచేత.) కాయలు = పండ్లు. రసజ్ఞావళి = నాలుకలగుంపు. ఊరువగలు = తొడలయొక్క విలాసములు. ఈపద్యమందు మఱియొక యర్థము దోచుచున్నది. రంభయను పేరుగల ఓచిన్నదానా, కేవలపుష్పభారమునకే=రజస్వలవైనందుకే. తత్ఫ.. సేవకున్ = రజస్వలవైనందుకు ఫలమనుభవించువారిని బొందుటకు. దూరమైతినను చింతలనో = లేనిదానవైతినను విచారముచేతఁ గాఁబోలు. నీళ్ళువోసెదన్, స్నానము జేయించెదను, తావక...రతిన్ = (తావకపల్లవ = నీ విటకానియొక్క. ఆప్తి = కలుసుకొనుట చేతనైన. రతిన్ = సంభోగముచేత.) నాలుగుకాయలుగాచినన్=నలుగురు బిడ్డలు గల్గినయెడల, రసజ్ఞావళి = రసికులపఙ్క్తి. నూరువగలు=వంద విచారములు. చలించుట = వణఁకుట.

క. కొరవులె కొరవులు కేసర
తరువులె తరువులు సమీర ♦ తరుణాదరముల్
దరముల్ కల జాగరములు
గరములు మనవంటి విరహ ♦ కాంతల కబలా. 112

112. కొరవుల = గోరంటచెట్లే కొరవులు = కొరకంచులు, తరువులు = మావద్దబడులు తీసినసొమ్ము తెమ్మని నిర్బంధించువారు. సమీర తరుణ=చిన్నగాలియందు,ఆదరములు = ఆసక్తులు. దరములు =. భయములు. (అనఁగా భయంకరములు.) గరములు = విషములు.

చ. ఇగురుల జొంపముల్ కొరవు
లెచ్చిన క్రొంబొగ తండము ల్పయి
న్నెగయు మిళింద బృందములు
నిండిన పుష్పొడి తేనె జల్లు దు
మ్ముగ నమియుఁ బోత నీరుఁ బిక
ము తెగ బిట్టుగఁ ద్రోచువారుగా
జిగిఁ దళుకొత్తెఁ జైత్రుఁ డిదు
చిచ్చుసుమీ యలమావి నెచ్చెలీ. 113

113. తెగబిట్టుగన్ = కష్టమతిశయించునట్లుగా. త్రోచువారుగాన్ = అగ్నినెగఁద్రోయువారు అగునట్లుగా.

క. కదలి కనుగొంటివా యీ
కదలిమరందంబు ముదిత ♦ కదలి నయో! జో
కదలిర్వఁ దేఁటి పాటల
కదలిక యిఁకఁ జేరి వినవె ♦ కదలికుచ కుచా. 114

114. కదళి = వెళ్లి. ఈ కదలి = ఈఅరటియొక్క. ముదిత= సంతోషింపఁజేయఁబడిన. కత్, నింద్యములైన. అలిన్ = తుమ్మెదలుగల. అయో=అక్కటా, జోకదలిర్పన్=సొగసొప్పునట్లుగా. కదలిక= చురుకుదనము. వినవెకద = వినుచున్నావుగదా, లికుచకుచా = గజనిమ్మపండ్లవంటి స్తనములుగల చిన్నదానా.

వ. అని మఱియు గట్టువాకట్టు చనుకట్టు గట్టివామిటారులు కలిగొట్టు చెట్టు చుట్టు బిట్టురువడిం దిరుగు రోలంబ కుటుంబ పాళి వనీవనిత తిరుపుగట్టం గనుపట్టు

కానైనీలిమ యగుచు నెంచుచు, మాటిమాటికిఁ గొరవి విరి గుత్తిపై వ్రాలి మెఱయు భసల పఙ్క్తిఁ గొమ్మ పుష్ప మంజరులు గ్రాయు మునలంబని గుసగుసలాడుచుఁ దపసి చిగురాకు నకుం బ్రదక్షిణంబులుసేయు భ్రమరాళికఁ దత్సరోజ బీజాక్షమాలికయని పోలికల సందుకొనుచు, నందంద లతాకుంద బృందంబులకు దూరంబారు నిందిందిరావళి యిందిరానందనుం డిందీవర గంధులపై వైచు వాటుబల్లెంబని చాటుచు, సకల వకుల ముకులంబులపై వ్రాలు బంభర డింభక వీధి యంభోజబాణుండు వియోగినీ కుచకుంభంబులు దాకనేయ సాయకంబులం దగిలిన చెందలి కస్తూరిబొట్టులని ప్రస్తుతింపుచుఁ, బొదలు గదలి మెగసి నడుము నెడతెగని బారుదీరిన మగతేఁటి దాటు నామనిదొర చెలికాని రాకకుఁ గట్టిన కలువతోరణంబని పేరుకొనుచుఁ, దదీయ దళంబున వ్రాలు షట్చరణరాజి రంభ వెన్నంటి రాజిలు కీలుజడయంచు నొడంబడుచు, జుమ్మజుమ్మన నేరేడు తెండమ్మలఁ గ్రమ్ము తుమ్మెదచాలు కాల జాంబవ నికాయంబులని కోయసి డాయుచుఁ, నర విరి బాగునం గనుపట్టు మెట్ట తమ్మిరేకు తుదలం దట్టమ్ముగాఁ జుట్టుకొన్న పుష్పంధయ శ్రేణి యారామ రమాకరంబునకుఁ దోడుగ బల్మినిం బట్టిన నీలంపు గాజనుచు, గజిబిజింపుచు, నమితి కుసుమిత లతా వితాన కుంజ పుంజోపరి తిర్యక్ప్రరీత చంచరీక రేఖ యనేకపంబునకు వెలిపట్టుజూలు బిగియించిన వెంట్రుక త్రాఁడని కొనియాడుచు, మరుంబాడుచుఁ, గురువిందమ్మల యందములను

మోదించుచు, నరవింద బృందంబులను సోలించుచు, మొల్ల లకు నరుగుచు, మల్లెలకుం దిరుగుచు, నిరవాదులం జిదుముచు, గన్నెఱ్ఱఁజేయుచు, గన్నేరులుగోయుచుఁ, గురువకంబుల డాయుచు, మరువకంబుల మాయుచు, సన్నజాజులం దేరుచుఁ, గన్నెమావుల నిలుచుచుఁ, దిన్నెరావులం గొలుచుచు, మదను మావులంబట్టుచు, నదను తావుల మెట్టుచుఁ, బరువులు వెట్టుచుఁ, దరువులు సుట్టుచు, మధుపతతిం, దెచ్చుచు, మధుగతి న్మెచ్చుచుఁ, జిగురులుద్రుంపుచుఁ, బొగరులు దెంపుచుఁ, బువ్వుల రువ్వుచు, గ్రొవ్వుల నవ్వుచు, వికవిక నగుచు, నకనక నగుచుఁ, దలతలమనుచుఁ, గొలకొల మనుచు, మరుల జరింపుచు, విరుల హరింపుచు, విహరించిరి ముక్తానవసరంబులు గనియయ్యవసరంబున. 115

115. గట్టువాకట్టు = పర్వతముల నోరుగట్టునట్టి, చనుకట్టు = స్తనములుగల. గట్టివామిటారులు = రాగలైనస్త్రీలు. ఇది మొదలుగా కొనియాడుచు అను పర్యంతమును తుమ్మెదలయొక్క వర్ణనము. రోలంబ=తుమ్మెదలయొక్క కుటుంబ = జాతులయొక్క. పాళి = పఙ్క్తి. తిరుపుగట్లన్ - తిరుగగా, కాసెనీలిమ - కాసెకోకయొక్క నలుపు, భసలపఙ్క్తిన్ - తుమ్మెదల బారును. పుష్పమంజరులు - ఈ పేరుగల ధాన్యమును, పువ్వులగుత్తుల ననియును. కాంతియుముసలంబు- దంపునట్టి రోకలి, తపసి - అవిసెచెట్టు, తపశ్శాలియనియును. సందుకొనుచున్ = గ్రహించుచు. ఇందిందిరావళి - తుమ్మెదలపఙ్క్తి. ఇందిరానందనుండు - మన్మధుఁడు. వాటుబల్లెంబు - దెబ్బగలుబల్లెము. బంభరడింభక - తుమ్మెద పిల్లలయొక్క. దాటు — సమూహము. ఆమనిదొర = వసంతుఁడు. చెలికానిరాకకున్ = మన్మధుని రావడమునకు. తదీయ = ఆ యరటిచెట్టు సంబంధమైన. పట్టు

రణరాజి = తుమ్మెదలపంక్తి. రంభ=అనటిచెట్టు, ఆపేరుగల స్త్రీయని యును, కాల = నల్లనయిన. జాంబవ = నేరేడుపళ్ళయొక్క. అరవిరి = సగము వికాసముయొక్క. పుష్పంధయ = తుమ్మెదలయొక్క. గజిబిజింపుచున్ = కలతపడుచు, తిర్యక్ప్రరీతి = అడ్డముగా వ్యాపించిన, చంచరీక = తుమ్మెదలయొక్క. రేఖ = వరుస. అనేకపంబునకున్ = ఏనుఁగునకు. సోలించుచు = మూర్ఛనొందంజేయుచు (అనగా కోయుచు మరువకంబులన్ = మరువములచేత. మాయుచున్ = ధూసరవర్ణము గలవారౌచు, తిన్నెరావులన్ = అరుగులు వేసిన రావిచెట్లను, మదనుమావులన్ = చిలుకలను. అదనుతావులు = సమయానుకూలస్థలములు పొగరులు దెంపుచు = ఒకరిగర్వ మొకరు అణచుచు. నకనకనవ్వుచు = అలసినవారౌచు. మనుచున్ = వృద్ధియగుచు, మరులన్ = కామముచేత. ముక్తా = ముత్తెములయొక్క. నవ = నూతనములగు. సరంబులు = హారములు. గునియన్ = కదలుచుండఁగా.

సీ. పూవుఁ గొమ్మలు వంప ♦ బోనేటికే యన్నఁ
జేమించెదే యభి ♦ రామబాహ
చిగురుటాకేటికే ♦ చిదిమెదన్నను గయ్యా
మునకుఁ గాల్ద్రివ్వెదే ♦ మోహనాంగి
పసరు మొగ్గలు గోయఁ ♦ బాడియే యనఁ బంటఁ
బగఁ బూన నేటికే ♦ భవ్యరదన
మల్లికా వల్లికల్ ♦ గిలఁ జెల్లదటన్న
నొళ్ళెల విరిచేదే ♦ యుజ్జ్వలాంగి
గీ. సంపెఁగలు త్రుంపఁ జనదు చా ♦ లింపు మనినఁ
బదరి ముక్కునఁ గోపముం ♦ జెదు సునాస
యనుచు నొండొరు నర్మోక్తు ♦ లాడు కొనుచుఁ
బ్రసవ హరణంబు మాని సం ♦ భ్రమముఁ బూని. 116

116. ఈపద్యమందు ఆరుచరణముల పర్యంతము నర్మోక్తులం ఎట్లంటే = పూవుగొమ్మ నేల వంచినావని యొక చెలికత్తె అడుగగా

అభిరామబాహా అని సంబోధన చేత మనోహరములయిన చేతులుకల దానవు గనుక. (చేమించెదే = దెబ్బలాటకు వచ్చెదవా అనియును) నేనువంచునట్టి పూవుగొమ్మను హస్తసౌందర్యముచే నతిక్రమించెద వని యును తాత్పర్యము. కడవటికు నీరీతినే సంబోధనలకును, జవాబుల కును, సార్థక్యము నూహించవలెను. చిగురుటాకునకును కాలికిని సామ్యము. అదిమోహనాంగి పసరుమొగ్గలకును, దంతములకును సామ్యము. అది భవ్యరదన = మంచిదంతములు గలది. మల్లితీగలకును, ఒళ్ళు = దేహమునకును సామ్యము. ఉజ్వలాంగి = ప్రకాశించుచున్న దేహముగలది. సంపెంగలకును ముక్కునకు సామ్యము. అది సువాస = మంచి ముక్కుగలది.

క. నాళీక మధూళీ సుమ
పాళీ కమనీయ కిసల ♦ ఫల పటల నట
న్నాళీక మరాళీ భ్రమ
రాళీక మహా సరోవి ♦ హారాదరతై. 117

117. భ్రమర = తుమ్మెదలయొక్క. ఆళీక = పఙ్క్తిగల.

సీ. ఆ సారసేక్షణల్ ♦ కాసార తటిఁ జేరి
మై సారమణు లంత ♦ మరక తిరిగి
సవరగా సవరించు ♦ సవరముల్ వదలించి
కలికి బాగాలయఁ గ్రీ ♦ లంట్లు వైచి
తల తల తలమంచుఁ ♦ దల మించు వలి మంచు
వాలించు వలిప పా ♦ వడలు గట్టి
యలగుండు బులుగుండు ♦ బలు పొండు రాజ్బంబు
పజ్జ వ్రాల్ సతిమేలు ♦ బంతి యనుచుఁ
గీ. గోలను నడుచక్కి కొప్పుల ♦ కుప్పలుప్ప
రముగఁ గుప్పించి రుచివీధి ♦ రాయ గుభగు

భద్భ్వచులలేచు సరసి కాం ♦ భఃకణావఃలు
స్వకచ వికచప్రసవ శంక ♦ సంఘటించ. 118

118. కాసారతటిన్ = సరస్తీరమును. సై = శరీరమందలి సారమణులు = మంచిరత్నములను, వాశించు = అతిక్రమించునట్టి. గుండుబుఁగు = చక్రవాకము. ఒప్పూలతుప్పలఁ = సౌందర్యవతులనుట. ఉరుకుటచేత చెదరిననీరు వీరికొప్పులలోనిపువ్వులు తూలుచున్నట్లున్నవి.

స్రగ్ధర.

అంతం గాంతల్ లతాంతా ♦ హరణ విహరణా
న్యోన్య సంచార జాత
శ్రాంతుల్ జారంగఁ దన్ని ♦ రజ రజములపై
వ్రాలుచుం దేలుచుం జ
న్నంతుల్ కాంతుల్ రథాంగీ ♦ పటలి కెరవిడం
బాడువై యాడులాడన్
స్వాంతానంతాను రక్తిన్ ♦ సలిపిరి సరవిన్
సార కాసార సీమన్. 119

119. లతాంత = పుష్పములయొక్క. రథాంగీపటలికిన్ = స్త్రీచక్రవాకసమూహమునకు. ఎరవిడన్ = ఎరువు గానియ్యగా.

ఉ. గట్టుల గట్టు గట్టి చను
కట్టు జిగిం గనుపట్టు గట్టివా
గట్టున కేగి యొత్తు తలఁ
గట్టుక రింగున వ్రాలి లోతు గ
న్పట్టు మునింగి తేలి తన
పాణి నస ల్గొని చూపె దీనిలోఁ

బుట్టిన తమ్మి యింటికయి
పోలు నటే యని చూపు కైవడిన్. 120

120. ఈపద్యము ప్రథమచరణమునకు అర్థము 116 లో మొదటియర్థమువల్లఁ దెలియును. అసల్ = బురదను. దీనిలోన్ = ఈ బురదలో. ఇంటికయిపోలునటే = నాకిల్లు గావడమున కనుకూలించునా. (అనఁగా నేను పద్మగృహముగల లక్ష్మివలె నుంటినాఅని తాత్పర్యము)

క. జగరాఁగ యొకతె దిట్టుచు
మగువా ! నాసరికి నీవు ♦ మా, యన నదియున్
మొగ మెగఁ జేయుట కెలయుట
తగినదిగద యీత నీళ్ళఁ ♦ దగు సతి కనియెన్. 121

121. జగరాఁగ = ప్రసిద్ధమైన గడుసుతనముగలది. కెలయుట = విజృంభించుట. ఈతనీళ్లన = ఈదునట్టిజలములయందనియు, ఈతచెట్లయొక్క నీళ్ళచేత (అనఁగా మద్యముచేత) ననియును, మొగ మెత్తుటయు, విజృంభించుటయు రెండిఁటియందునుగలవనుట.

రగడ.

అపుడు కొంద అరుణ నంద
నాబ్జబృందములను ద్రుంచి
నిపుణ చాటు ఫణితి నీటు
నిగుడ ప్రేఁటు లాడ నెంచి
జలజ నాళముల విశాల
సరస లీలఁ గొట్టులాడి
కలువ దుమ్ము తరుచు గుమ్ము
గుమ్ము చిమ్ములాటఁ గూడి

మొదలు సన్నజాజి పొన్న
యొఱపుఁ గన్న సరసి నించి
యడరుచుండు బిసముఁ జెందు
నంచ పిండు నొడది పొంచి
మొదలఁ బ్రాచి మొదలఁ ద్రోచి
మొగయు వీచికలను దేలి
కడ తరంగములఁ బొసంగఁ
గదలు చెంగలువల వ్రాలి
చలువ బావి తోవల తావి
జంటయూవి కాత్మఁ జెలఁగి
కులుకు గుండుఁ బులుఁగు దంపు
గుబ్బ నిండుటలకుఁ గలఁగి
తేట మీటు గన్నజూటు
తేఁటి దాటు పాట మెచ్చి
గాటమైన హంసయాన
కలన పూన డెంద మిచ్చి
గాలి గొట్టి పొరలి నట్టి
కరడుఁ దట్టి యిట్టిలీల
నాలి పాలి హాలిఁ దేలి
యంబు కేళి సల్పువేళ
గుబ్బ బంటి నీట నొంటి
కూలమంటి దుమికె నొకతె
దబ్బరాడి జనములోడి

తరుణిఁగూడి గదిమె నొకతె
తగిలి పట్టు మనుచుఁ దిట్టు
తన్విఁ జుట్టు పెట్టె నొకతె
మగుడి పెట్టు కాని యొట్టు
మాన్పనట్టు గొట్టె నొకతె
యీత నీటిలోనఁ జాటి
యిసుము పాటి కెత్తె నొకతె
లోతు గానఁబోయి సేన
లోగి నాన మెత్తె నొకతె
యోల యెన్ను కన్న యన్ను
నోరసి వెన్నుఁ దన్నె నొకతె
సోలి చిక్కువడక నిక్క
చుట్లఁ జిక్క వన్నె నొకతె
వెలఁదు లెల్ల నీదు లెల్ల
వెడల నొల్ల దామె నొకతె
పొలది ప్రల్లదములఁ జల్ల
బోరగిల్ల మోదె నొకతె
జాతిఁ బెట్టి యీదు నట్టి
సకియఁ గొట్టి డాగె నొకతె
నాతి దొంచు నెరుల మించు
నాచటంచు లాగె నొకతె
కలిగెఁ దామర యని రామ
కరము ప్రేమ గిల్లె నొకతె

కలికి బేడస యని ప్రోడ
కన్ను జూడ మళ్లె నొకతె
గురు రథాంగ మని లతాంగ
కుచము జంగ చరచె నొకతె
తరుణిఁ బొంచి శిరమునంచి
దరిని ముంచి పరచె నొకతె
కనలి కొమ్ముఁ గొని కరమ్ము
కలికిరొమ్ము దాచె నొకతె
మొనసి గాత్రిమైన నేత్రి
మున సునేత్రి వైచె నొకతె
కొదమ తమ్మికంటిఁ గమ్మ
క్రోవెఁ జిమ్మ నవ్వె నొకతె
ముదిత హత్తి కడకునెత్తి
మొల్లగుత్తి రువ్వె నొకతె 122

122. గమ్మచిమ్ములాట = గమ్మనును నట్టుగా నీళ్ళుఁజల్లు కొనుట. బిసముఁజెండు = తూఁడుఁగొలుసుచున్న. ఎడలన్ = ఆయా స్థలములయందు. పాఁచి = నాచు. కడ = దగ్గర. జంట - సమీపము. గుబ్బ = గుండెలు గొట్టుకొనుట. మీటు = పెంపు, జూటు = నోస ముగల. గాటమైన అతిశయించిన కరడున్ = తరంగమును. తట్టి - తాకి, ఆలిపాలి - చెలికత్తెలపజ్క్తి. హేళిన్ = విహారమును. గది మెన్ - బూకరించెను. తిట్టు - ఒట్టుఁబెట్టునట్టి. తుట్టుఁబెట్టెన్ = నష్టము కలుగఁజేసెను. కాని యొట్టు = అయోగ్యమైన యొట్టు. నట్టు గొట్టెన్ = అడ్డుకొనెను. సాటికిన్ - దృష్టాంతమునకు. నీన - విస్తార ముగా. లోఁగి = అలసి. ఓలయెన్న = ఓలయని పలుకు చున్న. కన్నయన్నన్ = చూచినస్త్రీని. ఒరసి = దగ్గరయై. చుట్లన్ = తిర గడములచేత. ఎల్ల = హద్దు. వెడలనొల్లదాయెన్ = దాటలేకపోయెను

పొలది - అల్లది, ప్రల్లదములఁజల్లన్ = కారుమాటలాడఁగా. జాతి = ప్రతిజ్ఞ. (అని తోఁచుచున్నది.) (శేక ఒట్టు అని.) తెంచు = కొప్పు విడినట్టి, సెరులన్ = వెండ్రుకలను. తామరగలిగెన్ = పద్మము పొరకెను. బేడిస - మత్స్యవిశేషము. రథాంగమని - చక్రవాకమని. లతాంగ = స్త్రీయొక్క. జంగచరచెన్ = దాటిపట్టుకొనెను. నాతిదెంచుఅను చరణము మొదలు గురురథాంగఅను చరణమువఱకు భ్రాంతులు. కొమ్మ = చిమ్మనగొట్టము. తాచెన్ = కొట్టెను గాత్రమైన = శరీరమందైన. నేత్రమునన్ = వస్త్రముచేత. వైచెన్ = కొట్టెను. క్రోవిఁజిమ్మి = చిమ్మనగ్రోవి విసరి. (అనఁగా నీరు చిమ్మనగ్రోవితోఁజల్లి.) హత్తి - పట్టుకొని.

క. ఈలీలఁ దేలి విహృతులు
సాలించి నృపాల తనయ ♦ సహాయావతయై
కేలీ సరస్తటమునకు
వ్రాలి లతాతన్వి యొకతె ♦ వఁడిఁ దశియొత్తె 123

123. సహాయావతయై = స్త్రీసమూహముతోఁగూడినదై.

చ. పనుపడిఁ బూను సారె తెలి
పావడపై నెరి పట్టుకుంచెఁ గ
ట్టిన యపరంజి పువ్వులు ఘ
టించెడు చందురుకావిఁ గట్టి పే
ర్చిన యరజారు కొప్పున ధ
రించి విరుల్ మృగనాభినాభియై
తనరఁగఁ దీర్చి కుంకుమ క
దంబము పూసె విలాస రాశియై. 124

123. పనుపడన్ = అనుకూలముగా. పావడ = గాగరా. కుంచె = కుచ్చెళ్ళు. మృగనాభి = కస్తూరిచేత.-నాభి = బొడ్డుగలది. కదంబము = పరిమళ వస్తువులన్నియు గలిపిన ముద్ద.

సీ. పరువంపు విరవాది ♦ విరులరంగాన రాఁ
దురిమిన నెరజారు ♦ తురుము దనర
గ్రొమ్మించు నిర్మించు ♦ కమ్మపంజుల తళ్కు
లుదిరి చెక్కులతోడఁ ♦ జదురు లాడ
నిగరంపుఁ జనుకట్టు ♦ నగరంపు రవికె మేల్
సరిగ కుట్టుల మెట్టు ♦ సడల నిక్క
బిళ్ళల మొలనూలు ♦ బిగిడాలు పైపెడల్
తొడల నిగ్గు నొకింత ♦ తోడుఁ బిలువ
గీ. విలువ యిడరాని చెంగావి ♦ చెలువు నెఱిక
నాభి విభవంబు పొన్నక్రొ ♦ న్ననలు నించఁ
జంచలాపాంగ చెంగట ♦ నుంచు మించు
టద్ద మించుక వీక్షించు ♦ నవసరమున. 125

125. తురిమిన = ముడిచిన, తురుము = కొప్పు. ఉదిరిచెక్కులు. చదరులు = విలాసములు. (అనగా పరిహాసములు) నిగరంపు = మెరుగైన. నగరంపు రవికె. నాగరికత గల రవిక. సరిగ = జలతారు యొక్క. కుట్టులమెట్టు = కుట్టుమడతలు. సడలన్ = విడిపోవునట్లుగా. డాలు = కాంతియొక్క. పైపెడల్ = పైపార్శ్వములు. నెఱికన్ = కుచ్చెళ్ళయందు.

సీ. బవిరి సొంపుల చెంప ♦ పని కప్పునిడి యొంట్లు
కడినీలములకప్పు ♦ గప్పుగప్పు
నొరయు కుళ్ళాయి పోఁక ♦ విరుల చెక్కుల చక
చ్చకలతో వన్నె వా ♦ సికిఁ బెనంగ
నరచట్టమయి కుంకు ♦ మాంబువు నడికట్టు
చెంగావిపై జిగి ♦ జికిలిచేయ

నడుగు కెంజిగురు సో ♦ యగ మింద్రగోపంబు
పాపోసులకుఁ జాయ ♦ పసలు జూపఁ
గీ. జంద్రికాహాస లఖిలపు ♦ ష్పములుఁ జిదుమ
విన్న నైయున్న తోఁటకు ♦ వింత నన లో
సంగ సాక్షాత్కరించు వ ♦ సంతుఁడనఁగ
ధరణికాంతుఁడు పొడచూపెఁ ♦ దరుణి యెదుట 126

126. బవిరసొంపుల = గుండ్రనిసొగసుగల. చెంప పనికిన్ = గండస్థలముల దిద్దుటకు. అప్పున్ = బదులును. ఒంట్లు = పోగుల యొక్క. కప్పు = నలుపు. కప్పుగుప్ప = కప్పునవ్యాపించగా. పొన్ విరులు = బంగారుపువ్వులు. అరచట్టమై = వస్త్రవిశేషమై. కుంకు ...గావి = కుంకుమ నీ రానిన నడుము కట్టుబట్టయొక్క యెఱుపు, మైజిగిన్ — శరీరచ్ఛాయను. ఇంద్రగోపంబు. పాపోసులకున్ = అర్ధ్రి పురుగు రంగుగల పైజాళ్లకు, చంద్రికాహాసలు = స్త్రీలు.

గీ. అప్పు డారాజవాహన ♦ క్ష్మాధిపునిఁ బ్ర
పంచ నాళీక గుణ గణై ♦ కాంచ నాఢ్యుఁ
గాంచ నాళీకతనుమనో ♦ వంచనార్థ
పంచనాళీకుఁ గాంచె నా ♦ కాంచనాంగి 127

127 ప్రపంచము = జగత్తునందలి. (అళీక = అప్రియము.) నాళీక = ఇష్టములైన. గుణగణ = గుణసమూహములచేత. ఏకాంచన = ముఖ్యమైన పూజతోడ. ఆఢ్యున్ = కూడుకొనిన కాంచనా... నాళీకున్) = కాంచన = బంగారము. ఆళీక = స్నేహితురాలుగా గల. తను=శరీరముగల స్త్రీలయొక్క, మనోవంచనార్థ=మనస్సుయొక్క మోసము చేయుటకొఱకైన. పంచనాళీక = మన్మథుఁడైన. రాజవాహనునికి విశేషణములు.

క. చూచినఁ జెలి లికుచ త్కుచ
చూచుకముల్ మేర మీఱఁ ♦ జూచెం గన్నుల్

ద్రోచి ముఖమాక్రమించఁగఁ
జూచెం దనయంప దోనలఁ ♦ జూచె మరుండున్. 128

128. కిసుచత్=గజనిమ్మపండ్లయి అచరించుచున్న. మేరమీర జూచెన్=హద్దుదాటు నారంభించినవి.(స్తనములుబ్బినవి నేత్రములు వికసించినవి. మన్మథుఁడుకొట్టనారంభించెనని తాత్పర్యము.

చ. చెలి యటఁ జూచిలేచి తన
చేడియపై నొరఁగెం జలద్దృగం
చలములు గ్రమ్మ పంజు నును
సానలఁ దీరఁ బదాఱువన్నె గం
టల మొలనూలు జారఁ జర
ణమ్ముల అంపున గిల్కుమట్టియల్
ఘళు ఘళు ఘళ్ళనన్ నృప శి
ఖామణి యుల్లము ఝల్లు ఝల్లనన్. 129

129. పంజునునుసానలన్=పంజులకమ్మలనెడు నున్ననిసానలయందు. చరణమ్ముల అంపునన్=పాదముల కలకలముచేత.

సీ. కలికి చెక్కుల డాలు ♦ కమ్మ పంజుల మేలు
తళుకుల కసరంజి ♦ బెళుకు గులుక
ముదురువెన్నెల క్రొవ్వఁ ♦ జిసుము క్రొంజిగి నవ్వు
దంతకాంతికి మొల్ల ♦ తావి గట్టఁ
పసిఁడి పంటెల కెగ్గు ♦ బరపు చన్గవ నిగ్గు
పటు కటురుచితోడ ♦ బంతులాడ
నందంపు మైఛాయ ♦ సందిదండల చాయ
నుదిరి సంపఁగి మొగ్గ ♦ యొప్పుగుప్పఁ

గీ. గప్పు నెరికొప్పు కొప్పున ♦ గ్గలఁపు సొలపు
నిలుపు చూపుకు వలపుల ♦ పొలపుఁ దెలుప
నృపు తలఁపు రేపె నపుడుమా ♦ ధుప దపాంగ
సాన మొనదేరిన యనంగ ♦ శర మనఁగ. 130

130. పంజెలు=కుండలు. కక్ష=చంకయొక్క. రుచితోడన్=కాంతితోడ, సందిదండలు = బాజుబందులు. మధూపత్ = తుమ్మెద సమూహమై సంచరించుచున్న. అపాంగ = కోఁగంటి చూపుగలయా చిన్నది.

క. అబ్బిత్తతికిం గన్నుల
పబ్బమ్ముగఁ జూచు నపుడు ♦ ప్రమదంబునఁ బె
ల్లుబ్బెడు గబ్బి మెఱుఁగు చన్
గుబ్బలఁచే రవికె నుగ్గు ♦ నూచములయ్యెన్. 131

131. కన్నుల పబ్బమ్ముగన్=కనుపండువగా. నుగ్గునూచములు=ముక్కముక్కలు.

వ. ఈవైఖరి నారాజశేఖరు నఖిలలేఖాలభ్య రేఖావిలాస రేఖామయూఖావళికిం జొక్కి యక్కంజముఖి శిఖామణి సఖీగ్రామణితో నిట్లనియె. 132

132. అఖిలలేఖ - సమస్త దేవతలను· అలభ్య - పొందశక్యము గాని రేఖా - సౌందర్యముయొక్కయు, విలాస - విలాసములయొక్కయు· రేఖా - పఙ్క్తితోఁగూడిన· మయూఖ - కిరణములయొక్క (అనఁగాఁ గాంతియొక్క·) సఖీగ్రామణి - చెలికత్తెలలో శ్రేష్ఠురాలు.

ఉ. కంటివె కల్వకంటి మన
కంటికి వేలుపుగట్టు చంటిపా
లింటికిఁ దుంట వింటివాఁర
నీలా నిగాఱిన మేటిబోఁటి యా

పంటవలంతి తేఁడు మణి
వంటి చొాకారపు వీని మోవిపై
గంటి యొకింతసేయు కల
కంఠి యకుంఠిత భాగ్య మెట్టిదో. 133

133. వేలుపుగట్టుచంటిపాలింటికిన్ - మేరువువంటికుచములు గల స్త్రీలపాలింటికి. ఈ రాజు మనకంటికిని స్త్రీలపాలిటికిని మన్మధుని విలాసములను మించియున్న వాఁడనుట.

క. చక్కని రాకొమరులలోఁ
జక్కనివాఁ డజర జగపు ♦ జగజోటులకుం
దక్కని దొర ధర సతులకుఁ
జిక్కని రాజన్యపాల ♦ శేఖరుఁడు చెలీ. 134

134. అజర జగపు = స్వర్గసంబంధమైన. జగజోటులకున్ = జగత్ప్రసిద్ధులైన స్త్రీలకు.

క. నరులను గనమో సురకి
న్నరులన్ వినమో ముకుంద ♦ నందన పౌరం
దరులంగనుఁగొనమో యీ
ధరణీ ధర తరణిఁబోఁగడఁ ♦ దర మే తరుణీ. 135

135. మకుం...దరులన్ = మన్మధ జయంతులను. ధరణీధర తరణి = రాజ సూర్యుఁడు.

సీ. శ్రీకారములు తావ ♦ కాకారములఁ జెందె
నని వీనులకుఁదెల్పఁ ♦ నరిగె ననఁగ
ఫాలంబుఁగని చిక్కె ♦ బాలేందుఁడని తమః
కమలంబు లిరువంక ♦ గదిమె ననఁగఁ
బలుకుఁ దేనియఁ గూర్చు ♦ పలుమొగ్గ తావికై
బరతెంచు లేఁదేటి ♦ బారనంగఁ

గాండ యుక్తాబ్జ ప్ర ♦ కాండ దళచ్యుతా
గ్రస్థిత స్ఫుటమౌక్తి ♦ కం బనంగ
గీ. నాయత విలోచనంబులు ♦ నత్త్యదంచ
దలక వదనము మీనపు ♦ మొలకచాలు
ఖరయుగళపాణి శాఖా న ♦ ఖంబు లడర
నీతనికి నొప్పెఁ గదె యఖం ♦ డేందువదన. 136

136. ఈ పద్యమందు సీసచరణములలోని యుపమేయ వస్తువులకుఁ గ్రమముగా నన్వయము.

వ. మఱియును. 137

క. తరుణి దొరఁజూచె దొరయుం
దరుణీమణిఁజూచె మధుర ధర్మ ధరుండున్
ధరణి పురందరు నురమున్
గురు కుచ కుచభరము శరము ♦ గురిగాఁజూచెన్. 138

138. మధురధర్మధరుఁడు = తీయనివింటినిదాల్చిన మన్మథుడు.

సీ. రాజుపైఁ గొఱగాని ♦ రహిఁజూచి తనవాలు
మొక్క పరచు నగు ♦ మోముఁ దలఁచి
శూరుఁడన్నఁ జలించు ♦ తీరెంచి తనతూపుఁ
జులకఁజేసిన వాడి ♦ చూపుఁ దలఁచి
కాంచనాహ్వతి పాత ♦ కంబెన్ని తన యల్లిఁ
జెఱకుఁ గూర్చిన సోగ ♦ నెఱులు దలఁచి
పలు మొనఁబేసెత్తు ♦ పసఁగాంచి తన విల్లు
దునియ నాడిన బొమ ♦ దోయిఁ దలఁచి
గీ. వలచినట్టి యొయారి జ ♦ వ్వనిని గలఁచి
యలఁచి యల చిత్తసంభవుఁ ♦ డనెడు బోయ

సూన నారాచములఁ దొంటి ♦ సూడుఁ ద్రిప్పెఁ
బగ మరల్పని వాఁడొక ♦ బంటు జగతి. 139

139. ఇక్కడ రాజుయొక్క అవయవములు మన్మథుని యాయుధములందు దోషము లెన్నినట్లు చెప్పినాఁడు. తనవాలు - పద్మము. రాజుపైన్ చంద్రునిపైనియనియు ; నధికారిపైనవియును. తన తూఁపు - కలువ. శూరుఁడు - శౌర్యముగలవాఁడనియు, సూర్యుఁడనియును. తనయల్లి - నారియైన తుమ్మెద. కాంచనాహృతి - బంగారము దొంగిలించుటయనియును, సంపెంగలచేతనైన హరించుటయనియును. చెఱఁగూర్చిన - ఖైదుచేసినయనియు, నిక్షువుతో సంధానముఁ జేసినయనియును, తనవిల్లు - చెఱకు. పలుమొనఁజేపెత్తు- అనేకముఖములుగా బారిపోవుఅనియు, చాలా మొలకలెత్తుఅనియును. అలచి - ఆయాసపెట్టి, సూడున్ - విరోధమును.

క. ఆలోపలనె యవంతి మ
హేళా జనయిత్రి దర్శ ♦ యిత్రీకృత పు
త్రీలాలిత ధాత్రీ నే
త్రాలోకన విఘ్నధాత్రి ♦ యై యచ్చటికిన్. 140

140 అవంతియొక్క. మహత్-పూజ్యయగు ఇలాజనయిత్రి-ఇలయను పేరుగలతల్లి. దర్శయిత్రీకృత-త్రోవఁజూపునదిగాఁ జేయఁబడిన. పుత్రీలాలిత-కొమార్తెచే గారవించఁబడు చెలికత్తెగలది. (అనఁగాఁ కొమార్తెయొక్క చెలికత్తెయిలాదేవికి నుద్యానవనపుత్రోవఁజూపుచున్న దనుట.) ధాత్రీనేతృ-రాజుయొక్క.

ఉ. వే యరుదెంచి కాంచి తగ
వే తగవేగన వచ్చి యెంతసే
పాయె నపాయమే యిది కృ
పాయతలోచన రాచపటికి

పాయపు టింతి కింపగు ను
పాయము లేఖిని యో సువర్ణపు
త్త్రి యని తోఁడుకొంచుఁ జని
యొక సనయుం దనయిష్టపుత్త్రికన్. 141

గీ. పుట్టి నిలుడించి యుత్తయి ♦ ల్మెట్టినట్టి
కోడలి తెలుంగు చెలుకుచే ♦ స్వీడనాడి
బండె దొడ్డికిఁ జనుకోడె ♦ చందమొంద
నుపవనముఁ బాసి తనయింటి ♦ కువిద జనియె. 142

శా. రాఘామాహురముఖ్యకా కటకధా
రాకొండవీడ్కొండప
ల్లీనగరాముదానగరఘూ
ర్ణీమండువాపాండువా
ప్రౌఢాంభోరుహలోచనా కుచతటీ
పాటీర పత్రక్రియా
గాఢారూఢ కరాంబుజీ కృత నత
క్ష్మాదేవ కంఠీరవా. 143

143 పండువాఅనుపర్యంతము పట్టణముల పేర్లు, క్ష్మాదేవ-రాజులు. శ్రీరామమూర్తికిలోఁగినరాజులందరును స్త్రీలయొక్క గండస్థలములయందు మకరికాపత్రములువ్రాయుచు స్వేచ్ఛావిహారులైయున్నారనుట.

క. పుష్కర బాంధన సంభవ
కిష్కిందా రాజ్యపూజ్య ♦ కృద్భుజ శరధా
నుష్కాగ్రణి సేనానీ
పుష్కరిణీ తీర భవన ♦ పోషితభువనా. 144

144 పుష్కరబాంధవసంభవ- సూర్యపుత్త్రుఁడగు సుగ్రీవునికి. సేనానీపుష్కరిణీ - స్వామిపుష్కరిణియనుసరస్సు.

పంచచామరము.

కృపా ప్రపా విపాటితా ర్తి ♦ ఖిన్నకిన్నరవ్యథా
తపా ద్విపాద్ద్విపాయితస్వ ♦ ధన్యమాన్యపాదలో
లుపాధిపా జపాధిపా క ♦ లుబ్ధ బుద్ధిమ త్పత
ద్విప ద్ద్రుహిచ్ఛిదా విధా ప ♦ వీ భవచ్ఛవి చ్ఛటా.

145 కృపా...తపా-దయయనెడు. ప్రపా-చలిపందిరివల్ల. విపాటిత-పోఁగొట్టఁబడిన. (ఆతపమునకువిశేషణము. ఆర్తిఖిన్న-పీడచే దుఃఖించుచున్న. కిన్నరవ్యథా-కిన్నరులబాధయనెడు, ఆతపా-యెండ గలవాఁడా, ద్విపాత్-మనుష్యులకు. ద్విపాయిత-ఎనుఁగైయాచరించు చున్న. స్వ - తనయొక్క. ధన్యమాన్య- యోగ్యులకుఁబూజింపఁదగిన. పాద - పాదములయందు. లోలుపాధిపా-ఆసక్తిగలవారికి నధిపతియ గువాఁడా. జప - ధ్యానముయొక్క. అధిపాక - పరిపాకమందు. లుబ్ధ = ఆసక్తిగల. బుద్ధిమత్-బుద్ధిగలవారియొక్క, పతత్-ఆక్రమించు చున్న. విపత్ - ఆపదలనెడు. ద్రుహిమత్ - జాళ్ళయొక్క. ఛిదా విధా - బ్రద్దలుచేయుటయందు. పవీభవత్-వజ్రాయుధమగుచున్న. ఛవిచ్ఛటా = కాంతిసమూహముగలవాఁడా.

గద్య.

ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవే
యాధిప వర సమాగత సరససారస్వత లహరీపరిపాక
కాకమానిమూర్తిప్రబోధ బుధకవిసార్వభౌమ
పౌత్త్ర రామలింగభట్టపుత్త్ర కౌండిన్యగోత్ర
భాగధేయ మూర్తినామధేయ ప్రణీ
తంబైన రాజవాహనవిజయం
బను మహాప్రబంధంబునందుఁ
తృతీయాశ్వాసము.

శ్రీ

రాజవాహన విజయము.

(చతుర్థాశ్వాసము.)

శ్రీ వేంకటగిరి వల్లభ
శ్రీవామాక్షీ వతంస ♦ హృల్లభ హుంకా
రావల్గు కంస మల్లభ
భావజ భల్లభయదాయ్య ♦ పాంగతరంగా.

వ. అవధరింపుము. 1

1. శ్రీవామాక్షీవతంస - లక్ష్మియను స్త్రీశ్రేష్ఠురాలియొక్క హృల్లభ - మనస్సును బొందినవాఁడా. ఆవల్గు - కఠినమైన. కంస - కంసునియొక్క. మత్ - మథనమును. ఆభ - పొందినవాఁడా.

క. అలయాధర ఘృణి తృణిత కి
సలయామణి రమణి యరుఁగు ♦ సమయమున మహీ
వలయాధ్యుఁడు విల యానల
మలయానిల ఖిన్న హృన్న ♦ మన్నయభరుఁడై. 2

2. అలయా...మణి - స్త్రీశ్రేష్ఠురాలు.

ఉ. తాలిమిఁ దూలి తూలి చెలి దర్పకుఁ
డప్పుడె పంపు తమ్మిపూ

వాలికె తూపొ క్రొంజెమట
వానకుఁ గారణమైన నిద్దపుం
గోలమెఱుంగో యానన చ
కోర హితాగత రశ్మియో దయా
లోలమృగాక్షి నాపయిఁ ద
ళుక్కున జూచిన చూపు బాపురే. 3

క. ఒప్పులకుప్ప యొకప్పుడు
రెప్పార్పని చూపు బాపు ♦ రే ఱెక్కల చా
ల్విప్పి కదల్పని తేఁటియ
యొప్పున సౌమ్యంబు వికసి ♦ తోత్పల రుచికిన్. 4

క. నిగుడించి వెనుకకా చెలి
సొగసుగఁ గడకంట నాటఁ ♦ జూచిన చూపుం
దెగనిండఁ దిగిచి మరుఁడె
చ్చుగ విడచిన కలువ తూపు ♦ సుమ్మన నేలా. 5

క. ఉడురాజముఖీ రత్నము
కుడియెడమల బెళఁకిచూచు ♦ కులుకుం జూపుల్
వెడ విల్తుఁ డుభయకరములఁ
దొడఁగి వరుని నేయు కలువ ♦ తూపులు గావే. 6

ఉ. ఆ కడకంటిచూపు టోర
పా యపరంజి మెఱుంగుచెక్కులా
చైకుర చంచరీక రుచి
సంచిత మేచక చాకచక్యమా

రాక సుధాంశు రా కదె ప
రాకని రేక నిరాకరించుమో
మా కుచ కుంభ జృంభణము
యారె యొయారికి దానికే తగుఁ. 7

7. చైకుర - కేశసమూహమనెడు. చంచరీక - తుమ్మెదల యొక్క. రాకసుధాంశున్ - (రాక - నిండుచంద్రుఁడుగల పున్నమ యొక్క. సుధాంశున్ - చంద్రుని.) రాకు - రావద్దు. అదెపరాకు - అదుగోఅజాగ్రత్తగానున్నావు. రేకఁ - భాగముచేత.

క. ఆ గుణవతి ముఖ కుచ కచ
భా గరిమ సుధాంశు లికుచ ♦ బలభి న్మణికా
ధాగధగీ ధైగధగీ
నైగనగీ వై భవములు ♦ నగనగుమిగులఁ. 8

8. భా = కాంతియొక్క. లికుచ = గజనిమ్మపండ్లయొక్కయు. బలభిన్మణి కా = ఇంద్రనీలముల యొక్కయు.

క. అమరీ నిభ నఖ జిత శు
భ్ర మరీచి ప్రమద సరియె ♦ రమణులు కచ వి
భ్రమ రీతుల భ్రమరీతులఁ
జమరీ కుల సమతఁ జెలఁగు ♦ జలజేక్షణకుఁ. 9

9. అమరీభ=దేవతా స్త్రీలతో సమానురాలగు నవంతి. నఖ... ప్రమద, నఖజిత = గోళ్లచే జయింపఁబడిన.శుభ్రమరీచి = చంద్రుని యొక్క.ప్రమద=స్త్రీలైననక్షత్రములుగలది.శశములచేత=నాడుతుమ్మెద సామ్యముచేతను, చమరీమృగసామ్యము చేతను నొప్పు నవంతికి, రమ ణులు సరియే = సామాన్యస్త్రీలు సమాన మాదురా.

ఉ. తమ్మిఁ గదా మొగంబు నెఁగ
తావుల తీవుల సీను జాళువా

కమ్మగదా మెఱుంగుమొయి
గల్వ కటారి మిటారి కమ్మదో
దుమ్మగదా మదాళి తతిఁ
దోలెడు కీల్ జడముద్దుగుమ్మ చె
ల్వమ్మన కెంతయైన విలు
వా చెలువా మఱియుం జగంబులన్. 10

10. దోదుమ్మ = ఆయుధవిశేషము.

ఉ. చక్కెర నీరుగాఁ గఱచుఁ
జక్కని క్రొవ్విన తేనె పల్చనా
నక్కసలంబు లేఁత మణు
లన్నను ద్రాసముఁజెందు దొండపం
డెక్కుడు కోఁత నొందుఁ బని
కెంతయు రాకరుఁగుం బ్రవాళమ
మ్మక్క వసుంధరా ధర కు
చాధర మీాధర నెంచుచోటులన్. 11

11, వసుంధరాధర = పర్వతములవంటి. కుచా = స్తనములు గల యువతియొక్క. అధరము = పెదవి. నీఱు = చూర్ణము. త్రాసము = భయమనియును, మణిదోషమనియును. ఇచట చక్కెర మొదలగు వానికి నాయాగుణములు స్వతస్సిద్ధములు.

చ. అతిమధురంబుగా పెదవి
యభ్రముగా నెఱికొప్పు జ్యోత్స్నగా
సతతము లేఁతనవ్వు ఘన
సారముగా నునుదేఁటమాట యం

చిత దరదంబుగా గళము
చిత్రముగా నిలు వబ్జనేత్ర స
మ్మతిఁగనుఁగొన్ రసజ్ఞునకు
మందునకుం దగ నంద మందదే. 12

12. రసజ్ఞునకున్ = సరసునకు. అతిమధురంబు = మిక్కిలి తియ్యనిది. అభ్రము = మేఘము. జ్యోత్స్న = వెన్నెల. ఘనసారము. = కర్పూరము. దరదము = శంఖమును ఖండించునది. నిలువు = ఆకారము. చిత్రము = చిత్తరువు. ఈ చిన్నదానిఁజూచిన రసజ్ఞునకే యిట్లుండెఁగా. మందునకున్ = మూఢునికి. అందముగా నుండదా. (లోకమందు రసికునకు నెంత సౌందర్యవతియైనను నచ్చదు. మూఢునికి గురూపియయినను సౌందర్యవతిఁ దోచును.) ఇందు వైద్య పరముగా మఱియొక యర్థముగలదు. అతిమధురమను గ్రంథ్యాణము. అభ్రము = అభ్రకము. జ్యోత్స్న = పొట్లతీగె. ఘనసారము = పచ్చకర్పూరము. దరదము - పాదరసము. చిత్రము = చిత్రమూలము. రసజ్ఞునకున్ = రసప్రయోగము నెఱిఁగిన వైద్యునికి. మందునకున్ = ఔషధమునకు.

క. చెలి డాసి తమిఁ గరంబుల
గిలిగింత లొకింత వింత ♦ గీల్కొన నేఁడు
త్పల పత్త్రము నిలిపె నగాం
చలమున రాజనఁగ దగుట ♦ చక్రం బెఱుఁగుఁ. 13

13. తా నాచిన్నదానికిఁ దగుదునని చంద్రుని మిషచేసి రెండర్థములుగా రాజు చెప్పుచున్నాఁడు రాజు = చంద్రుఁడు, ఱేడును. చెలిక = కల్వపొదను, అవంతిని. తమిన్ = రాత్రి యందును, కామముచేతను. కరంబులన్ - కిరణములచేతను, హస్తముల చేతను, గిలిగింతలు - వికసింపఁజేయుటలు, కితకితలు. ఉత్పలపత్త్రము= కలువ రేకు, నఖక్షత విశేషమును. నగాంచలమునన్ - పర్వతశిఖర మందును (ఉపమేయ నిగరణముచేత) స్తనాగ్రమందును. చక్రంబు-

చకోరివాకము. దేశమును. సేనాచిన్నదానికిఁ దగుదు సనుట లోక మెల్ల నెఱుఁగునని తాత్పర్యము.

సీ. ఇది కాంత కాంతార ♦ హేలవాటింపుచోఁ
గాలుజారిన పరా ♦ గంపుఁ దిన్నె
యిది కొమ్మ కొమ్మకై ♦ యొగయుచో నందంద
చిందు మాకంద మ ♦ రంద ధార
యిది కన్నె కన్నెనా ♦ రదముల కొకతెతోఁ
గోపించి వెదజల్లు ♦ కుందబృంద
మిది చెల్వంబు ♦ గదసిపైఁ బద మూఁది
మేను జేర్చిన కమ్మ ♦ మొట్టదమ్మి
గీ. ఇచటఁ గూర్చుండి చెలువ బల్ ♦ హేల లనియె
నిచ్చట మదీయ లావణ్య ♦ మిచ్చ మెచ్చి
తొగరు చిగురాకు పొగరున ♦ సగము గొఱికి
మగువ కిడు కోయిలనుగాంచి ♦ పొగిలె నబల. 14

14. కాంతార - వనవిలాసము. మాకంద - మామిడిపువ్వుల యొక్క. కన్నెనారదములకున్. శేఁతనారింజ చెట్లకు.

క. అని చింతింపుచు వని జ
వ్వని వనితలఁ గూడి మెలఁగు ♦ వలి చప్పరముల్
నన చిదిమి పొదలు పొదలం
బనివడి వడి వెదకి వెదకి ♦ మద నాలసుఁడై. 15

15. పొదలు పొదలఁగ - వృద్ధిఁబొందుచున్న పొదరిండ్లయందు హేల లనియెన్- విలాసవాక్యములు బలికెను.

సీ. చెలియ నెమ్మేను జూ ♦ చితినేని సంపంగి
దండ నీకర్పించె ♦ దన్మనోజ

కొమ్మ నెమ్మోగముఁ గ ♦ న్గొంటి నేని సరోజ
తతిఁ బూజ నిముఁ జేసె ♦ దస్మళింద
యింతి వాతెరఁ గంటి ♦ నేని నీకు విపక్వ
బింబఫలంబు ల ♦ర్పింతుఁ జిలుక
చెలువ పాదములు జూ ♦ చితి నేని నీకు లే
జిగురాకుఁ గాను కి ♦ చ్చెదఁ బికంబ
గీ. మనుపుఁడాపద మొక్కి సం ♦ పద మరపుచుఁ
జేయుఁ జిత్తంబు రా సేవఁ ♦ జేయ నేర్తు
ననుచు ననుచు వచోరీతు ♦ లరసి సరసి
రుహ శిలీ ముఖ ముఖులఁ జే ♦ రొ్కనియె నృపతి. 16

16. ఇచట రాజు తానేయవయవముఁ జూతునో దానివంటి వస్తువు నిచ్చెదనని మ్రొక్కుకొన్నాఁడు అనిచమత్కారము. ననుచు వచోరీతులన్ - వికసించు వాక్యపద్ధతులచేత. సరసిరుహశిలీ ముఖ ముఖులన్ - మన్మథుఁడు మొదలగువారిని.

వ. ఈ కరణి ధరణీపతి తరుణీ మణి వియోగ భోగసమాగత మదన వేదనాక్రాంత నిజస్వాంతుండై లతాంత రసాలవాల రసాలజాల స్మరలీలా ఖురళిం గెలిలి, మరలి మరలి పొరలినం దెలిలి సరలీకృత చంద్రోపల వేదికా తలంబున శీతల కృత్యంబు లయ్యధిపత్యమాత్య పుంగవు లొనర్చి తేర్చిరి. కొంత కొంత నంత నవంతికా పురంబున నవంతీకాంత యంతిపురంబుఁ జొచ్చి విధుకాంత పృథుకాంత శుద్ధాంత సౌధాంత రాళ కేళికా బాలికా హంసతూలికా తల్పంబున మేను గదియించి యపార చింతా పారావారడోలా

య మానమానస నాకయై ఫాలజిత బాలచంద్రిక
బాలచంద్రిక నిల్లనియె. 17

17. భోగ = అనుభవించుట. లతాంతరస = పుష్పమకరందము. ఆలవాల = పాదులయందుఁ గల, రసాలజాల = మామిడిచెట్ల సమూహమనెడు. స్మరలీలాఖురళిక = మన్మథుని విలాసార్థమగు గరిడీయందు. విధుకాంత = చంద్రకాంతమణులచేత. పృథు = గొప్పలగు. కాంత = సుందరములగు. కేళికాబాలికా = ఆడుకొనుపిల్లలతోఁ గూడిన. మానసనాక = మనస్సనెడి యోడగలది. ఫాల = నుదిటిచేత. జిత = జయింపఁబడిన. బాలచంద్రిక = శతచంద్రుఁడు గలది.

సీ. మనసుఁ జేరువ చంద ♦ మానైన రామోముఁ
గననీక హృదయంబుఁ ♦ గందఁజేసె
నమృతంపు నడబావి ♦ యగు భూవిభుని మోవి
యందనీక కళంక ♦ మందఁ జేసెఁ
దంగేటి జున్నైన ♦ ధరణీశు పల్కుఁ గో
రిక వినసీక మేల్ ♦ రేచి విడచెఁ
గొంగు బంగారైన ♦ కువలయాధిపునకా
మొరయంగ నీక కా ♦ కొందఁజేసె
గీ. దృఢ పరీరంభ సుఖవిఘ్న ♦ దేవతామ
తల్లి గాకిది తనుఁగన్న ♦ తల్లి యేవె
తల్లికుచ కుచ యిప్పుడే ♦ తల్లి కొనియెఁ
దల్లిపై వగపుల నాపఁ ♦ దల్లి తరమె. 18

18. ఆమొరయంగనీక = పైకొననీక. కాకు = కష్టము. పరీరంభ = ఆలింగనముచేతనైన. విఘ్న = విఘ్నములను. దేవతామతల్లి = దేవతాశ్రేష్ఠురాలు. లికుచ కుచ = గజనిమ్మపండ్లవంటి స్తనములుగల యోబాలచంద్రికా. వెతల్ = ఆయాసములు. ఏతు = అతిశయముగా.

అల్లికొనియెన్ ఆక్రమించెను. తల్లి = అమ్మా! ఓ బాలచంద్రికా. పైవగఫ్రలన్ ముందువచ్చు దుఃఖములను. ఆపన్ = మాన్పుటకు.

ఉ. తల్లులు లేరొ కల్గరొ సు
తల్ తనుజాతల కాడుపోడుముల్
మొల్లమి నుల్లసిల్లకయ
మున్న సమున్నత విభ్రమాంబురు
డ్భల్లుఁ డనుంగు టల్లుఁడు శు
భావహుఁడెవ్వఁడో యండ్రుగాక కా
కల్లతవంటి పట్టి కిడు
గామిడిఁ గంటివె కామినీమణీ. 19

19. తనుజాతలకున్ = కొమార్తెలకు అడుపోడుముల్ = స్తనములు మొదలగునవి. సమున్న.. ల్లుఁడు = సమున్నతవిభ్రమ = గొప్పవిలాసముల చేత = అంబురుట్ = పద్మమే. భల్లుఁడు = బల్లెము గల మన్మథుడైన) కాకిల్ = బాధలు గామిడిన్ = గొప్ప గ్రహాముసు

ఉ. అన్నరపాలు వాలుగుల
కగ్గలమౌ తెలిసోగకన్నులా
కొన్నెల నెన్నొసల్ వెడద
రొమ్ము చొకారపు తేట చెక్కుల
భ్యున్నత బాహు పీఠి యొర
పు న్మెఱపు న్మరపించు నంగముం
గన్నులఁ గట్టి నట్టయినఁ
గంటికి నిద్దురరాదె నెచ్చెలీ. 20

శా. ఈ యంభోధిపరీత భూభుజుల యం
దెం దైనఁ గన్గొంటివా

యా యాకర్ణవిశాలలోచనయుగం
బాపూర్ణబాహాంతరం
బా యాజాను భుజాభిరమ్యవిభవం
బాయంగ సౌభాగ్యకం
బా యిందోపల నీల కుంతల కులం
బంభోజ పత్త్రేక్షణా. 21

క కనుమూసినఁ గనువిచ్చినఁ
గనుపుల విలుకాని ప్రాయఁ ♦ గణఁగిన నేవే
ల్పును దలఁచిన రాపట్టియు
కనుపట్టెడు నెట్టులోర్వఁ ♦ గలఁ గలకంఠీ. 22

22. కనుపులవిలుకానిని = మన్మథుని. రాపట్టియ = రాజకుమారుఁడైన రాజవాహనుఁడే.

ఉ. కన్నియ యెన్నియేళ్ళు విరి
గన్నెరులన్ హరుఁబూజసేసిరో
వెన్నెల బైట సౌధ గృహ
వీధుల నాథుల పేరురంబులం
జన్నులు దార్చి మోవి నడు
చక్కిఁజురుక్కునఁ బంటనొక్కు చుం
గొన్ని రహస్యముల్ దడవి
కొంచు రమించు నితంబినీ మణుల్. 23

సీ. కొంద ఱిందీవరా ♦ క్షులు గొల్వ నున్నచో
వెలచెల్వ యే తెంచి ♦ బలు విపంచి
మంచి మార్గము విని ♦ పించి మించినదాని,
యరిది గుబ్బలమించు ♦ లల్లజలధి

కాంచీధవాగ్రణి ♦ గాంచిన యాదృష్టి
యేనెఱింగినఁ గాయ ♦ లెంత గొప్ప
లంచు మాటిడి మేరు ♦ మెచ్చు ఘర్మాంబువుల్
గనఁ జెలివెట్ట బా ♦ గా లొసంగె
గీ. నంచుఁ గికురించ గాత్రరో ♦ మాంచ సమితిఁ
దెలిసియేఁ గన్నెఱం జేయ ♦ దీప్త రత్న
కుడ్య బింబిత మామకాం ♦ ఘ్రులకు శిరముఁ
జేర్చి పతిసంజ్ఞఁ గికుకఁ జ ♦ ల్లాచ్చు లెప్పుడో. 24

24. వెలచెల్వ=వేశ్య. జలధికాంచీధవాగ్రణీ = రాజశ్రేష్ఠుఁడు. కాయలు = వీణకుఁగట్టిన యానబకాయలు. వెట్టబాగాలు = వేఁడితాంబూలములు. కికురించన్ = మాటుఁబెట్టఁగా. రాఁగల దాని నూహించి వేఁడుకపడుచున్నది

మ. అని లేచుం దలయూచుఁ బానుపుఁ మే
నందిచ్చు విందించు జ
వ్వన మెంత వ్వాలవంతఁజేసె ననుచు
న్వాకు)చ్చు రాపచ్చు వి
ల్తుని మెచ్చుం గనువిచ్చు చూయుఁ బొరలున్
లోవెచ్చ నూర్చుఁ లతాం
త నట త్కుంత దురంత కృంతన కళా
తంతన్య మానాంగియై. 25

25. లతాంత... నాంగి=లతాంత = పుష్పముల నెడు. నటత్ = కదలుచున్న. కుంత = బల్లెముయొక్క. దురంత-అంతములేని. కృంతన కళా = ఖండించుట యనెడు విద్యచేత. తంతన్యమాన = మిక్కిలి బాధపడుచున్న. ఇది లాక్షణికార్థము. అంగి శరీరము గలది.

వ. ఇత్తెరంగున బిత్తరి కురంగనయన వదనాంబుజామో దాస్వాద వినోదంబున కేతెంచి, నాసికాపుటంబుం గాంచి కాంచన కుసుమ భ్రాంతి బెగడి, సుడివడి, నిలచిన గండు తేఁటి క్రియ ముక్కెర కట్టాణి దెక్కరంబై పయిం జనుదెంచు వేఁడి నిట్టూర్పు గాడ్పుచేఁ దోలంగఁ జనుంగవఁ దెలి పట్టురవిక చెరంగు రేవెలుంగునం దోలంగు బంగరు గుబ్బలి వలి మంచుఁ దలఁపించ నఖండ విరహ చండిమ పాండుతర గండంబుల గండ మరి నిండుకొనిన కన్నీటి చినుకులు మినుకు మినుక్కన బెళుకు బేడిసలు సుధాకర కాంతకాంతఫలకంబులం గ్రక్కిన చొక్కంపు ముత్యాఫలంబులపైఁ జలంబులు సూపఁ మధ్యాంబరమధ్యంబునం గాపురమగు నప రంజి వీణె మెఱపుల రంజిల్లు నల్లపట్టు పుట్టంబు మెఱుఁగు మొగులని బాహులేయ హారి వచ్చి విరి విచ్చి పురివిచ్చిన విధంబునఁ బయోదర ధరాధరంబుల కాకచల్లార్పం జేరి శక్యంబుగామిఁ దొట్రుపడు తోయద పటలి యనఁ జటుల మోహాంధకారంబు ముంచిన జోక శోకాంబుధి వెల్లి విరిసిన తెల్లమిఁ బెల్లుగాఁ దల కెక్కిన వలపు మున్నీటం దేలు శైవలపు గమి మొల్లమిఁ బల్లవ భల్లుండు తలముసుకలుగాఁ బరపిన నల్ల గలువ తూఁపు గమి పెల్లడిఁ హాల్లకబంధుని యల్లుండు బల్లెంబులఁ జిమ్ము, జల్లివిడిఁ బడిన పగిదిఁ జిగురువిలు కాఁడు తెగనిండఁ దిగిచి గురుసు చంబు లేయ, నల్ల దెగి

పడిన పసువునఁ గ్రొమ్ముడి విడి కుడియెడమలకుం
బారల నెరుల గుంపు చిందరవందరయై చెదర భిదుర
దసదృశ దశా వివశాంగియై శుకీ తురంగికిఁ గెంగేలి
సంపంగి పిసంగిచేఁదాల్మి దొరంగి తరంగిత చింతంగరంగి
చారం గిఱుదైనం గని కురంగీదృశలు శిశిర కృత్యంబు
లుసేయ నూహించి గృహారామావనికి రామామణిం
దోడ్కొని చని చలువ చప్పరంబున నప్పరంధ్రి
యుప్పరంబైన కప్పురంపుఁ దిప్ప నప్పడొప్పుల కుప్ప
నుంచి. 26

26. ముక్కారకట్టాణి = అడ్డబొపముత్యము. సుధా...ఫలకంబులన్ = చంద్రకాంతమణుల యొక్క రమ్యంబులయిన పలకలయందు కాపురమగు = ఉన్నట్టి. ఇది ప్రుట్టమునకు విశేషణము. బాహులేయహారి = కుమారస్వామియొక్క గుఱ్ఱమైన నెమిలి. విరివిచ్చి = విస్తరించి. అనన్, జోకన్; తెల్లమిన్, మొల్లమిన్, పెల్లడిన్, పగిదిన్, వడువునన్ ఇవి ఉత్ప్రేక్షావాచక శబ్దములు. పల్లవభల్లుండు = మన్మథుఁడు, హల్లకబంధుని = చంద్రునియొక్క. అల్లుఁడు = మేనల్లుఁడైన మన్మథుఁడు, జల్లివిడిన్ = జల్లున. తెగనిఁడన్ = నారియంతయు. అనఁగా ఆకర్ణాంతముగా. తిగిచి - లాగి. అల్ల - నారియైన తుమ్మెద బారు. భిదురత్ - వజ్రాయుధమై యాచరించుచున్న. దశా - అవస్థచేత. శుకీతురంగికి - మన్మథునియొక్క. కిఱుదు - హీనము. మహీజాని సుధాంశు - రాజచంద్రునియొక్క.

ఉ. బంగరు కమ్మి వంటి మన
బాల తనూలత వెండి తీగెతోఁ
సంగతి సల్పెనమ్మ కర
శాఖలకుం దఱులిచ్చు గాజులున్

ముంగలికేగెనమ్మ చను
ముత్తెము లశ్రునిపాతమాత్రియా
సంగములయ్యెనమ్మ నుహి
జాని సుధాంశు కథా వృథా వ్యథన్. 27

ఉ. కోయిల ముద్దరాలి కను
కూల పతిక్రియలేని పెట్టుమం
దాయెఁగదమ్మ తమ్మి విరి
యమ్ముల గాఢము గంటులేనిపో
టాయెఁగదమ్మ, మావియును
హప్రతిలేని మహాసలాంబకం
బాయెఁగదమ్మ, యమ్మగఁడుఁ
డారడిఁ దెచ్చెఁగదమ్మ, కొమ్మకున్. 28

28. పతిక్రియ - పెనిమిటియొక్క సంయోగము.

గీ. మొగులు చిఱుదాయ యాత్తోఁట ♦ మొగలుదాట
దిగులు పడి చింత గుండియల్ ♦ వగులు కాంతఁ
బొగులు నారాజుతోఁ గూర్చి ♦ నెగులు దీర్చి
తగుల సేయుమిఁ బరుఁడు వెన్ ♦ దగులు మరుఁడు. 29

29. మొగులు - మేఘముయొక్క. చిఱుదాయ - చిన్న శత్రువు. మొగలు - మొవళ్ళు. (పరుఁడు - విరోధి.)

క. కొమ్మా క్రొమ్మావి చిగురుఁ
గొమ్మా రమ్మా యరంటి ♦ క్రొన్నన తేనెల్
దెమ్మా హైమాంబువు లం
దిమ్మా యని సఖులు శైత్య ♦ కృత్యాదరలై. 30

30. 1 కొమ్మా = ఓచిన్నదానా. 2 కొమ్మా=పుచ్చకొమ్మ హైమాంబువులు = పన్నీరులు.

ఉ. గంద మలందరే చనుసె
గం దలమంచు నమందకుంద మా
కంద మరంద బృంద మెస
గం దనువల్లికయందుఁ జిందరే
చందన గంధులార ములు
చందన మందక నింపు నించిరా
నందను వందనంబుఁ గని
నం దనరుం దనయాంత గాంతయున్. 31

31. దలము = దళసరిగా, మాకంద = మామిడిచెట్టుయొక్క. ములుచందనము = మూర్ఛత్వము.

మ. కోమలారా కమలాస్త్రినాత్రియుటరుదే
కోదండ విభాయింతి మే
ల్బొమ మేల్బంతిగ వ్రాయుఁ డంబకము లీ
పూఁబోడికన్ దీరుగా
సమరం జేయుఁడు హొపవైభవమునే
డమ్మోగధుం జూడ రా
సమ మయ్యొద్దఱికంచు వ్రాసి మరుఁబూ
జల్ సేసి కేల్మోడ్చుచున్. 32

32. బొమమేల్బంతి = కనుబొమల తుల్యము. అంబకములు = కన్నులు.

ఉ. దండము నీకు భీమ ధృతి
దండన మండన పండితేశుకో

దండ జోహారు నీకు యమ
దండ కఠోర నిశాత కాండకో
దండ సలాము నీకు సమ
దండజరాజ విరాజమాన వే
దండ వధూటి కీవె కద
దండము దాపుచు శంబ రాంతకా. 33

33, భీమ ..కోదండ - (భీమ = శివునియొక్క. ధృతి = ధైర్యముయొక్క. దండన = శిక్షించుటయనెడు. మండన = అలంకారమందు, పండిత= నేర్పుగల. ఇక్షుకోదండ = చెఱుకువిల్లు గలవాఁడా) నిశాత = తీక్ష్ణములైన. కాండ = బాణములుగల. సముదం... వేదండ. సముత్ = అతిశయించుచున్న. అండజరాజ = చిల్కయనెడు. విరాజమాన = ప్రకాశించుచున్న, వేదండ = ఏనుఁగుగలవాఁడా.

ఉ. చక్కని వారిలో మొదటి
చక్కని వాఁడవు చొక్కి చక్కెరల్
మెక్కెడు తమ్మి పక్కెరల
మిక్కిలి నిక్కిన ఱెక్క జక్కి పై
నెక్కెడు నెక్కటీఁడవు మ
హేశ్వరు తొల్ జగజెట్టి వక్కటా
యెక్కడిమాట నీకు నెదు
రే మదిరేక్షణ లిక్షుకార్ముకా. 34

34. తమ్మిపక్కెరల = పద్మకవచములుగల. ఱెక్కజిక్కి = ఱెక్కలుగల గుఱ్ఱము. చిలుకయనుట. ఎక్కటీఁడు = అసహాయ శూరుఁడు.

ఉ. ఆక్కట చొక్కటంపు టిగు
రమ్ముల రొమ్ములు నజ్జు నజ్జుగాఁ

జెక్కడ వంచుఁ గా చకిత
చిత్తత ముగ్గురు వేల్పు లక్కనం
బుక్కిట నొక్క పక్క నొక
పూఁట వధూటుల డించఁబోరు హా
యెక్కడ నీపరాక్రమము
లేమనవచ్చు ముకుంద నందనా. 35

35. చొక్కటంపు = నిర్మలములైన. నజ్జు నజ్జు గాన్ = చిన్న చిన్న ముక్కలుగా.

వ. అని యనేక వాచాడంబరంబుల శంబరధ్వంసిని హంసీగమనా వతంసంబులు ప్రశంసింప శంపాలతాపఘనా పరితాప ఘనాటోపం బిక్షుచాప ప్రతాప జాత రూప కలాపంబై యిమ్మడించిన. 36

36. శంపా...టోపంబు = (శంపాలతా = మెఱుపుతీగవంటి. అపఘనా = అవయవములుగల స్త్రీయొక్క. పరితాప = బాధయొక్క. ఘన = గొప్పదియైన. ఆటోపంబు = హడావిడి) ఇక్షు...లాపంబు = (ఇక్షుచాపప్రతాప = మన్మథప్రతాపమువల్ల. జాత = పుట్టిన. రూప = స్వరూపము. కలాపంబై = అలంకారముగలదై. అనఁగా శరీరతాపమునకు మన్మథప్రతాపముతోడైన దనుట. ఇమ్మడించినన్ = రెట్టింపు కాగా

ఉ. కన్నులఁ గల్వ లింపుడిగెఁ
గమ్మని మోము సరోజ మంతకున్
ఖిన్నతఁగాంచెఁ బాదముల
గెంజిగురున్ వరుగయ్యె బాహువై
నున్న బిసంబు గందె సతి
యొప్పు దృగాదుల పాటిగాక కుం

దె న్నెరి నుత్పలాదులనఁ
దేరిన తన్వి ప్రతాప మెట్టిదో. 37

37. ప్రతాపము = శౌర్యమనియు. అతిశయ తాపమనియు. చలవకై యుంచిన కల్వలు మొదలైనవి శరీరపు వేఁడిచేత వాడిపోయినవి.

సీ. కొమ్మ యూర్పులమిన ♦ తమ్మి కంతుని కమ్మ
గాఁ గాను కొసఁగఁ గై ♦ కమలు టెంత
వనిత నంటిన చేత ♦ నన తేనెఁ దేఁటికిఁ
జోసిన నోరెల్లఁ ♦ బొక్కు టెంత
చెలి పాన్పుకడ నున్న ♦ చిగురుఁ గోయిల నోటి
కిడిన నాలుక బొబ్బ ♦ లెగయు టెంత
చెలువ గుబ్బ నలందఁ ♦ జిందిన గందంబుఁ
గ్రోల నిచ్చిన గాలి ♦ కూలు టెంత
గీ. యరుణ కర తేజమును సమ్మ ♦ ఖార్భటియు మ
హారసజ్ఞత గంధవ ♦ హత్వ మతను
ముఖ్యులకుఁ గూడదని కొంత ♦ ముగ్ధకాంత
లంది రంతఃపురమున నే ♦ కాంత చింత. 38

38. కై=చెయ్యి. కమలుట=కాలుట. బొబ్బలు=పొక్కులు. ఈ పద్యమందు సీస చరణములు నాలుగింటితోటి అరుణకర తేజము ఇత్యాది నాలుగిటికిఁ గ్రమసంబంధము. అరుణకర తేజము = సూర్యుని వంటి తేజస్సనియు, ఎఱ్ఱని హస్తముయొక్క తేజస్సనియు. సమ్మఖార్భటి = దగ్గర హడావడియనియు, గొప్ప నోటి హడావడియనియు. మహారసజ్ఞత=గొప్ప రసముల నెఱుఁగుటయనియు. గొప్పనాలుక గలుగుటనియు, గంధవహత్వము = గర్వమును బూనుటయనియు, పరిమళముఁ బూనుట యనియును. కూడదు = (మనమీ పరిహారముఁ చేసినట్టయితే) నిలవదు అనఁగా పోవుననుట.

క. అంత నశాంతంబగు నీ
కాంత ప్రతాపంబు మీఁద ♦ గాఁగల గతిచేఁ
గ్రాంత మగు తన ప్రతాపం
బెంతయు జారెనొయనం ది ♦ నేశుఁడు గ్రుంకెన్. 39

చ. వలపుల రాజు దండునకు
వైచిన తోఁపు గుడారునాఁగ వె
న్నెల జలకంబుఁగాంచు రజ
నీ గజయానకు మోడ్పుదమ్మి గు
బ్బల సమయాళి ముందె నెరిఁ
బట్టిన చందురుకావి నా సము
జ్జ్వలతర సాంధ్యరాగ రుచి
సంధిలె సౌమనసాధ్వ వీధికన్. 40

40. సమయాళి = కాలమను చెలికత్తె. చందురుకావి = సిందూరపు రంగుబట్ట. సౌమనస = దేవతల సంబంధమైన. అధ్వవీధికన్ - మార్గవీధియందు. అనఁగా నాకాశమందు.

చ. కొడవలి వ్రేలినట్టు దొర
కూఁతురికిన్ వెసనిడ్డ నాభి చం
దడరఁగఁ గాంచి పంచవిశి
ఖాఖ్య తురుష్క బలంబు వాఁడి కె
క్కడు సమయంబటం చదరు
గ్రోవులు గాల్పఁగ బిట్టుమందు చిం
దెడి పొగ నా నజాండమున
నిండె నఖండ తమః ప్రకాండముల్. 41

41. దొరకూఁతురికిన్ - అవంతికి. ఇడ్డ = చెలికత్తెలుంచిన. నాభిచందు = బొట్టనెడు చంద్రుఁడు. పంచవిశిఖాఖ్య = మన్మథుఁడను పేరుగల. తురుష్కబలంబు = తురకవాని సేన, వాడికిన్ - శౌర్యము నకు. అదరుగోవ్రిలు = తుపాకులు. ప్రకాండముల్ = సమూహ ములు. దృష్టిదోషాదిబాధలు పోవుటకు నర్ధచంద్రాకారముగా బొట్టుం తురు. తురకలు బాలచంద్రునిఁజూచి యుత్సవముఁజేతురు. అందుచేత వారిశౌర్యము హెచ్చునని వారిమతము.

గీ. సమయ నాడింధమాగ్రణి ♦ సాంధ్యరాగ
విమల శిఖి మింటి జా కమ ♦ టమునఁ గాఁచి
నిశి యలంకారమున కెత్తి ♦ నెల పసిండి
పూదెఁ దొలుగట్టు పట్టెడ ♦ మీఁద నిడియె. 42

42. మింటి = ఆకాశమనెడు, జాకమటమునన్ = జాతికుం పటియందు. పట్టెడ = బంగారము సాగఁగొట్టు నినుపదిమ్మ, నాడిం ధముడు - అగసాలి వాఁడు.

క. సురలకిడి ధరణిసురలకు
వెరవున నిడకున్నఁ బ్రజలు ♦ ద్విజరాజి కొగిం
బరుఁడనఁ గని, ద్విజులకు సుధ
విరివి న్నెలగురిసె ననఁగ ♦ వెన్నెల బర్వెన్. 43

43. చంద్రికళలను దేవతలు పానముఁజేతురని శాస్త్రము. ప్రజలు - మనుష్యులు. పరుఁడనన్ - శత్రుఁడనియనుట. అనఁగా విరోధియందురని. కని - ఆలోచించి. నెల - చంద్రుఁడు.

క. కనకరము లేక తన చ
క్రని కరములగాసిఁబెట్టెఁ ♦ గలువలదొర జో
క నికరముగ సాగ్రహుఁడై
కనికరముగ నంత వంతఁ ♦ గాంతా జనముల్. 44

44 జోక.. ఉత్సాహము. నికరముగన్ = తేటఁదేరు నట్టుగా. సాగ్రహుఁడై = దర్పముతోఁ గూడినవాఁడై. కని - చూచి కరముగన్ = మిక్కిలిగా. గాసిఁబెట్టెన్ అని యన్వయము.

క. చక్రరుచ తిమిర మేచక
విక్ర కచాన్విత సరోజ ♦ వదన సదయుఁడై
చక్రధరు మఱఁది తన కిర
ణాక్రికులం బ్రోవనేర్చు ♦ నా చెలులారా. 45

45. చక్రవాకము, తిమిరము. సరోజము. ఆచిన్నదాని యవ యవముల కుపమానములుగనుక నీచిన్నదానిఁ బ్రోవఁడని తాత్పర్యము.

క. దుమ్ములు రేచు న్మరు దో
దుమ్ములు నెత్తమ్ములాను ♦ తుమ్మెద రామొ
త్తమ్ములు కమ్మని తెమ్మెర
లిమ్మొఱఁగుం బోఁడి వేఁడి ♦ కెట్లు సహించున్. 46

46 దోదుమ్ములు - ఆయుధవిశేషములు, దుమ్ములం రేచున్- ధూళిరేగఁ గొట్టును.

పంచచామరము.

మిటారికాని యుంచుఁ బొంచు
మించు నించు విల్తుఁడుం
గటారకాని మానితంపు
కమ్మ తమ్మి రేకు చి
క్కటారిగాని గాతచేక
గండు గల్గు చిల్కరా
తుటారికాని నాద రూఢిఁ
దూగు తేఁటి కోర్చునే 47

47. మిటారి = ఓచిన్నదానా. కానియంచున్ = కానిమ్మని. అనఁగా నీపనిబట్టెదనని. కటారికిన్ = కత్తికి. అని = గుఱిఁజేసి పొంచున్ అనిసంబంధము. చిక్కటారి = చిన్నకత్తియొక్క. కానిగాత చేతన్ = చెప్పశక్యముగాని దెబ్బచేత, చిల్కరాతుటారికిన్ = రాచిలుకయనెడు దిట్టరికిని. ఆ నాదరూఢిఁదూగు తేఁటికిన్ = అధ్వనిచేయు తుమ్మెదకును.

క. అని యనివారితమగు నీ
సున నిట్లని పల్కి రవికి ♦ శోరక వేణుల్
గని శుకసా ద్యరి మదభే
ద్యనిలాద్య సముద్య దాగ్ర ♦ హ గ్రాహిణులై. 48

48. శుక...హిణులై = శుకసాది = చిలుకనెక్కినమన్మథుని యందును. అరిమదభేది = చక్రవాకములయొక్క, మదమును గొట్టివేయు చంద్రునియందును. అనిలాద్య = వాయువు మొదలగు వానియందును, సముద్యత్ = పుట్టుచున్న. అగ్రహ = అహంకారమును. గ్రాహిణులై = స్వీకరించిన వారలై.

సీ. గురుకరంబుల భవ ♦ త్కువలయంబును రేకు
మణఁగించు ప్రభు పగ ♦ ల్మాన్పి కొనుటొ
లలి నీపురము విక ♦ లముగఁ జేసిన మహా
గ్రహ పీడఁ జేపట్టి ♦ గడపి కొనుటొ
నిను వంతఁబొరల బం ♦ ధన మొనర్చిన యుగ్రు
నటలు సమస్తముల్ ♦ జవిరి కొనుటొ
సల్లీలఁ దమిని రా ♦ జిల్లఁగూర్పని సదా
పరపక్ష దుఃఖాబ్ధిఁ ♦ బాపికొనుటొ
గీ. మీఁకుఁ దగువారిపైఁ గోప ♦ మే ఘనంబు
గాక యబలలపై వట్టి ♦ కాక పుట్టి

రాజవై యీవు విరహాగ్ని ♦ రాజవైచు
నోజవైతె గణింపఁ బ ♦ యోజవైరి. 49

49. పయోజవైరి = చంద్రుఁడా. రాజువై = ఱేఁడవై యనియును. చంద్రుఁడవై యనియును, గురుకరంబులన్ = విస్తారపు పన్నులచేత భవత్కువలయంబున్ = నీభూమండలమును. రేఖమణఁగించు = అణఁగఁ గొట్టుచున్న. ప్రభుపగల్ = రాజుయొక్క విరోధములు అని రాజ పరమైనయర్థము. గురుకరంబులన్ = విస్తారపు కిరణములచేత. భవత్కువలయంబున్ = నీకలువను. రేఖమణఁగించు. రేఖ మళ్ళి పోవునట్టుగాఁజేయు. ప్రభుపగల్ = సూర్యుని పగటి కాలమునని చంద్రపరమైన యర్థము. నీపురము వికలముగఁజేసిన = నీపట్నము పాడుఁజేసిన. మహాగ్రహ = గొప్పఆగ్రహముగల వీరున్ = పరాక్రమవంతుని అని రాజ. నీపురము వికలముగఁజేసిన = నీశరీరముఁ గళా హీనముగా జేసిన. మహత్ = గొప్పవాఁడగు, గ్రహవీరున్ = గ్రహ శ్రేష్ఠుఁడగు రాహువునని చంద్ర. ఉగ్రసటలు - భయంకరుఁడైనవాని మోసములు అని రాజ శివునిజటలుఅని చంద్ర. సల్లీలన్ - యోగ్యమగు విలాసముచేత. తమిని - కామముచేత. పరపక్ష - శత్రు బలము యొక్క అని రాజ. సల్లీలన్ - నక్షత్రముల విలాసముచేత. తమిని - రాత్రియందు. అపరపక్ష-కృష్ణపక్షము యొక్క అని చంద్ర. అబలలపైన్ - బలములేని స్త్రీలమీఁద. ఓజపు - ఒజ్జవుఅనఁగా గొప్ప వాఁడవు.

సీ. ఉపరాగ వేళ నీ ♦ కృపలేని కల్వచెం
గట నిల్వఁ గన్నులఁ ♦ గప్పికొనదొ
విహిత కుహూ యోగ ♦ వివశత శరణొంద
సన్ముఖంబున నిన్నుఁ ♦ గ్రమ్ముకొనదొ
జలధరచ్ఛన్నత ♦ జడిసి నీసతు లడు
గులవ్రాల నఖర రీ ♦ తులమనుపదొ

దిన గండమునఁ గొంపు ♦ దియుఁ గావుమని వేఁడు
చోటఁ జల్లని చూపుఁ ♦ జూడలేదొ
గీ. వనిత యింకిట్టి సమయ మె ♦ వ్వరికి లేదు
నేటి యామని బుగ బుగ ♦ ల్నీకు సతమె
కాల మిటువలెనుండు నే ♦ కాలకంఠ
కంఠ గరళ కళంక రా ♦ కా శశాంక. 50

50. ఉపరాగవేళన్ = గ్రహణకాలమందు. కన్నులఁగప్పికొనదొ = కన్నులలోఁబెట్టుకొని రక్షింపలేదా కన్నులకు కలువలకును సామ్యముగనుక కన్నులతో సమానముగాఁ జేసికొన్నదని భావము. పై మూడుపాదములయందు నిట్లుగానే యూహింపవలెను. కుహూయోగ = నశించిన చంద్రకళగల అమావాస్యయొక్క సంబంధముచేతనైన నీసతులు = నీభార్యలయిన చుక్కలు. ఆమని బుగబుగల్ - వసంతఋతుసంబంధమైన పరిమళములు. సతమె యెల్లపుడు నుండునా. కాల ... కళంక. కాలకంఠ - శివునియొక్క. కంఠ - కంఠ మందయిన. గరళ - విషమువంటి కళంక - కళంకముగలవాఁడా,

మ. వరుస న్సారస వైరివైన నిను స
ర్వజ్ఞావతంసం బనం
దరమానే కుముదాప్తుఁడైన నిను స
న్మార్గస్థుఁ డీతం డనన్
సరసం బే విషజుండ వీ వమృత దా
నఖ్యాతుఁడన్సన్ విన
న్సరళంబౌనె తమోవిహారి యనినన్
ధర్మంబు దోషాకరా. 51

51. దోషకరా — పాపములకు స్థానమైనవాఁడా అనియు, రాత్రినిఁజేయు చంద్రుఁడాఅనియు. సారసవైరివి — సరసుల సమూహమునకు విరోధివనియు, పద్మవిరోధివనియును. సర్వ...

జ్ఞానవతంసంబు - సర్వము నెఱింగినవారిలో శ్రేష్ఠుఁడనియు, శివుని శిరోభూషణమనియు, కుముదప్రదుఁడు - (కుముత్ - కుత్సిత సంతోషము గలవారికి. ఆప్తుఁడు - ఇష్టుఁడు అని కలవల కిష్టుఁడనియు.) సన్మార్గస్థుఁడు - యోగ్యమార్గమందున్నవాఁడని, నక్షత్రమార్గమందున్నవాఁడనియును. విషజుండవు - గరళమందుఁబుట్టినవాఁడనియును, నీటియందుఁ బుట్టినవాఁడవనియును. తమోవిహారి- అజ్ఞానము చేత సంచరించువాఁడనియు. చీకటియందుఁ దిరుగువాఁడనియును.

శా. చంద్రా ! చంద్రకహాస నేచెదవయో
చంద్రాఖ్య నీ కేల నీ
చంద్రత్వంబునఁ బాంథకోటి తనువుల్
శైత్యంబునుం జెందెనో
సాంద్రామోదము నొందెనో తుదిఁ దలం
చం బాండు వర్ణంబు భో
గీంద్రాక్రాంతత శారదాభ్యుదయ మిం
దే పింత శౌర్యాప్తికిన్. 52

52. చంద్రకహాసన్ = కర్పూరమువంటి నవ్వుగల యవంతిని. చంద్రాఖ్య = కర్పూరమను సంజ్ఞ. పాంథ...జెందెనో = మార్గస్థులౌటచేత విరహులైనవారి శరీరములు బాధపడుచున్నవనుట. కర్పూరమువల్లనైతే శరీరములు చల్లఁబడును. సాంద్రా...నొందెనో = ఆనందమును నొందలేదనుట. కర్పూరమువల్లనైతే పరిమళము నొందును. పాండువర్ణంబు= తెలుపు, బొల్లియు. భోగీంద్రాక్రాంతత = పాముచేత ననఁగా రాహువుచేత నాక్రమించఁబడుట. భోగముగలవారిచేత స్వీకరించబడుట అని కర్పూరపక్షమందు. శారదాభ్యుదయము = శరత్కాల సంబంధమైన యభివృద్ధి. ఏడాకుల అనటి చెట్టుకలనఁ బుట్టుట. తెలుపు మొదలగు మూఁడుగుణములు నీకును గర్పూరమునకును తుల్యములనుట.. ఇందే = ఈ గుణములయందే. శౌర్యాప్తికి వింత. అనఁగా నీగుణములలో శౌర్యముండుట చిత్రమనితాత్పర్యము.

గీ. పాంథకోటి విపాటన ♦ పాటవమున
నీకు వలరాజునకు భేద ♦ నియతి గలదె
యొకువలరాజ పేర్కొన ♦ నొక్క తీరె
యాది వర్ణంబు నీ కింత ♦ యధికమగుట. 53

53. కువలరాజ - కలవరాజగు చంద్రుఁడా. వలరాజుకంటె గువలరాజుకు పేరుమొదట నొక కు అను నక్షర మెక్కువగాని తక్కినదంతయు సమానమేయని తాత్పర్యము.

క. తెలివ నపరాధ రహితం
గలకటఁ బెట్టెదవుభ్రమిగఁ ♦ గావచ్చు నరిం
దటఁ జాపఁ గొనవు నిన్నిం
దఱు చేతులచెడ్డ వాఁడ ♦ నరె పాండుకరా. 54

54. కలకటి=బాధ.పాండుకరా- తెల్లని కిరణములు గలవాఁడా యనియు, బొల్లిచేతుల వాఁడాయనియును. కనుకనే చేతులు చెడ్డవాఁడవరా.

ఉ. చక్కెర బొమ్మపైఁ గరము
సాచుట కొండలపిండి నీకు నీ .
వక్కట యుక్కటం గలుప
మన్నఁ గలంగవు తారఁ గొండెౘికాల్
దొక్కిన లీల శూలి తలఁ
దొక్కఁ దలంతురె యొల్లు చెడ్డవాఁ
డెక్కటి దేవి మిండఁడను
బెల్ల యథార్థము పాండురాంగకా. 55

55. కొండలపిండి = పంచదార బొమ్మకదా అని చెయ్యిదాపుట, కొండలు పిండిచేయఁ దలంచినట్లు కఠినమైనపని, ఉక్కటన్ = గర్వముచేత. పాండురాంగకా = తెల్లని శరీరముగలవాఁడా. బొల్లివాఁ

డా అనియు.కనుకనే మొత్సు చెడ్డవాఁడు. ఎక్కటి = ఒంటి గానుండు నట్టి. దేవి = పూజ్యస్త్రీకి. మిండఁడు = విటకాఁడు.

ఉ. మాత దరిద్రతా దమని
మామయుఁ జల్లని రాచ మిన్న నీ
తాత గభీరతా తనుఁడు
తండ్రియునుం బురుషోత్తముండు నీ
భ్రాత జగద్విధాత మధు
బాంధవ యీ తెగవారి నేరి నీ
రీతినిఁ బోల వైతి వొక
రి న్మకరీ సుకరీ కృత ధ్వజా. 56

56. మకరీసుకరీకృతధ్వజా = మొసలిచేత సులభమైచేయఁబడిన జెండాగలవాఁడా.

క. ఏరీతి నుదయము మందితో
సారస నాభోదరమున ♦ సర్వజ్ఞులకున్
మారుఁడ కుతికకు దిగ వం
భోరాశికి హాలహాలము ♦ బుట్టిన మాట్కిన్. 57

57. సర్వజ్ఞులకున్ = గొప్ప విద్వాంసులకైనను, కుతికకు దిగవు = గొంతుకఁబడెదవు, అనఁగా బాధించెదవు. హాలహాలము = విషము. అదియును. సర్వజ్ఞులకున్ = పూజ్యులైన సాంబమూర్తివారికి కంఠముదిగదు.

ఆ. కమల మథన వదన ♦ కళ సంచు నెంచవు
కమల మదనవ దన ♦ ఘ ప్రమథన
కమల వదనవద్య ♦ ఖర దృష్టి నాఁడేల
కమల వదన మదన ♦ కఠిన కదన. 58

58. కమలమథన = చంద్రునివంటి. వదన = ముఖముగల అవంతియొక్క, కళిగఁచుఁ = శోభయొక్కరీతిని. ఎంచవు = ఆలోచించవు. కమల = లక్ష్మి అనఁగా నీచిన్నది మాతల్లివంటిది. మదన = మన్మథుఁడా. కఠినకదనా = కఠినయుద్ధముగలవాఁడా. మదనవత్ = సంతోషముగల. అనఘ = దోషములేనివారిని. ప్రమథన-కలపివేయువాఁడా. కమలవత్ = వేడిగల సాంబమూర్తియొక్క. అనవద్య = దోషములేని. ఖర = తీక్ష్ణముగు, దృష్టిన్ = చూపుచేత. నాడు = అప్పుడు. అదనన్ = సమయమందు. ఏల కమలవు = ఎందుకుఁ గాలిపోవైతివి.

క. మదనా నీదాడికి మే
మదనా మదనాగయాన ♦ నలయింతురె మ
ర్మద నాళీకాంబకముల
మదనారత భక్తి శక్తి ♦ మదనా రదనా. 59

59. అదనా - తగుదుమా. మర్మద - మర్మస్థానములను గొట్టునట్టి. మదనారతభక్తిశక్తిన్ - మత్-నాయొక్క. అనారత - యెడతెగని. భక్తిశక్తిన్ - ఈశ్వరభక్తి సామర్థ్యముచేత. మదను - నీమత్తు. అరదనా - నశించదటోయి.

క. గంధవహా యీచంపక
గంధవహామణి గరంపఁ ♦ గాఁ దగునె మృగీ
సైంధవ హా! హుతవాహన
బాంధవ హారంబుఁ జూడఁ ♦ బాడియె యిచటన్. 60

60. చంప...మణిన్ - (చంపక - సంపెంగపువ్వువంటి గంధవహా - మక్కువగల స్త్రీలలో. మణిన్ - శ్రేష్ఠురాలగు నీచిన్నదానిని) మృగీసైంధవ - లేడిగుఱ్ఱము గలవాఁడా. హా - అయ్యో. హుతవాహనబాంధవ - అగ్నికి బంధువైనవాఁడా. హారంబుఁ - హరించుటను.

క. పవమాన యిందుఁ నీ తల
పవమానప్రదము యన ద ♦ లంచును దయఁ జూ

పవ మానవ చరితా రై
పవ మానప్రహృతిగాదు ♦ పవ మానవనా. 61

61. నీతలపు = నీయూహ. అవమానప్రదమ = అవమాన మిచ్చునదే. ఆనద లంచున్=శక్తిలేనివారని, దయఁజూపవు, ఆమానవ చరితా = రాక్షసకృత్యముగలవాఁడా. రై పవ = శత్రుసంబంధమైన. మానప్రహృతిగాదు = గర్వమును హరించుట గాదు. పవ = విరోధము. మానవనా = మానుకోవయ్యా.

శా. ప్రాణి శ్రేణి హరింపఁజూచిన జగ
త్ప్రాణంబవౌదే జగ
త్ప్రాణ క్రీడఁ జలించు నే భువనముల్
బల్మారు శ్రీకంధరా
క్షీణ క్షోభ ఘటిల్లు నే ప్రసవముల్
గేడించు నే సూనవ
త్తూణస్యందన యాత్మ హత్యయు గురు
ద్రోహంబు నీకేటికిన్. 62

62. నీవు ప్రాణులఁ జంపఁ జూచితివా. నీవు జగత్ప్రాణ మవుగదా అందువల్ల ఆత్మహత్య వచ్చును. జగత్ప్రాణక్రీడన్ = లోకముల ప్రాణములతో నాటుకొనుటచేత. అనఁగా సంహరించుటచేత, లోకములు చలించునుగదా = లోకస్వరూపుఁడైన శివునికి క్షోభగల్గును గదా. మఱియు. సూనవత్ = పువ్వులుగల. తూణ = అంబులపొదిగల మన్మథునికి స్యందన = రథమైనవాఁడా. ప్రసవముల్ గేడించు నే = పువ్వులు రాలునేగదా. శివునికిని మన్మథునికిని బాధ కలిగించుటచేత గురుద్రోహము.

క. ఇందిందిర వనమందిర
యిందిందిరనందనుండ ♦ యేలిన యెడ నీ

మందిం దిరమై తేనియ
మం డిందు రహింతు ననుచు ♦ మద మేమిటికిన్. 63

63. వనమందిర = అడవి యిల్లుగాఁగల. ఇందిందిర = తుమ్మెదా. ఇందుక్ = ఇక్కడ. ఇందిర నందనుండ = మన్మథుఁడే. ఏలినయెడన్ = రక్షించినట్లయితే. ఈమందిన్ = ఈజనులను. తిరమై = స్థిరపడి. తేనియమందు = తేనెయనెడు మత్తుమందు. ఇందున్ = ఈ జనులయందు. రహింతు ననుచున్ = వృద్ధిజేసెదనని. మద మేమిటికిన్ = గర్వమెందుకు. మన్మథుఁడు రక్షించెనా నీవేమి చేయఁగలవని తాత్పర్యము.

క. పదమా మొరయిక చెలియా
పద మాటికి నీకు బ్రహ్మ ♦ పదమా నలినీ
పద మానిని యే డ్పా హరి
పదమా నే డింతయేల ♦ పద షట్పదమా. 64

64. మొరయిక = అరచుట. పదమా = పాటా. లేక యిదే ఉద్యోగమా. చెలియొక్క ఆపద నీకు బ్రహ్మపదమా. అనఁగా బ్రహ్మ స్థానము దొరకడమువంటిదా. నలినీపద = తామరపొద నివాసముగల దానా. మానినియొక్క యేడ్పు. ఆ హరిపదమా = వైకుంఠమా. నేడు. ఇంతియేల = ఇంత గొడవయెందుకు. పద = అవతలికి నడువు.

క. శుకమా చంచూజిత కిం
శుకమా మోహీకృతైక ♦ శుక హే మాభాం
శుకమా పరిపూర్ణ సుధాం
శుకమానిత వదన యార్తి ♦ సొంపే నీకున్. 65

65. చంచూజితకింశుకమా = ముక్కుచేత జయింపఁబడిన మోదుగమొగ్గగలదానా. మోహీకృత = మోహముగలవాఁడై చేయఁబడిన. ఏక = ముఖ్యుఁడగు. శుక = శ్రీశుకులుఁగలదానా. హేమ = బంగారమువంటి. ఆభ = శోభగల. అంశుక = కిరణములుగలదానా. పరిపూర్ణసుధాంశుక = పూర్ణచంద్రునివలె, మానిత = గౌరవించఁబడిన.

వదన = ముఖముగల మా అవంతియొక్క. ఆర్తి = పీడ. సొంపే = మంచిదా.

ఉ. చక్కెరవిల్తు పక్కెరల
జక్కిగటంచును వెక్కి వెక్కి నే
డెక్కుడు మాటలం బదరె
దింతియె కాని యవారి యానపా
ల్చక్కెరఁ బెట్టి రాము కతఁ
జక్కగ నేర్పుచుఁ బెంచినట్టి మా
యక్కను జూడవైతివిగ
దా ప్రమదాళి నిగూఢ కీరమా. 66

66. పక్కెరలజక్కి - కవచముగలగుఱ్ఱము. అవారి - ఆనందముగా. ఆనపాల్ - చిక్కగాఁ గాచిన పాలు. అక్కను - అవంతిని. ప్రమదాళి - మదపంక్తిచేత. నిగూఢ - కప్పఁబడిన దానా.

మ. వనవాసంబు ఫలింపలేదొ ద్విజభా
వంబూనలేదో రతీం
ద్రుని వయ్యాళినిఁ బెంపలేదొ మదియం
దుక్ రామ నామామృతా
ప్త నవానందమునందలేదొకొ శుక
త్వం బొందుఁబోయెన్ సహిం
పని పల్కేటికి నీకు మౌనము వహిం
పన్ భారమా కీరమా. 67

67. ఈ పద్యమందు చిలుకపక్షు మొక యర్థమును, శ్రీశుకులవారిపక్షు మొక యర్థమును గలవు. వనవాసంబు రెండర్థములయందు సమము. ద్విజభావంబు - పక్షిత్వము, బ్రాహ్మణత్వమును. రతీంద్రుని

వయ్యాళిని = మన్మథ విహారమును. పెంపలేదో = వృద్ధిజేయలేదా అనియును, పోఁగొట్టలేదా అనియును. రామనామ = రామ అను పేరు, రామమంత్రమనియును. శుకత్వంబు = చిలుకయాట. శిశుకులాట మానమువహింపన్ = మాటాడకుండుట. మునిత్వమునొందుట యనియును.

వ. అనిపలికి చిలుకలకొలుకు లపరిమిత పరితాపంబునం
గుందుకుంద దళన యుపదశ దశావశంవదయైన విశం
కట పటీర పన్నీర నీహార పూర కర్పూర కల్హార
దళంబులం జెంగావి చలువం జలువఁ గావింప నచ్చె
లువ కొంతకొంతదెలసె నంతఁ బ్రభాత సమయంబగు
టయు నవంతీ సీమంతినిం గూర్చి బాలచంద్రిక
యిట్లనియె 68

68. ఉపదశ = తొమ్మిదవదైన. దశా = మన్మథావస్థకు అనఁగా మూర్ఛకు. వశంవద = స్వాధీనురాలు. చెంగావి చలువన్ = ఎఱ్ఱబట్టచేత.

ఉ. జాగరమాయెనమ్మ మన
సన్నుతగాత్రికి నిన్న రాత్రియో
హోజాగరమాయెనమ్మ చెలి
కోగిర మింతి లలాటపట్టికన్
నాగరమాయెనమ్మ మృగ
నాభిక పట్టె లతాంగి యశ్రువుల్
సాగరమాయెనమ్మ యని
జాలిఁ గలంగెదరమ్మ నీ సఖుల్. 69

66. ఓగిరము = అన్నము. గరము = విషము, నాభిక = కస్తూరి పట్టె - పట్టు. నాగరము - సొంటి. సొంటి పట్టువలె మండుననుట. సాగరము - సముద్రము.

ఉ. తూర్పదె తెల్లనై మెఱుపు
తోఁ బొలిచెన్ రవిదోఁచెఁ గ్రొవ్వెదల్
చేర్పరదేమి ధౌత ముఖ
సీమలఁ గ్రొన్నెల వంక నామముల్
దీర్పరదేమి చన్నుగవ
దిన్నెలఁ జెన్నలరార వీఁశియల్
జార్పరదేమి యంచుఁ బలు
తప్పఁ దలంచుఁగదే తలోదరీ. 70

70. క్రొవ్వెదల్ - కొప్పులు. నామముల్-బొట్లు, సూర్యుడు తలంచును.

క. అమ్మా శీతల జలములు
గొమ్మా ముఖమార్జమున ♦ కున్ లేలెమ్మా
రమ్మా యనుచుం బిలచెద
రిమ్మానిను లింత చింత ♦ యేల కృశాంగీ. 71

చ. వలచినవారు లేరో మగు
వల్ మగవారికి వార లింతికి
న్వలచెడిచోటు లేదో మఱి
వారలు గూడఁగఁజూడలేదో సొం
పౌలయ వియోగ తాపమును
యోగ వికాస మమూస పున్నమల్
చిలుకలకొల్కి యుల్కి మదిఁ
జింతిల నేటికి మాటిమాటికిన్. 72

క. తెం పరసి పర శితాస్త్ర ప
రంపర వర సాంపరాయ ♦ రతుఁడై నిన్నుం

బెంపరలాడ మనోజున
కింపరఁగా నొంపుటెంత ♦ పృథ్వీకాంతున్, 73

73. తెంపు - తెగువ. సాంపరాయ రతుఁడు = యుద్ధమందాసక్తుఁడు. వెంపరలాడన్ - కలిపివేయఁగా. ఇంపరఁగాన్ - సంతోషము పోవునట్లుగా. నొంపుట = బాధించుట.

క. కావున భూమీధవునకు
నీవిధ మెఱిఁగించి ♦ యెల్లి నేఁటనె తేనా
యీవేల వగలఁ బొగిలెదు
నావంటి ప్రియాళి గలుఁగ ♦ నాళీకముఖీ. 74

74. ప్రియాళి - ఇష్టురాలగు చెలికత్తె. నాళీముఖీ. పద్మవదనా. నేటనె తేనా=నేడెతోసికొనిగాతేనా.

క. అని యూరడిలఁ బలికి కలి
కినిఁ జెలులకు నప్పు డప్ప ♦ గించి తుహిన జీ
వన జని కామన ధునికా
ఘన వని కావనికిఁ జని పి ♦ కధ్వని వినుచున్. 75

75. తుహినజీవన - మంచునీటివల్ల జని-పుట్టువుగల, కామన-కామమును గలిగించునట్టి, ధునికా - నదులచేత, ఘన - గొప్పదియగు. వనికా - వనముయొక్క, అవనికిన్ - భూమికి.

ఉ. వాచవులీఁ గడంగి నలు
వంపులఁ దుంపురు లీను తేనెఁ జె
ల్వొ చలివాఁకచే వనపు
టాకునఁ గాంతులఁ బొల్చి పూచి పె
ల్లేచిన గుజ్జుమావి కడ
నెల్లెడ నీడలు గానవచ్చు తే

రాచ మెఱుంగుఁ దాఁజగతిఁ
గ్రమ్మిన కమ్మని తమ్మి పాన్పునన్. 76

76. చలివాఁకచేన్ = చల్లని కాలువచేత. వనపుటాకునన్=వన ముతొక్కటి ఆకులచేత. తేరాచ మెఱుంగు దాఁజగతిన్ = తేతనైన అనఁగా వెంకిచాయలేని తళతళగల చంద్రకాంత శిలల అరుగునందు. కమ్మని= పరిమళించుచున్న.

చ. జిలుగు మృణాళ తంతు కృత
చేలముతోఁ జిగురాకు టోపితో
నోలయ మెఱుంగు కప్పురపు
టుండల యొంటుల జంటతో విని
స్తుల బిసఖండ హారముల
తో జిగిచందువ తాళితో పసల్
దొలుకు సరోజ పాదుకల
తో గలితోన్నతిఁ బొల్చు భూపతిన్. 77

77. జిలుగు = సన్నమైన. ఒంటులజంట = చౌకట్లజోడు. విని స్తుల = సామ్యములేని. చందువ=వెన్నెలవంటి, తాళి=పతకము. తొలుకు=వ్యాపించుచున్న.

సీ. పుష్పాదు లష్టక ♦ పోలమెండకు నిండి
భానుబింబాచ్ఛ ద ♦ ర్పణ మొసర్ప
విరి తేనె దోఁగిన ♦ చరణంబు గండుక్రొం
జెమ టందు మరునిచేఁ ♦ జిగురుఁ జిమ్మఁ
బన్నీరపూర మి ♦ ళన్నేత్ర యుగళంబు
పదనిచ్చు మదను నం ♦ బకముఁ బగట

ఘనసార తనువు ను ♦ ప్పునఁ గ్రాచి వైచిన
    శ్రీకన త్కనక శ ♦ లాకఁ జెనకఁ
గీ. జందన కరంబులు విభాసి ♦ కుంద హిమ స
మన్వితపుఁ దమ్మి న గనున్న ♦ మగధ నృపతిఁ
జక్కఁగాఁ గాంచి నాచేతఁ ♦ జిక్కె ననుచు
నక్కసలయోష్ఠి చక్రేశు ♦ చక్కి కరిగి. 78

78. ఎండకునిండు=ఎండచేతనిండి. చేఁజిగురున్=చేతియొక్క నాయుధముగానున్న చిగురును, పదనిచ్చు=పదునెక్కిన, అంబకమున్=బాణమును. పగటన్=ప్రకటింపఁగా. ఘనసారతనువు=కర్పూరముఁబూసిన శరీరము. శ్రీకనత్ = శోభచేతఁబ్రకాశించుచున్న. కనకశలాకన్ = బంగారు కణికను. చందన కరంబులు=గంధముఁబూసినచేతులు.

శా. పంచే షూగ్ర జయాంక కంకణ రణ
త్పాదాందు కాగ్ర చ్ఛిదా
చంచ చ్ఛాతన చుంచు చంచు హృత మో
చం బంచ వర్ణ చ్ఛదో
దంచ ద్రత్నమయీ భవ ద్భవన రా
మాఖ్యా సమాఖ్యాత్రి వై
రించాంభోజ ముఖీ శుకీజ నొక కీ
రిం గేలఁ గీలింపుచున్. 79

79. పంచేషూ... మోచన్ = పంచేషు = మన్మథునియొక్క. ఉగ్రజయ= భయంకరమైనజయమునకు. అంక=చిహ్నములైన. కంకణ=కడియములచేత. రణత్=ధ్వనించుచున్న. పాదాందుకా=కాలిగొలుసులయొక్క. అగ్ర=చివరలయొక్క. ఛిదా=కొరుకుటచేత. చంచత్=కదలుచున్న. శాతనచుంచు=వాడితోఁగూడిన. చంచు=ముక్కుచేత. హృత=హరింపఁబడుచున్న అనఁగా దినఁబడుచున్న. మోచన్=అరటి పండు

గల.) పంచ...భవన్=పంచవర్ణ=అయిదురంగులుగల. ఛద=ఱెక్కల చేతను. ఉదంచత్=ఒప్పుచున్న. రత్నమయీభవత్=రత్నవికారమైవదౌచున్న. భవన = గృహముగల. రామాఖ్యాసమాఖ్యాతిరిన్=రామనామమును బలుకుచున్న. వైరించాం...శుకీజన్ =వైరించాంభోజముఖీ=సరస్వతియొక్క. శుకీజన్=ఆడుచిలుకవలనఁబుట్టిన. కీరిన్=ఆడుచిలుకను.

క. ఇందుముఖి చింద నొరపు
"ల్వందేవాల్మీకికోకి ♦ లమ్మ"ను నవ మా
కంద మకరంద బృందము
గ్రందుకొనం బలుకు చిలుకఁ ♦ గానుక యిడుచున్. 80

80. నవ...బృందము - నవ - క్రొత్తదియగు. మాకంద - మామిడిచెట్లయొక్క. మకరంద - పూదేనెలయొక్క. బృందము - సమూహము. ఒరపుల్ చిందన్ - శోభలువ్యాపించఁగా.

క. కెంజూపింతట విడుమం
చుం జిరితో దొరకు శరణుఁ ♦ జొచ్చిన ముకుళ
త్కంజాతము బలె రంజిల
నంజలి ఫాలమునఁ జేర్చి ♦ యల్లనఁ బల్కెన్. 81

81. కెంజూపు=ఎఱ్ఱనిచూపు కోపదృష్టిననుట. చిరితోన్=చిలుకతోఁగూడ. ముకుళత్ = ముణిఁగియున్న. అల్లనన్ = మెల్లగా.

క. విన్నపమేమున్నది చెలి
నిన్నటి వావేళ నిచట ♦ నిన్నటు తుదఁ గ
న్గొన్నది మొదలొదవిన దయ
కన్నది విన్నదియుఁగాదు ♦ గామగధ నృపా. 82

82. నిన్నటివావేళన్ = నిన్నటిపొద్దుట. నిన్ను. అటు=ఆప్రకారముగా. తుదన్ = చిగురువరకు, దయ = కరుణరసము అనఁగా విచారము.

ఉ. హారముఁద్రోచి నిష్కుటవి
హారమునైచి పరిమళైక నీ
హారముమాని గానపరి
హారముఁబూని ప్రియోక్తి సిద్ధయా
హారముడించి కూర్మివ్యవ
హారముఁద్రెంచి కృశించె నయ్యవం
తీ రమణీలలామ యిటు
నిన్నుఁ గనుంగొను నాఁట నుండియున్. 83

83. నిష్కుట = ఇంటిపెరటితోటయందలి. విహారమున్ = క్రీడను. పరిమళైక = పరిమళము ముఖ్యముగాఁగల. నీహారమున్ = మంచును అనఁగా పన్నీటిని.

మ. అలివేణీ పరిపూర్ణచంద్రవదనా
యంభోజపత్త్రాక్షి చి
ల్కలకోల్కి కలకంఠకంఠి సుమనో
గాత్రి ప్రవాళాంఘ్రియో
కలహంసీ మృదుయానయంచుఁ జెలి వ
ల్కం గల్కి యుల్కున్ లతా
లలితాంగి విరహ వ్యథా కథనముల్
వాక్రువ్వ మాబోఁటులే. 84

84. ఇక్కడ సంబోధనములయందలి యుపమానవస్తువులైన తుమ్మెదలు, చంద్రుఁడు, పద్మము, చిలుకలు, కోవెల, పువ్వులు, చిగుళ్ళు, హంసయును మన్మథోద్రేకముగలిగించునవి యాటచేత వానిని వినుటకు సహించఁజాలదని తాత్పర్యము.

సీ. పలికించదు విపంచిఁ ♦ బంచి వైచిన రీతి
సతత ప్రవాళ సం ♦ స్మరణ మొదవ

శ్రుతి షడ్జ పంచమో ♦ న్నతిఁగూడి పాడదు
దండియ శిఖి పిక ♦ ధ్వనులఁ బెనుప
నాటక సందర్భ ♦ నమును జొదదు తదీ
యాంకంబులేయంచ ♦ హావణుఁ దెలుప
భాగవత పురాణ ♦ భణితికిఁ జెవి యీదు
శుకముఖోద్గత వచ ♦ స్ఫురణ మెసఁగ

గీ. బద్మరాగంబు వలయముల్ ♦ పాణిఁ దొడదు
హాటకప్రసవాంబరం ♦ బన్నఁ జూడ
దేమనఁగవచ్చు నయ్యా య ♦ యిందువదన
హృదయ వేదన సుదతీ స ♦ ముదయ మదన. 85

85. పంచిపైచినరీతిన్ = ఎవరికోఁ యిచ్చివేసినట్లుగా, వీణ కట్టును జెప్పు ప్రివాళిశబ్దము చిగుళ్లనుగూడఁ జెప్పుటచేతఁ జిగుళ్లు జ్ఞప్తికి వచ్చునుగావునఁ గామోద్రేకము గల్గును. షడ్జ పంచమస్వరముల వలన వానినిఁ బల్కునట్టి నెమిళ్ళను గోయిలలును జ్ఞప్తికి వచ్చును. దండియ = వీణకట్టు. నాటకాంకములుజూడఁగా గజ్జెలచప్పుడువలెఁ బలుకునట్టి హంసలు జ్ఞప్తికివచ్చును. హావణు = ఒప్పిదము. భాగవత మంతయు శ్రీశుకవాక్యములౌటచేత శుకశబ్దమున కర్థమగు చిలుకలు జ్ఞప్తికివచ్చును. పద్మరాగమువల్లఁ బద్మములు జ్ఞప్తికివచ్చును. తొడదు = ధరించదు. హాటకప్రసవ = బంగారుపువ్వులుగల. అంబరము = వస్త్రము ఇందులోఁ బువ్వులు జ్ఞప్తికివచ్చును.

సీ. ముకుర చారు కపోల ♦ చికురమంచుం జుమీ
ఘనుల విరోధంబు ♦ గాద్పు గనుట
లసన వతీ మణి ♦ హాసన మంచుం జుమీ
చైత్రిందు జాతికి ♦ శత్రుఁ డగుట

మదన బాణ కటాక్ష ♦ వదనమంచుం జుమీ
తమ్మికి రేరాజు ♦ దాయ యగుట
క్షుధర పయోధర ♦ యధరమంచుం జుమీ
తలిరుఁ గోయిల చించఁ ♦ దలఁచు చెల్లఁ
గీ. గన్నులను గల్కి వలిగుబ్బ ♦ చన్నులని సు
మీ చిలుకదాడీమ నశించఁ ♦ జూచుచెంచు
ద్వి భుజ గజ రాజ గ్రీష్మార్క ♦ తేజ సకల
దక్ష రామాంక సంకుమ ♦ ద ద్రవాంక. 86

86. ఘనులు = మేఘములు, గొప్పవారును. లసనవతీ = విలాసములుగల స్త్రీలలోపల, జాతికిన్ = కులమునకు, జాజితీగకును, దాడిమన్ = దానిమ్మపండును కన్నులన్ అనునది చూచుటఅను దానితో సంబంధించును. ద్విభుజ గజరాజా = రెండుచేతులుగల గజశ్రేష్ఠుడైనవాఁడా. రామాంక = మనోహరమగు చిహ్నము గలవాఁడా

క. ఎక్కడి నలకూబర సురు
లెక్కడి రతికాంతుఁ ♦ డింక ♦ నేడ వసంతుఁ
డెక్కడి చుక్కలదొర యని
చక్కని యొక్కన్నె నిన్ను ♦ సన్నుతి సేయున్. 87

87. నలకూబరుఁడు=కుబేరునికొడుకు. సురులు=దేవతలు.

ఉ. మాళవదేశనాథుఁడు ర
మా ధవ బోధ సనాథుఁ డగ్రనే
పాళి సరత్న కంకణ వి
భాసుర సేవక హస్త దర్పణం
బోలి నిజాంకపీఠమున
నొక్కెడ డించని ధన్య కన్య నీ

మేలుదిగానఁ బూనఁదర
మే పరమేష్ఠికి నిన్ను సన్నుతుల్. 88

క. కంటికిఁ బ్రియమంటక మన
మంటునె యొకపాటి పాట ♦ లామోద మయిన్
వింటి నినువంటి దొరకిటు
వంటిది యని పొగడ నేల ♦ బాల నృపాలా. 89

89. సామాన్యస్త్రీలయందు చూపునకిష్టముగాక మనస్సు నిల చునా నీవంటి రాజులు. ఇది లోకములో వినియున్నాను. అయితే ఆచిన్నదానియందు నీమనస్సు నిలచియుండఁగా నాచిన్నది యిటు వంటిసౌందర్యముకలదని చెప్పనెందుకు.

ఉ. లంచముఁ బట్టుసంచల బ
లంగముచే నడలంగ బంగరుం
గొంచెముగాని మేని తళు
కు ల్బెళుకుల్ బచరించుఁ జూపులు
న్మించులఁ గుంచు మోము రజ
నీవిటు గుప్పునఁ దప్పఁ జొపునున్
సంచపు రేకు రేకుమడ
చ్చం గను నంగన నిక్కుచెక్కులున్. 90

90. బలంగముచేన్=సమూహముచేత. నడ లంగ=నడలు=నడకల యొక్క. అంగ=చాచివేసినయడుగు. సంచపురేకున్=బంగారపురేకును. రేకుమడచన్=అణఁగఁగొట్టుటకు.

ఉ. వెన్నెలవన్నెలాడి సెల
వి న్నెలకొల్పెడు నవ్వుఁ బువ్వుచాల్
క్రొన్నెల కున్న లాగునఁ ద
ళుక్కను నిక్కిన యన్ను నెన్నొసల్

వెన్నెల మన్నెలందమును
బేర్కొను బిత్తరిమోము దమ్మియున్
మిన్నెలమి న్నెలంత తల
మిన్న మిటారపు కౌను దీగయున్. 91

91. సెలవిన్=పెదవిప్రక్కయందు. నవ్వుఁబువ్వచాల్=పువ్వు వంటినవ్వుయొక్క పఙ్క్తి. క్రొన్నెల కన్నె=బాల చంద్రుఁడు. వెన్నెల మన్నెల=అనేక పూర్ణచంద్రులయొక్క. ఎలమిన్=శోభచేత. మిటారపు=చాలచక్కమగల.

ఉ. కమ్మకదంబ మేల చెలిఁ
గౌఁగిఁట గూర్చినఁ జాలు మించుట
ద్దమ్మును జూడ నేల యల
తన్వి కపోలమె చాలుఁ గప్పురం
బిమ్మననేల పీడెమున
కింతి నవాధర మానినంతఁ జా
లెమ్మననేల వీణ సుద
తీమణి పల్కినఁ జాలు భూవరా. 92

92. కదంబము=అనేకపరిమళద్రవ్యములుకలిపినముద్ద.

సీ. ఇటులుండవలదా చె ♦ లీ నెరుల్ హరిమణుల్
దెచ్చి కమ్మచ్చునఁ ♦ దిగిచి నటుల
ఇటులుండవలదా చె ♦ లీసోగ వగచూపు
మెఱుఁగువెన్నెలరేకు ♦ చఱచి నటుల
ఇటులుండవలదా చె ♦ లీసోయగపు మొగం
బేణాంకుఁ జిగిలి సే ♦ యించి నటుల

ఇటులుండవలదా చె ♦ లీ గుబ్బలెడ గాని
మలదోయినున్న గా ♦ మలచినటుల
గీ. ఆహాహా యిటులుండవలదా యొ ♦ యారి తొడలు
పద్మకరములు తరుమణిఁ ♦ బట్టి నటుల
నంచు మొక్కి నుతించుఁగా ♦ కతివఁ గన్న
నంగభవుఁడోపఁ డవ్వల ♦ నడు గిడంగ. 93

93 కమ్మచ్చునఁ = బంగారము తీగఁదీయునట్టి సన్నతొలలు గల యినుపకమ్మియందు, రేకు చరచినట్టు = రేకు వేసినట్టు. చికిలి = మెఱుఁగు. మలదోయి = రెండుపర్వతములు. మలచినట్లు = చెక్కినట్లు. పద్మకరములు = ఏనుఁగుతుండములు. తరుమణి = కట్టెలకు మెరకపల్లములు దిద్దు యంత్రము.

సీ. చపలానుభవమె కా ♦ కిపుడు సాటియె యంబు
దంబు విష్ణుపదంబు ♦ దండఁగన్నఁ
బద బలమేకాక ♦ భ్రమరంబు సమమౌనె
కృష్ణాబ్జ సాంగత్య ♦ మెనసియున్న
ననిశంబు విషమన్న ♦ మగుటగాకెనయె శై
వల మల శూలిత్రో ♦ నలరియున్న
వక్రగతియెకాక ♦ చక్రితా నీడౌనె
తాపసాశ్రయ శిఖ ♦ దండమున్న
గీ. రసము విడువక కడచూపు ♦ లొనఁగి చంప
కాన్వితంబయి భానుమో ♦ హాకర మగుచుఁ
జిక్కు విడచి జిగి విడక ♦ స్నేహ మూనఁ
దగి కొమరు డించకుండు బి ♦ త్తరి నెరులకుం 94

94 చపలానుభవము = చంచలమైన అనుభవము, మెఱుపు యొక్క అనుభవమును. విష్ణుపదంబు = ఆకాశము. విష్ణుస్థానమును.

పదబలము = స్థానబలము. కాళ్ళబలము. అనఁగా నారుకాళ్లుఁగలవనియును. కృష్ణాబ్జ = నల్లగలువయొక్క, కృష్ణమూర్తియొక్క. అని ధ్వని. విషము = కాలకూటము, నీరును, శూలితోన్ = త్రిశూలిగడ్డితో. శివునితోననియు. వక్రగతి=వంకరచేష్ట, వంకరనడకయు, చక్రి= పాము తాపసాశ్రియ = తపశ్శాలుల కాధారభూతుఁడైన శివునియొక్క. శిఖదండక్ = సిగదగ్గరను. మహాతపశ్శాలి దగ్గరనని ధ్వని. రసమున్= శృంగారరసమును. మేఘమైతే. రసము = నీటినివిడుచును. కడచూపులాసఁగి చూడఁదగినదై, ఆకాశమైతే కనఁబడదు. చంపకాన్వితంబు= సంపెంగపువ్వులతోఁ గూడినది. తుమ్మెదలైతే అట్లుగావు. భానుమోహాకరము = కాంతులచేతఁ గామమును బుట్టించునది, నల్లగలువైతే. భాను = సూర్యునికి మోహాకరముగాదు. చిక్కువిడచి, నాచైతే అట్లుగాదు. జిగివిడక = శోభవదలక, గడ్డియైతే కొన్నాళ్ళకు శోభ తగ్గిపోవును. స్నేహమానఁదగి = చమురు నొందఁదగి, పామైతే. స్నేహము = మైత్రిచేయఁదగినదిగాదు. కోమరు డించక = కోమలత్వము వదలక. శివునిశిఖయైనతే అట్లుగాదు.

చ. కలికి మొగంబుసాటిఁ గనఁ
గంజము పుష్పొడి మంటఁబో వన
స్థలమున నిల్చి చక్రగతి
సంభ్రమిత భ్రమ రాక్షదామ మిం
పొలయ మరు చ్చల ద్దశజ
వోష్మత వే తపమాచరించియున్
బలిమి ముడింగి హాస దశ
పారము ముట్టక భంగ మొందెడిన్ 95

95 వనస్థలమునన్ = అరణ్యప్రదేశమందు, నీటియందును. చక్రగతి = గుండ్రముగాఁ దిరుగుటచేత. సంభ్రమిత = తిరుగుచున్న. హాసదశ = నవ్వుయొక్క అవస్థ. అనఁగా నందరిచేత నవ్వఁబడుట, వికసించుట.

గీ. తమకు భవనంబులీరెంటి ♦ దయ దలంపు
మని శ్రుతి శ్రీలు ముఖ చంద్రు ♦ నడుగులను.
వైచు నెత్తమ్ములా కొమ్మ ♦ లోచనమ్ము
నతఁడు తలనిడ్డకరము సు ♦ మ్మనిన చూపు 96

96 శ్రీలు = శ్రీకారములు, లక్ష్ములును. తమకు భవనమ్ములు = లక్ష్ములకు పద్మములు, గృహము, తలనిడ్డ = శరణుఁ జొచ్చినవారిని భయము లేదని శిరస్సుపైఁ జేయియుంచుట ప్రసిద్ధము.

క. శ్రుతి నుల్లంఘించుట ము
ఖ్యత కెల్లం గొదవ యండ్రు ♦ గద మర్యాదా
హృతి చుంచువు లతి చంచల
గతులట్లుంచుం జలించుఁ ♦ గామిని కన్నుల్ 97

97. శ్రుతిన్ = వేదమును, చెవినియనియు ముఖ్యత=ప్రాధాన్యము, ముఖమందనుట, చెవిదాటిపోతే ముఖముమీఁద నుండుట కలుగదు. అతిచంచలగతులు = మనచంచల వ్యాపారములు. మర్యాదాహృతిచుంచువులు = హద్దుయొక్క హరించడముతోఁ గూడినవి.

క. మాధుర్య మార్దవంబుల
సాధింపన్ యువతి వచన ♦ సఖ్యంబున కా
రాధింపఁ జేరినట్టి గు
ణాధిక మణి సుమ్ము రమణి ♦ యధరం బధిపా. 98

ఉ. రామపయోధరంబు లదె
రా తనపై ఘనమయ్యెనంచుఁ దా
వేమరు వేరెరూపుచుఁ బ్ర
వీణత గ్రిందొనరింప మేమను

ద్దామత నుండియుం గను స్వ
తంత్రముగా నఖ వజ్ర ఘాతమున్
గ్రామము లెంత వింతలయి
న న్మరి కర్మము లెంత వింతలే. 99

99. పయోధరంబులు,-స్తనములు మేఘములును. అదెరా-ఆశ్చర్యము. ఘనము = గొప్పది, మేఘమును. మేరువు = మేరుపర్వతము. వేరెరూపున్ = హారమందలి మేరువుపూసయొక్క రూపముచేతను. ఉద్దామత్ = అతిశయనుచేత, ఉత్ = అతిశయమైన. దామతన్ = ముత్యాలమాలికయాటచేతననియును. నఖవజ్రఘాతమునన్ = స్తనములయందు నఖక్షతము లుంచునప్పుడు హారమునకు దగులుననుట. పొరుగూరు వెళ్ళినను తనకర్మతప్పదు.

క. ఇంపువిరుల్ గుణహితముల్
తెంపున సరసిజ శరుఁడు శి ♦లీముఖములకున్
సొంపిది గాదని విడిచిన
సంపెఁగ సరియగుటయెట్లు ♦ సఖి మేనునకున్. 100

100. గుణహితముల్ = పరిమళముచేత నిష్టములు, నారికి ఇష్టమైనవి. తెంపునన్ = సాహసముచేత, తెగిపోవడము చేతననియును. శిలీముఖములకున్ = తుమ్మెదలకు. బాణములకును. ఇది = ఈ తెగిపోయిననారి, ఈ సంపెంగపువ్వును.

చ. కలువలయొప్పు నీలముల
కప్పు చకోరపు ఖంజరీటపుఁ
గొలములసొంపు త్రేటి జిగి
గుంపును యావన శిల్పి మార్చి వ
ర్తుల కుచదృష్టియొత్తఁ గర
తూలిక బాటిరుగుబ్బ సంది యుం

దూలఁ బడి నాభిపై దిగియె
నో యనఁ జెల్వారునారు దెల్వఁగున్. 101

101. కప్పు = నలుపు. ఖంజరీటము=కాటుకపిట్ట. ఒత్తన్ = వ్రాయగా. తూలిక = చిత్తరువువ్రాయు కలము. యౌవనశిల్పి = యౌవనమనునట్టి మేస్త్రివాఁడు. బొట్టు = రంగుచినుకు. సంది = మధ్యభాగము.

క. చనుగొండ టెంకి గల యౌ
వన మదకరి యూరు కదళి ♦ వట్టుకుఁ జనునో
యని నిగళము వెనుబడఁ ద్రో
క్కినఁ గర్తక నూఁగారుతో స ♦ ఖీ నాభి నృపా. 102

102. టెంకి = నివాసము. నిగళము = సంకిలి. వెనుబడిన్ = వెనుకనుండునట్లుగా. త్రొక్కిన = త్రవ్విన. నూగారుతోఁగూడిననాభి సంకిలితోఁ గూడిన గొయ్యివలె నుండుననుట.

క. ఒసపరి యడుగుల కెనయన
వసమా నానాట మొదటి ♦ వర్ణము దొలఁగం
గిసలయము పసరు చూపఁగ
నస దనవల దపుడు తెలియ ♦ నాకులపాటుఁ. 103

103. ఒసపరి = సుందరి. వసమా = తరమా. మొదటివర్ణము= ఎఱుపు. కిసలయశబ్దములో మొదటియక్షరము పోఁగా. సలయము = అణఁగిపోటుతోఁ గూడినది, పసరు=పసరురంగు, హీనవర్ణమును. అసదు= తక్కువ, ఆకులపాటు = వ్యాకులపడుట, ఆకులయొక్క రీతి.

క. చిత్తరువున వ్రాయఁగ రాఁ
దత్తరుణి కనత్తనూ మ ♦ హోత్తర కుచముల్
ముత్తరులు నెరులు మఱియుం
జిత్తరులో చిత్తజన్మ ♦ చెలువయ తక్కన్. 104

క. రెండవ రతి సతి సుమ కో
దండుని మూఁడవ భుజంబు♦దర్పకు తుర్యో
ద్దండతర శక్తి శుకవే
దండుని యైదవ బలాంగ♦మారవ శరమే. 105

సీ. భవ జటాటవిఁ గట్టు♦వడకున్న శశిరేఖ,
బ్రిమరిచేఁ ద్రొక్కుఁడు♦వడని తమ్మి
సూదివాటులు లేని♦సుగుణ రత్న శలాక
కైనంట మాయని ♦ కలికి యద్ద
మొకపూట నే తావి♦యుడివోని విరి దండ
పైఁబెట్టు సోక ని♦పసిఁడి కుండ
దిన గండములు లేని♦ తేట వెన్నెల సోగ
పొడి పొడిగాని క♦ప్పురపుఁ గుప్ప
గీ. యే నెరసు లేని యయ్యింతి ♦ దాని యమిత
కళ నిటల దీర్ఘ నయనముల్♦కమ్మ మోవి
తరుణ గండ ద్వయీ మ్లాన ♦ తను పృథు కుచ
మండలాజడహాసము ♦ ల్మధురవాణి. 106

106. భ్రమరి = అడుతుమ్మెద. కైన్ = చేతిచే. కలికి = సొగసైన. పైఁబెట్టుసోకని = మీఁద దెబ్బదగలని, నెరసు = కళంకము ఆయింతివెనుకఁ జెప్పినవానివలె నున్నది. మఱియు దాని నిటలము మొదలగునవి వరుసగా చంద్రకళ మొదలగువానివలె నున్నవియనుట.

క. గంభీర నాభినటనా
రంభకళారంభయూరు♦రంభాస్తంభో
త్తంభిత కుంభికర తరమె
జంభ కుచంబాఁగడ జంభ ♦సంభేధి కహా. 107

107. నటనారంభకళారంభ = నాట్యారంభవిద్యచేత రంభ యైనది. ఊరురంభాస్తంభ = అరటిస్తంభములవంటి తొడలచేత. ఉత్తంభిత = మాఱుపడఁ జేయబడిన. కుంభికర = యేనుఁగుతుండముగలది. జంభరుచన్ = నిమ్మపండ్లవంటి స్తనములుగల యువతిని. జంభసంభేదికిన్ = ఇంద్రునికి.

క. గానము సొబగులసోనై
తేనెలవానై సరస్వ ♦ తీ కర వీణా
తానపు టక్కైయమృత వి
తానము తానైతగును సు ♦ దతి సుతి గూడన్. 108

108. సోన=ప్రవాహము. తానపు = స్వరవిశేషముయొక్క, టక్కు = మోసము. తాను = తానే, సుతి = స్వరమును ప్రవర్తింప

క. రతి మదనునకున్ మదనుఁడు
రతికిన్ భారతికి బ్రహ్మ ♦ బ్రహ్మకు నల భా
రతి దగు సంగతి నట్టి యు
వతి కీవు న్నీకు నయ్యు ♦ వతి దగు నృపతీ. 109

క. పంచ ముఖ మధ్యమకు వై
పంచ సమంచ త్కళా ప్ర ♦ పంచ ఖనికి నీ
పంచశర కేళి వంచన
బంచలు పాటించు టరుదె ♦ పంచజనేశా. 110

110. పంచముఖమధ్యకు - సింహముయొక్క నడుముగలది. వైపంచ - వీణాసంబంధమైన. సమంచత్కళాప్రపంచ - ఒప్పుచున్న విద్యాతిశయమునకు. ఖని - గనియైనది. పంచశరకేళి వంచనన్ - సంభోగమందైన మోసమును. పంచలుపాటించుట - చెల్లాచెదరుఁజేయుట. పంచజన - మనుష్యులకు. ఈశా - ప్రభువైనవాఁడా.

క. అని యిట్లు బాల చంద్రిక
వినిపించిన విన్నపంబు ♦ విని యాడం బో
యిన తీర్థమెదురుగా వ
చ్చిన యట్లని పలికి కలికి♦చెలి కిట్లనియెన్. 111

శా. ఏలా చింతిల మీ యవంతికిని యిం
తీ దారుణాస్మద్భుజ
వ్యాళావక్ర పరాక్రమ క్రమణ చ
ర్య ల్మాళవాధీశుపైఁ
జాలం జూపి సమస్త లోకములు మె
చ్చ న్నాల్గు మున్నాళ్ళలో
బాలారత్నమునూత్నరత్న మనసం
భావించి లాలించెదన్. 112

వ. అని దుకూలాదుల నబ్బాలచంద్రికాతలోదరి సాదరించి
పంచిన నవ్విపంచికా వాణియు నిజప్రాణ వయస్యోప
వనంబునకుఁ బవన వేగంబునం జనుదెంచి. 113

113. దుకూలాదులన్ - పట్టుబట్టలు మొదలగువానిచేతఁ. విపంచికావాణి - వీణవంటి వాక్యములుగల బాలచంద్రిక.

క. దృక్తరళ జీవ భారన్
ముక్తాహారన్ నిరస్త ♦ ముక్తాహారన్
నక్తం దివాశ్రుధారా
సిక్త కటం ద్వ్యక్త వలయఁ ♦ జెలియం గాంచెన్. 114

114. దృక్తరళ జీవభారన్ - దృష్టివలెఁ జలించుచున్న ప్రాణ సమూహముగల. అనఁగాఁ బ్రాణములు విరహబాధచేఁ గదలిపోవు చున్నవనుట. ముక్తాహారన్ - ముక్త - విడువబడిన. ఆహారన్ - భోజ

నముగల. నిరస్త - విడువఁబడిన. ముక్తా-ముత్యములయొక్క. హారన్ - హారములుగల. నక్తందివ - రేయుంబగళ్ళు, కటన్ - గండస్థలములుగల త్యక్తవలయన్ - విడువఁబడిన కడియములుగల.

క. కాంచి దృగంచల వంచిత
చంచల మద చంచరీక ♦ చంచ చ్చికురం
గుంచిత ముకుర కపోల ను
దంచిత గతిఁజేరి హృదయ ♦ దయ దయివారన్. 115

115. దృంగంచల - నేత్రకోణములచేత. వంచిత - వంచింపఁబడిని. చంచల - మెఱుపుగలది. చంచరీక - తుమ్మెదలవలె. కుంచిత - వంచఁబడిన. ముకుర - అద్దములవంటి. కపోల - గండస్థలములుగలది. దయివారన్ - అతిశయించఁగా.

ఉ. చక్కని మేనఁ గట్టిన బి
స ప్రసవాదులుద్రోచివైచి లేఁ
జెక్కుల నప్పళించిన య
శీత దృగంబులు చేల నద్ది చన్
జక్కవ జారు పయ్యెదయుఁ
జక్కఁగఁ జేర్చి వికీర్ణ కేశముల్
మక్కువ దువ్వి క్రొవ్విద య
మర్చి సఖీమణిఁ గూర్చి యిట్లనెన్. 116

116. బిస ప్రసవాదులన్ - పద్మములు మొదలగువానిని. అశీత - వెచ్చనైన. దృగంబులు - కన్నీళ్ళు. చేలన్ - బట్టచేత. క్రొవ్విద - కొప్పు.

ఉ. నీ చలపట్టి నట్టి పని
నిశ్చల మాయెఁ గదమ్మ, కొమ్మ, నీ

నోచిన తొంటి నోము లవి
నూరు ఫలించెఁ గదమ్మ, సత్యభా
షా చతురుండు ద్విత్రి దివ
సంబులలోఁ గరుణించునన్ దయం
జూచెఁ గదమ్మ, యమ్మరుని
సోకుల కుల్కకు మమ్మ, నెచ్చెలీ. 117

117. చలపట్టినట్టి = పట్టుబట్టి నటువంటి. ద్విత్రదివసంబుల లోన్ = రెండు మూఁడు రోజులలో. ఉల్కకు = భయపడకు.

మ. వల దీవంత యనంగ దంత జిత భా
స్వత్కుంద సానందయై
జలకం బాడి దుకూలమూని వరచ
ర్చాగాత్రియై కాంచనో
జ్జ్వల చంచ న్మణి నూపుర ధ్వనికి వం
చె ల్బారులై మించి యం
చలఁ బొంచం జనుదెంచి పాసె వసియిం
చం గేళి సౌధంబునన్. 118

118, దంతజితభాస్వత్కుంద = దంతములచేత జయించబడిన ప్రకాశించుచున్న మల్లెపువ్వులుఁగలది. అంచల్ = హంసలు. అంచలన్ = ప్రాంతములందు. పాసెన్ = వదలెను.

సీ. చినుకు వెల్తురు మబ్బు ♦ చే నడ్డపాటొంత
వోకార్చు రేరాచ ♦ రేక యనఁగ
దన చిప్ప యున్కిఁ బోఁ ♦ దట్టి వచ్చిన హురు
మంజి మేల్కట్టాణి ♦ మౌక్తిక మన

ముంచిన దట్టంపు ♦ మంచి జాడించిన
తలిరు పాయంపు నె ♦ త్తమ్మి యనఁగ
నప్పసం బెడయని ♦ కుప్పసం బూడిచి
కొలఁతఁ ద్రోఁచిన త్రాఁచు ♦ కూనయనఁగ
గీ. నింతి దొఁగ రేకు చిగురాకు ♦ తేకుఁదమ్మి
దొమ్మిగాఁ గ్రమ్మిన మిటారి ♦ దొర కటారి
వాడిమై వేఁడి మై తెల్పు ♦ వీడనాడి
పోడిమిఁ జెలంగె నప్పు డ ♦ ప్పువ్వుఁబోఁడి 119

119. పోకార్చు = పోగొట్టిన. రేరాచరేక = చంద్రరేఖ. హురుమంజి = హురుమంజి దేశమందైన. కట్టాణి = మిక్కిలియాణి మైన. జాడించిన = పోగొట్టిన. అప్పసంబు = ఎల్లప్పుడును. ఎడయని = విడువని. కుప్పసము = పొర. త్రాఁచుకూన = పాముపిల్ల. చిగురాకు తేకున్ = దూడిపింజెవంటి చిగురాకును. దొమ్మిగాన్ = సమ్మర్దముగా. క్రమ్మిన = వ్యాపింపఁజేసిన. మిటారి = మదముగల. దొర మన్మథునియొక్క. కటారివాడిమైన్ = కత్తియొక్క తీక్ష్ణత్వముచేత నైన. వేఁడిన్ = కాకచేతఁగల. మైతెల్పున్ = శరీరపాండిమను. వీడనాడి = పోఁగొట్టి.

వ. అట్టియెడ నమ్మాగధేయ వసుధా మండలాఖండలుం డుద్దండ వేదండ కాండాది బలంబులఁ గూడుకొని మానసార మానవపాల శైలభేదను మీఁదికిం గదలి కదలికా క్రముకాది వనవాటంబుల వాటంబై కోటకుం బాక పాటనదిశ పిరంగి వాటునకుం జోటని యొక్క తటాక తటాగ్రంబున మెండుగా దండువిడిచి యుండె నంత నయ్యవంతీ పురంబున. 120

120. వసుధా మండలా ఖండలుండు = భూ దేవేంద్రుఁడు. కాండాది = గుఱ్ఱములు మొదలుగాఁగల, మానవపాల శైలభేదనుఁడు =

రాజదేవేంద్రుఁడు. పాకపాటన = దేవేంద్రునియొక్క దిశ = దిక్కు. తూర్పనుట. పిరంగి వాటునకున్ - పిరంగిదెబ్బకు. చోటు తగిన స్థలము.

ఉ. కన్నడరాయఁ డాత్మకర
కంజ సమాహిత బాహుమూలుఁడై
వన్నెగఁ గొల్వ నశ్వపతి
వస్త్రి సమన్విత హస్తవక్త్రుఁడై
విన్నప మాచరింప నర
విందముఖీ శయ చామరానిలా
భ్యున్నతి నిర్గళ త్కచము
లుత్కలభర్త పొసంగ దువ్వఁగన్. 121

121. కన్నడరాయుఁడు = కర్ణాటదేశపురాజు. ఆత్మకర కంజ సమాహితబాహుమూలుఁడు = తన హస్తపద్మములచేతఁ గూర్పఁబడిన చంకలు గలవాఁడు. అనఁగా మడిచేతులు బట్టినాఁడు. వస్త్రిసమన్విత హస్త్రివక్త్రుఁడు. గొప్పవారితో భృత్యులు మొదలగువారు మాటాడునప్పుడు నోటియొద్ద బట్టనుంచుకొనుట వినయ లక్షణము. అరవిందముఖీ = స్త్రీలయొక్క. శయ = హస్తములయందైన, చామర = వింజామరలయొక్క. అభ్యున్నతి = అతిశయముచేత. నిర్గళత్ = జారుచున్న, కచములు = వెండ్రుకలు.

సీ. గాయనీ గాన రే ♦ ఖాద్రివ న్మణి చంచు
బగదాత్మ భూ హాయ ♦ ప్రతిమకంబు
వైణికీ వల్లకీ ♦ వాద్య శ్వస ద్భృంగ
శంకాప్రద స్తంభ శక్రశిలము
గణికా కటాక్షాంబక ♦ ప్రయోగ ప్రవీ
ణ ధనుర్ధర చ్ఛిత్రి ♦ నలిన శరము

పరిచారికా భుజా ♦ ప్రచల చామర చంద్రి
కా చంద్రి దురుభిత్తి ♦ కా ముకురము
గీ. భాసు రాశీ ర్విజృంభమా ♦ ణా సమాంచ
దర్హా పట్టాభిషేక ధా ♦ మాభిరామ
పటలికా పటు మంటపా ♦ భ్యంతరమున
మానసారుఁడు గొలువుండె ♦ మహిత మహిమ. 122

122. గాయనీ = గానముఁజేయు స్త్రీలయొక్క. గాన రేఖచేత. ద్రవత్ = జలము గారుచున్న. మణిచంచు = మాణిక్య వికారములగు ముట్టెలుగల. బకత్ = కొంగలవలె నాచరించుచున్న. ఆత్మభూహాయ = మన్మథుని గుజ్జములైన చిలుకలయొక్క. ప్రతిమ కంబు = ప్రతిమలుగలది. స్త్రీలపాటలవల్ల చిలుకబొమ్మల ముట్టెలు మాణిక్యములౌటచేత నవి కరఁగి నీరు గారుటచేత కొంగలవలె నుండు ననుట. కొంగముట్టెలు నీరు గారుచుండుట న్యాయము. వైణికీ = వీణవాడు స్త్రీలయొక్క వల్లకీవాద్య = వీణాధ్వనులచేత. శ్వసత్ - ప్రాణములుగలవైన. ఇది నీలములకు విశేషము. భృంగశంకాప్రద - తుమ్మెదలన్న సంశయము నిచ్చుచున్న. స్తంభములయందైన. శక్రశిలము - ఇంద్రనీలములుగలది. వీణపాటవల్ల నింద్రనీలములు ప్రాణయుక్తములై తుమ్మెదలన్న భ్రాంతిని గల్గించుచున్నవి. గణికా = వేశ్యలయొక్క. కటాక్షాంబక = క్రేగంటి చూపులనెడు బాణముల యొక్క ప్రయోగమందు. ప్రవీణ - నేర్పుగల. ధనుః = ధనుస్సును. ధరత్ - ధరించుచున్న. చిత్రనలినశరము - చిత్తరువైన మన్మథుఁడు గలది. చంద్రిత్ = చంద్రునివలె నాచరించుచున్న. అసమ - సమానములేనట్టుగా. అంచత్ - ఒప్పుచున్న ధామ = తేజస్సులయొక్క అభిరామ = మనోహరమగు. పటలికా - సమూహముచేత.

క. పేరోలగ మీఁగతి జగ
తీ రమణుండొంద వసుమ ♦ తీ నందనుఁ డీ

చేరువకు వచ్చె నను చుం
జారులు వినిపించి రపుడు ♦ చారు ప్రౌఢిన్. 123

సీ. విడిదియల్ బలుసేసి ♦ వెస నందుకొనుటకై
చెవిఁ జేరి యదలించి ♦ చెప్ప బంధు
లొండొరుల్ బొమసన్న ♦ లొందించి యరచేత
నడివ్రేసి తొడ నంత ♦ యదుము మంత్రు
లే నిందులకు సామి ♦ లోనీకుమని యంత
చాటి చెప్పితి నను ♦ పోటుబంట్లు
మోచి వచ్చిన దాఁక ♦ నుండెఱుంగఁడు కార్య
మిటుపయి నేమంచు ♦ నెంచు హితులు
గీ. తండ్రివలెఁ గాఁడు తా బంటు ♦ తాకు తప్పు
లెఱుఁగు బ్రజ పట్టు మానిసి ♦ యితఁడు మగధుఁ
డనెడు పరివారములు గాంచి ♦ రతని కొల్వు
రాజవాహన ధాటికా ♦ శ్రవణ వేళ. 124

124 విడిదియల్ - రాజవాహనునకుఁ దగిన బసలు, పలు - విస్తారముగా. అందుకొనుటకై - అతనితోఁ గలసుకొనుటకు. అనఁగా నతనినిఁదీసుకరమ్మని. అరచేతనడివ్రేసి - అరచే యడ్డుచేసుకొని. తమ రహస్యము లితరులకుఁ దెలియకుండ మొగము ప్రక్కను చేయుంచి. కార్యము మించినపుడు ఏమియుఁదోచక తొడనొక్కుకొనుటగలదు. ఇందులకు - ఇందునిమిత్తమే. లోనీకుమని - శత్రువుల కెడమియ్యవద్దని. ఏనుఅని ప్రత్యేకవివక్షచేత నేకవచనము. తాకుతప్పులు - దెబ్బవేయుటయుఁ దప్పించుటనుటయును. ప్రజపట్టుమానిసి - ప్రజలయందుఁ బక్షపాతము గలవాఁడు. ధాటికాశ్రవణవేళన్ - దాడివచ్చినట్టు విన్న సమయమందు.

శా. ఆసద్దుల్ విని చేఁగృపాణిఁగొని బా
హాయుగ్మ మీక్షించి బల్

మీసంబుల్ వడిఁ గొల్పి బల్మి నగవుల్
మీరం దృగారుణ్యముల్
మోసుల్ బూనఁగ మానసార మహిపా
లుం డాప్తులం గాంచి యో
హో యా సూరుం డరుదెంచె నంచుఁ బలికెన్
హుంకార మేపారఁగన్. 125

125 కృపాణికన్ - చిన్నకత్తిని. దృగారుణ్యముల్ - కన్నుల యెఱుపులు. మోసుల్ బూనఁగన్ - మొలకలెత్తగా. సూరుడు - శూరుఁడు.

క. జంబుకము చెనకి మత్తగ
జంబుం బోరిఁ గొనఁగ మొనయు ♦ జగమున మండూ
కంబు ప్రభంజన భుజు జగ
డంబునకుం బిలిచె నక్క ♦ టా వింతలుగా. 126

126. ప్రభంజన భుజున్ - పామును.

శా. ఔరా మాగధరాజ కుంజరము నేఁ
డత్యద్భుతాహంక్రియన్
మేరం జెందిన మాళవాధిప హరిన్
మేల్కొల్పె నస్మద్భుజా
ధారా సర్గళ మండలాగ్ర లతికా
ధారా రుచుల్ మానునే
యారాజన్యుని తండ్రి కిప్పటికి శౌ
ర్యౌదార్యముల్ గల్గెనే. 127

127. మాళవాధిప హరిన్ - మానసారుఁడను సింహమును. అస్మ...రుచుల్ - అస్మద్భుజ - మా చెయ్యి. అధార- ఆధారముగల.

మండలాగ్రలతికా - లతవంటి కత్తియొక్క, ధారా=అంచుయొక్క. రుచుల్ - కాంతులు. ఔదార్యముల్ - అతిశయములు.

క. దగఁబరచి చనిన గిరి చె
ట్లగిరించెనె దొనలునిండె ♦ నే మెట్టినచో
ట్లొగి మాసెనె తామర చివఁ
బొగడొందిన భిల్లవల్ల ♦ భుఁడు మరఁడంచున్. 128

128 దగన్ - భయముచేత. దొనలు - అంబుల పొదులు. మునుపటి యుద్ధములో బాణశూన్యములైన యంబులపొదులలో మరల బాణములు సంపాదించెనాయనుట. పొగడొందిన భిల్లవల్లభుఁడు అనఁగా మును భిల్లరాజుచేత మానసారుఁడు రాజహంసుని జయింపఁజేసినట్టు తోఁచుచున్నది.

క. ఆట హరి విక్రముఁ డత్యు
ద్భట హయ భట హస్తి ఘటలు ♦ దగరా నగరా
దట హావణిక వెడలిన మహీ
పట హర్షమై చటుల లటక ♦ పటహము మొఱసెన్.

129 ఘటలు - ఏనుఁగు గుంపులు. నగరు - పట్టణము. హావణిక వెడలిన - అలంకార శూన్యముగాఁగా. మహీపట - సముద్రము. లటక - దుష్టమైన.

శా. లంకా రాణ్మద భంగ భంగ నిభ నీ
లా నీలవేణీ వల
త్సంకేతోద్య దహంగ హంగవ పదా
బ్జ కేశ హృద్ధినిరా
తం కోత్సాహ తరంగ రంగ దిషుసం
ధాభిన్న మాయావి ని

శ్శాంక స్వర్ణ కురంగ రంగపతి సం
జ్ఞా శేష శయ్యాశయా. 130

130. భంగ...పాంగ - భంగనిభ - తరంగమువంటి. నీలా నీలవేణీ = నీలాదేవియొక్క. వలత్ - చలించుచున్న. సంకేత - సంజ్ఞ యందు. ఉద్యత్ - అభిముఖమైన. అపాంగ - (క్రేగంటిచూపు గల వాఁడా.) పాంగవ...తరంగ - పాంగవ - సొట్టవాని సంబంధ మయిన. పదాబ్జక్లేశహృత్ - పాదాయాసమును బోఁగొట్టిన. ధీ - బుద్ధి యందు. నిరాతంకోత్సాహతరంగ - అడ్డులేనితరంగమువంటి యుత్సాహముగలవాఁడా. రంగదిషు...కురంగ - రంగత్ - ప్రకాశించుచున్న. ఇషు - బాణముయొక్క. సంధా - కూర్చడముచేత. భిన్న - కొట్టఁబడిన. మాయావి - మాయగలిగినట్టిదయు. నిశ్శంక - భయములేని. స్వర్ణకురంగ - బంగారపులేడిగలవాఁడా, శేషశయ్యాశయా - శేషశయ్యయందుఁ బరున్నవాఁడా

క. ప్రవిదారణ రాత్రిమట
ప్రవిదారణదారుణారి ♦ పాణిపయోజా
పవి ధారణ పరిబృఢ కో
ప విధారణ దశసహస్ర ♦ భాస్వత్తేజా. 131

131. ప్రవిదా...పయోజా - ప్రవిదారణ - యుద్ధమందు. రాత్రిమట-రాక్షసులయొక్క. ప్రవిదారణ - కొట్టడమందు. దారుణ-భయంకరమయిన. అరి - చక్రాయుధము. పాణి పయోజా - హస్త పద్మమందుఁగలవాఁడా. పవిధారణ...దశ - పవిధారణ - వజ్రాయుధమును ధరించిన. పరిబృఢ - ప్రభువైనయింద్రునియొక్క. కోపము యొక్క. విధా - కొట్టివేయడమువిషయమై, రణదశ - యుద్ధావస్థ గలవాఁడా.

తోటకము.

కమలా లికుచాకృతి ♦ క్రముకుచా
సమమేచక చామర ♦ చారుకచా

భిమతోత్సవ చాపల ♦ పేలవచా
రమనో నవ చాటుస ♦ రాగ వచా. 132

132. కమలా - లక్ష్మియొక్క. లికుచాకృతి - నిమ్మపండ్ల యాకారముఁగల. కమ్ర - మనోహరములైన. కుచ - స్తనములయందును. అసమ - సమానములేకున్నట్టుగా. మేచక - నల్లనైనట్టియు. చామర చారు - వింజామరవలెసుందరమైన. కచ - కేశములయందును. అభిమత - ఇష్టమైన ఉత్సవమందైన. చాపల - చాంచల్యముచేతను. పేలవ - మృదువైన. చార - ప్రవృత్తిఁగల. మనః - మనస్సుచేత. నవ - నూతనములైన. చాటు - హితములైన. సరాగ - అనురాగముతోఁగూడిన. వచా - వాక్యములుఁగలవాఁడా,

గద్యము.

ఇది శ్రీమద్రామభద్రభజనముద్రకవి పట్టభద్రకాద్రవేయాధిప
వరసమాగత సరస సారస్వతలహరీ పరిపాక కాకమాని
ప్రబోధబుధకవి సార్వభౌమపౌత్త్ర రామలింగభట్టు
పుత్త్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి
నామధేయప్రణీతంబైన రాజవాహన విజ
యంబనుమహాప్రబంధంబునం
దు జతుర్థాశ్వాసము.

శ్రీ

శ్రీ పరమాత్మనే నమః

రాజవాహన విజయము.

పంచమాశ్వాసము.

శ్రీ మదలమేలుమంగా
సీమంత ప్రాంత కాంత ♦ సింధూర గవ
క్షో మా నఖాంక శంక్యు
ర్వీముఖహాసదాస్యసోమ ♦ వెంకటధామా.

1. అలమేలుమంగయొక్క. సీమంతప్రాంత=పాపిటదగ్గరనున్న కాంత=సుందరమైన. సిందూర=సిందూరమును. గ = పొందిన. వక్షః= వక్షస్థలమందు. మా = లక్ష్మియొక్క. నఖాంక = నఖక్షతములను. శంకి = ఊహించుచున్న. ఉర్వీ = భూదేవియొక్క. ముఖ = ముఖమునుగూర్చి. హసత్ = నవ్వుచున్న. ఆస్యసోమ = చంద్రునివంటిముఖము గలవాఁడా.

వ. అవధరింపు మప్పుడమి ఱేఁ డూరివాకిలి వెడలి కడలి వెల్లివిరిసిన పెల్లున సకల బలంబులం గూడుకొని కుమారుని దర్పసారునిఁ గతిపయ పరివారునిం గావించి కోటలోనుంచి రాజవాహనుపాలెంబు దివియించెద నని చలపట్టి చెరువు కట్ట యుత్తరంపు గట్టున బారు

వెట్టించి మెండుగ దండు గుడారు బిడారులంట నూ
రారు లంటించి బాణంబులు పరగించిన. 2

2. పాలెంబు = సేనాస్థానము. తివియించెదన్ = సంహరించెదను. గుడారులు = డేరాలు. బిడారు = సమూహము.

క. అలబలముల నల బలముల
యెలగోలేమేమిరొక్క ♦ డెక్కడ నిలు నిల్.
దలతల పదపద పోదుమని
కలఁగెం దండెల్ల హల్ల ♦ కల్లోలంబై. 3

3. అల బలములన్ = ఆ సేనలను. అలబలముల = ధాటులయొక్క. ఎలగోలు = గందరగోళము. తలతల = ప్రతిమనుష్యుఁడును. హల్లకల్లోలము = కలవిలపడ్డది.

శా. కల్లెంబుల్ సవరింప కళ్ళెముల నె
క్కంబూను రాహుత్తులుం
బల్లెంబు ల్గొని యర్థభోజనము ల
బ్బన్ లేచు యోధాగ్రణు
ల్కల్ల ల్బల్కుచు నోంటిఁ బంచల నగ
ళ్ళన్ వెళ్ళు భూవల్లభుల్
జల్లింపం దలపోయు కూటమి దొరల్
జవ్వాడి రవ్వాడికిన్. 4

4. అగళ్ళన్ = సందులయందు. జల్లింపన్ : నరుకుటకు. కూటమిదొరల్ = కూడినరాజులు, సహాయులనుట. జవ్వాడిరి = చలించిరి.

సీ. ఓయి నాడొక మాట ♦ కొడ్డోలగమున నే
మంటివి చూడు నే ♦ డనెడు వారు

నిల్చినాఁ డితఁడు పో ♦ నిం డల్కనంట బం
ట్రాతు పాడియె యని ♦ డాయువారు
నెలకేఁబడి దినాల ♦ నెడు తుష్టి లెక్కల
కరణాలఁ బోడఁ గని ♦ కదియువారు
బంతికూళ్లకుఁ బోలు ♦ పడు పోటుబంట్లు నా
శేరయాయని యని ♦ కేగువారు
గీ. బఁటు నెఱుఁగవు గాస మి ♦ మ్మాటెఁ గసరె
దవసరము వచ్చె మముఁజూడు ♦ మనెడు వారు
నైరి మగధేంద్రు పాలెంబు ♦ నందు రిపులు
డాసి చేవాసి యెలజాలు ♦ జేసినపుడు. 5

5. గాసము = జీతము. చేవాసి=భుజపరాక్రమము. ఎలజాలు= వ్యాపించినది.

క. ఆయెడ మాగధ వసుధా
నాయకుఁడు గుడారు వెడలి ♦ నానా విధ సే
నా యోధ సనాథుండై
యాయోధన సముచితాయు ♦ ధాయత భుజుఁడై. 6
క. పర దళముఁ గనిన పార్థివుఁ
డరదంబుల కరదములను ♦ హరులకు హరులం
గరులకుఁ గరుల న్నరులకు
నరులం దగఁ బంచి వైచి ♦ నడచెం గలనన్. 7
సీ. సింధు రాజీ లబ్ధ ♦ బంధు రానందుండు
నవ ముక్త శర తుష్ట ♦ నారదుండు
తన యాభ్యుదయ లీలఁ ♦ గని పోటునెరపుచుఁ
బాటుఁ జూపిన యట్టి ♦ ప్రబలకీర్తి

మంద రాగమ్ము ను ♦ మ్మలిఁ బారమును జేర్పు
తఱి బుధస్తుతిఁ గన్నఁ ♦ దత గుణమణి
వడిగల వారినిఁ ♦ బడబాది బల మిట్లు
గడలఁ బోవఁగనీక ♦ నడపు దాత
గీ. సాగ రమ్మను పలుకుమిం ♦ చంగఁ గరము
వీచి బైటికిఁ జెత్తలఁ ♦ ద్రోచి వైచి
వాహినీనాథుఁ డొకఁ డొకఁ ♦ డాహవమునఁ
గలయఁ బఱుటయుఁ గనిపట్టె ♦ ఖచర తతికి. 8

8. ఈ పద్యమందు (వాహినిపతి-సేనానాయకుఁడు అనియు నదులకుఁ బెనిమిటియగు సముద్రుఁడనియు) రెండుపక్షముల యందర్థము గలదు. సింధురాజీ - సింధుర - ఏనుఁగుల యొక్క. అజీ - యుద్ధమందు అని, సింధు - నదులయొక్క. రాజీ - పఙ్క్తిచేత అనియును. నవ...నారదుఁడు - నవ - నూతనముగా. ముక్త - విడువఁబడిన శర - బాణములచేత. తుష్ట - సంతోషించుచున్న. నారదుండు = నారదమునిగలవాఁడు అని, నవముక్త- క్రొత్తముత్యములుగలవాఁడును. శర - ఉదకముచేత. తుష్ట - సంతోషించుచున్న. నారదుండు = మేఘములుగలవాఁడును అనియును. తన కీర్తి - తనయొక్క. అభ్యుదయ - అభివృద్ధిసంబంధమయిన. లీలన్ - చేష్టచే. పోటు నెరపుచున్ - ఆయుధప్రయోగముఁ జేయుచు. పాటుఁ జూపిన - ఆయాసముఁ జూపించిన. ప్రబల - పరికృష్ట సేనయొక్క. కీర్తి - యశముగలవాఁడు అని. తనయ=కొమారుఁడైన చంద్రుని యొక్క. అభ్యుదయ=ఉదయముయొక్క. లీలన్=విలాసమును. పోటు నెరపుచున్ = పొంగుచు. పాటుఁ జూపిన = తగ్గుట జూపిన. ప్రబలకీర్తి = గొప్పబురదగలవాఁడు. సముద్రము పోటెక్కఁగపుడు కలతచే బురదబయలుదేరును. అనియును. మంద...మణి=మందకొద్దియైన. రాగమ్మును = ప్రేమయును. ఉమ్మలిన్=కోపమును. పారమును జేర్పుతఱిన్=కడ ముట్టించినపుడు. నిగ్రహములుజూపించునపు డనుట. బుధస్తుతిన్=విద్వాంసుల స్తోత్రమును.గుణ

మణి=మణులవంటి గుణములుగలవాఁడు అని. మందరాగమ్ము=మందర పర్వతముయొక్క. ఉమ్మలిన్=మథముచేత. పారమును=ఒడ్డును. బుధ స్తుతిన్=దేవతలయొక్క పొగడికను. తతగుణ=విస్తారపుగుణములుగల. మణి = చింతామణిమొదలగురత్నములుగలవాడు అనియును, వడి... దాత = వడిగలవారిని = వేగముగలవారిని. పడసూది = పడఁగొట్టి. బలము = సేనను. కడలఁబోవఁగనీక = పైకిఁబోనీక. దాత=నరికేవాడుఅని. వడి గలవారిని = వేగముగల నీటిని. బడబాది = బడబాగ్ని మొదలగు. ఇక్కడబడబకును, అగ్నికిని అభేదము. బలము=సమూహము. కడలన్= తరంగములచేత. దాత = దాతృత్వముగలవాఁడు. సాగన్=జరుగునట్లు. రమ్మను = రావలసినదనునట్టి. కరముపీచి = చెయ్యివిసరి. చెత్తలన్= బలహీనులను అని. సాగరమ్మను = సాగరమునునట్టి. కరము=మిక్కిలి. వీచిసన్=తరంగముచేత. చెత్తలన్=తుక్కులను అనియును.

క. అరదం బరదము హరి హరి
కరి కరియు న్భటుఁడు భటుఁడు ♦ గాఢ చ్ఛలనం
జోరఁ బోరి పోరు తఱి బం
ధురమై తరమెన్నరాని ♦ దురమై దోరసెన్. 9

ఉ. మాళవ మాగధుల్ వరపు
మార్గణ మొక్కటి పెక్కురూపులై
వ్రాలిన వాజి రాజి మహి
వ్రాలె రథ ధ్వజ పాళి నుగ్గులై
వ్రేలెభట చ్ఛటాంగములు
వ్రీలె మదావళ దంత కుంతముల్
కూలె సమస్తభూతములు
గ్రోలెఁ గళేబర ముక్త రక్తముల్ 10

10 దంత కుంతముల్ =ఈటెలవంటి దంతములు.

చ. సరసికిడాయు మత్తకరి
చాడ్పున మాగధుపైని దంతిరా

జరిగినఁ గేసరి ప్రకృతి
నమ్మగధుండును మాళవేంద్రుపై
దగ మొనరించె మాళవుఁడు
దోడనె జాంబవదాకృతి న్భుజా
సరసతఁ జూప మాగధుఁడు
జాంబవతీ పతి భాతిఁ బోరుచున్ 11

11 జాంబవదాకృతిన్ - జాంబవంతునివలె. జాంబవతీపతి భాతిన్ - కృష్ణునివలె. ఈయుపమానములవల్ల జాంబవంతుఁడు కోమార్తెను కృష్ణమూర్తికిచ్చినట్లు యుద్ధమందోడిపోయి మానసారుఁడవంతిని రాజహంసునికిచ్చుట తోఁచుచున్నది.

సీ. చేరి యెక్కినచోటఁ ♦ బూరి మెక్కిన చోట
భయదోక్తి దయశక్తిఁ ♦ బరగఁ జూపె
బోరుముట్టిన చాయఁ ♦ బేరువెట్టిన చాయఁ
గరహేతి వరభూతి ♦ గడలుకొల్పె
దండ వెట్టిన వారి ♦ దండ ముట్టిన వారి
శయ శక్తి నయ యుక్తి ♦ సంఘటించెఁ
గిట్టఁబూనిన చక్కిఁ ♦ బుట్టలానిన చక్కి
గురుశక్తి యుకుభక్తిఁ ♦ గుదురుపరచె
గీ. పగలు మీఱఁ బొదలుదూర ♦ సిగలజార
గదలు జారఁ గ్రమక్రియ ♦ క్షమలు జరపె
సమర తలమున నమరె వి ♦ క్రమ రసమున
రణ విహార ణాధ్వరధ్వంసి ♦ రాజహంసి. 12

12 చేరియెక్కినచోటన్ - ఎదురుకొన్నచోట. పూరిమెక్కినచోటన్ - గడ్డిఁగరచినచోట, భయద - భయమునిచ్చునట్టి.

ఉక్తిన్-వాక్యమును. పేరుబెట్టినచాయన్ - మారుపేరు బెట్టినచోట. హేతి - కత్తి. దంటుబెట్టినవారిన్ - దండెత్తివచ్చినవారిని. దండము - నమస్కారము. ఉట్టినవారికిన్ - ఉట్టుధాతువునకు జారుట అర్థమైనను ఇక్కడ లక్షణచేత అర్పించుట చెప్పవలెను. శయ = హస్తముయొక్క. రణవిహరణ = యుద్ధవిహారమందు. అధ్వరధ్వంసి=రుద్రుడైన.

సీ. అఖిల సీమామూల ♦ మైన దుర్గమ్ము లు
మ్మలికలు గల కమ్మ ♦ వెలమ దొరలు
చేతికై దేసి వేల్ ♦ శివరాయల వరాల
నెలకట్టడల పటా ♦ ణీ లగరీబు
లూళ్ళాయముల మీఁద ♦ హారార పుత్తరువు గన్న
రాయకైజీతంపు ♦ రాయవారు
పగటి గాసంబు ద ♦ ప్పకయుండ దినరోజు
మాదిరి నొంటిరి ♦ జోదుమూక

గీ. మొదలుగాఁగల బారులు ♦ మొనకు నిచ్చి
పొడిచి పేర్వాడి పీఁదులేర్ప ♦ డఁగఁజేసి
గాసిఁ గావించి యరులఁ జే ♦ వాసిమొదట
జూపి నిలరేఁడు మూఁడు మె ♦ చ్చులునమెచ్చ. 13

13. సీమామూలమైనదుర్గమ్ములు = దేశపుహద్దులకోటలు. ఉమ్మలికలు = మొఖాసాలుఅనితోఁచుచున్నది. శివరాయలవరాలు = వరహాలలోభేదము. నెలకట్టడలు=నెలజీతములు. పటాణీలు, గరీబులు= ఆయాదేశస్థులు. ఊళ్ళాయములమీదహారారపుత్తరువుగన్న = గ్రామము సొమ్ములదస్తుచేయుటకు హుకుమునుబొందిన. రాయకైజీతపురాయవారు నెలజీతములు లేకుండా గొప్పగొప్ప ముజరాలుగల అధికారులు. పగటి గాసంబుదప్పక యుండన్ = బత్తెము మానకుండగా. దినరోజుమాదిరిన్ ఏరోజు సొమ్మారోజే ముట్టేపద్ధతినున్న. ఒంటరిజోదు = అసహాయ శూరులైన యోధులయొక్క.

మ. భటులం గీటణఁగించి ఘోటకములన్
భర్జించి భద్రేభ రా
ఘటలం జెక్కులుచేసి సైనిక శతాం
గశ్రేణి నుగ్గాడి యు
ద్భట కాలానల కాలకంఠ నిభ జా
గ్రద్విక్ర మోదగ్రుఁడై
దిటమై మాగధుఁడొప్పిన న్మరలె భీ
తిన్మానసారుం డనిన్. 14

14 ఘోటకములన్ = గుఱ్ఱములను. ఘటలన్ = యేనుఁగు సమూహములను. కాలకంఠ = రుద్రుఁడు. దిటమై = దృఢమై.

సీ. గడగడ వడఁకి న ♦ ల్గడ గడ ల్విడచి క
కాపిక లెపోయె ♦ గడల పౌజు
చేతి క్రోవులు వై చెఁ ♦ జైవులు జారె
బగ్గముపాడై తు ♦ పాకి మూక
కేడెముల్ విడి మూసి ♦ వేడెముల్ పంచ
బంగాళమై పారె గు ♦ ఱాలబారు
కరమొత్తి ఘీంకార ♦ భరమత్తి పరువెత్తి
యళికి యథాయథ ♦ లయ్యెఁ గరులు
గీ. గగన మణి ఘృణి విక్రమ ♦ క్రమ ధురీణ
మగధ మహీధవ భుజదండ ♦ మండలాగ్ర
దవ ధనంజయ ధగధగ ♦ ద్దగల బెగడి
మానసారుండు వెనుకముం ♦ దైన యపుడు. 15

15 గడలు = కొవ్విటెలు. క్రోవులు = తుపాకులు. కేడెముల్ = డాళ్ళు. వేడెముల్ = శౌర్యములు. అత్తి = పొంది. అళికి=

భయపడి. యథాయథలు = చెదరిపోయినవి. గగనమణి = సూర్యుని యొక్క. ఘృణి = కిరణములవంటి. మండలాగ్ర = కత్తియనెడు. దవధనంజయ = కార్చిచ్చుయొక్క.

క. దగదొట్టి కలన బెట్టిన
మగఁటిమి వెన్నిచ్చి పారు ♦ మాళవ నృపతిన్
మగధపతి యట్టితరినా
శుగతిన్వెన్నాడి కోటఁ ♦ జొరదోలివడిన్. 16

16 దగదొట్టి = దాహముగొని. అట్టి తరిన్ = ఆసమయమందు. ఆశుగతిన్ = వేగిరపు నడకచేత.

చ. ఆటుల జయంబుఁగాంచిన ధ
రాధిప యోధులు వంకదార మి
క్కుటముగఁ జొచ్చిరాఁగ విని
గొబ్బున వైచిరి పీఁటి కోట వా
కిటి భటు లంత మాగధుని
కిం గల బా ట్లెరుగంట నిప్పుకల్
చిటచిటరాల నేనుఁగుల
చేరువ కాసికిఁ బాపు వెట్టినన్. 17

17 వంకదార = కోటవాకిటి వంకతోవ. వైచి = తలుపు వేసిరి. నిప్పుకల్ = అగ్నికణములు. చేరువ = సమూహము యేనుఁగుల చేరువకానికిన్ = గజసేనానాయకునికి. పాపువెట్టినన్ = నీపనియని చెప్పఁగా.

క. గోపుర కవాట పాటన
నైపుణ చణ చరణవార ♦ ణ సమారోహా
భాషా వర సం
జ్ఞా పటుగతి మావటీఁడు ♦ చనుదెంచె వడిన్. 18

18 పాటన = బ్రద్దలుచేయుటయందు. నైపుణ చణ = నేర్పుతోఁగూడిన. చరణ = పాదములుగల. వారణ = ఏనుఁగుయొక్క. మావటీఁడు = ఏనుఁగునెక్కినవాఁడు.

చ. వడిఁ జనుదెంచి కోట తల
వాకిటి గాఢ కవాట పీఠముల్
పడ గెడిపించి దంతి బారఁ
బారఁగ నిల్చిన తత్పురీ భటుల్
గడల మదావళోరసము
కాయము గాయముఁజేసి మై జిరా
పొడిపొడి సేయుచుం దిరిగి
పోవక మావతుఁ డాగ్ర హాగ్రుఁడై. 19

19 పడగెడిపించి = పడఁదన్నించి, మదావళోరసము = రొమ్మెదిరించి యుద్ధముచేయు ఏనుఁగు. జిరా = కవచము. మావతుఁడు = యేనుఁగువాఁడు.

గీ. మోటుపలుక నిజాంగంబు ♦ మాటుగాఁగ
వెలయ మావంతుఁ డెసకొల్ప ♦ మలయు మత్త
వారణేంద్రంబు ద్వారంబుఁ ♦ జేరి పెద్ద
బారిచే వైరిబారులఁ ♦ బారి సమరె. 20

20. మోటుపలుక - పెద్దడాలు. ఎసకొల్పన్ = ప్రేరేపించఁగా. మలయు = ఉద్రేకించునట్టి. బారిచేన్ - ఏనుఁగుకాలిగొలుసుచేత. బారులన్ = పఙ్క్తులను. సమరెన్ = చంపెను.

శా. ఈజాడం జెడమోదు దంతిఁ బ్రతిమ
త్తేభంబు నానించి త
ద్రాజ త్కుంజర పార్శ్వయోధవరులం
దండించి నేజాలు నా

రాజుల్ గై కొన్ని కోటలోఁగొలుచు నా
రాజుల్ తదంగంబు లు
గ్రాజిం జెక్కులుసేయఁ-చో మరలె గం
ధానేకపం భార్భటిన్. 21

21. ప్రతిమత్తేభంబున్ = ఎదురేనుఁగను. నేజాలు = కత్తులు. నారాజుల్ = ఒకతరహాకత్తులు. గంధానేకపంబు = మదగజము.

గీ. బాణములఁ జివ్వవిలచిన ♦ బాణములను
గ్రోవులను గుంటిక్రోవుల ♦ గోటమూక
యలముఖంబునఁ దొట్టిన ♦ బలమునెల్ల
మంగలములోని పేలాల ♦ మాట్కిఁ బేల్చె. 22

వ. అట్టియెడ. 23

ఉ. తొంటి నృపాల జాలముల
తోఁ దులఁదూగెడు మాగధేంద్రు చే
నంటిన వింటి మంటకు భ
యమ్రితుఁడై సరివారు నవ్వఁగా
గొంటుతనంబునం దుదిని
గోట మరుంగున డాగియుండె నే
బంటిఁక మానసారుఁడని
పల్మరు మాగధయోధు లాడినన్. 24

24. గొంటుతనంబు = కాఠిన్యము.

చ. పగ మరలింపఁ దండ్రి వను
పం బనిఁబూని యవంతికోటపై
జగడమునేయఁబూని యటు
సాయకు రాక యరాబుకొమ్మచాల్

తెగువను దేరిచూచుటకు
దిట్టఁడుగాఁడట రాజహంసికిన్
మగతనమేడఁజాయనియె
మాళవ భృత్యుఁడు కొత్తడంబునన్. 25

25. తండ్రి = రాజహంసుఁడు, అటుసాయకున్ - అటువైపు నకు. అరాబుకొమ్మచాల్ - కోటకొమ్మలవరుస. అని తోఁచుచున్నది. కొత్తడంబునన్ - కోటబురుజుమీఁద.

చ. కటిని ఘటిల్లు కొమ్మపుడు
గైకొని మందు తుపాకి నించి గుం
డటుల శలాకఁగూరి తగు
నట్లుగ రంజకముంచి కొమ్మమీఁ
దట నిడి క్రోవి వత్తి వెసఁ
దార్చి పిరంగికి గండిఁజూచు త
ద్భటుఁబడ నేసియార్చె మగ
ధ క్షితినాథుని యొద్ద నుద్ధతిన్. 26

26. శలాకన్ = తుపాకి గజముచేత. రంజకము - నిప్పంటించుటకు మందుగూరిన చిన్నసందు, కొమ్మ - కోటకొమ్మ. గండి - సందు.

క. సరిగాయము లరికాయముఁ
గరకరి గావించి చాయఁ గని మాగధ రా
ట్కరి తురగ స్యందన భట
మరిగె న్నిజ శిబిరమునకు నయ్యెడఁ గడకన్. 27

27. కరకరి - బాధ. చాయఁగని - త్రోవఁజూచి. శిబిరము - సేనాస్థానము.

క. పూని మరునాఁడు మగధ
క్ష్మానాథుం డలుక రేగి ♦ మది లగ్గలకున్
సేనానీ కాన్వితుఁ దన
సేనానిం జూచి కోట ♦ సెలవిడియె వడిన్. 28

28. లగ్గలు - గోడలుదిగి వెళ్ళిదోచుకొనుట. సేనానిక్-సేనానాయకుని.

శా. దిగ్రాజాగ్రణి పంపునం జని యరా
తి క్రూర నారాచ పా
తాగ్రజ్వాలల నాత్మ బెగ్గిలక తృ
ణ్యాగణ్యభూరుణ్ని కా
య గ్రావాళి నగడ్తఁ బూడ్చి నృపయో
ధాగ్రేసరుల్ కేసరీం
ద్ర గ్రైవేయక మండలాగ్రకర జా
గ్ర ద్విక్ర మోదగ్రులై. 29

29. తృణా...వాళిన్ - తృణ్యా - గడ్డిమోపులయొక్క. అగణ్య - లెక్కించ శక్యముగాని. భూరుట్-చెట్లయొక్క. నికాయ-సమూహములయొక్క. గ్రావ - రాళ్ళయొక్కయు. ఆళిన్ - పఙ్క్తిచేత. కేసరీంద్ర - సింహశ్రేష్ఠమువంటి. గ్రైవేయక-కంఠాలంకారముగల, అనఁగా సింహతలాటుము పిడిగలది. మండలాగ్ర - కత్తులుగల.

ఉ. చివ్వునఁ గోటయెక్కి బలు
చివ్వ యొనర్చి విరోధి వప్రముం
గొవ్వునఁ గొంట యొండె, రిపు
ఘోర కఠోర కుఠార ధారలం

ద్రెవ్వట యొండె యెవ్వరటఁ
ద్రిమ్మరి వచ్చిన నొట్టటంచు వా
క్రువ్వఁగ రాని యాన లిడి
కోటకు నెక్కిరి నాల్గుదిక్కులన్. 30

30 చివ్వ = యుద్ధము, కొంట = పుచ్చుకొనుట, త్రెవ్వట = తెగిపోటు,ఆనలు = ఒట్లు.

చ. లసికిరి జోదు లగ్గలి క
లగ్గల కెక్కినఁ గుంతపఙ్క్తులన్
వసుమతిఁగూల్చియున్ గదల
వైచియుఁ గత్తుల వ్రక్కలించియున్
వసుల వధించియున్ ముసల
వర్గములం బడమోది వాలుకల్
మసలక వేసి వంచియును
మందుల తిత్తులు గాల్చి వైచియున్. 31

31 అగ్గలికన్ = శౌర్యముచేత, లగ్గలు = గోడలు. వసులన్ = కొనలుసన్నముగాఁజెక్కినకొయ్యలు, వాలుకల్ = ఇసుకలు లసికిరి = నశింపజేసిరి.

సీ. నిబిడంబుగా వైచు ♦ నిశ్రేణికా శ్రేణి
తోడఁ బాణిఁ కృపాణిఁ దునిమి తునిమి
యున్న నిచ్చెనలుబో ♦ నొకనిపై నొకఁ డెక్కి
కోటకెక్కఁగ తాలఁ ♦ గూల్చికూల్చి
గట్టిగా సారువల్ ♦ గట్టి యాట్టడి మీఁది
కురికి వచ్చినఁ దలల్ ♦ నరికి నరికి

వెనుక బాఱు శరంబు♦లను బేర్చిపైనిల్చి
జగడవించినఁ బార ♦ జంపి చంపి
గీ. కడమ భట సంఘములు సురం♦గం బిడంగ
గాంచి పొంచియె మఱు సురంగ ♦ మునఁ ద్రుంచు
మాళవాధిపు బలము లి♦మ్మాడ్కి నొంచె
మగధ నృపుసేన నొకనాటి ♦ పగటిలోన. 32

32. నిశ్రేణికా-నిచ్చెనలయొక్క. కృపాణి-కత్తి, సాయవల్-దిబ్బలు. సురంగము - కన్నము. వెనుకబాఱు - వెనుకవైపు, అట్టడి - గృహవిశేషము.

వ. ఇట్టి తెఱంగునం బిట్టువడి గుట్టుచెడి గట్టువడిం జేరుటకై యగడతంబడి మునింగి దరిఁజేరి పారి రోఁజు దిన రోఁజు రా హుత్తులును, రాహుత్తులకుం దోడు తుపాకి వేట్లకు నిలుపోవక గుభులు గుభుల్లునంబరిఖాక్రోడంబునం బడి చేయూడింప నేరమి నడుగు వట్టి బిట్టిలి యొడ్డునకుం దేలిన మోఁడొండు నాయక వాడీలును, నాయకవాడీలం గాంచి భీతాంతరంగులై మాతంగ పాతంగంబు జిబురు జుగుల రవలిం దగిలి గుండియ లవిసి యవనిపై వ్రాలి శవ నిచయంబుల కరణి నిశ్చేష్టితులై వడియేమరించి చను తోడు చూపరి పోమరి దొరపోతులను దొరపోతుల నీక్షించి రోసి యాభీలంబుగా నాలఁబుఁగావించి కాలు కాలుం బెనచికొని యనింబడి పెనుగు బలగంపు ప్రాంతపరి వారంబునుం గని జునిగి యనీకంబులకు ద్రుక్కి తృణానీకంబులు మెక్కి, వల్మీకంబు లెక్కి చెయ్యెత్తిమ్రొక్కి. కుంతలంబులు విడి కుంతలంబులు దిగనాడి వ్రేళ్ళు గఱచి

భయభరంబునం బరచి చను గాటంపు కూటమి మూఁకల య్యె, నయ్యవసరంబున హతశేషుల శేషంబు విన్నవించిన రాజవాహనుండు కటకటం బడి కటంబులు నౌడుగఱచి కోపాటోపం బంకురింప శంకారహిత హుంకార పూర్వకం బుగా రేపు సర్వలగ్గ యని చాటింపం బంచి కకుబంత సామంతుల నవలోకించి యిట్లనియె. 33

33 కోఁజువగర్చినట్టి. రాహుత్తులు-యోధులు, క్రోడంబునన్ = మధ్యమందు. బిట్టిలి = తేలి, నాయకవాడీలు = ఉద్దాయులు మాతంగ పాతంగంబు = మిడతగుంపువలెఁగ్రమ్మిన యేనుగులు. జబురు=క్రమ్మిన. జంగులు=మువ్వలు. లేక అగ్నిప్రసారణములు. రవళి=ధ్వని. ఏమరించి= పరధ్యానముగానుండుటఁగాని పెట్టి. జునిగి = అడలి, ఔడుగఱచి = పళ్లుబిగించి. సర్వలగ్గ=అంతయు దోచుకొనుట కకుబంత = దిగంతముల యందైన

క. రే పామాళవ నాథునిఁ
జేపట్టుగఁ బట్టి కోటఁ ♦ జేకొనవన్నన్
నా పేరు రాజవాహనుఁ
డే పుట్టిన యట్టి వంశ ♦ మిది యైందవమే. 34

34. చేపట్టుగన్ - చేతులతోఁ బట్టుకొనునట్టుగా. అవఁగా సాధనములు లేకుండఁగా. ఐందవము - చంద్రుని సంబంధమైనది.

శా. అంచుం బల్కుచెఱంగి మాళవ విభుం
డా రాజుతో మైత్రి వా
టించం బంచె నమాత్యు లవ్వచన ధా
టీ పాటి తాంభోధిరా
ట్కాంచీభృద్ధర మంత్రుల న్నిజమహీ
కాంతాను కూలక్రియా

చంచత్ప్రజ్ఞా ౘభిన్న సంధి ఘటనా
చాతుర్య మాధుర్యలన్. 35

35. వచనమంత్రులన్ - వచనధాటి - వాక్యపటుత్వముచేత పాటిత - కొట్టఁబడిన. అనఁగా జయింపఁబడిన. అంభోధిరాట్ - సముద్రములు. కాంచీ - మొలనూలుగల భూమిని. భృత్ - భరించుచున్న పర్వతములను. హర - కొట్టిన, యింద్రునియొక్క మంత్రులన్ - మంత్రియైన బృహస్పతి గల, నిజ... ప్రజ్ఞులన్ - నిజమహీకాంత - తమ రాజుయొక్క. అనుకూల క్రియాచంచత్ - అనుకూలములయిన పనులతో నొప్పుచున్న. (ప్రజ్ఞులన్ - పజ్ఞలుగల. భిన్నసంధిఘటనా - విడిపోయి నాకలయికను గూర్చుటయందలి. చాతుర్య - నేర్పుయొక్క మా - సంపత్తిగాయొక్క. ధుర్యలన్ - భారమును వహించిన.

సీ. ఆగుల్భ లలితంపు ♦ టంచు దోవతి కావి
యరచిట్ట పింజల ♦ కరుణ మెసఁగఁ
దళుకొంద నడుదట్టి ♦ దారు దన్నెడి యింద్ర
గోపంబు పాపోసు ♦ లేపుచూప
వలివంపు టంగిపై ♦ వలెవాటు వేసిన
పైఠాణి తగటు దు ♦ ప్పటి నటింప
దగుపాటిగా వెన్క ♦ సిగ నిల్పిచుట్టిన
నిడుద యొందపుపాగ ♦ నీటుగుల్క.
గీ. నుభయ కటముల శ్రీముద్రి ♦ లూర్ధ్వపుండ్రి
సంగతాంగార నవయవ ♦ క్షార లోహి
తాక్షణ శ్రీల హేజీబు ♦ లపుడు వచ్చి
రగణిత స్థితి సాహేబు ♦ నగరి కడకు. 36

36. ఆగుల్భ - చీలమండల పర్యంతము. పింజెలకున్ - వైమీఁదిఖండువా పింజెలకు. అరుణము - ఎరుపు. దారు=కాంతి. ఇంద్ర

గోపంపు పాపోసులు - ఆర్ద్రపురుగువంటి పైజార్లు. పలిపంపు=పల చనైన. అంగార = బొగ్గువసి, అక్షీణ = తక్కువగాని హేజీబు = మంత్రులు. సాహేబు = ప్రభువు. నగరి = సేనాస్థానము.

క. వచ్చిన మంత్రుల నృపతివి
యచ్చర నాయకు ననుజ్ఞ ♦ నవసర సచివుల్
చెచ్చెర హుజూరునకుఁ బిల
వచ్చిన డిగ్గున నరుంగు ♦ వడి డిగ్గి తగన్ 37

37. నృపతి వియచ్చరనాయకుఁడు = రాజదేవేంద్రుఁడు. హుజూరునకున్ = రాజ సమీపమునకు.

చ. కడువడి పీడియం బుమిసి
గ్రక్కునఁ బాద సరోజపాదుకల్
కడు నట దీడఁదన్ని పొసఁ
గన్వలెవాటు ఘటిల్లు శాటి నె
న్నడుము బిగించి పాగ జత
నంబునఁ గైఁగరమంటి మీసముల్
వడినిడి యంగిచేతు లెగ
వైచుచు వచ్చి రమాత్యు లత్తఱిన్. 38

గీ. వచ్చి కొలువున్నయెడ నర ♦ వర వతంసు
నుడుగర లొసంగి పొడఁగని ♦ యుచిత సరణి
నంత బరివార మేకాంత ♦ మగు టెఱింగి
చనిన నిట్లన పల్కిరా ♦ సచివ మణులు. 39

39. ఉడుగరలు - కానుకలు.

శా. తన్మో రత్నా నిధి రాజహంసునికి క్షే
మంబే, యయోబాలకుల్

మీరల్ భోగులు దండుసేయఁగలరే
మీకమ్మ యింతంపుచో
రారాదిక్కనుతల్లె గప్పములు దే
రాయంచు మీకెంతయున్
మారాజెంతయు విన్నవింత్రు మనిమెన్
రాజాన్వయగ్రామణీ. 40

40. కమ్మ = ఉత్తరము. బాబు. కప్పములు=పన్నులు.

గీ. తండ్రి కొడుకుల కెం దన్న ♦ దమ్ములకును
గలహములు గల్గు నోరులకు ♦ గల్గు కెంత
కలదు మారాజుతో మీకుఁ ♦ గల నటంచు
గల నెఱుఁగుదుమే గ్రహ ♦ గతియగాక. 41

41. కఁన = యుద్ధము.

సీ. జౌగాములకు నెన్న ♦ డైన రెండిళ్ళరా
జులు పట్టియాడిన ♦ చోటుగలదె
మీమీకుఁ బోదు సు ♦ మ్మీమె మేమె తుద వేర
గునె నీళ్ళ నడుముఁ గో ♦ ట్టినను రెండు
హెచ్చు మాటలకేమి ♦ యింక నొక్కటి మనే
దారులు దారినఁ ♦ దారసిలిన
పంపుచేతనె పారఁ ♦ బట్టించి నపుడు గ
దా స్వామివారి చి ♦ త్తంబువచ్చు
గీ. నీ నియోగులు సీమలో ♦ లేని సుద్దు
లుం గదసి మాయసాగి ర ♦ నంగ వలదు
మాటొకటి సేత్రొకటిగా ద ♦ దేటి కింత
నాటి నాటికిఁ దెలియఁగా ♦ నడతలోన. 42

42. మనేదారులు = సామంతరాజులు. తారినన్ = డాగియున్నను, తారసిలినన్=ఎదురైనను. పంపుచేత నె=అజ్ఞాప్రకారమే. అనఁగా సామంతరాజులు పన్నియ్యక చిక్కులు బెట్టుచుండఁగా, మీ సెలవుప్రకారముపట్టుకొని మీకప్పగింతుమని తాత్పర్యము. నీనియోగులు=నీయాజ్ఞలోనివారు మాయసాగిరి=మాయఁజేయుట కారంభించిరి.

క. మీరాజధాని కడకున్
మారా జనుపంగవలయు ♦ మంత్రుల నని ముం
దేరుపరచి నాఁడోకపని
కీరతె చనుదెంచినార ♦ లేమసవచ్చున్. 43

ఉ. రూప కళా కలాపకు సు
రుగ్జిత దీపకు నిట్టి కోకిలా
లాపకుఁ జిన్నిపాపకు వి
లాస బిసప్రసవాయుధుండహా
హా! పతి ధాత్రినెవ్వఁడో క
దాయని చూచి భవద్గుణాభి లీ
లా పటిమంబు మాదొరఁ గ
లంపఁగ మాటలు వేయునేటికిన్. 44

44. సురుగ్జితదీపకున్=లెస్సయగు కాంతిచేత జయింపఁబడిన దీపముగలదియైన విలాసముల చేత. బిసవాయుధుండు=పద్మమాయుధముగలమన్మథుఁడైన.

క. అల మానసారుఁ డాత్మజ
లలనామణి నబుసుపోక ♦ లకుఁ బిన్నపుడే
కలభాషిణి యెవ్వనిఁ బెం
డిలియాడెదవన్న మగధ ♦ నృపునని పల్కెన్. 45

45. ఈ బుసుపోకకు = కాలక్షేపమునకు.

క. మాళవపతి నిజ నందన
మేలారసి పెండ్లిఁజేసి ♦ మీఁకాత్మ భుజా
పాలిత మేది న్యర్ధము
బాలిక పసపున కొసంగ ♦ భావించె నృపా. 46

46. ఆత్మభుజాపాలిత=తనభుజముచే నేలఁబడుచున్న మేదిని. భూమియొక్క అర్థము = సగముభాగము.

గీ. పంచమిని రాత్రి లగ్నంబు ♦ మంచి దనుచుఁ
జెప్పిరిట యత్నమొనరించు ♦ టొప్పు నన్న
నాస్య పంకజమున హాస ♦ మంకురింప
నృపతి కడకంటిచూపుచే ♦ నియ్యకొనియె. 47

47. కడకంటిచూపుచేన్ = కటాక్షదృష్టిచేత. ఇయ్యకొనియెన్=అంగీకరించెను.

క. ఇయ్యకొని యయ్యమాత్యుల
వెయ్యా రుడుగరలొసంగి ♦ వెస విభుఁ డనుపన్
వియ్యము గతి మాళవపతి
లియ్యంబున విని వినిర్మ ♦ లిత హృదయుండై. 48

48. ఉడుగరలు - కట్నములు. లియ్యంబునన్ - నమ్రతచేత.

క. ఆ సమయమున మహీశుఁడు
గైసేయఁం బనుపఁ గనక ♦ కౌశేయమణి
న్యాస ప్రాసాదంబై
వాసవ పురి నయ్యవంతి ♦ వాదున కొరసెన్. 49

49. కైసేయన్ - అలంకరించుటకు. న్యాస - విస్తారము.

క. మేరువుల తీరు కరుజుల
సౌరు వితాన ప్రతాన ♦ చతుర పతాకా

చారు విపణి గారుడమణి
తోరణ ఘృణి యేమిచెప్ప ♦ దుం బురిలోనన్. 50

50. కురుజులు - కోటగురుజులు, వితాన - చాదినీలయొక్క.

ఉ. అత్తరి మానసార వసు
ధాధిప చంద్రుఁడు సాంద్ర వైభవో
దాత్తత నేగి యాత్మ పురి
కమ్మగధాధిపుఁ దోడితెచ్చి త
చ్చిత్తము రంజిలన్ విడిదిఁ
జేసి నిజాప్తులఁ గాంచి యవ్విభుం
గ్రొత్త మనోజుఁ బెండ్లికొడు
కున్ రహిఁ జేయుఁ డటంచుఁ బల్కెనన్. 51

మ. ధవళాంశూజ్జ్వల పీఠిపై నునిచి యం
తం జోడుగాఁ గూడుచున్
ధవళం బింపుగఁ బాడుచున్ జయరమా
దాంపత్య నిశ్శంకునిం
గువలాక్షీ మకరాంకుఁ గుంకుమ నలుం
గుల్ వెట్టుచుం బ్రాయపుం
జివురుం బోడుల పిండు పెండ్లికొడుకుం
జేసెం బ్రమోదంబునన్. 52

52. ధవళంబు - మంగళపుపాట. జయరమా - జయలక్ష్మి తోడ. దాంపత్య - భార్యాభర్తలాటయందు. ప్రాయపుం జివురుం బోడులు - యౌవనవతులు.

చ. జిలుగు మడుంగు కొంగుఁ గటిఁ
జిక్కఁగ జెక్కి సమంబుగా నిజాం

ఘుర్లు ఘటియించి పెన్నెరుల
గుంపిరు వాయఁగ గోరఁ దీర్చి తా
బలితపు తావి నూనెఁ దల
పై నిడి వెంటుక్రక లుగ్గఁ బెట్టి తో
య్యలి రతనం బొకర్తు తల
యంటె ధరాతల వజ్రపాణికిన్. 53

53 ఇరువాయ = రెండుపాయలు. ఉగ్గఁబెట్టి = ముడతలు వేసి

క. ఆట గలికి యొకతె గంధపు
టటకలికిం బసిడి గిన్ని ♦ యలఁ బన్నీరం
తటఁ జిలికె యలకవికలత
నటపలికి వసుంధరాధి ♦ నాథున కిడియెన్. 54

54 అటకలికిన్=తలరుద్దునట్టి సీకాయ మొదలగు పులుసునకు.

చ. ఇల నిజసామ్యవర్తుల వ
యుం దమ వారిఁగదల్చు నాత్మహ
స్త లలిత భర్మ కుంభముల
దంభ మణంపఁగ వంతు వొక య
న్యుల గతి నీవు నీవనుచు
నొంటక గుబ్బలు రాయిడింపఁగా
జలకము దేల్చి రిద్ద రలి
జాల కచాలకచా శిరోమణుల్. 55

చ. ఒక లికుచ స్తనీమణి మ
హోన్నతిమై జలకంబు వంచ గొ

ప్ప కనక పాత్రికం జిలుగు
పావడఁ బెన్నెరులంటఁ జుట్టె నొ
క్క కలికి పెట్టెఁబెట్టిన స
కంచుక మేచక భోగిఁ దెల్పఁగా
నొక వికచాంబుజాక్షి తడి
యొత్తె నృపోత్తము మౌళి కత్తఱిన్. 56

56 జిలుగుపావడ = సన్నమైన గాగరా (ఇది బట్టకు నుపలక్షణము.) పెట్టె = గుండ్రముగా పాము పరుండుట. మేచక భోగి = నల్లత్రాచు.

చ. ముకుర కపోల యోర్తు నృపు
ముందర దర్పణ ముంచె బంభరీ
చికుర యొకర్తు దీర్చె నెరి
చిక్కు లోకానొక మందహాసయున్
సిక ముడి పూలు జుట్టె నొకఁ
జేర్చె సువర్ణ సువర్ణ భూషణ
ప్రకర మొకర్తు కుంకుమము
పంకజ గంధి యొకర్తు పూయఁగన్. 57

57 బంభరీ = ఆడుతుమ్మెదలవంటి. సువర్ణ = మంచిరంగుగల స్త్రీ.

క. ఆరతి యిచ్చిరి గుణవతు
లారతి పతిఁ బ్రతికిఁ బెనఁగు ♦ నధిపతికిఁ గళా
భారతికి దోరతి మహో
దార తిరస్కృత విరోధి ♦ తుండద్యుతికిన్. 58

58. ప్రతికిన్ = సామ్యమునకు. కళాభారతికిన్ = విద్యలకు సరస్వతియైనవాఁడు. దోః = భుజములయొక్క. అతిమహః = గొప్పతేజస్సుచేత. దూర = మిక్కిలి. తుండ = ముఖములయొక్క.

ఉ. అంత దినాంత మింత చను
నప్పుడు విప్రుఁడు లగ్న మెంతయుం
జెంతకు నేగుదెంచె నని
చెప్పినఁ బెండ్లి దొరల్ గురుల్ హరుల్
దంతురి తాప్తపత్ర బిరు
ద ధ్వజ దుందుభి ముఖ్య చిహ్నముల్
వింతలుగాఁగ నేర్పరచి
వేడుకఁ జూపిరి పౌర కోటికిన్. 59

క. పాణవ రవంబు పాటహ
ధాణంధణ్యము మృదంగ ♦ తమ్మర ఢక్కా
శ్రేణి ధ్వని వీరణములు
రాణంబులు భూ నభోంత ♦ రంబులు నిండెన్. 60

60. పాణవ = చిన్నతప్పెటల సంబంధమైన. పాటహ = పెద్దతప్పెటల సంబంధమైన. తమ్మర = తమ్మట. ఢక్కా = ఢమణము. రాణంబులు = ధ్వనులు.

క. కొమ్ముల నినదమ్ములు శం
ఖమ్ముల శబ్దములు సన్న ♦ గాణెల సంరా
వమ్ములు నాగస్వర నా
దమ్ములు నపిరీ రవంబు ♦ దరులం బర్వెన్. 61

61. కొమ్ములు = వంకబూరలు. సన్నగాణెలు = సన్నాయిలు. నాగస్వరములు ఊదునట్టివాద్యవిశేషములు. నపిరీలు = బూరాలలోభేదము.

క. పంజులును పగలు వత్తుల
పుంజము లాకాశబాణ ♦ ములు చేబిరుసుల్
వింజామర కోపుల చా
లుం జెలువు వహించె లోక ♦ లోచనములకున్. 62

62. పంజులు= దివిటీలు. పగలువత్తులు = మహతాబువత్తులు. ఆకాశబాణములు=తారాజువ్వలు. చేబిరుసుల్ = సిసింద్రీలనితోచుచున్నది. వింజామరకోపులు=వింజామరవత్తులు.

మ. చెవి కేపానిన పల్కు పల్కు నొక రా
జీవాక్షి పూర్వాద్రిపై
రవికే జోడగు చంద్రకావి రవికెం
రాజిల్లగా బూని వా
నవికే యీడదు రాజుఁ జూచి మఱి హెం
చ్చున్ మట్టుగాకున్న నా
రవికే కాదిది యేడదో యని సఖిన్
రారాపుఁ జేసెం గడున్. 63

63. ఏపానిన=ఆనందముఁగలుగజేయు. చెంద్రకావి=సిందూరపు రెరుపుఁదల, మట్టుగాకున్నన్=సరిపడకుండఁగా.

మ. కలకంఠీ మణి సౌధ జాలములఁ గాం
క్షుంజూడ నమ్మక్క చు
క్కల రాజ ద్దిరకాడుగా సురనదీ
కంజాత మోహాహా పుకే
యలఘు స్వర్ణ శిరో గృహైక ముకురం
బంచుం బురీవాసు ల

గ్గలముం బందెము వైచి చూచిరపు డా
కాంతా ముఖాంభోజమున్. 64

64. పురే=ఆశ్చర్యార్థమైన యవ్యయము.

శా. రాఁడంటే యదె వువ్వులంగడికిఁ జే
రఁగ వచ్చె సింగారముల్
నేఁడే కావలె నెంత వేగిరమె యిం
తీ కూడిరా నీవె పూ
బోడీ యాతఁడు నిన్నె యన్యులఁ గనం
బోఁడే పయిన్ వ్రాలకే
వీడే చాటయెమీన నీ వలన పో
పె క్కేటి కంచుం బురిన్. 65

సీ. నెట్టిచేతం గొని ♦ చే తడియారదే
ముక్కెర పదిలమే ♦ ముకుర వదన
యరవుల సొమ్మువా♦రెరువది వళుకింత
యిటుల చే వీచకే ♦ చటులనయన
నీమీఁది చూపె మ ♦ న్నె కొమాళ్ళ కొకవింత
గుట్టుతోనుండవే ♦ కుందరదన
తోఁద్రో పులకును బో ♦ దురఔ యెఱుంగవా
వలపుకత్తియ లుఁట ♦ కలువకంటి

గీ. చెంతకై వచ్చి వీడెంబు ♦ చేతి కిచ్చి
రమణుఁ డనుమాట విన వయో ♦ రాజుఁ జూచి
మగని మరువంగఁ దగునటే ♦ యిగురుబోణి
యనుచు నుత్సవ మీక్షించి ♦ రబ్జముఖులు. 66

66. కెట్టి=నగలమ్మ్రకొట్టి. చేతడియారదు=కొద్ది కాలమయ్యె ననుట. వళుకు=వదులు. గుట్టు=ధైర్యము.

క. అచ్చటి యిరువంకల మే
ల్మచ్చుల పై బారుదీరు ♦ మగువల మొగముల్
నిచ్చలపు మేలుకట్లం
గుఱిచ్చిన యద్దంబులని త ♦ గుల్పఁడు జగముల్. 67

67 మచ్చులు = డాబాలు.

చ. తమతమ యింటిముందటికిఁ
దామర తోరణముల్ ప్రవాళముల్
సుమములుఁ జామరోచ్చయము
సోగ యరంటులుఁ గట్టి నట్టెకా
గుమిఁగొని రాజుఁ జూచు లత
కూనల యంగములుం బురే యనుం
బ్రమదము నొంది యారెకుల
బాములఁ జెందక వైశ్యబృందముల్. 68

68 అరికెలు = పట్టణమును గాచువారు.

సీ. పెండ్లికొడుకును నైల ♦ బిలసూనుఁడని చూచి
చిఱునవ్వుతో రంభ ♦ సిగ్గు గులుక
కృత శుభ్రి దంతి నీ ♦ క్షించిన కంచుకుల్
మన గజంబని మహేం ♦ ద్రునికిఁ దెల్ప
హల్లీ సకోల్లాసి ♦ వల్లీ తనులఁ గాంచి
యచ్చరలని వజ్రి ♦ మెచ్చు లోనఁగఁ
జెవిసోకఁ బాడు మా ♦ నవులఁ గిన్నరులని
ధననాథుఁ డొక్క ని ♦ ధాన మొసఁగ

గీ. నగర సౌభాగ్య మీక్షించి ♦ నాక శంక
విబుధ చయ మాత్మసౌధముల్ ♦ వెనుకఁ బోవఁ
బ్రజ విలోకించె నుత్సాహ ♦ పరత రాజ
వాహనేంద్ర వివాహ స ♦ న్నాహ మపుడు. 69

69 ఐలబిలసూనుఁడు = కుబేరుని కొడుకైన నలకూబరుఁడు. హల్లీసక = మండలాకార నాట్యమందు, వల్లీతనులన్ = స్త్రీలను.

మ. కటకంబుల్ గల యుత్కట ద్విపఘటల్
ఘంటాపద ప్రస్ఫుట
త్కటకంబుల్ మొరయంగ జక్కదన వా
ద్య ధ్వాన శక్తిన్ మహా
కటకంబుల్ ప్రతినాద మీన విభవో
త్కంఠల్ దిశాభూమి భృ
త్కటకంబుల్ గనరాఁగ రాజు చనియెం
దన్మందిరాళిందమున్. 70

70 కటకంబుల్ గల = దంతపుకట్లుగల. ఘటల్ = సమూహములు. ఘంటా = ఘంటలును. పదప్రస్ఫుటత్ = పాదములయందు స్ఫుటముగానున్న, కటకంబుల్ = కడియములు. మహాకటకంబుల్ = గొప్ప కొండచరియలు. విభవోత్కంఠల్ = వైభవముచేతనైన వేడుకలు. దిశా...కంబుల్ = దిక్కులయందైన రాజుల పట్టణములు. లక్షణచేఁ బట్టణములందలి జనులు. ఆళిందము = ద్వారప్రాంతము.

వ. అంత నచ్చట. 71

క. అల మాళవ మేచక కచ
కెలమిం దలయంటి యటక ♦ లిడి పన్నీటం
జలకంబారిచి వలువం
జెలువుగఁ దడియొత్తి హత్తి ♦ శిర సార్చి తగన్. 72

సీ. జవ్వాది పదనిచ్చి ♦ చందురా దువ్వెన
మవ్వి పాపిటఁదీర్చి ♦ తురుముఁ జేర్చి
ముడిపూలు జుట్టి కెం ♦ పుల బొట్టు సవరించి
చెవుల ముత్తెపు పువ్వు ♦ లవణుపరచి
తళుకు వజ్రపు డాలు ♦ బెళుకు కమ్మలమర్చి
యరిది నీలంపు ము ♦ క్కెరఘటించి
గొప్ప మేల్కట్టాణి ♦ కుతికంటుతోఁ గూడ
జాతి పచ్చల బన్న ♦ సరము నిల్పి
గీ. సందె దండల దండఁబొం ♦ జాతిమొగ్గ
లుంచి చెంగావి నెరికపై ♦ వాంచికూర్చి
యంఘ్రి కటకంబు రవ మట్టి ♦ యలును బెట్టి
సఖులు దెచ్చిరి సతిఁ బెండ్లి ♦ చవికె కపుడు. 7

72 చందురాదువ్వెన = చంద్రకాంత మాణిక్యపు వన్నె. కమ్మలు = కర్ణపువ్వులు, ముక్కెర = అడ్డబాస. కట్టాణి = మిక్కిలి ప్రశస్తమైన. బన్నసరము = హారవిశేషము. సందెదండలు = దండ కడియములు, పొంజాతిమొగ్గలు = బంగారపు జాజిమొగ్గలు. చెంగావి = ఎఱ్ఱబట్ట. నెరిక = గాగరా.

సి. అట మున్నె వాకిటి ♦ కరుదెంచి మదదంతి
డిగ్గి పాదములపై ♦ మొగ్గి నట్టి
రాజహంసునిఁ బట్టి ♦ నోజ మాళవ భర్త
యెత్తి దీవించి కే ♦ లిగురు పట్టి
ఘనత రాభ్యంతరా ♦ గారంబునకుఁ దోడు
కొని పోవు వేళ భా ♦ మిను లొసంగు
నీరాజ నాద్యుప ♦ చారముల్ గైకొని
ద్వార భూముల శుభా ♦ ర్ణముగ నిడిన

గీ. పూర్ణ ఘట దర్పణములు సా ♦ వర్ణచేల
చమర వాల వితాన జా ♦ లములు గనుచు
మామ యనుమతి మగధరా ♦ ణ్మణి వివాహ
వేదికా పీఠిపై నుండె ♦ విభవమెసఁగ. 73

73. కేలిగురు = చిగురువంటి హస్తము. చమరవాల = వింజామరలు.

క. మధురతిపతి మధురంజిత
మధురత్వ విలాస ఖనికి ♦ మగధేంద్రునకున్
మధుమథన భజన ధనునికి
మధుపర్కం బప్పు డెసగ ♦ మామ యొసంగెన్. 74

74. మధురతిపతి = వసంతమన్మథులయొక్క. మధు=రుచిచేత మధురత్వ = సౌందర్యమునకున్ను, మధుమథన = విష్ణువుయొక్క. భజన = సేవ. ధనునికిన్ = ధనముగాగల.

మ. జననాథాగ్రణి ధారవోసె మగధ
క్ష్మాభర్తకుం బుత్త్రికం
దనచుట్టంబులు ప్రాలపుట్టికల మ
ధ్యక్షోణి నేపథ్య శా
టి నటించన్ మగధాధినాథుని వధూ
టిం డాయఁగాఁ జేసినం
గని రన్యోన్యకటాక్ష సూక్ష్మతను వీ
క్షాపర్వమై యిర్వురున్. 75

75. ప్రాలపుట్టికల = తలఁబ్రాలబుట్టలయొక్క. నేపథ్యశాటి = తెరబట్ట.

మ. వలిగుబ్బల్ వెలికుబ్బఁ గుప్పసముఁ ద్రో
వం గక్షకాంతుల్ దటి
త్కలముం దోరణఁగట్టఁ గల్వగమిచూ
డ్కల్ చుట్టిరా నేర్మికిం
దళుకుం గంకణముల్ ఝణంఝణ నినా
దం బెత్తఁ గ్రొమ్ముత్తెపుం
దలఁబ్రాల్ జేరిచె మత్తకాశిని నృపో
త్తంసోత్తమాంగంబునన్. 76

76. కుప్పసమున్ = రవికెను. కక్షు = భుజమూలములయొక్క. నేర్మికిన్ = నేర్పునకు. మత్తకాశిని = అవంతి. ఉత్తమాంగంబునన్ = తలయందు.

క. జలజాక్షి చేర్చు తలఁబ్రాల్
జనపతి మూర్ధమున నుండి ♦ జల్లున రాలెం
దన తలఁ గర మిడ మను తల
మునుకల యగు మదన బాణ♦ములు జాఱు క్రియన్. 77

77. కరమిడన్ = అవంతి. నీకుభయములేదని హస్తముంచఁగాఁ.

శా. కట్టె న్మంగళసూత్ర మబ్జకులరా
డ్గంధేభమాపూర్ణిమా
నిట్టీకేందుముఖీ వతంస కలకం
ఠీ కంఠ పీఠిం బికీ
కుట్టాక ధ్వని పుష్పదామ బిరుదం
గుందాభహారన్ లగ
ద్ఘోట్టాణౌక మృగీమదన్ స్మరకరా
ఘుద్రాంబుజ ద్రావికన్. 78

77. పూర్ణిమానిట్=పున్నమనాఁటిరాత్రియందు. టీక = సంచరించుచున్న. ఇందు=చంద్రునివంటి=ముఖీ=ముఖముగలస్త్రీలకు, వతంస=అలంకారమైన. పికీ=ఆడుకోయిలను. కుట్టాక=లెంపదెబ్బలుగొట్టుచున్న ధ్వని = స్వరమువిషయమై. పుష్పదామ = పువ్వులదండయనెడు. బిరుదన్ = బిరుదుగల. ఘోట్టాణ = దేశవిశేషమందలి. ఏక = ముఖ్యమగు. మృగీమదన్ = కస్తూరిగలిగిన. స్మరకర = మన్మథహస్తమందలి. అక్షుద్ర = శ్రేష్ఠమైన. అంబుజ = శంఖమునకు, ద్రావికన్ = పారిపోవునట్టుగాఁ జేయునట్టి. (పికీత్యాది కంఠమునకు విశేషణములు.)

గీ. హోమ ధూమంబుచే రక్త ♦ యుక్త నేత్రుఁ
డగుచు నృపుఁడొప్పె నంతజా ♦ యా శిరోజ
బంధమున కుల్కెఁడు పయోద ♦ పఙ్క్తిఁ బోఁది
సేయు పొగమీఁదఁ గన్నెఱ్ఱఁ ♦ జేసె ననఁగ. 79

79 బోఁదిసేయు (లక్షణచే) పుట్టించుచున్న.

సీ. మేలుకుళ్ళాయితో ♦ డాలొందు ముత్యాల
బాసికంబు లలాట ♦ పట్టిఁ బెరయఁ
గరకంకణంబుతోఁ ♦ గంబళ తంతు సం
యుత హరిద్రాకంద ♦ మొరపు నెరప
కట్టాణి పూసల ♦ కంఠమాలికలతోఁ
బిత్తరి విరిదండ ♦ తత్తరింప
గటి తటీ హాటక ♦ పటముతోఁ బచ్చ చె
రంగు వల్లెపు దోవి ♦ రంగు నిలుపఁ
గీ. దలపఁ బొలుపారె జోకనా ♦ ధరణి నాథ
పాక మదభేది స్థావిక ♦ పాకవేళఁ
గాకలీ నైకలీలా క ♦ లాక లీన
తాన మానోన్నతుల సతుల్ ♦ ధవళ మనఁగ. 80

80. హారిద్రాకందము = పసపుదుంప. పచ్చచెఱంగు = పచ్చనియంచుగల. వల్పప్రదోవి = సన్నబట్ట. ధరణీనాథపాకమదభేది = రాజేంద్రునియొక్క. కాకలీ = సూక్ష్మమధురధ్వనియొక్క. నైకలీలా = అనేకవిలాసములయొక్క. కలాక = విద్యలుగల. లీన = అణఁగిన, తాన - స్వరవిశేషముయొక్క. మాన = ప్రమాణముయొక్క.

సీ. సకలాగమజ్ఞకా ♦ వ్య కళానిధుల్ వసు
  వ్రజము గాంచిరి ముహూ ♦ ర్తంబునాఁడు
గ్రంధత్రయీ విధుల్ ♦ ఘన సువర్ణక్రమా
  భ్యున్నతిఁ గనిరి పా ♦ కెన్ననాఁడు
బంధువుల్ కాంచనాం ♦ బరములు చదివించి
  వన్నెఁ జెందిరి నాగ ♦ వల్లినాఁడు
యాజ్ఞికుల్ దక్షిణ ♦ లర్పింప రాజు వై
  రుల్లసద్గతిఁ గంబ ♦ వల్లినాఁడు
గీ. ఆర్యు లయ్యారె యనిరి పుం ♦ ఖానుపుంఖ
జవనకంఖానరవశంఖ ♦ సంఘ ఘుంఘు
మంఘుమ ద్విపఘంటా ఘ ♦ ణం ఘణాది
భిన్న భూభృద్బిల మేగుఁ ♦ బెళ్ళినాఁడు. 81

81. వసువ్రజము = ధనసమూహము. గ్రంధత్రయీ = వేదశాస్త్ర శ్రౌతములు. కంబవల్లి = వివాహాంతదినమందుఁజేయుస్తంభపూజ. పుంఖానుపుంఖ = ఎడతెరపిలేని. జవన = వేగముగల. కంఖాణ = గుఱ్ఱములయొక్క. ఏగుఁబెళ్ళి = ఊరేగింపుటుత్సవము.

క. యతౌధ్యత్సుఁడు వింశతి
  లక్షల కమ్మిన ప్రదత్తు ♦ లక్షణ దగ్గాక్షు

స్నక్షత్ర కంఠమాలిక
లాక్షోణీ భర్త యప్పు ♦ డల్లున కొసంగెన్. 82

82. ప్రిదక్షు = మిక్కిలి సమర్థములైన. లక్షణ = చిహ్నములచేత. రూక్షన్ = అతిశయించిన, నక్షత్రకంఠమాలిక = ఇరువదియేడు ముత్యములుగల మాలిక.

గీ. కొండ్ర వేల్పండు పంటల ♦ కును కొటార్లు
పాడి ప్రేపల్లెలెల్ల సం ♦ పదల యిండ్లు
స్వర్గ ఖండంబులగు గ్రామ ♦ వర్గకములు
వసుమతీభర్త పసపున ♦ కొసంగె సుతకు. 83

83. కొండ్రి = దున్నునపుడేర్పరచిన భాగము. కొండ్రికు వేయిచొప్పున పండునట్టివి.

మ. నును బంగారపు చెక్కడంపు సొబగు
లూన్లొక్కన్న దంతంపు దే
వ నటీ కోటి ఘటిల్లుపార్శ్వఫలక
ద్వంద్వంబుతో జాళువా
పని చూపట్టిన పట్టుబట్ట తెరతో
బల్ముత్యపుం గుచ్చు లొం
దిన పన్నాగముతోఁ జెలంగు నృప పు
త్రీ పల్లకిం బొల్చుచున్. 84

84. దేవనటీ = అప్సరస్త్రీలయొక్క. పన్నాగము = పల్లకీదండె.

శా. చేటీకోటి కటీ తటీ పట సమా
శ్లిష్ట స్ఫుట ద్వీటికా

షేటీ హస్త కలాచికా వ్యజనముల్
పెంపార నేత్తేరఁగా
శాటీ భూషణ షేటికా కనక చం
చన్మంచపాటీర ధ్రో
ర్వాటీకంబుల మాగధుండు నిజగే
హంబుం బ్రవేశింపుచుఁ. 85

85. చేటికోటి=దాసీసమూహము. కటీ తటీ పటసమాశ్లిష్ట = ఒడియందుంచఁబడిన. వీటికాషేటీ - పాందానులు. కలాచికా - తమ్మపడిగె. ఆటీకంబులన్ - అతిశయముచేత.

సీ. పగడంపు ముక్కులఁ ♦ బచ్చ రెక్కల నిక్కు-
చిలుకల మదనచే ♦ తుల ఘటిల్లు
- పటికంపు గుండు గం ♦ బము తళ త్తళ రుచుల్
దరిఁజేర్చు దంతంపు ♦ దంతె లింపు
పొసఁగు రాజావర్త ♦ పుం బారువములకు
బొంచు వైదూర్యంబు ♦ మించు గన్న
మగటా గొనబు వెల్లి ♦ నిగనిగల్ గనుపట్టు
పగచుట్టుఁ జుట్టుఁ బ ♦ వంతిలోనఁ
గీ. బద్మరాగంపు బోదెల ♦ పడక టింటి
సన్న సున్నంపుఁ దిన్నియ ♦ చందుచుట్టు
మెట్టుకల నీలపుం గేలు ♦ మెకము దోయి
పరఁగి యొప్పారు గొప్ప యు ♦ ప్పరి గ కరిగి. 86

86. మదనచేతులు - మిద్దెకడ్డీలు. గుండుబంగరము - గుండ్రముగానున్న స్తంభము. దంతెలు - స్తంభపీఠములు. రాజావర్తము - మణివిశేషము. పారువములు - పావురములు. పొంచు - పట్టుకొనుటకుఁ గాచియున్న. వైదూర్యంబుమించు - వైదూర్యకాంతిగల.

కన్నె - నేత్రములుగల పిల్లి. బవంతి - రాజగృహము. బోదెలు - అరుగులు. మెట్టుకలు - మెట్లు. కేలుమొకము - ఏనుఁగులమొక్క. దోయి - జోడు. ఉప్పరిగ - చప్పరము.

సీ. పసిమి బంగరు తీగె ♦ పనులచేఁ దీరిన
తావు సూర్యపటంబు ♦ దగు కురాళ
మింత పై కెక్కిన ♦ యెకరంగి పరుపఱు
పైకుంకుమ పుటంబు ♦ పటపుదోయి
మురువొప్ప గొప్ప చ ♦ ప్పర కోళ్ళమంచంబు
వలప్రక్క వక్కలా ♦ కులుఁ జెలంగ
జాళువా జలపోత ♦ జాలవల్లిక తూర్పు
చెంగటఁ గొరలు ప ♦ రంగిపీట
గీ. దంఢ జముకాణమునఁ జేర్చు ♦ దండెయును బ
సిండి బురుసా మిసిమి గవి ♦ సెన సడలుచు
నిద్దపు విపంచియును నిల్వ ♦ టద్ద మమర
బడకయిలుజొచ్చె నప్పుడ ♦ ప్పుడమిఱేఁడు. 87

87. సూర్యపటము = మేలుతరమైన మొకములు. కురాళము చప్పరము. ఎకరంగి - చిత్రపు రంగుగలది. పరువఱు - పరుపుదగ్గఱ. చప్పరకోళ్ళు - తరుమణికోళ్ళు. జలపోత - మలామా. జాలవల్లిక తమలపాకులతట్ట. పరంగిపీట - హూణదేశపుపీట. జముకాణము — జంబుఖానా. దండె - కిన్నెర. బురుసా - ఎఱ్ఱపట్టు గవిసెన - గుడ్డ తొడుగు. విపంచి - వీణ.

క. అచ్చటి కయ్యెడ వచ్చిన
నెచ్చెలు లచ్చెలువఁ దెచ్చి ♦ నృపుతోఁ జదురుల్
పచ్చిగ నాడుచుఁ బాడుచు
మచ్చిక నొక రొకరె పనుల ♦ మరుగున జరుగన్. 88

88. చదురల్ - చతురవాక్యములు.

క. పడఁతుల వెంటనె ప్రియసతి
వడిఁ జనఁ బడవైవఁ గాఁగ ♦ వాటము సందిం
బడి యొక్కతె జడ జిక్కం
గడు విభు నెద నాటు మదన ♦ ఖడ్గముఁ బోలెన్. 89

క. రమణీరత్నం బయ్యెడ
రమణుఁడు చేయంటి లాఁగ ♦ రాక మణిస్తం
భము వట్టి పెనఁగి తరువ
ల్లిమతల్లిక చెల్వునఁ గద ♦ లెను దమకమునన్. 90

మ. కులుకుం దోరపు గుబ్బలంటుదునొ త
ళ్కుం బెన్నెరుల్ వట్టి కెం
దలిరుం దేనియ మోవి యానుదునొ యం
దంపుం దనూవల్లికన్
సొలయం గాఁగిటఁ జేర్తునో కనుగవం
జుంబింతునో యంచు మిం
చొలయన్ రాజు మనం బపూర్వ కృతి కి
ట్టుట్టూత లోఁగెం గడున్. 91

క. ధరణీరమణుఁడు పయ్యెద
సరవిం గొని తివియ మగువ ♦ స్వస్తిక బంధో
ద్ధుర బాహాంతర యగుచో
స్మర సంగరమునకు మల్ల ♦ చరుచుటఁ దెల్పెన్. 92

92. స్వస్తికబంధ - చేతులొండొంటితో దండచేతులు బట్టుట. బాహా - భుజములయొక్క, స్మరసంగరమునకున్ - మన్మథ

యుద్ధమునకు. మల్లచరచుట - ఎడమచెయ్యి బ్రిక్కనువంచి చేతితో దండపైఁజరచుట.

సీ. ప్రార్థనా దృతవధూ ♦ వదన ఖండిత నాగ
వల్లీ దళార్థ చ ♦ ర్వణ చణుండు
ఘనహార మణి పరీ ♦ క్షా మిషాంబుజ హేక్ష
ణా పయోధర బోధ ♦ నక్షముండు
తరుణీ మణీ కారి ♦ త స్వాంగ పరిరంభ
ణౌద్ధత్య కృచ్ఛివ ♦ దాంకపాళి
ఘనసార వీటికా ♦ గంధ గ్రహణ దంభ
మాని న్యధర సుధా ♦ పాన రతుఁడు
గీ. కాంచికా స్థల వైకృత్య ♦ గళన కటక
యువతి నీవి విమోచనో ♦ ద్యుక్తుఁడగుచు
నవరతానందుఁడైన మా ♦ నవ పతీంద్రుఁ
డాతఁ డనవరతానందుఁ ♦ డయ్యె నపుడు. 93

93. ప్రార్థనా - బ్రతిమాలుకొనుటచేత. అదృత - అదరించఁబడిన. వధూ - అవనతియొక్క, వదన - ముఖముచేత. ఖండిత - కొరకఁబడిన. నాగవల్లీదళ - తమలపాకుయొక్క. అర్ధ - ముక్కయొక్క. చర్వణచణుండు - నమలుటతోఁ గూడినవాఁడు. కారిత చేయించఁబడిన. స్వాంగపరిరంభణౌద్ధత్యకృత్ - తన శరీరాలింగనమందలి దురుసుతనమును జేయునట్టి, శివద - సుఖమునిచ్చునట్టి. అంకపాళి - ఆలింగనముగలవాఁడు. కాంచికా - మొలనూలుయొక్క. (అనఁగా వొడ్డాణముయొక్క.) స్థలవైకృత్య - స్థలభేదముచేత. గళన - జారుటగల. కటక - పిరుఁదుగల. నవరత - నూతనసంభోగమందు. అనవరత - ఎడతెగని.

చ. తిలకినిభర్తదెల్పఁ జవిఁ
దేలి రతిం బతిఁ బూరుషాకృతిం

గలసేఁ గరాబ్జ కృత్య కృత
కంకణ ఝుంఝుణ నిక్వణాంకయై
గలదల కాంచితాళికము
ఘర్మ కణమ్ములు గ్రమ్మమైఁ గళల్
దళముగ రా నసరళ గ
ళధ్వను లగ్గల ముగ్గడింపుచున్. 94

94. గలదలక - జారుచున్న ముంగురులచేత - అంచిత - ఒప్పుచున్న. అళికము - లలాటము, అగ్గలము - అతిశయముగా. ఉగ్గడింపుచున్ - పలుకుచు.

శా. కించి త్కుంచిత నేత్రకోణము రణ
ద్గ్రీవంబు కూజత్కన
త్కాంచీకంబు నటత్కటీరము గళ
ద్ధమ్మిల్లమాస్యోల్లస
చ్చంచద్ఘర్మము పాణిస క్తపతికే
శంబన్య హ స్తక్రియా
ప్రాంచ త్కంకణ నిక్వణం బలరుఁ బుం
భావ్యంబు సంభావ్యమై. 95

95. కించిత్కుంచిత - కొంచెము ముణవఁబడిన. రణత్ - ధ్వనిచేయుచున్న. గ్రీవంబు - కంఠముగలది. కూజత్ - ధ్వనించుచున్న. కనత్ - ప్రకాశించుచున్న. కాంచీకంబు - ఒడ్డాణముగలది. నటత్ - కదలుచున్న. కటీరము - పిరుదుగలది. గళత్ - జారుచున్న ధమ్మిల్లము - కొప్పుగలది. అస్యోల్లసత్ = ముఖమందుఁ బ్రకాశించుచున్న, చంచత్ - అతిశయించుచున్న. ఘర్మము - చెమటగలది. భావ్యంబు - పురుషాయితము. సంభావ్యమై గౌరవించఁదగినదియై.

సీ. గిలిగింతఁ జనుగుబ్బ ♦ లలమనీని వధూటి
యెదనాని కుచపాళి ♦ నదమ నేర్చె
మోవిపై మొగమాని ♦ ముదిత వీడెపు వీడు
తోడు దంతక్షతో ♦ ద్ధురత నేర్చె
నెలవంక శంకఁ బైఁ ♦ బలువంకఁ జనుజోటి
కొనగోర నిక్కువల్ ♦ చెనక నేర్చె
రతికూరు సంయుక్తి ♦ తతిఁ బెనంగు లతాంగి
పుంభావ బహుబంధ ♦ పూర్తి నేర్చె
గీ. మణిత రవ మన్నఁ జెవియీని ♦ మధురవాణి
కలర కారవ కలకల ♦ గళరవముల
గాఢరతిఁబతిఁదేల్చె న ♦ వోఢతా ని
రూఢి దిగనాడి సమయ వా ♦ క్ప్రౌఢి దనరి. 96

96. గిలిగింతన్ = కితకితలచేతను, అదమన్ = నొక్కుటకు. వీడెపువీడు = తాంబూలమిచ్చుట. నెలవంక శంకన్ = నఖక్షతభయముచేత. పలువంకన్ = అనేకదిక్కులకు. జోటి = స్త్రీ. ఇక్కువలు = కళాస్థానములు. ఊరు = తొడయొక్క. సంయుక్తి=కలియుటయొక్క. తతిన్ = సమయమందు. పెనంగు = పెనఁగులాడునట్టి. మణిత రవము= సంభోగకాలమందుఁ గంఠమందుఁబుట్టు చప్పుడు. కలరవ=పావురముల యొక్క.నవోఢతా = క్రొత్తగా వివాహమాటయొక్క. దిగనాడి=విడచిపెట్టి. సమయవాక్=సమయోచితములగుయుక్తులయందు. ప్రౌఢిన్ = నేర్పుచేత.

సీ. అపుడింపు కపురంపు ♦ విపులంపు దిన్నెలఁ
జలిగుప్పు లలినొప్పు ♦ చప్పరములఁ
దలకట్టు వెలవెట్టు ♦ నెలచట్టు చవికెలఁ
బారావతారాన ♦ భవన మునుల

శుకపోత నికరేత ♦ శికతాతలంబుల
ఘనమహో వనరుహా ♦ కరతలముల
సమరందతమ కుంద ♦ సుమ బృంద కుంజాళి
గతభాద్రి కృతకాద్రి ♦ కందరముల
గీ. స్తోత్ర బల పాత్ర జలసూత్రి ♦ గోత్రి సదలి
కదలికలఁ బొల్చు కదలికా ♦ గమనవాటి
భాసురములైన నైదాఘ ♦ వాసరముల
మగువతోఁగూడఁ గ్రీడించె ♦ మగధ నృపతి. 97

97. విపులంపు = విస్తారములగు. గుప్పు=విసరునట్టి. చప్పరములన్=పందిరులయందు. తలకట్టు=ముఖ్యమైన. వెలవెట్టు=ఖరీదుబెట్టునట్టి. నెలచట్టు = చంద్రకాంతములయొక్క. చవికెన్=చిన్నయిండ్లయందు. పారావత=పావురములయొక్క. శుకపోత=చిలుకపిల్లలయొక్క. నికర=సమూహముచేత. ఇత = పొందఁబడిన. వనరుహ=పద్మములకు. ఆకర = స్థానములైన. సమరందతమ=మిక్కిలి మకరందములతోఁగూడిన. కుంద సుమ = మల్లెపువ్వులయొక్క. బృంద = సమూహముగల. కుంజాళి = పొదలపఙ్క్తిని. గత = పొందిన. భా = శోభతోఁగూడిన అద్రి = చెట్లుగల. కృతకాద్రి=కృత్రిమపర్వతములయొక్క. కందరములన్=గుహలయందు. స్తోత్రి=పొగడికయొక్క. బల = అతిశయమునకు. పాత్రి= అగ్ర్యములైన. జలసూత్ర = నీటికాలువలుగల. గోత్రి = పర్వతములయందైన. సత్ = యోగ్యములైన. అలి=తుమ్మెదలుగల. కదలికలన్=అరటిచెట్లచేత. కదలికా=శేళ్లలోని భేదములయొక్క. గమన=సంచారముగల. వాటిన్=వృక్షముల, ఆవరణయందు. నైదాఘ = గ్రీష్మర్తుసంబంధమైన.

క. ఆసవి సుమ నసదలి తతి
వాస విఘన ఫల రసాల ♦ వాస వి గహన

వ్యాస విదాహన వాసవి
వేసవి తానంత జెలఁగె ♦ వే సవిజయమై. 98

98. ఆసవి = మకరందములఁగల. సుమ = పుష్పములయందు. వసత్ = ఉంచున్న. అలి తతి = తుమ్మెదగుంపుయొక్క. వాస=నివాసముగల. విఘన = మిక్కిలిగొప్పవైన. ఫలములుగల. రసాల = తియ్యమామిడిచెట్లయందు. వాస = నివాసముగల. వి=పక్షులుగల. గహన - అరణ్యముయొక్క. వ్యాస - విస్తారముయొక్క, విదాహన - దహింపఁజేయుటయందు, వాసవి - అర్జునుఁడైన. (ఇతఁడు ఖాండవవనముఁ గాల్చెను.) వే - త్వరగా. సవిజయమై - జయముతోఁ గూడినదియై.

క. పెటపెటపెట గాసెన్ రవి
పటపటపటమనుచు గిరులు ♦ పగిలెన్ రగిలెం
జిటచిట చిటమనుచున్ వని
గిటగిట గిటమనుచు జనము ♦ కృశియించె సెగన్. 99

99. కాసెన్ - ఎండఁగాసెను. రగిలెన్ - కాలెను.

గీ. ఏమిచెప్పెద నయ్యెండ ♦ దామరస భ
వాండభాండంబులెల్ల ను ♦ ద్దండసాల
జాలక ప్రాశన కరాళ ♦ కీల గ్రాల
గుమ్మురావము శరణి జ ♦ గమ్ము దొరసె. 100

100 ఉద్దండ - అతిశయించిన. సాల - చెట్లయొక్క. జాలక - సమూహముయొక్క. ప్రాశన - తినుటచేత. కరాళ - భయంకరమైన. కీలన్ - అగ్నిజ్వాలచేత.

సీ. సికతాతలాధ్వగుల్ ♦ తెక తెక నడుగింట
దుప్పట్లు ద్రొక్కి పా ♦ దుకలు దలఁప
వెసఁ బాదుకాధ్వన్యు ♦ లిసుము లూష్పులునిండ
నిల్లటువిడఁదన్ని ♦ యిల్లుగోర

నిలుచేరు నధ్వనీ ♦ నులు పెల్లువడఁచల్లఁ
జల్లని గుజ్జుమా ♦ మిళ్ళుగోర
గుజ్జు **మా**మిడిమోకఁ ♦ గూర్చుపాంథులు చూత
పటలికిఁ జలువ చ ♦ ప్పరము లడుగఁ
గీ. జప్పరంబుల పథికాళి ♦ యప్పుడెల్ల
చాయ పన్నీటి కాల్వ కా ♦ సలు ఘటింప
జంట వడ గుప్పెఁ బంకకా ♦ సారమగ్న
కాసరములైన నైదాఘ ♦ వాసరముల. 101

101 సికతాతలాధ్వగుల్ - ఇసుకనేలత్రోవనడచువారు. పాదుకాధ్వన్యులు - చెప్పులతోడఁగినమార్గస్థులు. ఊడ్పులు-చెప్పులు ఆధ్వనీనులు - మార్గస్థులు. జంటవడ - జమిలివేడిగాలి. పంకకాసార-బురదగలమడుగులయందు. మగ్న - మునిఁగిన. కాసారములు - దున్నపోతులుగలవి.

సీ. గతిచెడు రాయంచ ఁ ♦ గలఁగించి క్రౌంచాద్రి
కంచి మయూరి మ ♦ న్నించు కించు
మేల్జూపు జిగిమించు ♦ మించుశాళిం బు
ట్టించి నెత్తమ్ముల ♦ నొంచుఁదంటఁ
చలువఁజల్లి కదంబ ♦ ములనుఁదావియొసంగు
తేట మైదీగసం ♦ దిన మిటారి
గేదంగిక్రొవ్విరుల్ ♦ జాదిక్రొన్ననచాలు
నెరివేఁభరియించి ♦ మెరయుమేటి
గీ. ఇంద్రగోపంబు పరపుల ♦ నెరయుజాణ
గురుపయోధరపాళియం ♦ బరములోనఁ

దళుకు గులుకంగఁదగువర్ష ♦ దగిలెనేని
యడుగిడఁగ నీదు నిజపురీ ♦ యాత్రికనుచు. 102

102 ఈపద్యమందు స్త్రీయొక్కతె ధ్వనించుచున్నది. వర్షాకాలమందు హంసలు (క్రౌంచపర్వతరంధ్రము)లోనుంచి మానససరస్సునకుఁబోవునని ప్రసిద్ధి. నడకచేత హంసను జయించినదనియును. కించు - పట్టువలగలది. మేల్జూపు - శోభనుబుట్టించునట్టి. జిగిన్ - తళుకుచేత- మేలైనచూపులనెడు శోభచేత, నొప్పుచున్న తళుకుగల బాణపఙ్క్తిని బుట్టించి పద్మములను జయించినదనియును. కదంబములకున్ - కడిమిచెట్లకు. చలువగలిగినట్టియు, ననేక పరిమళద్రవ్యములుగల మైపూతకుఁ- పరిమళముఁ గలిగించు శరీరముగలదియనియును. గేదంగిక్రొవ్విరుల్ - మొగలిపువ్వులు. జాదిక్రొన్ననలు - జాతిపుష్పములు. వేణి - జలప్రవాహము అర్ధాంశరము స్వస్థము. సరపుల్ - విశాలస్థలములనుము. ఎరయు - ఎఱుపెక్కిన, ఎఱ్ఱవి పసుపుమీదఁబరుండునదియనియును. పయోధరపాళి = మేఘపఙ్క్తి, అంబరములోనన్ = ఆకాశములోన. గొప్ప కుచప్రదేశము పైటబట్టలోఁ బ్రకాశించునది యనియును. వర్ష = వర్షర్తువు. ఇది నిత్యబహువచనమైనను ధ్వన్యర్థానురోధముచే నేకవచనముగాఁ బ్రయోగింపఁబడది. స్త్రీలింగమువల్ల నొకస్త్రీయని యును. అడుగిడఁగనీదు = నీటివల్లను బాడివల్లను ప్రయాణము సాగనీదు. స్త్రీ లభించినయెడల విడచిపోవుటకుఁ గాలు సాగనీదని యును.

శా. అంభోధిప్రియసంభవాన్వయుఁడతం
డత్యుగ్రుఁడంతం జము
న్స్తంభం బుత్తరవార్ధి నిల్పి నిజకాం
తాసైన్య సంయుక్తుఁడై
జంభారి క్రియఁ జేరి యాత్మపురి ని
చ్చల్ దల్లిదండ్రిల్ ప్రజల్

సంభూషింప సమస్తరాజ్యపదవీ
సౌఖ్యంబుఁ జెందెం దగన్. 103

103 అంభోధి ప్రియసంభవ = సముద్రుని యిష్టపుత్రుఁడైన చంద్రునియొక్క. అన్వయుఁడు = వంశముగలవాఁడు. జంభారిక్రియన్ = ఇంద్రునివలె.

ఆశ్వాసాంతము.

శా. ఆధి వ్యాధి విరోధి కీర్తన తరం
గాధారగాధా రమా
స్వాధీన స్తుతి ధీర వాగమృతధా
రా ధార రాధా రసీ
యోధైర్య చ్యుతి కృద్ధృతీ క్షత మహీ
యోధార యోధారథీ
మాధుర్య స్తవ యుక్త రంగపురసీ
మాధారమాధారకా. 104

104 ఆధి = మనోవ్యధకును. వ్యాధి = రోగమునకును. విరోధి = పోఁగొట్టునట్టి, కీర్తనతరంగ = తరంగములవంటి స్తోత్రములకు. ఆధార = ఆధారమైనవాఁడా. గాధారమా = ప్రతిష్ఠాలక్ష్మికి. స్వాధీన = స్వాధీనమైన. స్తుతి = స్తోత్రముగల. ధీర - విద్వాంసుల యొక్క, వాక్యామృతధారను ధరించువాఁడా, రాధా - రాధాదేవి యొక్క. రసీయః - మిక్కిలి రసముగల. ధైర్యముయొక్క జారడమును జేయునట్టి సంతోషముగలవాఁడా. క్షత - కొట్టఁబడిన. మహీయః - మిక్కిలి విస్తారమైన. ధార - కత్తియంచులుగల. యోధా -

రోధులుగలవాఁడా. రథీ - రథికుఁడైనవాఁడా, మా - జయలక్ష్మి యొక్క. ధుర్య - భారమునువహించిన. స్తవ - స్తోత్రముతోడ. యుక్తకూడినవాఁడా. రంగపురసీమా - శ్రీరంగస్థలము. ఆధార - నివాసముగలవాఁడా. మా - లక్ష్మిని. ధారకా - ధరించినవాఁడా.

క. అలమేల్మంగాపాంగా
చలచంచచ్చంచలాభి ♦ జనన సముద్య
త్కలికాశ్రు వర్ష హర్షిత
పులకాంకుర సస్య కృష్ణ ♦ భూ సదృశాంగా. 105

105. అలమేల్మంగయొక్క- అపాంగ - క్రేఁగంటిచూపనెడు. అచల - అంతటను గదులుచున్న. చంచత్ - ప్రకాశించుచున్న. చంచలా - మెఱుపుయొక్క. అభిజనన - పుట్టువుచేత. సముద్యత్ - పుట్టుచున్న. కలికా - మొగ్గలవంటి, అశ్రు - ఆనంద బాష్పములయొక్క. వర్షముచేత. హర్షిత - గగుర్పొడిచిన. పులకాంకురములనెడు, సస్య - చేనికి. కృష్ణభూసదృశ - నల్లనేలతో సమానమైన. అంగా - శరీరముగలవాఁడా.

పృథ్వీవృత్తము.

ధరాధరధనుర్ధను ♦ ర్దళనలబ్ధసీతారుణా
ధరాధరధరాధరా ♦ ధరణధన్యబాహావితా
పరాధరహితాఖిల ♦ ప్రభలభూసురాగ్రేసరా
సరాధరవినందనాం ♦ చలవిహారపారాయణా 106

106. ధరాధర - పర్వతమే. ధనుః = విల్లుగల శివునియొక్క ధనుః-వింటియొక్క. దళన-విరచుటచేత. లబ్ధ - పొందఁబడిన. సీతా- సీతాదేవియనునట్టి. అరుణాధర - స్త్రీగలవాఁడా, ధరధరా - గోవర్ధన పర్వతమును ధరించినవాఁడా. ధరా-భూమియొక్క. ధరణ= ధరించుట.

చేత. ధన్య - కృతార్థమైన. బాహా - భుజముచేత. అవిత - రక్షింపఁబడిన. అపరాధరహిత - నేరములేని. సరాధ - రాధతోఁ గూడినవాఁడా. రవినందనాంచల - యమునాతీరమందు విహార - క్రీడించుటయందు. పారాయణా - అసక్తుఁడా.

ఇది శ్రీరామభద్రభజనముద్రకవి పట్టభద్ర కాద్రవేయాధిప
వరసమాగత సరస సారస్వతలహరీ పరిపాక కాకమానిమూర్తి
ప్రబోధబుధకవి సార్వభౌమపౌత్ర రామలింగభట్టు
పుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి
నామధేయప్రణీతంబైన రాజవాహన విజ
యంబను మహాప్రబంధంబు నందు
సర్వంబును పంచమాశ్వాసము.
సంపూర్ణము.
శ్రీ శ్రీ శ్రీ